అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

బుధవారం 27-11-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 328 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50

ప్రజా జీవితాన్ని మెరుగుపర్చడానికి

మూడు వ్యవస్థలూ కలిసి పనిచేయాలి



రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

న్యూఢిల్లీ : రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజా జీవితాన్ని మెరుగుపర్చడానికి కార్యనిర్వాహక, చట్టసభ, న్యాయవ్యవస్థలు కలిసి పని చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఉద్బోధించారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా సంవిధాన్ సదన్ (పాత పార్లమెంట్)లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ...15లో



బాపూఘాట్ అభివృద్ధికి

భూమి ఇవ్వండి

మామునూరు విమానాశ్రయ పనులకు అనుమతి ఇవ్వండి

- వరంగల్ ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు సహకరించండి
- పాల్వంచ, అంతర్గాం, ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్‌లు మంజూరు చేయండి
- కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడుకు సీఎం రేవంత్ రెడ్డి వినతి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

హస్తిన పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడుతో వరుస భేటీలు నిర్వహించారు. మంగళవారం సాయంత్రం రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఈసా, మూసీ నదుల సంగమ స్థలంలోని బాపూఘాట్ అభివృద్ధికి రక్షణ శాఖ పరిధిలోని 222.27 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని కోరారు. మహాత్మా గాంధీ చితాభస్మాన్ని కలిపిన చోట ఏర్పాటు చేసిన బాపూఘాట్‌ను ప్రపంచ స్థాయిలో గాంధీ తాత్వికతను చాటే కేంద్రంగా తీర్చిదిద్దాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. బాపూఘాట్ వద్ద గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం (మెడిటేషన్ విలేజ్), చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ల్యాండ్ స్కేప్ ఘాట్లు, శాంతి విగ్రహం (స్టాచ్యూ ఆఫ్ పీస్), మ్యూజియంలతో గాంధీ సరోవర్ ప్రాజెక్టును చేపట్టనున్నామని కేంద్ర మంత్రికి వివరించారు. ఇందుకోసం రక్షణ శాఖ భూమిని బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

పారిశ్రామిక, రవాణాభివృద్ధికి కృషి

అంతకు ముందు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, కె.రఘువీర్ రెడ్డి, ఎం.అనిల్ కుమార్ యాదవ్, ఆర్.రఘురామిరెడ్డి, కడియం కావ్యతో కలిసి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో సీఎం భేటీ అయ్యారు.

ఈ భేటీలో భాగంగా తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధి, ప్రజలకు రవాణా వసతుల మెరుగునకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. తెలంగాణలో ...6లో

ధాన్యం కొనుగోళ్లు

త్వరగా పూర్తి చేయాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్లకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

వివరాలు 15లో

అదానీపై జేపీసీ విచారణ చేపట్టాలి

- ఏపీ పునర్విభజన హామీలను కేంద్రం అమలు చేయాలి
- లగచర్లలో బాధితులపై కేసులు ఎత్తేయాలి
- పేదలకు అన్యాయం జరగకుండా మూసీ ప్రక్షాళన జరగాలి : సీపీఐ, సీపీఐ(ఎం) రాష్ట్ర ఉమ్మడి కార్యదర్శివర్గాల డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సౌర విద్యుత్ ఒప్పందాల కోసం లంచం ఇచ్చారనే అభియోగాలతో అమెరికా కేసు నమోదు చేసిన నేపథ్యంలో అదానీపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) వేసి విచారణ చేపట్టాలని సీపీఐ, సీపీఐ(ఎం) రాష్ట్ర ఉమ్మడి కార్యదర్శివర్గాల సమావేశం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ ...15లో



గళమెత్తిన నారీలోకం

అంతర్జాతీయ మహిళా హింస నిర్మూలన దినం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా మహిళల ర్యాలీలు

వివరాలు 16లో







కష్టజీవి కన్నెర్ర

దేశవ్యాప్తంగా పది లక్షల మంది ఆందోళన

మోడీ సర్కార్ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై ప్రజాగ్రహం

కార్మిక, రైతు, వ్యతిరేక విధానాలు అవలంబిస్తోన్న కేంద్రంలోని మోడీ సర్కార్ తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా జరిగిన ఈ ఆందోళనల్లో దాదాపు పది లక్షల మంది కార్మికులు, రైతులు గొంతెత్తారు. రానున్న రోజుల్లో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాలు స్పష్టం చేశాయి. కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మె, సంయుక్త కిసాన్ మోర్చ (ఎస్కేఎం) చారిత్రాత్మక పోరాటం నాలుగో వార్షికోత్సవం సందర్భంగా కార్మిక సంఘాలు, ఎస్కేఎం, స్వతంత్ర సెక్టోరల్ ఫెడరేషన్లు, అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం దేశవ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద ఆందోళనలు నిర్వహించారు. ఈ ఆందోళనలు వివిధ రాష్ట్రాల్లో ఐదు వందల ప్రాంతాల్లో జరిగాయి. దేశంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలు, పారిశ్రామిక ప్రాంతాల్లోనూ సామూహిక నిరసనలు జరిగాయి. ఆందోళనలకు సంఘీభావంగా పలు కార్యాలయాల వద్ద లంచ్ అవర్ ప్రదర్శనలు నిర్వహించారు.

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఇటీవల నిత్యావసర వస్తువుల ధరలు అనూహ్యంగా పెరగడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లపై వచ్చి బైటాయించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని, లేక పోతే ప్రాథమిక హక్కుల కోసం ఉమ్మడి పోరాటాలను ఉధృతం చేయాలని తీర్మానించారు.

కార్మిక, కర్షకులపై లాఠీచార్జీలు

చాలా చోట్ల కార్మిక, కర్షకులపై పోలీసులు లాఠీచార్జి చేసి బలప్రయోగానికి పూనుకున్నారు. బీహార్‌లోని భాగల్‌పూర్‌లో కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న కార్మికులు, రైతులపై పోలీసులు లాఠీచార్జి చేశారు. ఈ ఘటనలో ఆరుగురికి గాయాలయ్యాయి. ముగ్గురు నేతలను పోలీసులు అరెస్ట్ ... 15లో

మీది డబులింజనైతే..మాది త్రిబుల్ ఇంజిన్

ఉత్పత్తి శక్తులు ఏకమవుతుండటం శుభపరిణామం

- అంబానీ, అదానీల కోసమే మోడీ ప్రభుత్వం
- నిర్వీర్యం దిశగా ప్రజాపంపిణీ వ్యవస్థ: వ్యకాస జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్



3లో..

మా బతుకుల్ని ఆగం చేయొద్దు

ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా పెద్దఎత్తున నిరసన

- కుటుంబసభ్యులతో కలిసి రోడ్డెక్కిన ప్రజలు
- ఎమ్మెల్యే, స్థానిక నాయకులు కనబడటం లేదంటూ ప్లకార్డుల ప్రదర్శన
- వాహనాల దారి మళ్లింపు



నవతెలంగాణ-ఆదిలాబాద్

నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలో నిర్మిస్తున్న ఇథనాల్ పరిశ్రమకు వ్యతిరేకంగా మంగళవారం వివిధ గ్రామాలకు చెందిన వారు కుటుంబ సభ్యులతో కలిసి నిర్మల్-భైంసా జాతీయ రహదారిపై పెద్దఎత్తున బైటాయించారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఆందోళన కొనసాగింది. ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఆ ప్రాంత వాసులు కొంత కాలంగా వివిధ రూపాల్లో నిరసనలు చేపడుతున్నారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందనా లేకపోవడంతో ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డితోపాటు స్థానిక నాయకులు కనబడటం లేదంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. అంతేకాకుండా ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యతిరేక పోరాటంలో పాల్గొన్నాడని సస్పెండ్ చేసిన ఉపాధ్యాయుడు విజయ్‌కుమార్‌పై సస్పెన్షన్ ఎత్తేయాలని ప్లకార్డులు ప్రదర్శించారు. ఆందోళన విరమించాలని అధికారులు, పోలీసులు సర్దిచెప్పినప్పటికీ వినిపించుకోలేదు.

కల్లూరు మీదుగా వాహనాల దారి మళ్లింపు

భైంసా-నిర్మల్ జాతీయ రహదారి మార్గంలో దిలావర్‌పూర్ వద్ద ఉదయం నుంచి రాస్తారోకో కొనసాగుతుండటంతో పోలీసు అధికారులు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టారు. వాహనాలను ...15లో

మాగనూరులో మళ్లీ ఫుడ్ పాయిజన్

- 40 మంది విద్యార్థులకు అస్వస్థత
- మక్తల్ ఆస్పత్రికి పలువురి తరలింపు

నవతెలంగాణ- మాగనూర్

నారాయణపేట జిల్లా మాగనూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మళ్లీ ఫుడ్ పాయిజన్ అయింది. మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత వాంతులు, విరేచనాలతో 40 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో వారిని మాగనూరు ప్రభుత్వాసుత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో 17మందిని మెరుగైన వైద్యం కోసం మక్తల్ ఆస్పత్రికి తరలించారు. ముగ్గురిని మహబూబ్‌నగర్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. కొద్దిరోజుల కిందటే ఇదే పాఠశాలలో 100 మందికిపైగా ఫుడ్ పాయిజన్ కావడంతో సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు జిల్లా కలెక్టర్ పలుమార్లు మాగనూరుకు వెళ్లి విచారణ చేపట్టారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన పలువురు అధికారులను సస్పెండ్ చేయగా, మరికొందరికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అయినా మరోసారి ఫుడ్ పాయిజన్ కావడంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



విద్యార్థులను మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పరామర్శ

మక్తల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పరామర్శించారు. మధ్యాహ్నం పాఠశాలలో విద్యార్థులకు వంకాయ సాంబార్‌తో కూడిన భోజనం పెట్టారని వారు తెలిపినట్టు చెప్పారు.

డిజైన్లు లేకుండానే సుందిళ్ల నిర్మాణం

జస్టిస్ ఘోష్ కమిషన్ ఎదుట ఇంజినీర్ల వాంగ్మూలం 6లో..

అదానీ గ్రూప్‌లో పెట్టుబడులు పెట్టం

ఫ్రాన్స్ సంస్థ నిర్ణయం 3లో..



వంద కోట్లు సరే..

రూ.12,400 కోట్ల మాటేమిటి?

రేవంత్‌కు కేటీఆర్ సూటి ప్రశ్న

అదానీకి తాము రెడ్ సిగ్నల్ వేస్తే..

సీఎం రెడ్‌కార్పెట్ వేశారంటూ ఎద్దేవా

ముఖ్యమంత్రి అసహనంతో ఊగిపోతున్నారంటూ విమర్శలు

ఢిల్లీకి 28 సార్లు వెళ్లి.. 28 పైసలు కూడా తేలేదంటూ వ్యాఖ్య

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మొట్టికాయలు వేయటం తోనే.. అదానీ ఫౌండేషన్ స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన రూ.100 కోట్ల విరాళాన్ని తీసుకోబోమంటూ ముఖ్యమంత్రి రేవంత్ ప్రకటించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ...15లో



తెరపైకి రాహుల్ గాంధీ పౌరసత్వం

ఈ అంశం పరిశీలనలో ఉంది: కేంద్రం



న్యూఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ పౌరసత్వం అంశాన్ని పరిశీలిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. రాహుల్ గాంధీ బ్రిటన్ పౌరుడని, ఈ నేపథ్యంలో ఆయన భారత పౌరసత్వాన్ని రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై స్పందన తెలియజేయాలంటూ అలహాబాద్ హైకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. న్యాయవాది, బీజేపీ నేత విఘ్నేశ్ శిశిర్ ఈ పిటిషన్ వేశారు. అలాగే కాంగ్రెస్ నేత పౌరసత్వం అంశంపై సీబీఐ విచారణ కూడా జరిపించాలని కోరారు.లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ బ్రిటన్ పౌరుడని బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి కొంతకాలంగా ఆరోపిస్తున్నారు. ఆ దేశంలో నమోదైన ఓ కంపెనీకి రాహుల్ గాంధీ డైరెక్టర్, సెక్రెటరీగా ఉన్నారని చెబుతున్నారు. ఆ కంపెనీ వార్షిక నివేదికలో తనను తాను బ్రిటిష్ పౌరుడిగా గాంధీ పేర్కొన్నట్టు స్వామి తెలిపారు. ఇదే విషయమై 2019లో కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు ఆయన లేఖ రాశారు. వేరే దేశంలో పౌరుడిగా ఉన్న వ్యక్తి దేశ పౌరసత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకోవాల్సి ఉంటుందని తన లేఖలో ప్రస్తావించారు. అలా కలిగి ఉంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 9, భారతీయ పౌరసత్వ చట్టం, 1955ని ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో తదుపరి విచారణ డిసెంబర్ 19న జరగనుంది.

ఒక్కరి కోసమే బడి

- ఆ స్టూడెంట్ రాకపోతే అందరూ ఖాళీనే..!
- ఒక్క విద్యార్థిని కోసం ప్రత్యేకంగా టీచర్‌ను కేటాయించిన ప్రభుత్వం
- వంట మనిషి, పారిశుధ్య కార్మికురాలిని కూడా...
- వైరా మండలం నారపనేనిపల్లి పాఠశాల తీరు

ఒక్క విద్యార్థిని కోసం ప్రభుత్వం ఒక బడినే నిర్వహిస్తుంది అంటే నమ్ముతారా.. కానీ ఇదీ నిజం. ఆ విద్యార్థిని కోసం ప్రభుత్వం సంవత్సరానికి ఏకంగా రూ.12.80 లక్షలు ఖర్చు చేస్తుండటం గమనార్హం. ఎందుకు ఆ ఒక్క స్టూడెంట్ కోసం ప్రభుత్వం అంత మొత్తంలో వెచ్చిస్తోంది.. ఆ వివరాలు తెలుసుకోవాలని ఉందా..



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఖమ్మం జిల్లా వైరా మండలం నారపనేనిపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల ఉంది. చాలా సంవత్సరాల క్రితం స్కూల్ ప్రారంభమైంది. గతంలో విద్యార్థులు ఉన్నా ఈ ఏడాది ఒక్కరే ఉండటం గమనార్హం. ఇక్కడ 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు విద్యా బోధన చేస్తుంటారు. ఈ పాఠశాలలో ఇదే గ్రామానికి చెందిన ఒకే ఒక్క విద్యార్థిని కీర్తన 4వ తరగతి చదువుతోంది. ఈ ఒక్క విద్యార్థిని కోసం ప్రభుత్వం ఒక టీచర్‌ను నియమించింది. ఆ టీచర్‌కు నెల వారీ వేతనం రూ.1,01,167 చొప్పున ... 15లో

చర్చనీయాంశంగా పాఠశాల కొనసాగింపు

నారపనేనిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొనసాగింపు చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం ఒక్క విద్యార్థిని కోసం రూ. 12.84 లక్షలు ఖర్చు చేయటం ఏమిటని కొంతమంది అంటుంటే.. మరోవైపు చైనాలో ఓ విద్యార్థిని కోసం అక్కడి ప్రభుత్వం రైలునే నడిపిందని మరికొందరు అంటున్నారు. కేరళ వంటి రాష్ట్రాల్లో ఈ తరహాలో అనేక పాఠశాలలు నిర్వహిస్తుంటారని చెబుతున్నారు. మరికొందరు ప్రభుత్వ ధనం సరైన రీతిలో వినియోగించట్లేదని అభిప్రాయపడుతున్నారు.

విద్యార్థుల సంఖ్య పెంపునకు కృషి : సోమశేఖరశర్మ, డీఈవో

విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తున్నాం. గ్రామంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి విద్యార్థుల సంఖ్య పెంచుతాం. లేదంటే ఆ పాప తండ్రిని ఒప్పించి ప్రభుత్వ ఖర్చులతోనే ఆ విద్యార్థినిని పక్క గ్రామంలోని పాఠశాలకు పంపుతాం.

డబుల్ బెడ్‌రూంలకు నిధులు విడుదల

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన కోసం రూ.196.46 కోట్ల నిధుల్ని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులతో వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండ్ల సముదాయాల్లో తాగునీరు, మురుగునీటి సరఫరాతో పాటు ఇతర మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ నిధుల వినియోగంపై తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు.

డిసెంబర్ 3న తెలంగాణ యూత్ డే

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డిసెంబర్ 3న 'తెలంగాణ యూత్‌డే' నిర్వహిస్తున్నట్టు తెలంగాణ జనసమితి అనుబంధ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలీమ్‌పాష తెలిపారు. మంగళవారం నాంపల్లిలోని టీజేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ అనుబంధ యువజన, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మలిదశ తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో యూత్‌డే నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జాబ్ క్యాలెండర్ ఏర్పాటు, రెగ్యులర్‌గా ఉద్యోగ నోటిఫికేషన్ల విడుదల, మెస్ బిల్లుల పెంపు, స్కిల్ సెంటర్ల ఏర్పాటు తదితర డిమాండ్లను బీఆర్‌ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. 10 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం దశలవారీగా పరిష్కరించిందని కొనియాడారు. గత పదేండ్లలో 80 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ కాగా, పది నెలల్లోనే రేవంత్ సర్కార్ 50 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని చెప్పారు. విద్యార్థి జన సమితి రాష్ట్ర అధ్యక్షులు మాసంపల్లి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని యువత సమగ్రాభివృద్ధికి యువజన విధానం రూపొందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బీసీలకు జనాభా దామాషా ప్రకారం

రిజర్వేషన్లపై విజ్ఞప్తులు



- పలు సమస్యల పరిష్కారం కోసం వినతులొచ్చాయి
- ప్రభుత్వానికి త్వరలో నివేదిక సమర్పిస్తాం
- వర్గీకరణ అనంతరమే ఎన్నికలు : కమిషన్ చైర్మెన్ నిరంజన్
- ముగిసిన బీసీ కమిషన్ బహిరంగ విచారణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో పాటు ఇంకా పలు అంశాల పరిష్కారం కోసం బీసీ సామాజిక తరగతుల నేతలు తమకు వినతులు సమర్పించారని బీసీ కమిషన్ చైర్మెన్ జి నిరంజన్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్ , బాలలక్ష్మీ రంగు, డిప్యూటీ డైరెక్టర్ యు. శ్రీనివాసరావు, స్పెషల్ ఆఫీసర్ జి సతీష్ కుమార్‌లతో కలిసి ఆయన విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కమిషన్ బహిరంగ విచారణ మంగళవారంతో ముగిసిందన్నారు. తమ దృష్టికి వచ్చిన అనేక అంశాలు, విజ్ఞప్తులను పరిశీలించి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు. బీసీల్లో ఏబీసీడీ వర్గీకరణ తర్వాతనే ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందన్నారు. త్వరగా ఎన్నికలు జరిగితేనే..కేంద్ర నుంచి రావాల్సిన నిధులు వస్తాయన్నారు. బీసీల స్థితిగతుల అధ్యయనంలో భాగంగా బీసీ కమిషన్ రాష్ట్రంలో రెండు విడతలుగా ఉమ్మడి పది జిల్లాల్లో పర్యటించి బహిరంగ విచారణలు చేపట్టిందని చెప్పారు. దీనికి కొనసాగింపుగా రాష్ట్ర స్థాయిలో రెండు రోజులపాటు కమిషన్ కార్యాలయంలో బహిరంగ విచారణలు నిర్వహించామని వివరించారు. ఈ విచారణలో వివిధ కుల సంఘాల నుండి వారి వారి వినతులను అఫిడవిట్ రూపంలో స్వీకరించారని తెలిపారు. కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ బహిరంగ విచారణకు హాజరై తమ విజ్ఞప్తులను కమిషన్‌కు సమర్పించారని తెలిపారు. మొత్తంగా బీసీలకు జనాభా దామాషాలో రిజర్వేషన్లు కల్పించాలనే అంశంపై ఎక్కువగా వినతులు వచ్చాయని చెప్పారు. వివిధ కుల సంఘాల ప్రతినిధులు తమ సమస్యలను, వెనుకబాటుతనాన్ని కమిషన్ దృష్టికి తీసుకొచ్చారన్నారు. నాయీ బ్రాహ్మణులను దేవాలయ ఉద్యోగులుగా గుర్తించాలనీ, గంగపుత్రులకు చేపల చెరువుల్లో 50శాతం రిజర్వ్ చేయాలని కోరారన్నారు. ఆత్మగౌరవ భవనాలను నిర్మించాలంటూ విజ్ఞప్తులొచ్చాయని చెప్పారు. బీసీల్లో గ్రూపుల మార్పు, వివిధ కులాల ఫెడరేషన్ల ఏర్పాటు, బలోపేతం వంటి పలు అంశాలను కమిషన్ దృష్టికి తీసుకొచ్చారని వివరించారు. మొత్తంగా 1336 వినతులు వచ్చాయని వెల్లడించారు. ఈ సందర్భంగా కమిషన్‌కు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్రంలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తం

- విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం
- వాంఖిడి ఘటనలో అమ్మాయి చనిపోయినా చర్యలు తీసుకోని సర్కారు
- ఫుడ్ పాయిజన్‌పై సమగ్ర విచారణ జరపాలి : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో రోజురోజుకు ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ పాయిజాన్ కేసులు వెలుగుచూస్తున్నా ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ విమర్శించింది. వాంఖిడి ఘటనలో విద్యార్థిని చనిపోయినా కూడా ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని తెలిపింది. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్థంగా మారిందని పేర్కొంది.

విద్యారంగంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే సమీక్ష నిర్వహించాలనీ, ఈ తరహా ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నారాయణపేట జిల్లాలో మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ఈ ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్‌తో ఇప్పటికే నలుగురు విద్యార్థులు మరణించారనీ, సుమారు 920 మంది ఫుడ్ పాయిజన్‌తో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని వివరించారు.

మరోసారి ఫుడ్ పాయిజన్‌తో 20 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారనీ, ఆస్పత్రిలో వారిని చేర్పించారని తెలిపారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో నాసిరకం బియ్యం, నిత్యావసర వస్తువులతో విద్యార్థులకు భోజనం అందించకుండా అధికారులు తనిఖీలు చేపట్టాలని కోరారు. పెరిగిన ధరలను అమలు చేస్తూ నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు.

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (hmda)
4వ అంతస్తు, స్వర్ణ జయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్.

హెచ్ఎండిఏ చట్టం, 2008లోని సెక్షన్ 15(3) క్రింద బహిరంగ ప్రకటన

(Lr.No.SML0200009135778/CLU/Plg/Ts-iPASS/HMDA/2023, తేది : -11-2024)

హెచ్ఎండిఏ చట్టం 2008 యొక్క సెక్షన్ 15 యొక్క సబ్-సెక్షన్ (3) ద్వారా సంక్రమించిన అధికారాలతో, హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్(హెచ్ఎంఆర్) కొరకు ప్రభుత్వ జి.ఓ. ఎంఎస్ నెం.33ఎంఏ & యుడి, తేది 24.01.2013 ద్వారా నోటిఫై చేయబడిన నోటిఫైడ్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ ప్లాన్ (ఎండిపి)-2031లోని భూమి వినియోగం విషయంలో ఈ క్రింది మార్పులకు ప్రతిపాదించనైనది. సర్వే నెం.271/పి, 272/పి & 274/పిలోని సైట్, కేసవరం (గ్రా.), షామీర్‌పేట (మం.), మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వద్ద ఉన్నది, 19293.64 చ.మీటర్ల విస్తీర్ణం గలది, ఏదైతే ప్రస్తుతం జి.ఓ. ఎంఎస్ నెం.33ఎంఏ & యుడి, తేది 24.01.2013 ద్వారా నోటిఫైడ్ మాస్టర్ ప్లాన్ ఎండిపి-2031లో పరిరక్షణ వినియోగిత జోన్ కొరకు కేటాయించబడినదో, అది ఇప్పుడు మ్యానుఫ్యాక్చరింగ్ వినియోగిత జోన్ వమూనాగా ప్రతిపాదించబడినది., మినరల్ వాటర్ ప్లాంట్, కార్బొనేటెడ్ సాఫ్ట్ డ్రింక్ & క్లబ్ సోడా కొరకు యూనిట్ ఏర్పాటు చేయుటకు, "ఆరెంజ్" కేటగిరీ క్రింద. పైన పేర్కొన్న దాని యొక్క వివరాలు వెబ్‌సైట్లు http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in// లో అందుబాటులో ఉంటాయి.

చెప్పబడిన ప్రతిపాదనలకు ఎవరైనా వ్యక్తి లేదా సంస్థ నుంచి అభ్యంతరాలు/సూచనలు వచ్చినచో పరిశీలించబడును, వారు అభ్యంతరాలు/సూచనలను వ్రాతపూర్వకంగా మెట్రోపాలిటన్ కమిషనర్, హెచ్ఎండిఏ లేదా & ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ, ఎంఏ & యుడి డిపార్ట్. తెలంగాణ సెక్రటేరియట్, హైదరాబాద్ వారికి ఈ ఉపప్రకటన ప్రచురితమైన ఏడు (7) రోజుల్లోగా సమర్పించాలి.

DIPR R.O.No.7104-PP/CL/ADVT/1/2024-25

సం./- మెట్రోపాలిటన్ కమిషనర్, డైరెక్టర్ ప్లానింగ్-1, హెచ్ఎండిఏ.

VISWA BHARATHI MUTUALLY AIDED CO-OPERATIVE CREDIT SOCIETY LTD.
Regd.No.AMC/HYD (U)/MACS-2002 (69)/CREDIT
2-2-1132/10/A, OPP: S.B.I. SHIVAM ROAD, NEW NALLAKUNTA, HYDERABAD-44
PHONE : 040-27552232 / 40156547. Mail ID: viswabharathi69@gmail.com

PUBLIC AUCTION NOTICE

The General Public is hereby informed that the open public auction of the following immovable property is fixed at the Flat No.401, Tavisha Arcade, Defence Colony, Neredment, Hyderabad., "As is where is & As is Where it" condition under TCS, ACT, 1964.

Name of the Defaulter	E.P.No.	Schedule of the property	Upset Price	E.M.D.	Date of Auction & Time
Mrs. A. Vanitha Reddy & Sri. A. Srinivas Reddy	01/2023	Tavisha Arcade Flat No.401, Tavisha Arcade, Defence Colony, Nerodmet, Hyderabad. bounded by - North : Open to Sky, South : Open to Sky, East : Flat No.402, West : Open to Sky Staircase, Corridor & Lift Plinth area : 741 sft RCC	Rs.37,07,750/-	Rs.1,86,000/-	05.12.2024 at 11.30 AM

For more details contact the Sale Officer during the office hours Ph.No. 9989890706, 9299008929, 9959973360

Place : Hyderabad
Date : 26-11-2024

Sd/- Sale Officer
Viswa Bharathi Maccs Ltd

VISWA BHARATHI MUTUALLY AIDED CO-OPERATIVE CREDIT SOCIETY LTD.
Regd.No.AMC/HYD (U)/MACS-2002 (69)/CREDIT
2-2-1132/10/A, OPP: S.B.I. SHIVAM ROAD, NEW NALLAKUNTA, HYDERABAD-44
PHONE : 040-27552232 / 40156547. Mail ID: viswabharathi69@gmail.com

PUBLIC AUCTION NOTICE

The General Public is hereby informed that the open public auction of the following immovable property is fixed at the Flat No.402, Tavisha Arcade, Defence Colony, Neredment, Hyderabad., "As is where is & As is Where it" condition under TCS, ACT, 1964.

Name of the Defaulter	E.P.No.	Schedule of the property	Upset Price	E.M.D.	Date of Auction & Time
Mrs. A. Vanitha Reddy & Sri. A. Srinivas Reddy	01/2023	Tavisha Arcade Flat No.402, Tavisha Arcade, Defence Colony, Neredmet, Hyderabad. bounded by - North : Open to Sky, South : Open to Sky, East : Flat No.401, West : Open to Sky Staircase, Corridor & Lift Plinth area : 869 sft RCC	Rs.45,00,000/-	Rs.2,25,000/-	05.12.2024 at 11.30 AM

For more details contact the Sale Officer during the office hours Ph.No. 9989890706, 9299008929, 9959973360

Place : Hyderabad
Date : 26-11-2024

Sd/- Sale Officer
Viswa Bharathi Maccs Ltd

ఫారం-A
బహిరంగ ప్రకటన

(ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రెజుల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 6 క్రింద)
కెయమ్‌సి కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్ యొక్క ఋణదాతల గమనిక కొరకు

సంబంధిత వివరములు		
1.	కార్పొరేట్ డెటార్ పేరు	కెయమ్‌సి కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్
2.	కార్పొరేట్ డెటార్ నమోదు తేది	04-01-1993
3.	సదరు కార్పొరేట్ డెటార్ నమోదైన / రిజిస్టర్ అయిన అథారిటీ	కంపెనీస్ యాక్ట్, 1956
4.	కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ గుర్తింపు సం. / లిమిటెడ్ లయబిలిటీ ఐడెంటిఫికేషన్ సం.	U45200TG1993PLC015200
5.	కార్పొరేట్ డెటార్ నమోదిత కార్యాలయం మరియు ప్రధాన కార్యాలయం (ఏదైనా ఉన్నచో) చిరునామా :	డోర్ నెం.1-80/40/SP/58-65, శిల్ప హోమ్స్ లేఅవుట్, గచ్చిబౌలి, హైదరాబాద్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా, 500032.
6.	కార్పొరేట్ డెటార్‌కు సంబంధించి ఇన్‌సాల్వెన్సీ ప్రారంభ తేది	20-11-2024 (21.11.2024 తేదీన NCLT వెబ్‌సైట్‌లో ఆర్డరు అప్‌లోడ్ చేయబడింది)
7.	ఇన్‌సాల్వెన్సీ రెజల్యూషన్ ప్రాసెస్ ముగింపుకు అంచనా తేది	20-05-2025
8.	ఇంటెరిమ్ రెజల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	శ్రీ నరేందర్ రెడ్డి బాణాల IBBI/IPA-003/IP-N00376/2021-22/13910
9.	బోర్డుతో నమోదు చేయబడిన విధంగా ఇంటెరిమ్ రెజల్యూషన్ ప్రొఫెషనల్ చిరునామా మరియు ఇ-మెయిల్	3-7-406/పియస్/204, 2వ ఫ్లోర్, ఫ్లాట్ నెం.204, పార్క్ స్టోన్ అపార్ట్‌మెంట్స్, సిరిమల్లె నగర్ కాలనీ, హైదర్‌గూడ, ఆదిత్య ఫార్మసీ, హైదరాబాద్, తెలంగాణ-500048. Email: bnreddy.acs@gmail.com
10.	ఇంటెరిమ్ రెజల్యూషన్ ప్రొఫెషనల్‌తో సంప్రదింపుల కొరకు ఉపయోగించవలసిన చిరునామా మరియు ఇ-మెయిల్	3-7-406/పియస్/204, 2వ ఫ్లోర్, ఫ్లాట్ నెం.204, పార్క్ స్టోన్ అపార్ట్‌మెంట్స్, సిరిమల్లె నగర్ కాలనీ, హైదర్‌గూడ, ఆదిత్య ఫార్మసీ, హైదరాబాద్, తెలంగాణ-500048. ibc.kmcconst@gmail.com.
11.	క్లెయిమ్స్ దాఖలుకు చివరి తేది	05-12-2024
12.	ఇంటెరిమ్ రెజల్యూషన్ ప్రొఫెషనల్ ద్వారా నిర్ధారించబడిన, సెక్షన్ 21లోని సబ్-సెక్షన్ (6A) యొక్క క్లాజ్ (b) క్రింద ఋణదాతలు, ఏదైనా ఉంటే	పరిమిత సమాచారం ఆధారంగా, ప్రస్తుత తేదీనాటికి IBC యొక్క u/s 21(6A)(b) ప్రకారము ఋణదాతల తరగతి లేదు
13.	క్లాస్‌లో క్రెడిటార్స్ యొక్క అధీకార ప్రతినిధులుగా వ్యవహరించుటకు గుర్తింపు పొందిన ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ పేర్లు (ప్రతి క్లాస్‌లో ముగ్గురు పేర్లు)	ప్రస్తుత తేదీనాటికి సమాచారం అందుబాటులో లేదు
14.	(a) రిలవెంట్ ఫార్మ్స్ మరియు (b) అధీకృత ప్రతినిధుల వివరాల లభ్యత :	వెబ్‌లింక్ : https://ibbi.gov.in/home/downloads భౌతిక చిరునామా : వర్తించదు

ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా కెయమ్‌సి కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్ యొక్క కార్పొరేట్ దివాలా పరిష్కార ప్రక్రియను ప్రారంభించుటకు 20 నవంబర్ 2024 తేదీన నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ వారు ఉత్తర్వులు జారీచేసినారు. (21.11.2024 తేదీన NCLT వెబ్‌సైట్‌లో ఆర్డరు అప్‌లోడ్ చేయబడింది)

ఎంట్రీ నెం.10 పై తెలిపిన చిరునామా వద్ద ఇంటెరిమ్ రెజల్యూషన్ ప్రొఫెషనల్‌కు 05-12-2024న లేదా ఆలోగా రుజువులతో తమ క్లెయిమ్స్ దాఖలు చేయవలసిందిగా కెయమ్‌సి కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్ క్రెడిటార్లు కోరబడుచున్నారు. ఆర్థిక ఋణదాతలు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే రుజువుతో తమ క్లెయిమ్‌లు దాఖలు చేయాలి. ఇతర ఋణదాతలు అందరూ స్వయంగా, తపాలా ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా రుజువుతో క్లెయిమ్‌లు దాఖలు చేయవచ్చును.

ఎంట్రీ నెం.12కు ఎదురుగా జాబితా చేయబడిన ఒక క్లాస్‌కి చెందిన ఒక ఫైనాన్షియల్ క్రెడిటార్, ఎంట్రీ నెం.13కు ఎదురుగా జాబితా చేయబడిన ముగ్గురు ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ నుండి అధీకృత ప్రతినిధి ఎంపికను సూచిస్తుంది. ఫారం CA క్లాస్ యొక్క అధీకృత ప్రతినిధిగా వ్యవహరించడానికి (తరగతి నిర్దిష్ట పరచండి) ప్రస్తుతము వర్తించదు.

తప్పుడు సమాచారం లేదా అసంబద్ధ సాక్ష్యములు దాఖలు చేసినచో జరిమానాలు విధించబడును.

ప్రదేశం : హైదరాబాద్
తేది : 26-11-2024

శ్రీ నరేందర్ రెడ్డి బాణాల
IBBI Regn.No. IBBI / IPA-003/IP-N00376/2021-22/13910
ఇంటెరిమ్ రెజల్యూషన్ ప్రొఫెషనల్
కెయమ్‌సి కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SHRIRAM Finance)

రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, దక్షిణ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు(లెవల్2), బిల్డింగ్ నెం.క్యూ2, అరం బ్యా పార్క్, ఐటి 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడ్డు, ఘన్సోలి, నవి ముంబయి-400710.

డిమాండ్ నోటీసు

ఏదైతే, దిగువ పేర్కొన్న ఋణగ్రహీతలు/ సహ-ఋణగ్రహీతలు/హామీదారులు మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో అమాల్గమేట్ అయ్యారు, దీని తదనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు కంపెనీ లిమిటెడ్‌ను శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్పిడం జరిగింది.దీని యొక్క వ్యవస్థాపన సర్టిఫికేట్ తేది:13-11-2022) కంపెనీ నాన్‌ఫైనాన్షియల్ బిజినెస్ కార్యకలాపాల నిమిత్తం ఆర్బీఐ వద్ద రిజిస్టర్ చేయబడింది మరియు కంపెనీల చట్టం, 2013లోని నిబంధనలకు అనుగుణంగా దీని యొక్క వ్యవస్థాపన జరిగింది. దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు బ్రాంచ్ కార్యాలయం: సిద్దిపేట (ఇప్పటి నుంచి దీన్ని కంపెనీ/లెండర్‌గా పేర్కొనాలి). మేము తెలియజేయునది ఏమనగా ఋణ సదుపాయాన్ని పొందినప్పటికీ ఋణగ్రహీతలు/హామీదారులు బకాయి వాస్న తేదీల నాటికి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. బకాయిలను సకాలానికి చెల్లించని కారణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క నిర్దేశాలు/మార్గదర్శకాల ప్రకారం వారి యొక్క అకౌంట్‌ను నాన్ పెర్ఫామింగ్ అస్సెట్‌గా వర్గీకరించడం జరిగింది. దీనికి అనుగుణంగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం మరియు సెక్షన్ 13(2)తో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్3కు అనుగుణంగా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని బకాయిలు చెల్లించాల్సిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు దిగువ పేర్కొన్న తేదీల్లో పంపించారు. సర్ఫేసి యాక్ట్,2002లోని సెక్షన్ 13(2) ప్రకారం అసలు మరియు భవిష్య వడ్డీతో పాటుగా ఒప్పంద వడ్డీరేటు, ఇన్సిడెంటల్ వ్యయాలు, కాస్ట్స్, ఛార్జీలను కలుపుకొని నోటీసు ముట్టిన తేదీ నుంచి 60 రోజుల్లోపు బకాయిలను తిరిగి చెల్లించాలని కోరుతూ ఋణగ్రహీతలు/ సహ-ఋణగ్రహీతలు/హామీదారులకు తెలియజేయడం జరిగింది. వారి యొక్క చివరిగా తెలిసిన చిరునామాలకు పంపించిన నోటీసులు బట్వాడా కాకుండా తిరుగు రశీదు లేకుండా వచ్చిన కారణంగా ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయనైనది. ఋణగ్రహీతకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8 ప్రకారం తనఖాపెట్టిన ఆస్తులను విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి, తదితర వివరాలను పొందవచ్చును.

ఋణగ్రహీత(లు)/ సహ-ఋణగ్రహీత(లు)/ హామీదారుల యొక్క పేర్లు	
1) లక్ష్మణ్ మల్యపల్లి, తండ్రి: సత్యనారాయణ, వయస్సు:41ఏండ్లు,వృత్తి: బిజినెస్ (సాయి రాజ రాజేశ్వరి స్టోన్ క్రషర్), ఇంటి నెం.1-1-27/366/2, ఫ్లాట్ నెం.301, కాకతీయ ఎన్‌క్లేవ్, వినాయక టెంపుల్ ఎదురుగా, ఇసిఐఎల్ పోస్ట్, కాప్రా, సికింద్రాబాద్, పిన్ కోడ్:500062. మరోచిరునామా: లక్ష్మణ్ మల్యపల్లి, తండ్రి: సత్యనారాయణ, వయస్సు:41ఏండ్లు, ఆస్తికి సంబంధించి నివాసానికి సంబంధించిన డోర్ నెం.18-19-34/1సి/3/1, ప్లాట్ నెంబర్లు 46,47,48/1 పాత మరియు 49/1, సంబంధిత కొత్త ప్లాట్ నెం.12, విస్తీర్ణం 312.95చ.గ. సర్వే నెంబర్లు 1305 మరియు 1306, పాత జిపి ప్రశాంత్ నగర్, ప్రస్తుతం సిద్దిపేట మున్సిపాలిటీలో కలపబడింది. 2) దీప్తి మల్యాలపల్లి, భర్త: లక్ష్మణ్, వయస్సు:30 ఏండ్లు, వృత్తి: గృహిణి, ఇంటి నెం.1-1-27/366/2, ఫ్లాట్ నెం.301, కాకతీయ ఎన్‌క్లేవ్, వినాయక టెంపుల్ ఎదురుగా, ఇసిఐఎల్ పోస్ట్, కాప్రా, సికింద్రాబాద్, పిన్ కోడ్:500062. 3)చెరుకూరి శ్రీకాంత్, తండ్రి: వెంకటరత్నం, వయస్సు:33ఏండ్లు, వృత్తి: కాంట్రాక్టర్, ఇంటి నెం.5-66 బి, పామూరు మండలం, కంబాలదిన్నె, ప్రకాశం, పిన్ కోడ్:523110.	ఎన్‌పిఎ తేది: 07.06.2024 డిమాండ్ నోటీసు తేది: 11-11-2024 బకాయి ఉన్న మొత్తం: Rs. 1,55,81,863/- ఋణ మొత్తం : Rs.1,00,00,000/-
సెక్యూర్డ్ అస్తుల యొక్క ఆస్తి చిరునామా: ఎస్‌ఐడిపి2టిఎఫ్2312080002- స్థిరాస్తి యొక్క వివరాలు: (ఆస్తి యొక్క హెూల్డర్ పేరు: లక్ష్మణ్ మలకపల్లి, తనఖాపెట్టిన డీడ్ తేది:12-12-2023, రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.14238/2023, సబ్-రిజిస్ట్రార్: సిద్దిపేట పేరిట రిజిస్టర్ అయి ఉన్నది) ఆస్తికి సంబంధించి నివాసానికి సంబంధించిన డోర్ నెం.18-19-34/1సి/3/1, ప్లాట్ నెంబర్లు 46,47,48/1 పాత మరియు 49/, సంబంధిత కొత్త ప్లాట్ నెం.12, విస్తీర్ణం 312.95చ.గ. సర్వే నెంబర్లు 1305 మరియు 1306, ఓల్డ్ జిపి ప్రశాంత్‌నగర్, ప్రస్తుతం సిద్దిపేట మున్సిపాలిటీలో కలుపబడింది, తెలంగాణ రాష్ట్రం మరియు హద్దులు: ఉత్తరం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: రేఖ దుర్గయ్య యొక్క ఖాళీ స్థలం, తూర్పు: ప్లాట్ నెం.13, పడమర: ప్లాట్ నెం.11	

పైన పేర్కొన్న పరిస్థితుల కారణంగా, ఇందుమూలంగా ఋణగ్రహీతలకు, సహ-ఋణగ్రహీతలకు మరియు/లేదా వారి యొక్క హామీదారులకు (ఎక్కడైతే వర్తింపదగినట్లయితే) తెలియజేయునది ఏమనగా బకాయి వాస్న మొత్తాన్ని భవిష్య వడ్డీ మరియు వర్తింపదగిన ఛార్జీలతో కలుపుకొని నోటీసు ప్రచురణ తేదీ నుంచి 60రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరడమైనది, ఒకవేళ బకాయిని తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) ప్రకారం మరియు ఇతర వర్తింపదగిన నిబంధనలకు అనుగుణంగా బకాయిలను రాబట్టుకునేందుకు ఋణగ్రహీతలు మరియు తనఖాపెట్టినవారి యొక్క సెక్యూరిటీ ఆస్తులను స్వాధీనం చేసుకోవడంతో పాటుగా చర్యలు చేపట్టబడునని తెలియజేయనైనది. దయచేసి గమనించాల్సిన విషయం ఏమిటంటే సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(13) ప్రకారం, ఋణగ్రహీత ఎవ్వరూ కూడా అతడి యొక్క సెక్యూర్డ్ అస్తులను అనగా నోటీసులో పేర్కొనబడినవి విక్రయం ద్వారా బదలాయించడం, లీజుకు ఇవ్వడం లేదా మరే ఇతర మార్గాల ద్వారా లావాదేవీలు నిర్వహించకూడదు, ఎలాంటి చర్యలు చేపట్టాలని భావించినా కచ్చితంగా సెక్యూర్డ్ క్రెడిటార్ నుంచి లిఖితపూర్వకంగా అనుమతి పొందాల్సి ఉంటుంది.

తేది:26-11-2024
ప్రదేశం: సిద్దిపేట

సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

విక్రయ ప్రకటన
క్లింగ్ ఎంటర్‌ప్రైజెస్ ఇండియా లిమిటెడ్ (లిక్విడేషన్) విషయంలో
(లిక్విడేషన్ విధానంలో ఉన్న కంపెనీ గౌరవ ఎన్‌సిఎల్‌టి వారు తేది:01,ఏప్రిల్,2024న జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా)
రిజిస్టర్డ్ కార్యాలయం: ఇంటి నెం.7-2-1769/4, ఫ్లాట్ నెం.401, అకృతి రెసిడెన్సీ, స్ట్రీట్ నెం.4, జెక్ కాలనీ, సనత్‌నగర్, హైదరాబాద్-500018, తెలంగాణ, ఇండియా.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టీ కోడ్,2016లోని నిబంధనలకు అనుగుణంగా దిగువ పేర్కొన్న పట్టికలో పొందుపర్చిన ఆస్తులను ఇ-వేలం విధానం ద్వారా విక్రయించబడును

1.	ఇ-వేలం తేదీ మరియు సమయం: 31,డిసెంబర్,2024. ఉ.గం.10-00 నుంచి సా.గం.4-00 వరకు
2.	ఇఎండి సమర్పణకు చివరి తేదీ మరియు సమయం: 28,డిసెంబర్,2024, సా.గం.5-00 వరకు
3.	ప్రాస్పెక్టివ్ బిడ్డర్ ద్వారా అర్హమైన డాక్యుమెంట్ల యొక్క సమర్పణ కోసం చివరి తేదీ: 11,డిసెంబర్,2024, సా.గం.5-00 వరకు

(రూ.ల్లో)

వివరాలు	రిజర్వ్ ధర	ఇఎండి	బిడ్ పెంపు మొత్తం
గోయింగ్ కన్సర్న్ విధానం ద్వారా కార్పొరేట్ డెటార్ విక్రయం	22,00,000	2,20,000	1,00,000

ఔత్సాహిక వేలందారులంతా ఇ-వేలం యొక్క ప్రాసెస్ డాక్యుమెంట్ పొందేందుకు https://right2vote.in/eauction వద్ద సందర్శించాలి/ లేదా లిక్విడేటర్ వారికి cirp.kling@gmail.com వద్ద సంప్రదించాలి. ఇ-వేలాన్ని సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ రైట్2ఓట్ ఇన్‌ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా వేలం పోర్టల్ https://right2vote.in/eauction ద్వారా నిర్వహించబడును.

ఇ-వేలం బిడ్ సమర్పణకు సంబంధించి సందేహాల నివృత్తి కోసం/ సమాచారం కోసం/ సాంకేతికపరమైన సమస్యల కోసం దయచేసి శ్రీ నీరజ్ గుటగుటియా వారిని సంప్రదించాల్సిందిగా కోరడమైనది. ఇ-మెయిల్ ఐడి: neeraj@right2vote.in

ప్రదేశం: హైదరాబాద్
తేది:27-11-2024

సం/-
వెంకా రెడ్డి బత్తిన
లిక్విడేటర్
క్లింగ్ ఎంటర్‌ప్రైజెస్ ఇండియా లిమిటెడ్ విషయంలో
IBBIReg.No.:IBBI/IPA-002/IP-N00645/2018-19/12032
చిరునామా: ఫ్లాట్ నెం.406&407, 4వ అంతస్తు, ఎంజిఆర్ ఎస్టేట్స్, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్-500082, తెలంగాణ.

తెలంగాణ ప్రభుత్వం
ఉద్యానవన శాఖ
ప్రకటన / టెండర్ ప్రకటన

Advertisement / Tender Notice No.COEs-Mulugu/216.2024, పని పేరు : సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సిఓఈ), ములుగు, సిద్దిపేట జిల్లాలో కార్మికుల కొరకు క్వార్టర్ నిర్మాణం, పని సుమారు వ్యయం : రూ. 20,00,000/-, టెండర్ షెడ్యూల్ ప్రకారం, బయానా (ఇఎండి) : రూ. 50,000/- టెండర్ డాక్యుమెంట్ ధర : రూ.1,000/- టెండర్ స్వీకరణకు ప్రారంభ మరియు చివరి తేది : 27.11.2024 నుండి 10.12.2024, సమయం : ఉ.11.00 గం॥ నుండి సా॥ 5.00 గం॥ వరకు, స్థలం : డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ వారి కార్యాలయం నాంపల్లి, పబ్లిక్ గార్డెన్, హైదరాబాద్, తెలంగాణ, టెండర్ తెరుచు తేది : 11.12.2024 సా॥ 5.00 గం॥ టెండర్ షెడ్యూల్ ప్రచురణకు సంబంధించిన పూర్తి వివరాలు ప్రభుత్వ వెబ్ సైట్ https://horticulture.tg.nic.in లో పొందుపరచబడింది.

DIPR R.O.No.7111-PP/CL/ADVT/1/2024-25, Dt: 26.11.2024

సం/- ఉద్యానవన డైరెక్టర్

హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HINDUJA HOUSING FINANCE)

కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా.
రీజనల్ ఆఫీసు: హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 2వ అంతస్తు, టి19 టవర్స్, కర్బాల మైదాన్, రాణిగంజ్, సికింద్రాబాద్, హైదరాబాద్-తెలంగాణ-500003., www.hindujahousingfinanace.com

డిమాండ్ నోటీసు

మీరు దిగువ ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు మరియు హామీదారులు, HHFL నుండి మీ స్థిరాస్తు/ల తాకట్టు పెట్టుట ద్వారా ఆస్తి వసతు(ల)పై హోమ్ లోన్/లోన్లను పొందియున్నారు. మీరు తిరిగిచెల్లించుటలో డిఫాల్ట్ చెందినారు; మీ ఋణా/లు నాన్-పర్ఫార్మింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. వివరిగా తెలిసిన చిరునామాలకు బాకీపడిన బకాయిల రికవరీ కొరకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు పంపబడినది అయితే, అది చేరకుండానే వెనుదిరిగింది. కావున మీకు ప్రత్యామ్నాయ సర్వీసుగా మీకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదవగల చట్టం యొక్క సెక్షన్ 13(2) ప్రకారం ఆయొక్క విషయాలు ప్రచురించబడుతున్నవి. ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు, హామీదారు, సెక్యూరిటీస్, బాకీపడిన బకాయిలు,సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లెయించేసిన మొత్తం దిగువ ఇవ్వబడినది.

క్ర. సం.	ఋణగ్రహీత/ సహ-ఋణగ్రహీత/ హామీదారు పేరు/లాన్/లాన్ మొత్తం	ఎన్‌పిఎ తేది	డిమాండ్ నోటీసు తేది & బాకీపడిన మొత్తం
1	1. శ్రీ. నాగరాజు బొల్లేపల్లి.... ఋణగ్రహీత, 2. శ్రీమతి. సుజాత బలుగుల....సహ-ఋణగ్రహీత, ఇద్దరి నివాసం: ఇ.నెం.3-85, అనాజీపురం, భోనగిరి, తెలంగాణ, ఇండియా-508285., LAN: AP/HDB/DMGD/A000000060	05/10/2024	16/11/2024 & రూ.12,28,612/- (రూపాయలు పన్నెండు లక్షల, ఇరవై ఎనిమిది వేల, ఆరు వందల పన్నెండు మాత్రమే)
	క్రియేట్ చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ:- నెం.3-85 కలిగిన ఇల్లు మొత్తం, సర్వే నెం.15, విస్తీర్ణం : 151 చ.గజాలు లేదా 126.236 చ.మీటర్లకు సమానం, హాల్ కలిగియున్నది, ఆర్‌సిసి పైకప్పుగల రెండు పడకగదులు, ఏరియా: 338 చ.అడుగులు & ఎసిసి పైకప్పు ఒక గది 100 చ.అడుగులు, అనాజీపురం గ్రామం వద్ద ఉన్నది, భోనగిరి మండలం, యాదాద్రి భోనగిరి జిల్లా.,సరిహద్దులు ఈ విధంగా :-ఉత్తరం: 18' వెడల్పు రోడ్, దక్షిణం: పొరుగువారి ప్లాట్, తూర్పు:నోముల యాదయ్య యొక్క ఇల్లు, పడమర: 20' వెడల్పు రోడ్.		
2.	1. శ్రీ. వెంకటేశ్వర్‌రావు యశ్వంత్.....ఋణగ్రహీత, 2. శ్రీమతి. జ్యోతి యశ్వంత్‌రావు గారి....సహ-ఋణగ్రహీత, ఇద్దరి నివాసం: ఇ.నెం.12-1-1478/1, 2వ అంతస్తు, శాంతినగర్, లల్లాగూడ, సికింద్రాబాద్-500017. LAN: AP/HDB/HYDB/A000000108 & AP/HDB/MYPR/A000000028	05/11/2024	16/11/2024 & రూ.11,69,437/- (రూపాయలు పదకొండు లక్షల, అరవై తొమ్మిది వేల, నాలుగు వందల ముప్పై ఏడు మాత్రమే)
	క్రియేట్ చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ:- నెం.10 కలిగిన ప్లాట్‌పై పాక్షికంగా పూర్తయిన ఇండిపెండెంట్ హౌస్ మొత్తం, విస్తీర్ణం : 125.0 చ.గజాలు లేదా 104.5 చ.మీటర్లు, (1100.0 చ.అ.ల ప్లింత్ ఏరియా, (గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆర్‌సిసితో కలిపి), సర్వే నెంబర్లు :505,506, 518, 520, 521, 522 & 523 "అంజనాద్రి నగర్ ఎక్స్‌టెంట్" యొక్క, దమ్మాయిగూడ వద్ద ఉన్నది, కీసర మండలం, మేడ్చల్ (మల్కాజ్‌గిరి) జిల్లా, మరియు సరిహద్దులు ఈ విధంగా:- ఉత్తరం : ప్లాట్ నెం.11,దక్షిణం : ప్లాట్ నెం.09, తూర్పు :ప్లాట్ నెం.05, పడమర: 30' వెడల్పు రోడ్.		
3.	1. శ్రీ. శ్రీనివాసరావు కొండ్లె.....ఋణగ్రహీత, 2. శ్రీమతి. సుజాత కొండ్లె....సహ-ఋణగ్రహీత, ఇద్దరి నివాసం: ఇ.నెం.8-3-235/9, ఎఫ్. నెం. 119, తిరుమల అప్ట్స్, యూసుఫ్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ-500045. LAN: AP/HDB/HYDB/A000000473	05/11/2024	16/11/2024 & రూ.13,60,045/- (రూపాయలు పదమూడు లక్షల, అరవై వేల, నలభై ఐదు మాత్రమే)
	క్రియేట్ చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ:- ఫ్లాట్ నెం.119 మొత్తం, మున్సిపల్ నెం.8-3-235/9/టి/119 కలిగినది, "తిరుమల రెసిడెన్షియల్ ఫ్లాట్స్" యొక్క మొదటి అంతస్తులో, (పిటిఐ నెం. 1100819851), విస్తీర్ణం : 685 చదరపు అడుగులు, అవిభాజ్య భూమిలో నైష్పత్తిక వాటా 15 చ.గజాలతోపాటు, ఎం.నెం. 8-3-235/9 కలిగిన ప్రాంగణంలో, యూసుఫ్‌గూడ వద్ద ఉన్నది, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం., సరిహద్దులు ఈ విధంగా:- ఆస్తి యొక్క సరిహద్దులు:- ఉత్తరం : ఫ్లాట్ నెం. 117, దక్షిణం: ప్యాసేజ్ మరియు ఫ్లాట్ నెం.121, తూర్పు : ఫ్లాట్ యొక్క బహిరంగ స్థలం, పడమర: 8 అడుగుల వెడల్పు ప్యాసేజ్.		
4	1. శ్రీ.సందీప్‌కుమార్ పగడాల .... ఋణగ్రహీత, 2. కుమారి. శోభారాణి పగడాల....సహ-ఋణగ్రహీత, ఇద్దరి నివాసం: ఇ.నెం.19-5-9/5, ఫ్లాట్ నెం. సి2, దేవీబాగ్, బహదూర్‌పురా పోలీసు స్టేషన్ ఎదురుగా, హౌసింగ్ బోర్డు కాలనీ, బహదూర్‌పురా, తెలంగాణ-500064., LAN: AP/HDB/HYDB/A000000481	05/10/2024	16/11/2024 & రూ.22,24,005/- (రూపాయలు ఇరవై రెండు లక్షల, ఇరవై నాలుగు వేల, ఐదు మాత్రమే)
	క్రియేట్ చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ:- ఫ్లాట్/యూనిట్ నెం.సి-2 మొత్తం, 2వ అంతస్తుపై(డీలక్స్ ఫ్లాట్) "అనితా టవర్స్"గా తెలిసినది, ప్లింత్ ఏరియా: 1085 చ.అడుగులు & కారు పార్కింగ్ 8*12 = 92 చ.అడుగులు (కామన్ ఏరియాతో కలిపి), అవిభాజ్య భూమిలో వాటా 24.0 చ.అడుగులతోపాటు, ఎంసిహెచ్ వద్ద ఉన్నది నెం.19-599/5 కలిగినది, బహదూర్‌పురా, హైదరాబాద్, టి.ఎస్. మరియు సరిహద్దులు ఈ విధంగా :- బిల్డింగ్ యొక్క సరిహద్దులు:- ఉత్తరం: పొరుగువారి ఆస్తి, దక్షిణం: పొరుగువారి ఇ.నెం.6/ఎంఐజి, తూర్పు: 30' వెడల్పు రోడ్. పడమర: పొరుగువారి ఇ.నెం.6/ఎంఐజి., ఫ్లాట్ యొక్క సరిహద్దులు:-ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం : ఫ్లాట్ నెం.సి-1, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్.		
5	1. శ్రీ. మ్యాకల సుధాకర్.....ఋణగ్రహీత, 2. శ్రీమతి. మేకల మల్లీశ్వరి, 3. శ్రీ.మేకల పవన్‌కుమార్ ....సహ-ఋణగ్రహీత, అందరి నివాసం: ఇ.నెం.21-82, ఖాజీపుర కాలనీ, షాద్‌నగర్, ఫరూఖ్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-509216. LAN : AP/HDB/HYDB/A000000695	05/11/2024	16/11/2024 & రూ.9,88,237/- (రూపాయలు తొమ్మిది లక్షల, ఎనభై ఎనిమిది వేల, రెండు వందల ముప్పై ఏడు మాత్రమే)
	క్రియేట్ చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ:- నెం.21-82/1 రెసిడెన్షియల్ హౌస్ మొత్తం మరియు భాగం, ఓపెన్ ప్లాట్‌పై నిర్మించినది, విస్తీర్ణం : 645.00 చ.గజాలు లేదా 539.28 చ.మీటర్లకు సమానం, మరియు 425.00 చ.అడుగుల ఆర్‌సిసి స్లాబ్ ఏరియా కలిగియున్నది, ఫరూఖ్‌నగర్-షాద్‌నగర్ గ్రామం వద్ద లిమిట్స్‌లో ఉన్నది, మరియు మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు సరిహద్దులు ఈ విధంగా:- (అస్సెస్‌మెంట్ : 1187004226), ఉత్తరం : రోడ్, దక్షిణం : ఇతరుల ఇల్లు, తూర్పు : మనెమ్మ & అఫ్జల్ యొక్క ఇల్లు, ఇతరుల ఓపెన్ ప్లేస్, పడమర: పద్మ లేన్ యొక్క ఇల్లు మరియు ఇతరుల ఓపెన్ ప్లేస్.		
6	1. శ్రీ. సుధాకర్ నల్లతీగల .....ఋణగ్రహీత, 2. శ్రీమతి. రాధిక నల్లతీగల ....సహ-ఋణగ్రహీత, ఇద్దరి నివాసం: ఇ.నెం.4-90/డబ్ల్యూఎస్/385, మల్లంపేట, దుండిగల్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, తెలంగాణ-502303. LAN: AP/HDB/JDMT/A000000051	05/09/2024	16/11/2024 & రూ.9,67,100/- (రూపాయలు తొమ్మిది లక్షల, అరవై ఏడు వేల, ఒక వంద మాత్రమే)
	క్రియేట్ చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ:- ఇంటి నెం.4-90/డబ్ల్యూఎస్/385 మొత్తం, భూమి విస్తీర్ణం : 80.0 చదరపు అడుగులు లేదా 66.88 చ.మీటర్లు, ఎ.సి.సి. యొక్క ప్లింత్ ఏరియా : 300.0 చ.అడుగులతోపాటు, గ్రామకంఠం వద్ద ఉన్నది, మల్లంపేట గ్రామం యొక్క ఇందిరమ్మ కాలనీ, దుండిగల్-గండిమైసమ్మ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.,మరియు సరిహద్దులు ఈ విధంగా:- ఉత్తరం : 25' వెడల్పు రోడ్, దక్షిణం: ఇంటి నెం.4-90/డబ్ల్యూఎస్/375, తూర్పు : పొరుగువారి ఇల్లు, పడమర: 4-90/డబ్ల్యూఎస్/286.		
7	1. శ్రీ.ఆరోకియాస్వామి శౌరి రాజన్ మేరీ .... ఋణగ్రహీత, 2. సునీతా మేరీ ....సహ-ఋణగ్రహీత, ఇద్దరి నివాసం: ఇ.నెం.5-10-48, గ్రౌండ్ ఫ్లోర్, బ్యాండ్‌లైన్స్, నౌబాత్ పహాడ్ సమీపంలో, ఎల్‌బి స్టేడియం ఎదురుగా, ఖైరతాబాద్, హైదరాబాద్-500004., LAN: AP/HDB/LBNG/A000000280 & CO/CPC/CPCO/A000000006	05/11/2024	16/11/2024 & రూ.30,74,070/- (రూపాయలు ముప్పై లక్షల, డెబ్బై నాలుగు వేల, డెబ్బై మాత్రమే)
	క్రియేట్ చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ:- ఫ్లాట్ నెం.201 మొత్తం మరియు భాగం, మున్సిపల్ నెం.10-1-834/201(పిటిఐ నెం.1071015386) కలిగియున్నది, "రోజ్ హౌస్" యొక్క రెండో అంతస్తుపై, విస్తీర్ణం: 777 చ.అడుగులు,కామన్ ఏరియాతో కలిపి, అవిభాజ్య భూమిలో వాటా 30.0 చ.గజాలతోపాటు, మొత్తం 464.0 చ.గజాల నుంచి, మున్సిపల్ నెం.10-1-834 కలిగిన ప్రాంగణంలో, ఎ.సి. గార్డ్స్ వద్ద ఉన్నది, చింతల్ బస్తి, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం మరియు సరిహద్దులు ఈ విధంగా :- ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: స్టెయిర్ కేసు మరియు కారిడార్, తూర్పు:కారిడార్ మరియు ఫ్లాట్ నెం.202, పడమర: ఓపెన్ టు స్కై.		
8	1. శ్రీ. గణేశ్ ఎర్ర .... ఋణగ్రహీత, 2. శ్రీమతి. సూర్యకళ ఎర్ర ....సహ-ఋణగ్రహీత, ఇద్దరి నివాసం: ఇ.నెం.2-135/ఎ, గోకారం, వలిగొండ, యాదాద్రి భువనగిరి, తెలంగాణ-508252., LAN: AP/HDB/LBNG/A000000463	05/11/2024	16/11/2024 & రూ.10,07,396/- (రూపాయలు పది లక్షల, ఏడు వేల, మూడు వందల తొంభై ఆరు మాత్రమే)
	క్రియేట్ చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ:- రెసిడెన్షియల్ ఇ.నెం. 4 126/1 (అస్సెస్‌మెంట్ నెం.647) మొత్తం, ఇటుక గోడలు మరియు ఆర్.సి.సి. పైకప్పు ఏరియా 850 చ.అడుగులు(బిల్ట్-అప్ ఏరియా మరియు ఓపెన్ ప్లేస్‌తో కలిపి), విస్తీర్ణం : 242.00 చ.గజాలు లేదా 202.31 చ.మీటర్లకు సమానం, గ్రామ కంఠం వద్ద ఉన్నది, గోకారం గ్రామం, వలిగొండ మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.,మరియు సరిహద్దులు ఈ విధంగా :-ఉత్తరం: ఎర్ర యెల్లయ్య యొక్క ఇల్లు, దక్షిణం: ఎర్ర సత్తయ్య యొక్క ఇల్లు, తూర్పు: సి.సి. రోడ్, పడమర: సి.సి. రోడ్.		
9	1. శ్రీమతి. లలిత కటకం .... ఋణగ్రహీత, 2. శ్రీ. ఆకాశ్ కటకం ....సహ-ఋణగ్రహీత, ఇద్దరి నివాసం: ఎల్ఐజి-156, 3వ అంతస్తు, 7-ఫేజ్, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, మేడ్చల్-మల్కాజ్‌గిరి, తెలంగాణ-500072., LAN: AP/HDB/SCDB/A000000090	05/11/2024	16/11/2024 & రూ.27,09,724/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల, తొమ్మిది వేల, ఏడు వందల ఇరవై నాలుగు మాత్రమే)
	క్రియేట్ చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ:- ఫ్లాట్ నెం. 201 మొత్తం, (రెండో అంతస్తులో), ఇ.నెం.1-97/201, (పిటిఐఎన్ నెం.1266200348), 750 చ.అడుగుల బిల్ట్ అప్ ఏరియాతోపాటు (కామన్ ఏరియాతో కలిపి) మరియు 80 చ.అ.ల కారు పార్కింగ్, అవిభాజ్య భూమిలో వాటా 27.33 చ.గజాలతోపాటు, (మొత్తం విస్తీర్ణం : 164 చ.గజాల నుంచి) "రెడ్డి నిలయం" యొక్క గ్రామకంఠం లోపల, నిజాంపేట గ్రామం వద్ద ఉన్నది, బాచుపల్లి మండలం,మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు సరిహద్దులు :-ఉత్తరం: 6' వెడల్పు కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు:ఓపెన్ టు స్కై, పడమర: ఫ్లాట్ నెం.202.		
10	1. శ్రీ. జయకుమార్ రామిశెట్టి .... ఋణగ్రహీత, 2. శ్రీమతి. శివనాగలక్ష్మి రామిశెట్టి ....సహ-ఋణగ్రహీత, ఇద్దరి నివాసం: ఫ్లాట్ నెం. 412, శ్రీసాయి అనురాగ్ న్యూటౌన్ ఫేజ్-2, తూముకుంట, షామీర్‌పేట మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500078., LAN; AP/HDB/TRKP/A000000068 & CO/CPC/CPOF/A000003705.	05/10/2024	16/11/2024 & రూ.46,01,996/- (రూపాయలు నలభై ఆరు లక్షల, ఒక వేయి, తొమ్మిది వందల తొంభై ఆరు మాత్రమే)
	క్రియేట్ చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ:- ఫ్లాట్ నెం. 105 మొత్తం, మొదటి అంతస్తులో, "ఎస్.కె.రెసిడెన్సీ" గా తెలిసిన కాంప్లెక్స్‌లో, 1170.0 చ.అడుగుల బిల్ట్ అప్ ఏరియాతోపాటు(కామన్ ఏరియా & ఒక కారు పార్కింగ్ ఏరియా 100 చ.అడుగులతో కలిపి), అవిభాజ్య భూమిలో వాటా 44.50 చ.గజాలు, మొత్తం విస్తీర్ణం : 2136.22 చ.గజాల నుంచి, సర్వే నెం.93 యొక్క పార్ట్‌లో, తూముకుంట గ్రామం & మున్సిపాలిటీ వద్ద ఉన్నది,షామీర్‌పేట మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు సరిహద్దులు ఈ విధంగా:- ఫ్లాట్ యొక్క సరిహద్దులు:- ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై., భూమి యొక్క సరిహద్దులు:- ఉత్తరం: 30' వెడల్పు రోడ్, దక్షిణం: ఎం/ఎస్. అనురాగ్ ఇన్‌ఫ్రా-ప్రాజెక్ట్స్ యొక్క భూమి, సర్వే నెం.93లో, తూర్పు :ఎం/ఎస్. అనురాగ్ ఇన్‌ఫ్రా-ప్రాజెక్ట్స్ యొక్క భూమి, సర్వే నెం.93లో, పడమర: ఎం/ఎస్. అనురాగ్ ఇన్‌ఫ్రా-ప్రాజెక్ట్స్ యొక్క భూమి, సర్వే నెం.93లో.		

పైన పేర్కొన్న ఋణగ్రహీతలకు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ తేది నుండి 60రోజుల్లోపు బాకీపడిన మొత్తాలను చెల్లించమని సూచిస్తున్నాం. విఫలం చెందితే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 నియమాల ప్రకారం పైన పేర్కొన్న తేదిన సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ తేది నుండి 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు చేపట్టబడును.

తేది: 27.11.2024, ప్రదేశం: హైదరాబాద్.

సం/- అధీకృత అధికారి, హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

---

pnb Housing Finance Limited — Ghar Ki Baat

రిజిస్టర్డ్ కార్యాలయం: 9వ అంతస్తు, అంత్రిక్ష భవన్, 22, కెజి మార్గ్, న్యూ ఢిల్లీ-110001. Ph:- 011-23357171, 23357172, 23705414, Website: www.pnbhousing.com
హైదరాబాద్ కార్యాలయం: పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఎంఐజిహెచ్ నెం.15-24-173, రోడ్ నెం.1, కెపిహెచ్‌బి కాలనీ, రెండో అంతస్తు, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2)తో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) ప్రకారం నేటి తేదీ నాటికి సవరించబడిన నిబంధనల ప్రకారం ప్రకటన

[illegible]

లోన్ అకౌంట్ నెంబర్	ఋణగ్రహీత & సహ ఋణగ్రహీత(లు) యొక్క పేరు/చిరునామా	హామీదారుడు/ల యొక్క పేరు & చిరునామా	తనఖాపెట్టిన ఆస్తి/స్తులు	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు తేది నాటికి బకాయి ఉన్న మొత్తం
NHL/HYDL/0119/642461, బి.ఓ.: హైదరాబాద్	శ్రీ టి.సంతోష్ కుమార్, తండ్రి: టిసి తంగవేలు, డోర్ నెం.13 9 78, పాండురంగా నగర్, మోతి నగర్, సనత్ నగర్, బాలానగర్, హైదరాబాద్, తెలంగాణ-500018. మరో చిరునామా: [illegible] ప్రైవేట్ లిమిటెడ్, 303, [illegible], సర్వే నెం.12, కొండాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500032. శ్రీమతి [illegible], భర్త: టి.సంతోష్ కుమార్, డోర్ నెం.13 9 78, పాండురంగా నగర్, మోతి నగర్, సనత్ నగర్, బాలానగర్, హైదరాబాద్, తెలంగాణ-500018. ఇరువురి నివాసం: ఫ్లాట్ నెం.206, రెండో అంతస్తు, ఇంటి నెం.7/1/201, 203, 205, [illegible] ఎన్‌క్లేవ్, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500018.	వర్తించదు	ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.206, మున్సిపల్ నెం.7-1-201 నుంచి 203, 205 నుంచి 207/206, (పిటిఐఎన్ నెం.1100728404), రెండో అంతస్తు, "[illegible] ఎన్‌క్లేవ్" విస్తీర్ణం 1910చ.అ. (కారు మరియు స్కూటర్ పార్కింగ్‌తో పాటుగా) రెండింటిని కలుపుకొని అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 50చ.గ. మొత్తం స్థలం విస్తీర్ణం 300చ.గ. మున్సిపల్ పరిధిలోని నివాసం యొక్క ఇంటి నెం.7-1-205, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం మరియు హద్దులు: స్థలం యొక్క హద్దులు: ఉత్తరం: పొరుగువారు, దక్షిణం: ఇంటి నెం.7-1-205/1, తూర్పు:15 అడుగుల వెడల్పు దారి, పడమర: 15 అడుగుల వెడల్పు దారి. ఫ్లాట్ నెం.206 యొక్క హద్దులు: ఉత్తరం:ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్ మరియు ఫ్లాట్ నెం.205, పడమర: కారిడార్.	13/11/2024	రూ.83,64,484.20/- (రూపాయలు ఎనభై మూడు లక్షల అరవై నాలుగు వేల నాలుగు వందల ఎనభై నాలుగు మరియు ఇరవై పైసలు మాత్రమే) తేది: 13-11-2024 తేది నాటికి బకాయి
HOU/HYD/0118/485032, బి.ఓ.: హైదరాబాద్	శ్రీ నాగరాజు పట్నోజు, తండ్రి: వెంకటేశ్వర్లు పట్నోజు, ఫ్లాట్ నెం.407,4వ అంతస్తు, పద్మాక్షి హైట్స్, పద్మాక్షి కాలనీ, హన్మకొండ, తెలంగాణ, వరంగల్-506001. మరో చిరునామా: [illegible] ఇండియా హెూల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇంటి నెం.6 3 891 892, రెండో అంతస్తు, రాజ్ భవన్ రోడ్డు, సోమాజిగూడ, హైదరాబాద్,తెలంగాణ-500082. శ్రీమతి పట్నోజు భవాని,భర్త: నాగరాజు పట్నోజు, డోర్ నెం.13 9 78, పాండురంగ నగర్, మోతి నగర్, సనత్ నగర్, బాలానగర్, హైదరాబాద్, తెలంగాణ-500018. ఇరువురి నివాసం: సర్వే నెం.130/ఎ, దేశాయ్‌పేట్ రెవెన్యూ డిపార్ట్‌మెంట్, వరంగల్, తెలంగాణ-506006.	వర్తించదు	ఆస్తికి సంబంధించి ఓపెన్ ప్లాట్ యొక్క విస్తీర్ణం 331.50చ.గ. లేదా 277.16చ.మీ. సర్వే నెం.130/ఎ, దేశాయ్‌పేట్ రెవెన్యూ గ్రామం, వరంగల్ సిటీ, మండలం మరియు అర్బన్ జిల్లా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, రిజిస్ట్రేషన్ జ్యూరిస్డిక్షన్ వరంగల్ జిల్లా, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వరంగల్ (ఆర్‌ఓ) మరియు దీని యొక్క హద్దులు: తూర్పు:40-0" వెడల్పు రోడ్డు, పడమర: హెచ్.శోభా దేవి యొక్క ఇంటి నెం.22-8-155/4/3, ఉత్తరం: వెండర్ యొక్క ఓపెన్ ప్లాట్, దక్షిణం: విక్రేత యొక్క ఓపెన్ ప్లాట్.	13/11/2024	రూ.33,16,359.64/- (రూపాయలు ముప్పై మూడు లక్షల పదహారు వేల మూడు వందల యాభై తొమ్మిది మరియు అరవై నాలుగు పైసలు మాత్రమే) తేది: 13-11-2024 తేది నాటికి బకాయి
HOU/UPL/0821/904523, బి.ఓ.: ఉప్పల్	శ్రీ కర్రవంటి రాజేష్, తండ్రి: సురేష్ కర్రవంటి, ఇంటి నెం.10 19/28/1, రవీందర్ నగర్ కాలనీ, నాగారం, హైదరాబాద్, తెలంగాణ-500083,మరో చిరునామా: రైల్ వికాస్ నిగం లిమిటెడ్, 103, సికింద్రాబాద్, ఎస్‌డి రోడ్డు, హైదరాబాద్, తెలంగాణ-500003. శ్రీమతి [illegible], భర్త: కర్రవంటి రాజేష్, ఇంటి నెం.10 19/28/1, రవీందర్ నగర్ కాలనీ, నాగారం, హైదరాబాద్, తెలంగాణ-500083,మరో చిరునామా: రైల్ వికాస్ నిగం లిమిటెడ్, 103, సికింద్రాబాద్, ఎస్‌డి రోడ్డు, హైదరాబాద్, తెలంగాణ-500003. ఇరువురి నివాసం: ఫ్లాట్ నెం.44, వార్డు నెం.2, బ్లాక్ నెం.1, లక్ష్మీ నర్సింహ స్వామి కాలనీ, నాగోల్ ఓల్డ్ విలేజ్,ఉప్పల్ మండలం, జిహెచ్ఎంసి పరిధి, ఎల్‌బి నగర్ సర్కిల్, మేడ్చల్-మల్కాజ్‌గిరి,హైదరాబాద్, తెలంగాణ-500068.	వర్తించదు	ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.44, సర్వే నెం.81/ఆర్‌యు, విస్తీర్ణం 167చ.గ. లేదా 139.61 చ.మీ. వార్డు నెం.2, బ్లాక్ నెం.1, లక్ష్మీ నర్సింహ స్వామి కాలనీ, నాగోల్ ఓల్డ్ విలేజ్, ఉప్పల్ మండలం, జిహెచ్ఎంసి పరిధి, ఎల్‌బి నగర్ సర్కిల్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.45, దక్షిణం: ఫ్లాట్ నెం.43, తూర్పు: ఫ్లాట్ నెం.38, పడమర: 30' వెడల్పు రోడ్డు.	13/11/2024	రూ.29,80,039.20/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల ఎనభై వేల ముప్పై తొమ్మిది మరియు ఇరవై పైసలు మాత్రమే) తేది: 13-11-2024 తేది నాటికి బకాయి

ప్రదేశం: హైదరాబాద్, తేది:27-11-2024

అధీకృత అధికారి, (మెసర్స్ పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

లేబర్ కోడ్స్ అమలు చేస్తే.. కార్మికుల సత్తా చూపిస్తాం

కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు నశించాలి

ప్రజల సొమ్ము కాజేసిన అదానీని అరెస్టు చేయాలి : సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

- జాతీయ కార్మికసంఘాలు, కిసాన్ సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట నిరసనలు
- ములుగు ధర్నాలో కడియం శ్రీహరి



నవతెలంగాణ-సంగారెడ్డి/విలేకరులు

లేబర్ కోడ్స్, వెనక్కి తీసుకున్న రైతు నల్లచట్టాలు, తదితర విధానాలను అమలు చేసేందుకు కేంద్రం పూనుకుంటుందని, వాటిని అమలు చేస్తే రైతు, కార్మికుల సత్తా చూపిస్తామని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు హెచ్చరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు, కిసాన్ సంయుక్త మోర్చా, వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో కలెక్టరేట్ల ఎదుట నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలో జరిగిన నిరసనలో చుక్క రాములు పాల్గొన్నారు. ముందుగా పట్టణంలోని కేవల్ కిషన్ భవన్ నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు ప్రదర్శనగా వచ్చి కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులు హరిస్తూ కార్పొరేట్ శక్తులు, పెట్టుబడిదారులకు అనుకూలంగా దురుసుగా నిర్ణయాలు చేస్తున్నారని విమర్శించారు. అందులో భాగంగా కార్మిక చట్టాలను కుదించి 4 లేబర్ కోడ్లు తెచ్చిందన్నారు. ఈ కోడ్‌లను 2025 ఏప్రిల్ నుంచి అమలు చేస్తామని చెబుతున్నారని తెలిపారు. పదేండ్ల కాలంలో ధరలు పెంచడం తప్ప కార్మికులకు వేతనాలు పెంచారా అని ప్రశ్నించారు. అదానీ ఆస్తుల పెంచడం తప్ప ప్రజల కోసం, కార్మికుల కోసం ఏరోజూ ఆలోచించలేదని విమర్శించారు. పోరాడుతున్న కార్మికుల పైన, ప్రజల పైన, రైతుల పైన ఉక్కు పాదం మోపిన మోడీ.. అదానీ తప్పు చేస్తే ఎందుకు అరెస్టు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దుయ్యబట్టారు. యూపీఏ ప్రభుత్వం ఉన్నప్పుడు వామపక్షాల సహకారంతో ఉపాధి హామీ చట్టాన్ని తెచ్చి పేదల కడుపు నింపడానికి ప్రయత్నిస్తే ఈ బీజేపీ ప్రభుత్వం ఉపాధిని తగ్గించి పేదల పొట్ట కొడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్, ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.మల్లేష్, జి.సాయిలు, రైతు సంఘం నాయకులు జయరాజు, రాజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నర్సింలు, ప్రజాసంఘాల నాయకులు, వివిధ యూనియన్ల నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో ఆటో కార్మికులు ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. మెదక్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, చౌరస్తాలో ఆందోళన నిర్వహించారు. కొడంగల్‌లో కాడ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశావర్కర్లు కాడ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. పరిగిలో వ్యకాస ఆధ్వర్యంలో హైదరాబాద్-బీజాపూర్ నేషనల్ హైవేపై రాస్తారోకో నిర్వహించారు. ఆమనగల్లు పట్టణంలోని హైదరాబాద్-శ్రీశైలం రహదారిపై రైతులు, కార్మికులు నిరసన తెలిపారు. హనుమకొండ జిల్లాలో ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ ధర్నా చేపట్టారు. లోపలికి వెళ్లడానికి ప్రయత్నించిన రైతులు, కార్మికులను పోలీసులు అడ్డుకున్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. జనగామ పట్టణంలోని స్థానిక ఆర్టీసీ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నాలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని సంఘీభావం తెలిపి మాట్లాడారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నికరంగా పోరాడుతున్నది ఎర్రజెండా సంఘాలు మాత్రమేనని అన్నారు. ఈ పోరాటాల్లో కలిసికట్టుగా పనిచేద్దామని చెప్పారు.

కరీంనగర్‌లోని స్థానిక గీత భవన్ చౌరస్తాలో దిష్టిబొమ్మ దహనం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. పెద్దపల్లి జిల్లాలో రామగిరి, సుల్తానాబాద్, గోదావరిఖని, మంథనిలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిరసన చేపట్టారు. ఖమ్మం కల్టెరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రాజీవ్‌గాంధీ ఆడిటోరియం నుంచి ధర్నా చౌక్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్యాలయం ఎదుటనున్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వ బీజేపీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ధర్నాచౌక్‌లో ఆందోళన చేపట్టారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ టౌన్ నుంచి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని గద్వాల పట్టణం పాత బస్టాండ్ వద్ద ధర్నా చేపట్టారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన చేశారు.



జమ్మూలో రాష్ట్ర హోదా పునరుద్ధరించాలి

ప్రజాసమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీస్తాం: సీపీఐ(ఎం)ఎమ్మెల్యే వై.తరిగామి

జమ్మూ: జమ్మూలో రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. ఆ రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) ఎమ్మెల్యే వై. తరిగామి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు పట్టించుకోని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) పోరాటం చేస్తుందన్నారు. జమ్మూలో ఏర్పడిన ప్రజాప్రభుత్వం సకాలంలో సమస్యలు పరిష్కరించేలా దృష్టిసారించాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో అరుణపతాకాలతో జనం తరలివచ్చారు.

అదానీ గ్రూప్‌లో పెట్టుబడులు పెట్టం

ఫ్రాన్స్ సంస్థ నిర్ణయం



పారిస్ : మోసం, ముడుపుల ఆరోపణలతో అమెరికా న్యాయస్థానంలో ఛార్జిషీటును ఎదుర్కొంటున్న అదానీ గ్రూప్‌లో కొత్తగా పెట్టుబడులు పెట్టబోమని ఫ్రెంచ్ చమురు, సహజ వాయువు కంపెనీ 'టోటల్ ఎనర్జీస్' ప్రకటించింది. అవినీతి ఏ రూపంలో జరిగినా దానిని అంగీకరించబోమని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో కంపెనీ స్పష్టం చేసింది. అవినీతిపై విచారణ జరుగుతున్న విషయాన్ని అదానీ గ్రూప్ తనకు తెలియజేయలేదని చెప్పింది. 'అదానీ గ్రూప్ ఎగ్జిక్యూటివ్‌లపై వచ్చిన ఆరోపణలు, వాటి పరిణామాలపై స్పష్టత వచ్చే వరకూ ఆ కంపెనీల్లో కొత్తగా పెట్టుబడులు పెట్టబోము' అని టోటల్‌ఎనర్జీస్ తేల్చి చెప్పింది. అమెరికా ప్రాసిక్యూటర్లు న్యూయార్క్ కోర్టులో అదానీలపై ఛార్జిషీటు దాఖలు చేసిన కొద్ది రోజులకే ఫ్రాన్స్ కంపెనీ నుండి ఈ ప్రకటన వెలువడింది. ఆరోపణలకు సంబంధించి గౌతమ్ అదానీ, సాగర్ అదానీలపై న్యాయమూర్తి అరెస్ట్ వారంట్లు కూడా జారీ చేశారు.

అదానీ గ్రూపులోని అతి పెద్ద విదేశీ ఇన్వెస్టర్లలో టోటల్‌ఎనర్జీస్ ఒకటి. లిక్విఫైడ్ సహజ వాయువు వ్యాపారాన్ని అభివృద్ధి చేసేందుకు ఈ రెండు కంపెనీలు 2018లోనే ఒప్పందం కుదుర్చుకున్నాయి. 2021 జనవరిలో అదానీ గ్రీన్ ఎనర్జీలో టోటల్‌ఎనర్జీస్ 19.75 శాతం వాటాలు కొనుగోలు చేసింది. అదానీ టోటల్ గ్యాస్ లిమిటెడ్‌లో 37.4 శాతం వాటాలను, అదానీ గ్రీన్ ఎనర్జీతో కుదుర్చుకున్న మూడు పునరుద్పాదక ఉమ్మడి భాగస్వామ్యాలలో 50 శాతం వాటాలను కూడా కలిగి ఉంది. ఆయా కంపెనీల్లో వాటాదారుగా తన ప్రయోజనాల పరిరక్షణ కోసం అవసరమైన చర్యలన్నీ తీసుకుంటానని టోటల్‌ఎనర్జీస్ తెలిపింది. కాగా టోటల్‌ఎనర్జీస్ ప్రకటన తర్వాత అదానీ గ్రీన్ ఎనర్జీ వాటాల విలువ 11.3 శాతం పడిపోయింది.

మహారాష్ట్రలో హైడ్రామా

మహాయుతిలో కుదరని ఏకాభిప్రాయం

ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా శిండే



ముంబయి : మహారాష్ట్రలో రాజకీయ హైడ్రామా కొనసాగుతోంది. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే మంగళవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను కలిసి తన రాజీనామా లేఖను అందజేశారు. నూతన ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేసే వరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆయన షిండేను కోరారు. ఉప ముఖ్యమంత్రులు అజిత్ పవార్, దేవేంద్ర ఫడ్నవీస్ కూడా శిండే వెంట రాజ్‌భవన్‌కు వెళ్లారు. మహాయుతి కూటమిగా కలిసే ఎన్నికల్లో పోటీ చేశామని, ఇప్పటికీ కలిసే ఉన్నామని శిండే సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

ఇదిలావుండగా ముఖ్యమంత్రి పీఠంపై ఎవరు కూర్చుంటారనే విషయంపై సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. ఫడ్నవీస్‌నే ముఖ్యమంత్రిని చేయాలని బీజేపీ ఎమ్మెల్యేలు పట్టు బడుతున్నారు. ఫడ్నవీస్‌ను ముఖ్యమంత్రిని చేసేందుకు బీజేపీ కేంద్ర నాయకత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని వారు తెలిపారు. కాగా ఫడ్నవీస్‌కు సీఎం పదవి ఇచ్చే విషయంపై తమ పార్టీతో ఎవరూ సంప్రదింపులు జరపలేదని, ఇప్పటివరకూ తాము ఎవరి పేరుకూ అంగీకారం తెలుపలేదని శివసేన వర్గాలు చెప్పాయి. కాగా తనకు మద్దతుగా ఎవరూ ముంబయికి రావద్దని షిండే పార్టీ కార్యకర్తలను కోరారు. షిండేను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని శివసేన నుండి ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో ఆయన ఈ ప్రకటన చేశారు. ఏదేమైనా బీజేపీ నాయకత్వం కేంద్ర పరిశీలకుడిని నియమించి, ముంబయికి పంపిన తర్వాతే ముఖ్యమంత్రి పదవిపై స్పష్టత వస్తుందని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

విశ్వసనీయ సమాచారం ప్రకారం డిసెంబర్ 1న నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేస్తారు. ఆయనతో పాటు ఉప ముఖ్యమంత్రులు, 20 మంది క్యాబినెట్ మంత్రులు కూడా ప్రమాణస్వీకారం చేస్తారని తెలు స్తోంది. 10 మంది బీజేపీ ఎమ్మెల్యేలకు, ఆరుగురు శిండే సేన ఎమ్మెల్యేలకు, నలుగురు అజిత్ పవార్ ఎన్సీపీ ఎమ్మెల్యేలకు క్యాబినెట్ పదవులు దక్కే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి పదవిపై మంగళవారం రాత్రి లేదా బుధవారం ఉదయం స్పష్టత వస్తుందని శివసేన నాయకుడు సంజయ్ షిర్‌సత్ చెప్పారు. ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా, ఇతర బీజేపీ సీనియర్ నాయకులను సంప్రదించిన తర్వాత ఏక్‌నాథ్ శిండే, అజిత్ పవార్, ఫడ్నవీస్‌లు ముఖ్యమంత్రి అభ్యర్థిపై నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. కాగా ముఖ్యమంత్రిని ప్రకటించే విషయంలో తొందరపాటు ప్రదర్శించరాదని బీజేపీ భావిస్తోంది. ప్రస్తుతం మంత్రులకు శాఖల కేటాయింపు పైనే ఆ పార్టీ దృష్టి సారించింది.

తాజా పరిణామాలపై థాకరే సేన వ్యంగ్యాస్త్రాలు సంధించింది. శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ ముంబయిలో విలేకరులతో మాట్లాడుతూ 'బీజేపీకి భాగ స్వామ్య పక్షాలుగా ఉండడంతో శిండే సేన, అజిత్ ఎన్సీపీ పార్టీలు ముఖ్యమంత్రిని నిర్ణయించలేకపోతున్నాయి. అవి బీజేపీకి సబ్- కంపెనీలుగా మారిపోయాయి.

ముఖ్యమంత్రిని అమిత్ షా, నరేంద్ర మోడీ నిర్ణయిస్తారు.శిండే, అజిత్ పవార్‌లు తమంతట తాముగా నిర్ణ యాలు తీసుకోలేరు. ఈ రెండు పార్టీలు అమిత్, మోడీలకు బానిసలు' అని ఎత్తిపొడిచారు. మహారాష్ట్ర ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చినప్పటికీ ముఖ్యమంత్రిని నిర్ణయిం చడంలో జాప్యం జరగడం అనవసరమని పీసీసీ అధ్యక్షుడు నానా పటోలే చెప్పారు.

రాజ్యాంగం ద్వారా అందరికీ సమన్యాయం

హైకోర్టులో రాజ్యాంగ వేడుకల్లో గవర్నర్ జిష్ణుదేవ్



హైదరాబాద్ : రాజ్యాంగం ద్వారా దేశ ప్రజ లందరికీ సమాన హక్కులు సిద్ధించాయని, రాజ్యాంగం అంటే చట్టం కాదని జీవిన మార్గమని, నాగరికతకు మారుపేరని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. పౌరులకు సమ న్యాయం, స్వేఛ్ఛ, సమానత్వం, సౌభాతృత్వం వంటివి దేశ సమగ్రత, సమైక్యతకు దోహదపడుతున్నాయని అన్నారు. హైకోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా హైకోర్టు ఆవరణలో మంగళవారం జరిగిన వేడుకలకు గవర్నర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారై ప్రసంగించారు. రాజ్యాంగ పరిషత్ ఛైర్మెన్ బీఆర్ అంబేద్కర్, ఎంతో మంది ప్రముఖులు లోతైన కసరత్తు చేసిన త్యాగాల ఫలితంగా రాజ్యాంగం ఏర్పడిందన్నారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాధే ప్రసంగిస్తూ, రాజ్యాంగంలోని 21వ అధికరణ ద్వారా ప్రజలకు జీవించే హక్కు, స్వేచ్ఛ సిద్ధించిందన్నారు. ఏజీ ఎ సుదర్శన్‌రెడ్డి బార్ కౌన్సిల్ ఛైర్మెన్ ఎ నరసింహారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ రవీందర్‌రెడ్డి పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు, న్యాయమూర్తులు, న్యాయవాదులు హాజరయ్యారు. పలువురు సీనియర్ అడ్వొకేట్లకు సన్మానం జరిగింది.

క్యూబాకు బాసటగా నిలబడాలి !

- పారిస్‌లో యూరోపియన్ సంస్థల సంఘీభావ సమావేశాలు

బ్రస్సెల్స్ : క్యూబాపై అమెరికా ఆంక్షలను తక్షణమే ఎత్తివేయాలని యురోపియన్ మూవ్‌మెంట్స్ డిమాండ్ చేశాయి. క్యూబా లక్ష్యంగా సాగిస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించాయి. అమెరికా ఆంక్షలతో, పాల్పడుతున్న తప్పుడు ప్రచారంతో నలిగిపోతున్న నేపథ్యంలో క్యూబాకు సంఘీభావాన్ని ప్రకటిస్తూ నవంబరు 22-24 తేదీల్లో పారిస్‌లో యురోపియన్ దేశాలకు చెందిన సామాజిక ఉద్యమాలు, వాణిజ్య సంఘాలు, రాజకీయ సంస్థలకు చెందిన 300మందికి పైగా ప్రతినిధులు సమావేశమయ్యారు. 19వ యురోపియన్ కాంటినెంటల్ మీటింగ్ ఆఫ్ సాలిడారిటీ విత్ క్యూబా పేరుతో ఈ సమావేశం జరిగింది. క్యూబా, యురోపియన్ దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడంపై ప్రధానంగా ప్రతినిధులు దృష్టి పెట్టారు.







మీది డబులింజనైతే.. మాది త్రిబుల్ ఇంజిన్

ఉత్పత్తి శక్తులు ఏకమవుతుండటం శుభపరిణామం

- అంబానీ, అదానీల కోసమే మోడీ ప్రభుత్వం
- నిర్వీర్యం దిశగా ప్రజాపంపిణీ వ్యవస్థ: వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్
- పెట్టుబడిదారీ దేశాలకు మోడీ బానిస
- ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండాతోనే మోడీ ప్రభుత్వం : కనీస వేతనాల సలహా మండలి చైర్మెన్ జనక్ ప్రసాద్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీజేపీది డబుల్ ఇంజిన్ అయితే తమది కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులతో కూడిన త్రిబుల్ ఇంజిన్ అని వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. ఆ మూడు ఉత్పత్తి శక్తులు ఏకమవుతుండటం దేశానికి శుభపరిణామం అనీ, మోడీ, అంబానీ, అదానీల భరతం పడతారని చెప్పారు. మహారాష్ట్ర ఎన్నికల్లో అంబానీ, అదానీలు బీజేపీని గెలిపించవచ్చుగానీ ఇక మునుముందు వారి పప్పులుడకవని నొక్కిచెప్పారు.

సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల జేఏసీ, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బి.వెంకట్ మాట్లాడుతూ..ప్రజల ఓట్లతో గెలిచి గద్దెనెక్కిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అంబానీ, అదానీల కోసమే పాలన చేస్తున్నదని విమర్శించారు. దేశంలో ప్రజాపంపిణీ వ్యవస్థను, ఎఫ్‌సీఐని నిర్వీర్యం చేస్తున్నదనీ, అందులో భాగంగానే దేశంలో ఐదు కోట్లకుపైగా రేషన్‌కార్డులను మోడీ సర్కారు తొలగించిందని విడమర్చి చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల కొనుగోలు శక్తి పడిపోతున్నదనీ, నేషనల్ క్రైమ్ బ్యూరో రిపోర్టు ప్రకారమే దేశంలో 5,900కిపైగా వ్యవసాయ కార్మికులు చనిపోవడం దీనికి ఉదాహరణ అని చెప్పారు. ప్రజల్లో కొనుగోలు శక్తి పడిపోయినప్పుడు దేశాభివృద్ధి ఎలా సాధ్యమవుతున్నదని ప్రశ్నించారు.

ఉపాధి హామీ చట్టానికి మోడీ సర్కారు క్రమంగా బడ్జెట్‌లో నిధులను తగ్గిస్తున్న తీరును వివరించారు. కనీస వేతనాల సలహా మండలి చైర్మెన్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ..పార్లమెంట్‌లో రైతులు, కార్మికుల పక్షాన మాట్లాడేవారికి చోటు లేకుండా చేయాలనే కుట్ర జరుగుతున్నదని చెప్పారు. మోడీ పాలన అంతా ఆర్‌ఎస్‌ఎస్ అజెండాతోనే నడుస్తున్నదనీ, దాని నేపథ్యమేంటి? స్వాతంత్ర్య ఉద్యమం జరుగుతుంటే అది బ్రిటీషర్లకు ఏవిధంగా సాగిలపడింది? అది ప్రజలను ఎలా అణిచి ఉంచాలంటున్నది? తదితరాలను తెలుసుకోవాల్సిన బాధ్యత నేటి యువత, ప్రజలపై ఉందని నొక్కి చెప్పారు. అప్పుడే దాని విధానాలను తిప్పికొట్టే చైతన్యం వస్తుందన్నారు. ఢిల్లీలో 700 మందికిపైగా రైతులు చనిపోతే తమ దగ్గర లెక్కలు లేవని ప్రధాని చెప్పటం దుర్మార్గమన్నారు. కార్మికుల హక్కుల కోసం మాట్లాడితే దేశద్రోహులు అనే ముద్ర వేస్తున్న పరిస్థితి నెలకొందని చెప్పారు. పెట్టుబడిదారులు 21 లక్షల కోట్ల రూపాయలను ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయే అవకాశాన్ని మోడీ సర్కారు కల్పించిందని ఆరోపించారు. పెట్టుబడిదారీ దేశాలకు మోడీ బానిస అని విమర్శించారు. పెట్టుబడి దారుల కొడుకుల పెండ్లీలకు, మనువళ్లు పుడితే ఇస్తున్న ప్రచారాన్ని ప్రజా సమస్యలకు మీడియా ఇవ్వకపోవడాన్ని తప్పుబట్టారు. రాష్ట్రంలో 12 ఏండ్లుగా నిత్యావసర సరుకుల ధరలు 300 శాతం పెరిగినా కనీస వేతనాలను సవరించలేదన్నారు. కనీస వేతనాలు సవరిస్తేనే బోర్డు చైర్మెన్ పదవి తీసుకుంటానని సీఎం, మంత్రులకు స్పష్టంగా చెప్పానని గుర్తుచేశారు.

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు, సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్లు టి.సాగర్, పశ్యపద్మ, వి.ప్రభాకర్, విస్సా కిరణ్, కోటేశ్వరరావు, టీయూసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, జనార్ధన్(ఐఎఫ్‌టీయూ) మాట్లాడుతూ..రైతు, వ్యవసాయ కూలీలు, కార్మికుల ఐక్యతను సాధించడానికి ఎక్కువ సంఘాలను కలుపుకుని పోవాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. రైతులకు కనీస మద్దతు ధరల చట్టం కోసం కొట్లాడాలని పిలుపునిచ్చారు. రైతులకు సీ2+50 శాతం మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వరంగ సంస్థలను, వ్యవసాయాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టడానికి జరుగుతున్న చర్యలను అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని నొక్కి చెప్పారు.

కార్మిక కోడ్‌లను తీవ్రంగా ప్రతిఘటించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. నాగన్నగౌడ్ (ఐఎన్‌టీ యూసీ), ఎండీ.యూసుఫ్ (ఏఐటీయూసీ), టి.సాగర్(తెలంగాణ రైతు సంఘం) అధ్యక్షవర్గంగా వ్యవహరించిన ఈ ధర్నాలో బొంతల చంద్రారెడ్డి, పి.జంగారెడ్డి (తెలంగాణ రైతు సంఘం), జె.వెంకటేశ్, భూపాల్ (సీఐటీయూ), ఆదిల్ రషీద్ (కిసాన్‌సెల్), ఆర్‌డీ చంద్రశేఖర్, విజయ్‌కుమార్‌యాదవ్ (ఐఎన్‌టీ యూసీ), అనురాధ (ఐఎఫ్‌టీయూ), ఎస్.ఎల్.పద్మ (టీయూసీఐ), నరసింహ (ఏఐటీయూసీ), తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

'ఆమె'కు ఇంట్లోనూ హింసేనా..?



కుటుంబం..ఓ ధైర్యం. ప్రేమకు పునాది. 'నా' అనే వారు ఉన్నారని చెప్పుకునే ఓ భరోసా. అలాంటి కుటుంబమే నేడు స్త్రీలపై జరుగుతున్న హింసకు నెలవవుతోంది. ఐక్యరాజ్యసమితి తాజా నివేదికలో దీన్ని స్పష్టం చేసింది. ఇటీవలె ఐరాస కొన్ని లెక్కలు విడుదల చేసింది. గతేడాది సగటున రోజుకు నూటనలభై మంది మహిళలు, బాలికలు వారి భాగస్వాములో, బంధువుల చేతుల్లోనో మరణించారని ఆ నివేదికలు తేల్చిచెప్పాయి. సరిగ్గా ఇరవై ఏండ్ల కిందట కూడా ఐరాస మహిళలపై జరుగుతున్న హింస గురించి ఇలాగే ఆందోళన వ్యక్తం చేసింది. ఏండ్లు గడుస్తున్నా పరిస్థితిలో ఏమాత్రం మార్పు లేదు సరికదా హింస మరింత పెరిగింది. అంటే ఈ భూమిపై మహిళ మనుగడ ఎంతటి ప్రమాదంలో ఉందో దీన్ని బట్టి అర్థమవుతోంది. అందునా ఇల్లే ఆమెకు అత్యంత ప్రమాదకరమైన ప్రదేశంగా మారిపోయింది.

> ఈ హింసకు పురుషాధిక్య భావజాలం ఓ కారణమైతే.. స్త్రీ కూడా సాటి మనిషే అనే అవగాహన కల్పించడంలో, మహిళల ప్రాథమిక హక్కులను రక్షించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవ్వడం ప్రధాన కారణాలుగా చెప్పుకోవచ్చు. సమానత్వం గురించి మాట్లాడకపోగా 'స్త్రీ పుట్టిందే మగవాడికి సేవ చేసేందుకు. భర్త తిట్టినా కొట్టినా మౌనంగా భరించాల్సిందే. పొరపాటున ఎదిరించి మాట్లాడితే ఆ ఆడది అసలు పతివ్రతే కాదు' అని చెప్పే మనుధర్మ శాస్త్రాన్ని నేటి బీజేపీ పాలకులు పరమ పవిత్రంగా పూజిస్తున్నారు. భుజాలకెత్తుకొని మరీ ప్రచారం చేస్తున్నారు. కట్టుబాట్లు, సంప్రదాయాల పేరిట మహిళలను ఇంకా పురుషాధిక్య సంకెళ్లకే పరిమితం చేస్తున్నారు.

'జీవితమే పెనుమంటలు చెలరేగే ఓ మేలిముసుగు' అని స్వాతంత్ర సమర యోధురాలు సరోజినీనాయుడు అన్నట్టు ఆ మేలిముసుగుల కింద దగ్ధమవుతున్న మహిళలు ఎందరో! ఐరాస నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ప్రతి మహిళా, ప్రతిచోటా తన జీవిత కాలంలో ఏదో ఒక దశలో లైంగికదాడులకో, వేధింపులకో, శారీరక, మానసిక హింసకో గురవుతోంది. ఇక బాలికల్లో ప్రతి నలుగురిలో ఒకరు హింసకు బాధితులుగా నిలుస్తున్నారు. అందుకే 'ఏ స్త్రీలు తమను తామే కాపాడు కుంటారో వారే సురక్షితంగా ఉన్నట్టు' అని వందేండ్ల కిందటే బండారు అచ్చమాంబ అన్నారు.

యుఎన్ వుమెన్, యుఎన్ ఆఫీస్ ఆఫ్ డ్రగ్స్ అండ్ క్రైమ్ అనే రెండు సంస్థల తాజా నివేదికల ప్రకారం 2023లో ప్రపంచ వ్యాప్తంగా 51,100 మంది మహిళలు కుటుంబ సభ్యుల చేతిలో ప్రాణాలు కోల్పోయారు. అంటే ప్రతి పది నిమిషాలకు ఓ మహిళ తాను నమ్మిన, తనకు కావాల్సిన, తనను కాపాడాల్సిన వారి చేతుల్లోనే బలైపోయింది. అందుకే 'క్షమించొద్దు... మహిళల పట్ల హింసను నిర్మూలించేందుకు చేతులు కలుపుదాం' అంటూ ఐరాస పిలుపునిచ్చింది. స్త్రీల పట్ల దాష్టికాలు ప్రధానంగా సామాజిక, కుటుంబ, రాజ్యహింస రూపంలో జరుగుతున్నాయి. ఇవి తరతరాలుగా కొన సాగుతూనే ఉన్నాయి. అలాగే పేద రికం, మద్యపానం, మూఢ నమ్మకాలు... ఇవన్నీ కలిసి తల్లిదండ్రుల చేతుల్లోనో, భాగస్వామి చేతుల్లోనో మహి ళలు హింసకు గురవుతూనే ఉన్నారు. ఇవిగాక సైబర్ బెదిరింపులు, అక్రమరవాణా, లైంగిక దోపిడీ వంటి సామాజిక హింసనూ మౌనంగా భరిస్తున్నారు.

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 ప్రకారం దాదాపు ముప్పై శాతం మహిళలు కుటుంబహింస బాధితులే. గర్భిణులుగా ఉన్నప్పుడు కూడా హింసను భరించారని ఆ సర్వేలు చెబుతున్నాయి. ఈ హింసకు పురుషాధిక్య భావజాలం ఓ కారణమైతే.. స్త్రీ కూడా సాటి మనిషే అనే అవగాహన కల్పించడంలో, మహిళల ప్రాథమిక హక్కులను రక్షించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవ్వడం ప్రధాన కారణాలుగా చెప్పుకోవచ్చు. సమానత్వం గురించి మాట్లాడకపోగా 'స్త్రీ పుట్టిందే మగవాడికి సేవ చేసేందుకు. భర్త తిట్టినా కొట్టినా మౌనంగా భరించాల్సిందే. పొరపాటున ఎదిరించి మాట్లాడితే ఆ ఆడది అసలు పతివ్రతే కాదు' అని చెప్పే మనుధర్మ శాస్త్రాన్ని నేటి బీజేపీ పాలకులు పరమ పవిత్రంగా పూజిస్తున్నారు. భుజాలకెత్తుకొని మరీ ప్రచారం చేస్తున్నారు. కట్టుబాట్లు, సంప్రదాయాల పేరిట మహిళలను ఇంకా పురుషాధిక్య సంకెళ్లకే పరిమితం చేస్తున్నారు. మన పాలకుల విధానాలు ఇలా ఉన్నాయి కాబట్టే వరల్డ్ ఎకనమిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) రూపొందించిన గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్ట్ - 2021 ప్రకారం మొత్తం 156 దేశాల్లో జెండర్ ఈక్వాలిటీ ఇండెక్స్‌లో ఇండియా 140వ స్థానంలో ఉంది. ఇక మూఢవిశ్వాసాలు రాజ్యమేలుతున్న మనదేశంలో అమ్మాయిల పుట్టుకే ప్రశ్నార్థకంగా మారిపోయింది. లింగ నిష్పత్తిలో తీవ్ర అసమానతలు కనిపిస్తున్నాయి. మహిళా అభివృద్ధి, సమానత్వం, సాధికారత అంటూ పాలకులు చెప్పుకుంటున్న నినాదాల్లోని డొల్లతనాన్ని ఇవి స్పష్టం చేస్తున్నాయి. మహిళలు పోరాడి సాధించుకున్న హక్కులు సైతం ఆచరణలో అమలు కాకపోవడం శోచనీయం. వాటిని అమలు చేసుకునేందుకు కూడా పోరాడాల్సిన స్థితి దాపురించడం బాధాకరం.

ఏదిఏమైనా హింసను నివారించడం, బాధితులకు రక్షణ కల్పించి, జీవితంలో నిలదొక్కుకునేందుకు సాయపడటం, దోషులను శిక్షించడం ప్రభుత్వాల ప్రథమ కర్తవ్యంగా ఉండాలి. చట్టాలు సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలి. స్త్రీ-పురుష సమానత్వ ప్రాముఖ్యం గురించి పాఠ్యాంశాల్లో చేర్చాలి. మహిళలను గౌరవించాలి అనే సంస్కృతిని విద్యార్థి దశ నుండే అబ్బాయిలకు నేర్పించాలి. అందుకు తగ్గట్టు ప్రభుత్వాలు సమగ్రమైన విధానాలను రూపొందించాలి. దేశం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందాలంటే మహిళపై జరుగుతున్న హింసను సమూలంగా నివారించాల్సిందే. అప్పుడే 'మహిళా అభివృద్ధి, సమానత్వమే సామాజిక ప్రగతికి ప్రమాణికం' అన్న అంబేద్కర్ మాటలు సార్థకయ్యేది.

పార్ట్‌టైం లెక్చరర్లను పట్టించుకోరా?



మానస
9342455451

తెలంగాణలోని విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పార్ట్‌టైమ్ అధ్యాపకులుగా పనిచేస్తున్న వారి జీవితాల్ని గత సర్కార్ తీసుకొచ్చిన సర్క్యులర్ అతలాకుతలం చేశాయి. అధిక పని గంటలు, జీతాల్లో వ్యత్యాసాలు, సెలవు దినాల్లో వేతనాల కోతల్లాంటి సమస్యల్ని సృష్టించాయి. ఇరుగు, పొరుగు రాష్ట్రాల్లో కాలానుగుణంగా జీతాలిస్తూ పనిభారాన్ని కూడా తగ్గిస్తున్నాయి. మన రాష్ట్రంలో మాత్రం పార్ట్‌టైం అధ్యాపకులను ఫుల్‌టైం పనిచేయిస్తున్న పరిస్థితి ఉంది. వారి శ్రమకు తగిన గుర్తింపు కూడా లేదు.రెగ్యులర్ ఫ్యాకల్టీతో సమానంగా అర్హతలు ఉన్నప్పటికీ, వారికి ఇస్తున్నట్టుగా వేతనాలు ఇవ్వకపోగా అధిక పనిభారం మోపడం వారికి వారికి నిత్య సమస్యగా మారింది. పార్ట్‌టైమ్ లెక్చరర్ల ఎంపిక ప్రక్రియ అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల (కాంట్రాక్టు అండ్ రెగ్యులర్) రెండూ ఒకే మాదిరిగా ఉంటుంది, ఇందులో రాత పరీక్షలు, ఇంటర్వ్యూలు, డెమో ప్రదర్శనలు కూడా ఉంటాయి. అయితే, పార్ట్‌టైమ్ లెక్చరర్లకు కేటాయించిన పని రెగ్యులర్ వారితో పోలిస్తే సమానంగా ఉంటోంది. పార్ట్‌టైం వాళ్లకు గరిష్టంగా వారానికి పదిహేను తరగతులు ఉండగా, కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌లకు వారానికి పదహారు తరగతులు ఉంటాయి. కాంట్రాక్ట్, రెగ్యులర్ వారిలాగే పార్ట్‌టైం లెక్చరర్లు పనిచేస్తున్నప్పటికీ వారికి ఇస్తున్న వేతనం, కల్పిస్తున్న ఇతర ప్రయోజనాల్లో భారీ వ్యత్యాసం ఉంటోంది. ఇది యూనివర్శిటీల్లో పనిచేస్తున్న పార్ట్‌టైమ్ ఫ్యాకల్టీల శ్రమను దోచుకోవడమే కదా.

2014 జూన్ 2న రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇతర కాంట్రాక్టు ఉద్యోగాల నియామకాలను రద్దు చేయడంతో పార్ట్‌టైం లెక్చరర్లపై ఎక్కువ ఆధారపడాల్సి వచ్చింది. ఈ విధాన మార్పు తెలంగాణలోని యూనివర్సిటీల పనితీరుపై తీవ్ర ప్రభావం చూపింది. ఖాళీగా ఉన్న ఫ్యాకల్టీ పోస్టుల బ్యాక్‌లాగ్‌ను సృష్టించడంతో పాటు పార్ట్‌టైమ్ లెక్చరర్లపై పనిభారాన్ని పెంచింది. అదనంగా, ఇది పార్ట్‌టైమ్ లెక్చరర్లకు కెరీర్ పురోగతికి పరిమిత అవకాశాలను కల్పించింది. ఎందుకంటే వారు ఇదివరకటిలా రెగ్యులర్ అండ్ కాంట్రాక్ట్ ఫ్యాకల్టీ స్థానాలకు మారడానికి అవకాశం లేదు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ముందు, రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పార్ట్‌టైమ్ లెక్చరర్లు అవసరమైన పని ప్రమాణాలకు అనుగుణంగా ఉంటే, అసిస్టెంట్ ప్రొఫెసర్(కాంట్రాక్టు) పోస్టుల కు ఆటోమేటిక్ అప్‌గ్రేడ్‌లకు అర్హులు. అయితే, రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఈ విధానాన్ని అప్పటి గవర్నమెంట్ హఠాత్తుగా మార్చేసింది. అధ్యాపకుల నియామకాలపై నియంత్రణ చేపట్టింది.కొత్త అధ్యాపకులను నియమించుకునే విశ్వవిద్యాలయాల అధికారాల్ని కూడా హరించింది. ఈ నిర్ణయాలన్నీ కూడా పార్ట్‌టైం లెక్చరర్లను, ఉన్నత విద్యారంగాన్ని ప్రమాదంలోకి నెట్టేశాయి.

రెగ్యులర్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌లతో సమానంగా పార్ట్‌టైం లెక్చరర్లకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, అధికారిక నోటిఫికేషన్‌ల కొరత వీరిని ఉద్యోగ అభద్రతలో పడేసింది. ఇటు నోటిఫికేషన్లు లేక, మరోవైపు ఖాళీలను భర్తీచేయకపోవడం వల్ల వీరు రోజంతా పనిచేయడం, కాస్త విరామం దొరక్కపోవడం మానసిక సమస్యల బారిన పడేస్తోంది. ఎంతో అంకితభావం, నిబద్ధతతో పనిచేస్తున్న పార్ట్‌టైం లెక్చరర్లను అప్‌గ్రేడ్ చేయడం పోవడం కూడా వీరి పట్ల సర్కార్ల నిర్లక్ష్యాన్ని తెలియజేస్తున్నది. ఉస్మానియా యూనివర్సిటీనే తీసుకుంటే దాదాపు 200మంది పార్ట్‌టైమ్ లెక్చరర్లు పనిచేస్తుండగా, 250కి పైగా అధ్యాపక పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. ఈ ఖాళీల్లో పార్ట్ టైమ్ లెక్చరర్లను తీసుకోవడం వల్ల రెగ్యులర్ అండ్ కాంట్రాక్టు వారిలాగే వీరు కూడా ఫుల్‌టైం పనిచేస్తున్న పరిస్థితి ఉంది.

ఈ సమస్యకు నిపుణులు,విద్యావేత్తలు ఒక ఆచరణాత్మక పరిష్కారాన్ని ప్రభుత్వానికి సూచించారు. వారానికి 15 తరగతుల పనిభారం ఉన్న పార్ట్‌టైమ్ లెక్చరర్‌లను ఇదివరకు లాగే కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు అప్‌గ్రేడ్ చేయవచ్చు. అయితే వారానికి పది తరగతుల కంటే తక్కువ పనిభారం ఉన్నవారికి ఏకీకృత మొత్తం చెల్లించవచ్చు. ఈ విధానం పార్ట్‌టైం లెక్చరర్లకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు మెరుగైన వేతనం అందించబడుతుంది. అలాగే విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల కొరతను కూడా పరిష్కరించే అవకాశముంది. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పార్ట్‌టైం లెక్చరర్లు పడుతున్న ఇబ్బందులు, జీతాల్లో వ్యత్యాసాలు, అధిక పనిగంటల భారం తగ్గించడం లాంటి అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. గత ప్రభుత్వంలో జరిగిన లోపాల్ని సరిచేసి పార్ట్‌టైం లెక్చరర్లకు ఉద్యోగ భద్రత కల్పించే బాధ్యత రేవంత్ సర్కార్‌దే. నిర్ణయాత్మక చర్యలు తీసుకుని నిరాశలో ఉన్న అధ్యాపకులను ఆదుకోవాల్సింది కూడా ప్రస్తుత ప్రభుత్వానిదే. ■

ఉరుగ్వేలో మరోసారి వామపక్ష జయకేతనం!





ఎం కోటేశ్వరరావు
8331013288

లాటిన్ అమెరికాలోని ఉరుగ్వే అధ్యక్ష, పార్లమెంటు ఎన్నికల్లో అక్కడి వామపక్ష కూటమి "విశాల వేదిక " (బ్రాడ్ ఫ్రంట్) మరోసారి విజయం సాధించింది.గతంలో 2005 నుంచి 2020వరకు అధికారంలో ఉన్న ఈ కూటమి ఐదేండ్ల క్రితం మితవాద శక్తుల చేతిలో ఓటమి పాలైంది.ఈసారి తిరిగి అధికారానికి వచ్చింది. అక్టోబరు 27న జరిగిన ఎన్నికల్లో నిబంధనల ప్రకారం 50శాతంపైగా ఓట్లు ఏ అభ్యర్థికి రాకపోవటంతో తొలి రెండు స్థానాల్లో ఉన్న వారి మధ్య నవంబరు 24న తుది ఎన్నిక జరిగింది. విశాల వేదిక కూటమి అభ్యర్థి, గతంలో చరిత్ర అధ్యాపకుడిగా, మేయర్‌గా పనిచేసిన యమండు ఆర్సి(57) 52.08శాతం ఓట్లతో గెలిచారు. తొలి రౌండులో 46.12శాతం తెచ్చుకున్నారు. పార్లమెంటు ఉభయ సభల్లో దిగువ సభ ఛాంబర్‌లో 99 డిప్యూటీల స్థానాలకు గాను ఆర్సి నాయకత్వంలోని కూటమికి 48, ఎగువ సభ సెనెట్‌లోని 30 సీట్లకు గాను 16 వచ్చాయి. తొలి రౌండులో ప్రత్యర్థులుగా ఉన్న రెండు మితవాద పార్టీల అభ్యర్థులు ఇద్దరికి కలిపినా 45.09శాతమే రావటంతో తుదిపోరులో వామపక్ష అభ్యర్థి విజయం ఖాయంగా కనిపించినప్పటికీ పోటీ తీవ్రంగా మారింది. మీడియా, ఇతర శక్తులు వామపక్ష వ్యతిరేకతను ఎంతగా రెచ్చగొట్టినప్పటికీ విశాల వేదిక విజయాన్ని అడ్డుకోలేకపోయాయి. నూతన ప్రభుత్వం 2025 మార్చి ఒకటవ తేదీన కొలువుతీరనుంది.స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వం మరోసారి విజయం సాధించింది, ఈ మార్గాన్నే పయనిద్దామంటూ తన విజయం ఖరారు కాగానే వేలాది మంది మద్దతుదార్లతో యమండు అర్సీ తన ఆనందాన్ని పంచుకున్నాడు. గత ఐదేండ్లలో తాము వామపక్ష సంఘటన కంటే ఎక్కువే చేశామని అధికారపక్ష రిపబ్లికన్ కూటమి చేసిన ప్రచారాన్ని ఓటర్లు ఆమోదించలేదు. తమ ఏలుబడిని చూసి ఐదేండ్ల కాలంలో జరిగిన కుంభకోణాలను జనం మరచిపోతారని అది భావించింది.తమను మరోసారి ఎందుకు ఎన్నుకోవాలో ఓటర్లకు చెప్పలేకపోయింది.

ఉరుగ్వే నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలి. సరైన కారణాలు చూపకుండా ఓటువేయని వారికి జరిమానా, ఇతర అనర్హతలకు గురౌతారు. దేశ జనాభా 35లక్షలుండగా పద్దెనిమిదేండ్లు దాటిన ఓటర్లు 27లక్షలు. ఇందులో 24లక్షలకు పైగా ఓటు వేశారు. ఏ అభ్యర్థి నచ్చకపోతే ఖాళీ బ్యాలట్ పత్రాలను పెట్టెల్లో వేయవచ్చు. ఒకేసారి అధ్యక్ష, పార్లమెంటు ఉభయ సభలకు ఎన్నికలు జరుగుతాయి గనుక ప్రతి ఒక్కరూ తొలి రౌండులో మూడు ఓట్లు వేయాల్సి ఉంటుంది. పార్లమెంటు ఎన్నికలు దామాషా ప్రాతినిధ్య పద్ధతిలో జరుగుతాయి. పార్లమెంటు ఎన్నికల్లో విశాల వేదిక కూటమికి 43.94శాతం ఓట్లు వచ్చాయి. రద్దయిన సభలో ఉన్న సీట్లతో పోల్చితే దిగువ సభలో 42 నుంచి 48కి, ఎగువసభలో 13 నుంచి 16కు పెరిగాయి. అధ్యక్ష పదవికి వేసిన ఓటునే ఉపాధ్యక్ష పదవి అభ్యర్థికి కూడా వర్తింపచేస్తారు. ఆ విధంగా కరోలినా కోసె ఎన్నికయ్యారు. ఎలక్ట్రికల్ ఇంజనీరైన ఆమె విద్యార్థిగా ఉన్నపుడు యువ కమ్యూనిస్టు లీగ్‌లో పనిచేశారు. తాజా ఎన్నికలలో విశాల వేదిక తరఫున ఎవరిని అభ్యర్థిగా నిలపాలన్న చర్చ వచ్చినపుడు యమందు ఆర్సి-కరోలినా పేర్లను పరిగణనలోకి తీసుకున్నారు. ఆమెను అభ్యర్థిగా నిలిపితే గ్రామీణ ప్రాంతాలలో ఓటర్లు మొగ్గుచూపకపోవచ్చని, గత ఎన్నికల్లో ఆ కారణంగానే ఫ్రంట్ ఓడిందని, ఈసారి ఆర్సితో ఆ లోపాన్ని సరి చేయాలని మాజీ అధ్యక్షుడు ముజికా సూచించటంతో ఆమెను ఉపాధ్యక్షురాలిగా నిలిపారు. గతంలో ఆమె మంత్రిగా పనిచేశారు. పార్లమెంటు దిగువ సభలో ఫ్రంట్‌కు వచ్చిన 48 సీట్లలో కమ్యూనిస్టు పార్టీకి ఐదు, సెనెట్‌లోని 16 సీట్లలో రెండు వచ్చాయి.ఉరుగ్వే మిలిటరీ నియంతలకు వ్యతిరేకంగా జరిగిన పోరుకు వామపక్ష నేత జోస్ ముజికా (88) నాయకత్వం వహించాడు. తరువాత 2010 నుంచి 15వరకు అధ్యక్షుడిగా పనిచేశాడు. పద్నాలుగు సంవత్సరాల పాటు వివిధ జైళ్ల చిత్రహింసలు, ఏకాంతవాస శిక్ష అనుభవించాడు. అధ్యక్ష పదవిని స్వీకరించిన తరువాత 90 శాతం వేతనాన్ని దేశానికే విరాళంగా ఇచ్చాడు. అంతేకాదు అధ్యక్ష భవనం నివాసం తనకు అక్కరలేదని ప్రకటించాడు. ముజికా వారసుడిగా యమండు అర్సీని పరిగణిస్తున్నారు. ఒక ద్రాక్ష తోట రైతు కుటుంబంలో జన్మించిన అర్సీ తాను కూడా ముజికా బాటలోనే పయనిస్తానని ప్రకటించాడు.

చిన్న దేశమైనప్పటికీ ఉరుగ్వే ప్రపంచానికి పెద్ద సందేశమిచ్చిందనే చెప్పవచ్చు. ఈ ఏడాది ప్రపంచంలో జరిగిన అనేక ఎన్నికలలో అధికారంలో ఉన్న పార్టీలు ఎక్కువచోట్ల ఓడిపోయాయి. మితవాద ఫాసిస్టు శక్తులు ముందుకు వచ్చాయి. ఇక్కడ మితవాదులను ఓడించి జనం వామపక్షానికి పట్టం కట్టారు. గత పాతికేండ్లలో ఏ రాజకీయ పక్షం కూడా పది లక్షల ఓట్ల మార్కును దాటలేదు. తొలిసారిగా వామపక్షం ఆ ఘనతను సాధించింది. ఈ కూటమి ఇప్పటికి ఆరుసార్లు ఎన్నికల్లో పోటీ చేసింది.నాలుగు సార్లు అధికారానికి వచ్చింది. గతంలో గెలవని ప్రాంతాలు, నియోజకవర్గాలలో ఈసారి తన పలుకుబడిని పెంచుకుంది.పందొమ్మిది ప్రాంతాలలో(మన జిల్లాల వంటివి) పన్నెండు చోట్ల ప్రథమ స్థానంలో ఉంది. అన్ని చోట్లా దిగువ సభలో ప్రాతినిధ్యం పొందింది. ఈ ఎన్నికల సందర్భంగానే రెండు రాజ్యాంగబద్ధమైన ప్రజాభిప్రాయ సేకరణకు కూడా ఓటింగ్ జరిగింది. లాటిన్ అమెరికాలో అధికారానికి వచ్చిన చోట్ల అధ్యక్ష పదవులు పొందినప్పటికీ పార్లమెంటులో మెజార్టీ లేని కారణంగా అనేక ఆటంకాలను ఎదుర్కొంటున్నాయి. అయితే ఉరుగ్వే ఎగువ సభలో మెజార్టీ ఉంది. దిగువ సభలో 99కి గాను 48 ఉన్నాయి.

> మితవాద ప్రభుత్వం 2030 నుంచి ఉద్యోగ విరమణ వయస్సును 65 సంవత్సరాలకు పెంచుతామని చెప్పగా విశాల వేదిక 60 ఏండ్లుగా ప్రతిపాదించింది.పిల్లల్లో దారిద్ర్యరేటు 25శాతం ఉంది.ఆర్థిక అసమానతలు బాగా పెరిగాయి. తమకు అధికారమిస్తే వామపక్ష నూతన మార్గంలో అంటే మార్కెట్ అనుకూల, జనానికి సంక్షేమ విధానాలను, వ్యవసాయానికి పన్ను రాయితీలు ఇస్తామని అర్సీ వాగ్దానం చేశాడు. గత వామపక్ష ప్రభుత్వాల పాలనలో అబార్షన్లను చట్టబద్ధం కావించారు, స్వలింగ వివాహాలను అనుమతించారు. గత పదేండ్లుగా ఆర్థిక వ్యవస్థ పురోగతిలో పెద్ద మార్పు లేకపోగా ఈడికగా సాగుతున్నది. ధనికుల గురించి గాక తమ గురించి విశాల వేదిక శ్రద్ధ చూపుతుందనే ఆశాభావాన్ని కార్మికవర్గం వ్యక్తం చేసిందనటానికి ఈ విజయం ఒక సూచిక అని చెప్పవచ్చు. దాన్ని ఏ విధంగా నిలబెట్టుకుంటారనేది కొత్త ప్రభుత్వం ముందున్న ప్రధాన సవాలు.

> చిన్న దేశమైనప్పటికీ ఉరుగ్వే ప్రపంచానికి పెద్ద సందేశమిచ్చిందనే చెప్పవచ్చు. ఈ ఏడాది ప్రపంచంలో జరిగిన అనేక ఎన్నికలలో అధికారంలో ఉన్న పార్టీలు ఎక్కువచోట్ల ఓడిపోయాయి. మితవాద ఫాసిస్టు శక్తులు ముందుకు వచ్చాయి. ఇక్కడ మితవాదులను ఓడించి జనం వామపక్షానికి పట్టం కట్టారు. గత పాతికేండ్లలో ఏ రాజకీయ పక్షం కూడా పది లక్షల ఓట్ల మార్కును దాటలేదు. తొలిసారిగా వామపక్షం ఆ ఘనతను సాధించింది. ఈ కూటమి ఇప్పటికి ఆరుసార్లు ఎన్నికల్లో పోటీ చేసింది.నాలుగు సార్లు అధికారానికి వచ్చింది. గతంలో గెలవని ప్రాంతాలు, నియోజకవర్గాలలో ఈసారి తన పలుకుబడిని పెంచుకుంది.పందొమ్మిది ప్రాంతాలలో(మన జిల్లాల వంటివి) పన్నెండు చోట్ల ప్రథమ స్థానంలో ఉంది. అన్ని చోట్లా దిగువ సభలో ప్రాతినిధ్యం పొందింది.

మొత్తం లాటిన్ అమెరికా వామపక్షాలు ఎదుర్కొంటున్న సమస్యలనే ఉరుగ్వేలోని విశాల వేదిక కూడా ఎదుర్కొంటున్నది. గతంలో మూడుసార్లు అధికారానికి వచ్చినప్పటికీ అమల్లో ఉన్న పెట్టుబడిదారీ వ్యవస్థ పునాదులను కొనసాగిస్తూనే కార్మికులు, ఇతర తరగతులకు కొన్ని ఉపశమన, సంక్షేమ చర్యలను అమలు చేసింది. దాంతో సహజంగానే అసంతృప్తి తలెత్తి గత ఎన్నికల్లో మితవాదులను గెలిపించారు. గత పాలకుల వైఫల్యం తిరిగి వామపక్షాలకు అవకాశమిచ్చింది. అధ్యక్షుడిగా ఎన్నికైన అర్సి ఒక పెద్ద జిల్లా గవర్నర్‌గా పనిచేశాడు. రెండవ దఫా ఎన్నికలలో ఓట్ల లెక్కింపు ఇంకా మిగిలి ఉండగానే 49.8 శాతం ఓట్లు పొందిన అర్సి విజయం ఖాయంగా తేలటంతో ప్రత్యర్థి అల్వారో డెల్గాడో తన ఓటమిని అంగీకరిస్తూ ప్రకటన చేశాడు.దేశంలో వామపక్ష శక్తులు విజయోత్సవాలను ప్రారంభించాయి. విశాల వేదికలో కమ్యూనిస్టు, సోషలిస్టు, క్రిస్టియన్ డెమోక్రాట్లు భాగస్వాములు కాగా ప్రతిపక్ష రిపబ్లికన్ కూటమిలో నాలుగు పార్టీలు ఉన్నాయి. అవన్నీ కూడా మితవాద భావజాలానికి చెందినవే. విశాల వేదికలో కమ్యూనిస్టులు ఉన్నప్పటికీ తమ అజెండాను పూర్తిగా ముందుకు నెట్టే అవకాశం లేదు.

లాటిన్ అమెరికాలో ఉన్నంతలో ఉరుగ్వే మెరుగైన స్థితిలో ఉన్నవాటిలో ఒకటి. అయితే పెట్టుబడిదారీ విధానం అనుసరిస్తున్నందున దానికి ఉండే జబ్బులకు కార్మికవర్గం గురవుతున్నది. వామపక్షాల పదిహేనేండ్ల పాలనలో మెరుగ్గా ఉన్నప్పటికీ కరోనా సమయంలో లాక్‌డౌన్‌లు, ఇతర ఆర్థిక సమస్యలను ఆసరా చేసుకొని ప్రతిపక్షం గత ఎన్నికల్లో లబ్ధి పొందింది. జవాబుదారీ తనంతో కూడిన స్వేచ్ఛను ఇస్తామని, జనాన్ని తాళం వేసి ఉంచేది లేదని ఓటర్ల ముందుకు వెళ్లింది. గత ఐదేండ్లలో ఇరుగుపొరుగు దేశాలలో తలెత్తిన సమస్యల కారణంగా విదేశీ పెట్టుబడులు ఉరుగ్వేకు వచ్చినప్పటికీ అక్కడి ప్రమాణాల ప్రకారం చూస్తే నేరాలు, మాదక ద్రవ్యాల జాడ్యం సవాలుగా మారింది. భద్రతలేదని జనం భావించారు. నేరగాండ్లను రాత్రిపూట అరెస్టుచేసేందుకు అనుమతించాలంటూ తాజా ఎన్నికల్లో ఓడిపోయిన పార్టీల కూటమి ప్రజాభిప్రాయ సేకరణకు ప్రతిపాదించిందంటే పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు. లాటిన్ అమెరికాలో సురక్షితమైనదిగా ఒకప్పుడు పరిగణించిన ఉరుగ్వేలో ఇప్పుడు సంఘటిత నేరగాండ్ల ముఠాలు రెచ్చిపోతున్నాయి. అందుకే ఎన్నికలకు ముందు జరిగిన సర్వేలలో 47శాతం మంది అభద్రత ప్రధాన సమస్యగా ఉందని చెప్పగా 18శాతం ఉపాధి, 12శాతం ద్రవ్యోల్బణం గురించి తెలిపారు. జీవన వ్యయం, ఆర్థిక అసమానతల పెరుగుదల వంటి సమస్యలను ఉరుగ్వే ఎదుర్కొంటున్నది. మితవాద ప్రభుత్వం 2030 నుంచి ఉద్యోగ విరమణ వయస్సును 65 సంవత్సరాలకు పెంచుతామని చెప్పగా విశాల వేదిక 60 ఏండ్లుగా ప్రతిపాదించింది.పిల్లల్లో దారిద్ర్యరేటు 25శాతం ఉంది.ఆర్థిక అసమానతలు బాగా పెరిగాయి. తమకు అధికారమిస్తే వామపక్ష నూతన మార్గంలో అంటే మార్కెట్ అనుకూల, జనానికి సంక్షేమ విధానాలను, వ్యవసాయానికి పన్ను రాయితీలు ఇస్తామని అర్సీ వాగ్దానం చేశాడు.

గత వామపక్ష ప్రభుత్వాల పాలనలో అబార్షన్లను చట్టబద్ధం కావించారు, స్వలింగ వివాహాలను అనుమతించారు. గత పదేండ్లుగా ఆర్థిక వ్యవస్థ పురోగతిలో పెద్ద మార్పు లేకపోగా ఈడికగా సాగుతున్నది. ధనికుల గురించి గాక తమ గురించి విశాల వేదిక శ్రద్ధ చూపుతుందనే ఆశాభావాన్ని కార్మికవర్గం వ్యక్తం చేసిందనటానికి ఈ విజయం ఒక సూచిక అని చెప్పవచ్చు. దాన్ని ఏ విధంగా నిలబెట్టుకుంటారనేది కొత్త ప్రభుత్వం ముందున్న ప్రధాన సవాలు. దేశ ఆర్థిక లోటును తగ్గించేందుకు నూతన ప్రభుత్వం ఏం చేయనుందనే ప్రశ్నలను పరిశీలకులు సంధిస్తున్నారు. బలమైన ప్రభుత్వ పాత్ర ఉండాలని వామపక్ష వేదిక చెబుతున్నది.ధనికులపై పన్ను మొత్తాన్ని పెంచకుండా ఇది ఎలా సాధ్యమన్నది ప్రశ్న. అయితే ఈ అంశం గురించి ఎన్నికల ప్రచారంలో అర్సీ స్పష్టత ఇవ్వలేదు.ఆర్థిక వృద్ధి ద్వారా అదనపు రాబడిని సాధిస్తామని చెప్పాడు.వామపక్ష ప్రభుత్వాల పట్ల అమెరికా వ్యతిరేకత వ్యక్తం చేస్తున్న పూర్వరంగంలో ఉరుగ్వే-చైనా సంబంధాలు ఎలా ప్రభావితం అయ్యేది చూడాల్సి ఉంది.చైనాకు ఎగుమతులపై ఉరుగ్వే ఎక్కువగా ఆధారపడి ఉంది. ■

శ్రీలంక ఎన్‌పిపి అపూర్వ విజయం



శ్రీలంక పార్లమెంటు ఎన్నికల్లో నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్.పి.పి) చారిత్రాత్మక విజయం సాధించింది. మొదటిసారిగా ఒక రాజకీయ పార్టీ దామాషా ప్రాతినిధ్య పద్ధతిలో మూడింట రెండు వంతుల మెజార్టీ సాధించింది. 61.6 శాతం ఓట్లు తెచ్చుకున్న ఎన్.పి.పి సభలోని 225 స్థానాల్లోనూ 159 పొందగలిగింది. 2020లో జరిగిన ఎన్నికల్లో ఎన్.పి.పి కేవలం మూడు సీట్లు మాత్రమే తెచ్చుకున్నదనే వాస్తవాన్ని గుర్తుచేసుకుంటే ఇదెంత అసాధారణ విజయమో అర్థమవుతుంది. లోగడ ఎన్.పి.పి అభ్యర్థి అనూర కుమార దిసనాయకే 42 శాతం ఓట్లు తెచ్చుకుని రెండవ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు తర్వాత శ్రీలంక అధ్యక్షుడుగా ఎన్నికైనారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన దిసనాయకే పార్లమెంటును రద్దు చేయడంతో నవంబరు 14న ఎన్నికలు జరిగాయి.

అన్ని తరగతుల మద్దతు

2019లో ఏర్పడిన ఎన్.పి.పిలో మార్క్సిస్టు పార్టీ అయిన జనతా విముక్తి పెరుమన (జెవిపి) మరో ఇరవై ఇతర రాజకీయ పార్టీలూ, ట్రేడ్ యూనియన్లు, సామాజిక బృందాలు వున్నాయి. జె.వి.పి నాయకుడైన దిసనాయకే ఎన్.పి.పి నేతగా వున్నారు. దిసనాయకే, ఎన్.పి.పి ఎన్నికల్లో విజయం సాధించడం శ్రీలంక రాజకీయాల్లో సంచలనాత్మకమైన మార్పుకు సంకేతంగా వున్నాయి. సమాజంలో కులీన వర్గాలనూ కుటుంబాల ప్రయోజనాలను కాపాడే రాజపక్సే ఎస్.ఎల్.పి.పి, ముక్కలైన ఎస్.ఎల్.ఎఫ్.పి, రణిల్ విక్రమ సింఘే పూర్వ యునైటెడ్ నేషనల్ పార్టీ (యు.ఎన్.పి) అన్నీ ఎన్నికల్లో దెబ్బతిన్నాయి. సజిత్ ప్రేమదాస నాయకత్వంలోని ఎస్.జె.బి మాత్రమే 40 స్థానాలు తెచ్చుకుని పార్లమెంటులో నిలవగలిగింది. 22 ఎలక్టోరల్ జిల్లాలలోనూ ఎన్.పి.పి 21 తెచ్చుకోగలిగింది. తమిళ జిల్లాలైన జాఫ్నా, వాన్నిలలో ఇలంకై తమిళ్ అరసు కచ్చి (ఐ.టి.ఎ.కె)ను ఓడించి ఎన్.పి.పి గెలుపొందడం అన్నిటికన్నా ప్రముఖంగా చెప్పుకోవలసిన ఫలితం. ముస్లిం జనాభా గణనీయంగా వున్న అంపారా, ట్రింకోమలైలలో కూడా ఎన్.పి.పినే ఆధిక్యత సాధించింది. దక్షిణ జిల్లాలను తుడిచిపెట్టడమే గాక తమిళజాతి తోట కార్మికులు గణనీయంగా వుండే మధ్య ప్రాంతాలలో కూడా అదే మంచి ఫలితాలు తెచ్చుకుంది. ఆ విధంగా జాతి, మత తేడాలకు అతీతంగా సమాజంలోని అన్ని తరగతుల నుంచి ఎన్.పి.పి మద్దతు పొందగలిగింది.

ఎన్.పి.పి ఆవిర్భావ నేపథ్యం

శ్రీలంకను కుదిపేసిన 2022 ఆర్థిక సంక్షోభం అరగాలయ ప్రజా వెల్లువకు దారితీసింది. ఆ సమయంలోనే ఎన్.పి.పి, జె.వి.పి ప్రజా మద్దతు పైకి ఎగబాకింది. రాజపక్సే వంశం ఆధ్వర్యంలో దేశాన్ని దోచుకున్న అవినీతికర రాజకీయ వ్యవస్థకు వ్యతిరేకంగా వచ్చిన తిరుగుబాటే ఆ వెల్లువ. ఆ తిరుగుబాటు నుంచే ఎన్.పి.పి ఆవిర్భవించింది. ఎందుకంటే రాజకీయ అవినీతికి వ్యతిరేకంగా ప్రజల ఆర్థిక హక్కులు, జీవనో పాధి కోసం జరిగిన పోరాటానికి అగ్రభాగాన నిలిచి నాయకత్వం వహించింది ఎన్.పి.పి నే. ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన కళంకిత అవినీతి నేతలకు వ్యతిరేకంగా అనుర దిసనాయకే ప్రజల ఆకాంక్షలలో కీలకంగా దృష్టిని ఆకర్షించగలిగారు. రాజ్యాంగ రాజకీయ సంస్కరణలు తీసుకురావడం, ప్రత్యామ్నాయ విధానాలు అమలు చేయడం జరగాలంటే దిసనాయకే, ఎన్.పి.పి పార్లమెంటులో స్పష్టమైన ఆధిక్యత సంపాదించుకోవడం తప్పనిసరి. పార్లమెంటులో మెజార్టీ లేకపోతే అధ్యక్షుడు దిసనాయకే చేతులు కట్టేసిన పరిస్థితే వుండేది. ఇప్పుడు పార్లమెంటులో ఎన్.పి.పికి సూపర్ మెజార్టీ వచ్చింది గనక నిజమైన పరిపాలనా ప్రక్రియ మొదలు పెట్టొచ్చు. హరిణి అమర సూర్య ప్రధానమంత్రిగా 21మందితో క్యాబినెట్ ప్రమాణ స్వీకారం చేశారు.

ప్రత్యామ్నాయ మార్గం దిశగా..

తాను అమలు చేసే విధానాల సమగ్ర స్వరూపం ఏమిటో పార్లమెంటు ఎన్నికల ముందు దిసనాయకే ప్రకటించలేదు. ఇప్పుడు వాటిని రూపొందించవచ్చు. అధిక ధరలు జీవన వ్యయం పెరుగుదలతో అల్లాడుతున్న ప్రజలకు ఆర్థికంగా ఉపశమనం కలిగించడం, అవినీతిని, దండగమారి ఖర్చులను నివారించడం, గల్లంతైన ప్రజాధనాన్ని తిరిగి రాబట్టడం, పౌర స్వేచ్ఛలు ప్రజాస్వామిక హక్కులు పునరుద్ధరించడం ప్రధాన ఎజెండాగా వుంటుంది. అధ్యక్ష తరహా విధానానికి స్వస్తి చెప్పేలా నూతన రాజ్యాంగం తీసుకువస్తామని కూడా ఎన్.పి.పి వాగ్దానం చేసింది. తక్షణం చూస్తే ప్రభుత్వం ముందు మూడు సవాళ్లు వున్నాయి. ఐ.ఎం.ఎఫ్ నుంచి శ్రీలంక 2900 కోట్ల డాలర్ల అప్పు తీసుకుంది. ప్రజలపై కఠోర షరతులు విధించి ఇందులో రెండు విడతల చెల్లింపు పూర్తిచేసింది. వీటిలో కొన్ని షరతుల సడలింపు తీసుకొచ్చి ప్రజలకు ఉపశమనం కలిగిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. నయా ఉదారవాద విధానాల ఊబిలో చిక్కుకుపోయిన శ్రీలంక ఆర్థిక వ్యవస్థ అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడిదారులు నుంచీ పశ్చిమ దేశాల ప్రభుత్వాల నుంచి బెదిరింపులకు గురిచేయబడే బలహీన స్థితిలో వుంది. ఈ నేపథ్యంలో వాటి నుంచి బయటపడేలా ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణకు ఎన్.పి.పి ప్రభుత్వం స్పష్టతతో సారథ్యం వహించాల్సి వుంటుంది. ప్రజానుకూల అభివృద్ధి విధానాలను రూపొందించ వలసి వుంటుంది.

దక్షిణాసియా దేశాలకు ప్రేరణ

ఇటు తన పొరుగున వున్న పెద్ద దేశమైన ఇండియాతో సన్నిహిత సంబంధాలు పాటిస్తూ మరోవైపు సంక్లిష్టమైన అంతర్జాతీయ రాజకీయ పరిస్థితిలో నావను నడిపించాల్సిన ప్రాధాన్యత ఏమిటో ఎన్.పి.పి నాయకత్వానికి గమనంలో వుంది. తమిళులు, ముస్లిం మైనార్టీల నుంచి గణనీయమైన మద్దతు పొందిన ఎన్.పి.పి వారి హక్కుల రక్షణకు భరోసా కల్పించేందుకై సానుకూల ప్రాతిపదిక ఏర్పరచి, అధికార చట్రంలో సముచిత వాటా ఇవ్వాలి. రాజ్యాంగ మార్పులు రాజకీయ వ్యవస్థలో మార్పుల ద్వారా దీన్ని సాధించడమెలాగో చూసుకోవాలి.

భారత దేశంలో ఏర్పాటు చేయాలనుకుంటున్న వామపక్ష ప్రజాతంత్ర సంఘటనతో సమాన మైనది ఎన్.పి.పి. అలాంటి ఒక వామపక్ష ప్రజాతంత్ర వేదిక శ్రీలంక అధ్యక్ష స్థానంలోకి రావడం దక్షిణాసియా రాజకీయ చరిత్రలో మైలురాయి. మత, జాతి పరమైన ఘర్షణలతో ద్రవ్య పెట్టుబడి దోపిడీకి కార్పొరేట్ లూటీతో ఛిద్రమై పోతున్న దక్షిణాసియా దేశాలకు.. శ్రీలంకలో వామపక్షం సాధించిన బ్రహ్మాండమైన విజయం ప్రోత్సాహకరమైన హర్షణీయ పరిణామం.

(నవంబరు 20 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

డీపీఆర్ ఆలస్యమైనా.. పాతబస్తీ మెట్రో పనులు

రూ.700 కోట్లతో పాతబస్తీ మెట్రో భూసేకరణ

- డిసెంబర్ చివరిలో కూల్చివేతలు
- జనవరిలో పనులు షురూ
- తక్కువ ఖర్చుతో పూర్తయ్యేలా ప్రణాళిక
- పీపీపీ విధానంలో హైదరాబాద్ మెట్రో ప్రపంచంలోనే అతి పెద్దది
- అన్ని వర్గాల ప్రజలకు కవర్ అయ్యేలా మెట్రో ఫేజ్-2 విస్తరణ
- మొదటి దశ మాదిరిగానే 6కోచ్‌ల రైళ్ల కోసం ఫ్లాట్‌ఫామ్‌ల నిర్మాణం : హెచ్‌ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ మెట్రో రెండో దశ పనులకు సంబంధించిన డిటైల్ట్ ప్రాజెక్టు రిపోర్ట్(డీపీఆర్‌ల)కు కేంద్ర ప్రభుత్వ ఆమోదం ఆలస్యమైనా.. వచ్చే ఏడాది జనవరిలో ఫేజ్-2 కింద చేపట్టనున్న పాతబస్తీ మెట్రో పనులు ప్రారంభిస్తామని హెచ్ఏఎంఎల్, హెచ్‌ఎంఆర్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. మొదటి దశ అనుభవాల దృష్ట్యా.. ఫేజ్-2లో చాలా జాగ్రత్తలు తీసుకుంటూనే.. తక్కువ ఖర్చుతో పూర్తిచేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. తెలంగాణకు మణిహారంగా నిలిచిన ప్రతిష్టాత్మకమైన మెట్రో రైల్ పట్టాలెక్కి ఈ నెల 28వ తేదీకి సరిగ్గా ఏడేండ్లు పూర్తవుతున్న సందర్భంగా మెట్రో రైల్ ప్రస్థానం, రెండో దశలో చేపట్టే పనులపై మంగళవారం బేగంపేట్‌లోని మెట్రో రైల్ భవన్‌లో ఆయన మీడియా సమావేశం లో మాట్లాడారు. మొదటి దశలో మూడు కారిడార్లతో 69 కి.మీ, 57 స్టేషన్లతో ప్రభుత్వ, ప్రయివేట్ భాగస్వామ్యం(పీపీపీ) పద్ధతిలో నిర్మించిన మెట్రో రైలు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రాజెక్టు అని తెలిపారు. ఇది పూర్తి ఎలివేటెడ్ మెట్రో ప్రాజెక్టు అని.. ఏడేండ్లుగా విజయవంతంగా నడుస్తున్నద న్నారు. ఫేజ్-1 మెట్రో నిర్మాణం సమయంలో తన దిష్టిబొమ్మలు దగ్ధం చేసిన వారే ఇప్పుడు మెట్రో కావాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. ఏడేండ్లలో హైదరాబాద్ మెట్రోలో 63.40 కోట్ల మంది ప్రయాణించారన్నారు. మొదట్లో హైదరాబాద్ మెట్రో రైలు దేశంలో ఢిల్లీ తర్వాత 2వ స్థానంలో నిలిచిందన్నారు. కానీ, పదేండ్లలో మార్గాల విస్తరణ కు చర్యలు తీసుకోలేదని, మిగిలిన నగరాలన్నీ వాటి రెండో, మూడో దశ నిర్మాణం చేపట్టి ముందుకు వెళు తున్నాయని చెప్పారు. దీంతో నగర మెట్రో ఆపరేషన్ నెట్‌వర్క్‌లో 3వ స్థానానికి పడిపోయిందన్నారు. వీలైనంత త్వరగా చర్యలు చేపట్టకపోతే హైదరాబాద్ 9వ స్థానానికి పడిపోయే ప్రమాదం ఉందన్నారు. ఉత్తరం వైపునకు మెట్రో కావాలంటే 90శాతం ఆర్‌వోడబ్ల్యూ(రైట్ ఆఫ్ వే) కావాలని, ఇతర సమస్యలను అధ్యయనం చేస్తున్నట్టు తెలిపారు. మొదటి దశ మెట్రో నిర్మాణం సందర్భంగా దాదాపు 317కుపైగా కోర్టు కేసులు ఎదుర్కొన్నామని, సెకండ్ ఫేజ్‌లోనూ అలాంటి సమస్యలు వచ్చే అవకాశం లేకపోలేదన్నారు.

ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ

రెండో దశ ప్రతిపాదనలను సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సమీక్షించారన్నారు. 10 నెలల్లో సీఎం 10 సార్లు మెట్రోపై సమీక్షలు నిర్వహించినట్టు వెల్లడించారు. రెండో దశ రూట్ ఎంపికలో సమాజంలోని అన్ని వర్గాల అవసరాలను తీర్చడం, అన్ని వైపులా నగరం సమాన వృద్ధి సాధించాలన్నది సీఎం రేవంత్ ఆలోచనగా ఉందని చెప్పారు. కొత్త ఎయిర్‌పోర్ట్ మెట్రో కారిడార్‌కు ఇప్పటికే ఉన్న మూడు కారిడార్‌ల కనెక్టివిటీ అన్నది మెట్రో రెండో దశ ప్రధాన లక్ష్యమన్నారు. ఫేజ్2లో 6 కారిడార్లు 116.4 కి.మీ ఉంటాయనీ.. 'సిస్త్రా' ద్వారా 76.4 కి.మీ పొడవుతో 5 కారిడార్లకు డీపీఆర్ పూర్తయింద న్నారు. 6వ కారిడార్ (రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఫోర్త్ సిటీ..40 కిమీ) ప్రతిపాదనలు విడిగా రూపొందించడం జరుగుతోం దని.. మిగిలిన 5 కారిడార్‌లకు (76.4 కిమీ) డీపీఆర్ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదంతో ఈనెల 4న కేంద్రానికి సమర్పించామన్నారు. విమానాశ్రయ ప్రాంతంలో 1.6 కి.మీ అండర్ గ్రౌండ్ మార్గం కాగా, మిగిలిన మొత్తం ఫేజ్2లో కారిడార్లు ఎలివేట్ చేశామన్నారు. రెండో దశలో ఎంఎంటీఎస్, టీజీఆర్టీసీ, స్విదా, ర్యాపిడో వంటి వివిధ రకాల రవాణా మార్గాలతో అనుసంధానం చేసే ప్రతిపాదన ఉందన్నారు. ప్రారంభంలో 3 కోచ్‌ల రైళ్లు.. తర్వాత 6 కోచ్‌ల రైళ్లకు పెంచే అవకాశం ఉందన్నారు. 6 కోచ్‌ల రైళ్ల కోసం ప్లాట్‌ఫారమ్‌లు నిర్మించనున్నట్టు చెప్పారు. 5 కారిడార్ల మొత్తం ఖర్చు(76.4 కి.మీ.. 54 స్టేషన్లు) రూ.24,269 కోట్లు అని, ఫేజ్-2లో భాగంగా మొదట ఎంజీబీఎస్-చాంద్రాయణ గుట్ట(ఓల్డ్ సిటీ) కారిడార్ నిర్మాణం పనులు చేపట్ట నున్నామన్నారు. ఇందుకు సబంధించిన భూసేకరణ వేగంగా జరుగుతుందని, ఫేజ్-2లో భాగంగా చేపట్టబోయే ఈ రూట్లో దాదాపు 1100 నిర్మాణాలు అడ్డువస్తుండగా.. వాటిలో 106 చారిత్రక, మత పరమైన నిర్మాణాలున్నాయని వివరించారు. వాటికి ఇంజినీరింగ్ పరిష్కారాలు కనుగొన్నామని, ఇబ్బందు ల్లేకుండా కారిడార్ నిర్మాణం చేపడుతామ న్నారు. ఇప్పటికే 800 ఆస్తుల సేకరణకు నోటిఫి కేషన్ ఇచ్చా మన్నారు. రూ.700 కోట్లతో ఓల్డ్ సిటీ భూసేకరణ చేపడుతున్నట్టు స్పష్టం చేశారు. మార్కెట్ వాల్యూ కంటే.. రెట్టింపు అవార్డు ఇవ్వనున్నట్టు చెప్పారు. ఓల్డ్ సిటీకి ముఖద్వారంగా చాంద్రాయణగుట్ట జంక్షన్ ఉండనుందన్నారు. మియాపూర్-పటాన్‌చెరు రూట్లో మదీనాగూడ వద్ద డబుల్ డెక్కర్ కారిడార్ నిర్మించనున్నట్టు తెలిపారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 జాయింట్ వెంచర్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 జాయింట్ వెంచర్ (జేవీ) ప్రాజెక్ట్‌గా మెట్రో రెండో దశ చేపట్టాలన్నది ప్రతిపాదన. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా.. రూ.7,313 కోట్లు(ప్రాజెక్ట్ వ్యయంలో దాదాపు 30శాతం). కేంద్ర ప్రభుత్వ వాటా.. రూ.4,230 కోట్లు (ప్రాజెక్ట్ వ్యయంలో దాదాపు 18శాతం) 48శాతం అంటే రూ.11,693 కోట్లను ప్రాజెక్ట్ రుణాలుగా కేంద్ర ప్రభుత్వం పూచీకత్తుగా ఇచ్చే 'సావరిన్ గ్యారంటీ'తో జీకా, ఏడీబీ, ఎన్డీబీ వంటి మల్టీ లేటరల్ సంస్థల నుంచి సేకరించ నున్నట్టు తెలిపారు. 4శాతం ఖర్చును అనగా రూ.1,033 కోట్ల పెట్టుబడిని పీపీపీ విధానంలో సమకూర్చుకుంటామన్నారు. ఖర్చు తగ్గించడానికి స్టేషన్ల డిజైన్లను వైవిధ్యంగా చేస్తామని, ఉన్న మౌలిక సౌకర్యాలను వినియోగించు కోవడం, ప్రభుత్వ భూముల్లో డిపోలను ఏర్పాటు చేయడం వంటి చర్యల ద్వారా ఖర్చు తగ్గించుకుంటున్నామని చెప్పారు. ఎలివేటెడ్ మెట్రో, డిజైన్ ఇన్నోవేషన్స్‌తో తక్కువ ఖర్చుతో మెట్రో రెండో దశను చేయనున్నామన్నారు.

బీసీ రిజర్వేషన్లపై కవిత మాట్లాడడం విడ్డూరం :జాజుల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీసీ రిజర్వేషన్లపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఎక్కడిదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ ప్రశ్నించారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయం మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను తగ్గించింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. కులగణనపై ఇప్పటి వరకు ఆయన ఎందుకు స్పందించలేదో కవిత సమాధానం చెప్పాలని నిలదీశారు. 2014లో రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఏమైందో కవిత తన తండ్రిని అడగాలని సూచించారు. ఆ సర్వే లెక్కలు బయట పెట్టకుండా పదేండ్లు మోసం చేసి ఇప్పుడు కులగణనపై మాట్లాడడం వింతగా ఉందని విమర్శించారు. నిజంగా టీఆర్ఎస్‌కు, కవితకు బీసీల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉంటే టీఆర్ఎస్ అధ్యక్షునిగా బీసీలకు అవకాశం ఇవ్వాలన్నారు. టీఆర్ఎస్ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించాలని డిమాండ్ చేశారు. గతంలో దళితుడిని ముఖ్యమంత్రి చేస్తామని చెప్పి, చివరికి దళిత, బీసీ మంత్రుల్ని బర్తరఫ్ చేసి బడుగులను అవమానించిన చరిత్ర టిఆర్ఎస్ పార్టీది కాదా? అని విమర్శించారు. బీసీ ఉద్యమాలకు కవిత సహయ, సహకారాలు అవసరం లేదన్నారు. బీసీ ఉద్యమాలు ఎలా నడపాలో, బీసీల డిమాండ్లను ఎలా నెరవేర్చు కోవాలో తమకు తెలుసని అన్నారు. బీసీల డిమాండ్ల పట్ల టీఆర్ఎస్‌లోని బీసీ నేతలు మాట్లాడితే బాగుంటుందనీ, వారి తరఫున కూడా కవిత మాట్లాడడం బీసీలపై పెత్తనం చలాయించడమే అవుతున్నదని విమర్శించారు.

డీసీఏ కృషితోనే ఎస్‌జీడీసీల అప్‌గ్రేడ్‌కు ఆమోదం

- డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లచ్చిరెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్(డీసీఏ) కృషి ఫలితంగానే 33 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లకు సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లుగా అప్‌గ్రేడ్ అయ్యారని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లచ్చిరెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నవీన్‌మిట్టల్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల అప్‌గ్రేడ్‌కు సంబంధించిన ఫైల్‌పై సంతకం చేసి ఆమోదించారని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో దశాబ్దాల పాటు ఎదురు చూస్తున్న అప్‌గ్రేడ్‌ను సాధించుకున్నామని అన్నారు. ఆమోదం తెలిపినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో చిన్నాభిన్నమైన రెవెన్యూ వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం బలోపేతం చేస్తుందనే ఆశాభావాన్ని ఆయన ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. పోస్టుల అప్‌గ్రేడ్‌తో అదనపు డైరెక్టర్ గ్రేడ్‌లో నేరుగా జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్లుగా పని చేసే అవకాశం ఏర్పడిందని హర్షం వ్యక్తం చేశారు. పెరిగిన జిల్లాలకు అనుగుణంగా ఉద్యోగులపై భారం తగ్గించేందుకు, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు కూడా కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

మద్యం అక్రమ అమ్మకాలు అరికట్టండి

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ హరికిరణ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో అక్రమ మద్యం అమ్మకాలను అరికట్టడంలో ఉద్యోగులు నిబద్ధతతో పని చేయాలని తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ హరికిరణ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని అబ్కారి భవన్‌లో డిప్యూటీ కమిషనర్లతో సమీక్ష నిర్వహించారు. ఎక్సైజ్ అధికారుల పనితీరు, మద్యం అమ్మకాలు, ఎంఆర్‌పీ, వాయిలేషన్, క్రైమ్ కంట్రోల్, స్థానికంగా జరిగే పరిస్థితులపై సంబంధిత అధికారులను ఈ సందర్భంగా ఆయన అడిగి తెలుసుకున్నారు. ఎక్సైజ్‌శాఖకు మంచి పేరు రావాలంటే యంత్రాంగం కష్టపడి పని చేయాలనీ, అందరూ సమిష్టిగా కృషి చేస్తేనే వ్యవస్థలో మనకంటూ ప్రత్యేక స్థానం లభిస్తుందని అన్నారు. ఆ దిశగా అధికారులు, సిబ్బంది తమ విధులను నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ శాఖ అడిషనల్ కమిషనర్ అజయ్‌రావు, సంయుక్త కార్యదర్శులు ఖురేషి, కేఏబి శాస్త్రి, సురేష్, బెవరీస్ జనరల్ మేనేర్లు అబ్రహం, కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



మూసీ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

ప్రభుత్వానికి ఆదేశిస్తూ హైకోర్టు తీర్పు

హైదరాబాద్: మూసీ నదీ పరివాహకంలో, ఫుల్ ట్యాంక్ లెవల్(ఎఫ్‌టీఎల్), బఫర్ జోన్‌లో కబ్జాలను తొలగించాలని రాష్ట్రానికి హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఆక్రమణలకు పాల్పడిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందని చెప్పింది. ఆక్రమణల తొలగింపునకు ముందు చట్టాదారులకు, ఇతర హక్కులు ఉన్నాయని చెబుతున్న వాళ్లకు నోటీసులు జారీ చేయాలంది. సమగ్ర సర్వే నిర్వహించాలని, దీనికి పిటిషనర్లు, ఆక్రమణదారులు సహకరించాలని ఆదేశించింది. సర్వే చేసే అధికారులకు పోలీసుల భద్రత కల్పించాలంది. జీహెచ్ఎంసీని అనుమతి తీసుకునే లే ఔట్ వేసిన స్థలాల్లోనే నిర్మాణాలు చేసుకున్నామని, మూసీ ఆక్రమణల తొలగింపు పేరుతో కూల్చివేయకుండా అడ్డుకోవాలని కోరుతూ పలు పిటిషన్లు దాఖలయ్యాయి. తాము ఆస్తిపన్ను, నల్లా పన్ను, విద్యుత్ బిల్లులు అన్ని చెల్లిస్తున్నామ న్నారు. అధికారులు ఎలాంటి కూల్చివేతలు చేపట్టకుండా ఆదేశాలు ఇవ్వాలన్న పిటిషన్‌పై జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి విచారణ పూర్తి చేసి పలు గైడ్‌లైన్స్‌తో తీర్పు చెప్పారు. మూసీ నది పునరుజ్జీవనం వల్ల ఆస్తులు ప్రభావితమైన వ్యక్తులపై సమగ్ర సామాజిక-ఆర్థిక సర్వే నిర్వహించి, ప్రభుత్వం నిర్దేశించిన విధానాల ప్రకారం వారికి అనువైన ప్రదేశాల్లో అధికారులు వసతి కల్పించాలి. ఆక్రమణలో ఉన్న భూములు పట్టా భూములు, శిఖం పట్టా భూములు అని సంబంధిత అధికారిక ప్రతివాదులు గుర్తిస్తే, ఆ భూముల యజమానులకు తెలియజేయాలని లేదా నోటీసులు జారీ చేయాలి. చట్ట ప్రకారం తగిన పరిహారం చెల్లించి భూములను స్వాధీనం చేసుకోవాలి.మూసీ నదిలోని ట్యాంక్ బెడ్, ఎఫ్‌టీఎల్, రివర్ బెడ్ జోన్‌లో తాత్కాలిక, అనధికార నిర్మాణాలను తొలగించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి. ఆక్రమణలను తొలగించే పని సకాలంలో పూర్తి చేయాలి. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, రివర్ బెడ్ జోన్‌లో అక్రమ నిర్మాణాలకు సంబంధించి సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ఆక్రమణదారుల కు నోటీసులు ఇచ్చిన తర్వాతే ఇతర ప్రక్రియ చేప ట్టా లి. ఎఫ్‌టీఎల్, రివర్ బెడ్ జోన్, బఫర్ జోన్‌లో అక్ర మ, అనధికార ఆక్రమణల తొలగింపునకు వెంటనే చర్యలు తీసుకోవాలని, మూసీ నదిలో ప్రవహించే నీటిలో మురుగునీరు కలుషితం కాకుండా చూడాలి. పట్టణాభివద్ధి శాఖ 2012లో జీవో 168 ప్రకారం ఇచ్చిన బిల్డింగ్ రూల్స్‌ను ఖచ్చితంగా పాటించేలా చూడాలి. మూసీ నది నీటి పరివాహకంలో ఏవైనా నిర్మాణాలు కనిపిస్తే చట్టబద్ధమైన ప్రక్రియను అను సరించి తొలగించాలి. సర్వే నిర్వహించే అధికారులకు పోలీసులు భద్రత కల్పించాలి. నిజాం కాలంలోనే కట్టుదిట్టమైన చట్టాలు ఉన్నాయి. ఇప్పటి చట్టాలు కూడా పటిష్టంగా ఉన్నాయి. వాటిని అమలు చేసి చెరువుల, కుంటలు, నదీపరీవాహక ప్రాంతాలను కాపాడేందుకు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి.. అని గైడ్‌లైన్స్ జారీ చేస్తూ తీర్పు వెలువరించింది.

దేశ జీడీపీలో పౌల్ట్రీ రంగం వాటా ఒక శాతం

తెలంగాణలో ఎంతో ప్రాముఖ్యత ఉంది :పౌల్ట్రీ ఇండియా 2024 సదస్సులో సబ్యసాచీ ఘోష్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పౌల్ట్రీ రంగం దేశ జీడీపీలో పౌల్ట్రీ రంగం వాటా ఒక శాతంగా నమోదు అయిందని రాష్ట్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచీ ఘోష్ చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఈ రంగంలో ప్రాముఖ్యతను కలిగి ఉందని అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో పౌల్ట్రీ ఇండియా 2024 సదస్సును ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని పౌల్ట్రీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మక ఉత్సవమన్నారు. ఇది దేశ, విదేశీ ఉత్పత్తిదారులు పౌల్ట్రీ పరికర తయారీదారులను ఏకం చేస్తున్నదని తెలిపారు. 40 దేశాల ప్రతినిధులు సదస్సులో పాల్గొ న్నారని చెప్పారు. పరిశ్రమలో ఉత్తమ పద్ధతులను అవలంబించడం, నూతన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతలను స్వీకరించడం, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడం, ఖర్చుల నిర్వహణను మెరుగుపరచు కోవడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. పౌల్ట్రీ ఇండియా 2024 సదస్సు ఈ పరిశ్రమలో, పరిశోధనలు, టెక్నాలజీ మార్గదర్శకాలను అందించే గొప్ప వేదికగా మారుతుందని అన్నారు.

రైతు పండుగను విజయవంతంగా నిర్వహించాలి

అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పని చేయాలి : మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల, జూపల్లి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మహబూబ్‌నగర్‌లో నిర్వహించే రైతు పండుగ విజయవంతంగా నిర్వహించడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు కలసి పని చేయాలని రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజానర్సింహా, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావులు సూచించారు. ఈ నెల 28 , 29 , 30 తేదీల్లో ఈ పండుగ జరగనున్నదని తెలిపారు. ఆ సందర్భంగా నిర్వహించబోయే రైతు సదస్సు ఏర్పాట్లపై మంగళవారం సచివాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్. చిన్నారెడ్డి, తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్, కలెక్టర్లు, ఎస్పీలు తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఈ సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం మరే రంగానికి లేని విధంగా వ్యవసాయ రంగానికి అధిక మొత్తం నిధులు కేటాయించిందని తెలిపారు. ముఖ్యంగా రైతు రుణ మాఫీతో రాష్ట్రంలోని ప్రతీ అసెంబ్లీ నియోజక వర్గంలో కనీసం 20 వేల మంది నుండి 30 వేల మంది రైతులకు లబ్ది చేకూరిందని గుర్తు చేశారు. రైతులకు పెద్ద ఎత్తున చేకూరిన ఈ ప్రయోజనాలకు సంబంధించిన అంశాలు, వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులు, ఆదర్శ రైతుల ప్రసంగాలు, ఈ రైతు సదస్సులో ప్రధాన అంశాలుగా ఉంటాయని తెలిపారు. ఈ నెల 28న ఉదయం 10 గంటలకు ఈ రైతు సదస్సు ప్రారంభమవుతుందన చెప్పారు. మొదటి రోజు సదస్సుకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన రైతులు హాజరవుతారనీ, ఈ ప్రారంభ సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా తాను ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు హాజరవుతారన్నారు. రెండో రోజైన 29న మహబూబ్ నగర్ జిల్లాయేతర ప్రాంతాల నుంచి రైతులు హాజరవుతారనీ, 30న రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి కనీసం లక్ష మంది రైతులు ఈ రైతు సదస్సుకు హాజరవుతారని వివరించారు. మొదటి రెండు రోజులు ప్రతీ రోజు 5,000 మంది రైతులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. 30న సదస్సుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.

మూడు రోజులపాటు రైతు సదస్సు వేదికపై ఆదర్శ రైతులచే ప్రసంగాలు, ఆధునిక వ్యవసాయ విధానాలపై వివరణలు, వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి పరిశ్రమ మత్స్య తదితర రంగాలకు చెందిన ఆదర్శ రైతులచే ప్రసంగాలు, విజయగాథలపై వీడియో ప్రదర్శనలు ఉంటాయని వివరించారు. ఒక్కొక్క పంటకు సంబంధించి ఒక్కొక్క ఆదర్శ రైతును గుర్తించి వారి అనుభవాలు ఈ సదస్సులో వివరిస్తారని మంత్రి తెలిపారు. ఆధునిక వ్యవసాయ యంత్ర సామాగ్రి, వివిధ రకాల పంట రీతులు, హైబ్రిడ్ వంగడాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలపై ప్రదర్శన స్టాళ్లను సంబంధిత శాఖలు ఏర్పాటు చేస్తాయని తెలిపారు. మూడురోజుల కార్యక్రమాలను రాష్ట్రంలోని 560 రైతు వేదికల ద్వారా లైవ్ ప్రసారం చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ రాష్ట్ర స్థాయి సదస్సుకు వాహనాల పార్కింగ్, ట్రాఫిక్, స్టాళ్ళ ఏర్పాటు, రైతులకు అవగాహన తదితర కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. సమీక్షా సమావేశానికి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ కె.దామోధర్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు డా.శ్రీహరి, మేఘా రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, వంశీ కృష్ణ, పర్ణిక రెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాస రాజు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, జీఏడీ కార్యదర్శి రఘునందన్, టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫరూఖీ, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

కూలీల స్థానంలో డ్రోన్లు

- శాస్త్రవేత్తల సూచన



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వ్యవసాయంలో కూలీల కొరతను అధిగమించేందుకు డ్రోన్లను వినియోగించాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు సూచించారు. మంగళవారం రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 'వ్యవసాయంలో డ్రోన్ల వాడకం, జీరో టిల్లేజి విధానంలో మొక్కజొన్న సాగు' అంశంపై వ్యవసాయశాస్త్రవేత్తలు రైతులతో మాట్లాడారు. డ్రోన్ల ద్వారా ఎకరం పొలంలో విత్తనాలు నాటడానికి 5-6 కేజీలు సరిపోతాయని చెప్పారు. పురుగుమందుల పిచికారి ఖర్చు కూడా తగ్గుతుందనీ, ఎకరానికి ఐదు నుంచి ఆరు నిముషాల్లో పిచికారి పూర్తవుతుందని వివరించారు. అలాగే జీరో టిల్లేజ్ విధానంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ సాగు చేయవచ్చని తెలిపారు. పొలం దున్నకుండా పైర్లు విత్తుకొని, కలుపు నివారణకు మందులు, ఇతర నివారణ పద్ధతులు ఆచరించాలని సూచించారు. చింతకాని మండలంలోని బసవాపురం, రాఘవాపురం, రామకృష్ణాపురంలో వంద హెక్టార్లలో ఇదే పద్ధతిలో మొక్కజొన్న సాగును చేపడుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ డీ శ్రీలత, డాక్టర్ ఎన్ రాంగోపాల్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

'ఓటుకు నోటు' కేసు విచారణ వాయిదా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

'ఓటుకు-నోటు' కేసుకు సంబంధించిన పిటిషన్లపై విచారణను సర్వోన్నత న్యాయస్థానం మరో నాలుగు వారాలు వాయిదా వేసింది. ఈ కేసు నుంచి తనను తప్పించాలని జెరూసలేం మత్తయ్య గతంలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు ఈ కేసు నుంచి జెరూసలేం మత్తయ్య పేరును క్వాష్(తొలగించడం) చేస్తున్నట్టు ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తు 2016 జులై 6న తెలంగాణ అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ మంగళవారం జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ కె. వి విశ్వనాథన్ లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ముందుకు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున తెలంగాణ స్టాండింగ్ కౌన్సిల్ శ్రవణ్ కుమార్, ప్రతివాది తరపు ఎఒఆర్ ప్రియాంక ప్రకాశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తదుపరి విచారణను నాలుగు వారాల తర్వాత చేపడతామని బెంచ్ వెల్లడించింది. కాగా... వచ్చే ఏడాది జనవరి 7న ఈ పిటిషన్ మరోసారి సుప్రీంకోర్టు ధర్మాసనం ముందుకు వచ్చే అవకాశం ఉంది.

వారంలో డీఎస్సీ-2008 అభ్యర్థులకు ఉద్యోగాలు

- పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నరసింహారెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో జిల్లా నియామక కమిటీ (డీఎస్సీ-2008) అభ్యర్థులకు వారంరోజుల్లో ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో తనను కలిసిన విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే అన్ని జిల్లాల్లో ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందని చెప్పారు. రాష్ట్రంలో డీఎస్సీ-2008కి సంబంధించి 1,399 మంది అభ్యర్థులు హాజరయ్యారని అన్నారు. డీఎస్సీ-2008లో నష్టపోయిన బీఈడీ అభ్యర్థులకు సెకండరీ గ్రేడ్ టీచర్స్ (ఎస్జీటీ) కాంట్రాక్టు ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. హైదరాబాద్ మినహా మిగిలిన తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో కాంట్రాక్టు ఉద్యోగాలను ఇవ్వనుంది. నియామకపత్రాలను త్వరగా ఇవ్వాలంటూ డీఎస్సీ-2008 అభ్యర్థులు మంగళవారం తలపెట్టిన ధర్నాను ప్రభుత్వ హామీతో నిర్వహించలేదు.

కాంగ్రెస్, బీజేపీకి వ్యతిరేకంగా మహా సంకల్ప దీక్ష

అంబేద్కర్‌కు తెలంగాణ రుణపడి ఉంది

- అడ్డగోలు హామీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది : బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్

కాంగ్రెస్, బీజేపీకి వ్యతిరేకంగా కేసీఆర్ స్ఫూర్తితో 'మహా సంకల్ప దీక్ష' చేయాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ఈనెల 29న నిర్వహించనున్న 'దీక్ష దివస్'పై మంగళవారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో సమావేశం నిర్వహించారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ ప్రజలంతా ఆయనకు రుణపడి ఉంటారని అన్నారు. కాంగ్రెస్ అడ్డగోలు హామీలతో గద్దెనెక్కి ప్రజలను మోసం చేసిందని, ఏడాది పాలనలో ఒక్క వర్గానికీ సంతోషం కలిగించలేకపోయిందని విమర్శించారు. రైతులు, నేతన్నలు ఆత్మహత్య చేసుకునే దుస్థితి నెలకొందని, ఆరు గ్యారంటీల్లో ఉచిత బస్సు తప్ప మరేం అమలు చేయలేదని అన్నారు. స్థానిక కలెక్టర్ కాంగ్రెస్ కార్యకర్తలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. "మా నాయకులను పార్టీ మారాలని ఒత్తిడి చేయటం తగదు. ఎవరూ భయపడొద్దు. అధికారం అడ్డుపెట్టుకొని పనిచేసే అధికారులను మేము వదలబోం" అని హెచ్చరించారు. సీఎం వేములవాడకు వస్తే ఏదైనా మంచి మాటలు చెప్తాడనుకుంటే కేసీఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారన్నారు. దేవుళ్ల మీద ఒట్లు, కేసీఆర్‌కు తిట్లు, హామీలకు తూట్లు తప్ప చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు.

నేరెళ్ల ఘటనను రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారని, నాడు బాధితులకు న్యాయం చేసేందుకు ప్రయత్నం చేశానని చెప్పారు. కొడంగల్‌లో రైతులు తమ భూములకు ఎక్కువ డబ్బులు ఇవ్వాలని కోరితే వారి సమస్యలను సీఎం పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో 8మంది బీజేపీ ఎంపీలు గెలిచినా.. కేంద్రం నుంచి ఒక్క రూపాయి కూడా తేలేదన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా సిరిసిల్లలో నేతన్నలు ఉంటే.. ఇక్కడ పెట్టాల్సిన నూలు డిపోను వేములవాడలో పెట్టడమేంటని ప్రశ్నించారు. అమ్మ విలువ, అన్నం విలువ.. లేనప్పుడే మనకు తెలుస్తుందని, ఎప్పుడు ఎలక్షన్ వస్తుందా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. మళ్లీ బీఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. తెలంగాణపై గులాబీ జెండాకు ఉన్న ప్రేమ ఢిల్లీ పార్టీలకు ఉండదని, కేసీఆర్ మాత్రమే తెలంగాణ మనిషి అని కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఢిల్లీ మనుషులే అని అన్నారు. మన నాయకుడి పోరాటం, తెలంగాణ విద్యార్థుల బలిదానాన్ని దీక్షా దివస్ సందర్భంగా మరోసారి గుర్తు చేసుకోవాల్సి ఉందన్నారు. ఈనెల 29న నిర్వహించే దీక్షా దివస్‌లో అన్ని మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు, తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, వేములవాడ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, గ్రంథాలయ మాజీ చైర్మెన్ ఆకునూరు శంకరయ్య పాల్గొన్నారు.

చలి పంజా

పడిపోతున్న ఉష్ణోగ్రతలు

- గజగజ వణికిపోతున్న కోహీర్‌వాసులు
- రాష్ట్రంలోనే అత్యల్పంగా నమోదు



నవతెలంగాణ-జహీరాబాద్, కోహీర్

తెలుగు రాష్ట్రాల్లో చలిపంజా విసురుతోంది. కొన్ని రోజులుగా అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాయంత్రం 5 గంటలకు ముందే చలి మొదలై .. ఉదయం 8 గంటల వరకు కూడా మంచు కురుస్తూనే ఉంటోంది. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కొన్ని రోజులుగా 9, 10 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అవుతుండటం గమనార్హం.

ఈ సంవత్సరం చలికాలం ప్రారంభంలోనే రాష్ట్రంలో అతి తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్న ప్రాంతం కోహీర్. ఇక్కడ సారవంతమైన నేలలు, నీటి ప్రవాహక ప్రాంతాలు, దట్టమైన అడవులు ఉండటమే ప్రధాన కారణం. ఇక్కడ రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పడిపోవడంతో పగలే ఆయా గ్రామాల్లో ప్రజలు చలిమంటలు కాచుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నది. సాయంత్రం నాలుగు గంటలకే జనం వెచ్చని దుస్తులు, దుప్పట్లు ధరిస్తున్నారు. కోహీర్ పట్టణం చుట్టూ నారింజ వాగుతోపాటు వివిధ వాగులు అనుసంధానంగా ఉండటంతో ఇక్కడి వాతావరణంలో త్వరలోనే మార్పులు వస్తాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

కోహీర్ పంచాయతీ చుట్టూ అడవులే..

కోహీర్‌లోని గ్రామానికి కూతవేటు దూరంలో ఉన్న సబ్ స్టేషన్ వద్ద నిర్మానుష్యమైన ప్రాంతంలో రాష్ట్ర డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆటోమెటిక్ వెదర్ స్టేషన్ సహాయంతో ఎప్పటికప్పుడు వాతావరణ మార్పులను పసిగట్టి నమోదు చేస్తున్నారు. కవేలి, గోడి గారిపల్లి, మదిర, బడంపేట్, వెంకటాపూర్లలో పండ్ల తోటలతోపాటు అటవీ ప్రాంతం ఎక్కువగా ఉన్నందున అక్కడి నుంచి చల్లటి గాలులు వీయడంతో కోహీర్‌లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని నిపుణులు చెబుతున్నారు.

మూడేండ్లుగా నమోదైన కనిష్ట ఉష్ణోగ్రతలు

కోహీర్‌లో 2022లో 6.2 డిగ్రీలు, 2023లో 8.0 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా, ఈ యేడు నవంబర్ 19న 9.5 డిగ్రీలు, 20న 9.0 డిగ్రీలు, 21న 12.0 డిగ్రీలు, 22న 10.9 డిగ్రీలు, 23న 9.0 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్టు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే ప్రభావం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాహనాలపై వెళ్లే వారు తగు జాగ్రత్తలు పాటించాలని రోడ్డు రవాణా సంస్థ ఎంటీఏ వెంకటేష్ తెలిపారు.

దుప్పట్లు కప్పుకుని బయటకి వస్తున్నాం : చంద్రమ్మ, కోహీర్

చలి విపరీతంగా ఉండటంతో దుప్పట్లు కప్పుకొని బయటికి రావాల్సిన పరిస్థితి. గతం కంటే ఈసారి చలి తీవ్రత ఎక్కువగా ఉంది. ఎలాంటి పనులూ చేసుకోలేకపోతున్నాం. చలి తీవ్రతతో పాదాలు పగిలి రక్తం కారుతున్నది.

అందరూ జాగ్రత్తగా ఉండాలి : డాక్టర్ శివ బాబు

ఈ సంవత్సరం అధిక వర్షాలు కురవడంతో శీతాకాల ప్రారంభంలోనే ఉష్ణోగ్రతల్లో భారీ మార్పులు వస్తున్నాయి.ఈ మార్పులను ప్రజలు ఎప్పటికప్పుడు గ్రహిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఇప్పటికే కోహీర్ ప్రాంతం నుంచి చికెన్ గున్యాతో పాటు వివిధ రకాల శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతూ ఎంతోమంది రోగులు ఆస్పత్రులకు వస్తున్నారు. ప్రధానంగా చలికాలంలో చిన్నారులు, వయోవృద్ధులు, అస్తమా రోగులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. చలి తీవ్రత బాగా ఉన్న సమయంలో బయటికి రాకుండా ఇంట్లోనే ఉండటం మంచిది. ఆహార నియమాల్లో కూడా కొన్ని మార్పులు పాటించాలి.వేడివేడి ఆహారాన్ని తీసుకోవాలి. ఇంట్లోనే శారీరక శ్రమ చేయాలి. నీటిని కాచి చల్లార్చి తాగాలి.

వాయనాడ్ ఎంపీ ప్రియాంకకు సీఎం అభినందనలు

- ఏఐసీసీ చీఫ్ ఖర్గేతో రేవంత్ రెడ్డి ప్రత్యేక భేటీ



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో వాయనాడ్ పార్లమెంట్ లోక్‌సభ సభ్యురాలిగా ఎన్నికైన ప్రియాంక గాంధీకి సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం మంగళవారం 10 జన్ పథ్ లో ప్రియాంక గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛం ఇచ్చి విషెస్ తెలిపారు. భారీ మెజార్టీ సాధించిన ఆమె కేరళ ప్రజల మనసు గెలిచారని అన్నారు. ఈ భేటీలో భాగంగా తెలంగాణలో ప్రభుత్వ పాలన, మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, కుల గణన, ఇతర అంశాలను రేవంత్ ను ప్రియాంక గాంధీ అడిగి తెలుసుకున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. పాలనకు ఏడాది కాలం పూర్తవుతోన్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్వహిస్తోన్న ప్రజా పాలన విజయోత్సవాలకు రావాలని ప్రియాంకను సీఎం ఆహ్వానించారు. ప్రస్తుతం పార్లమెంట్ సెషన్ జరుగుతోన్నందున... సమయం చూసుకోని హాజరవుతానని ఆమె హామీ ఇచ్చినట్టు తెలిసింది. అనంతరం ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేను సీఎం రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. రాజాజీ మార్గ్ లోని ఖర్గే నివాసంలో ఈ భేటీ జరిగింది. దాదాపు 15 నిమిషాల పాటు సాగిన ఈ భేటిలో రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులను ఖర్గే దృష్టికి సీఎం తీసుకెళ్లారు. కుల గణన, ప్రభుత్వ పాలన, ఏడాది విజయోత్సవాల ఏర్పాట్లను వివరించారు. ఈ సందర్భంగా సీఎంగా ఏడాది పాలన పూర్తి చేసుకోబోతున్న రేవంత్ రెడ్డిని ఖర్గే అభినందించారు. మరింత దూర ద ృష్టితో తెలంగాణ అభివ ృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని సూచించినట్టు తెలిసింది.

ప్రజలతో చర్చించి... సామాజిక న్యాయం అమలు చేస్తాం

- తెలంగాణ కుల గణన దేశానికి దిక్సూచి : మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కుల గణన సేకరణ పూర్తైన తర్వాత పూర్తి సమాచారాన్ని పబ్లిక్ డొమైన్ లో అందుబాటులో ఉంచుతామని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. అనంతరం ప్రజలతో చర్చించి సామాజిక న్యాయం అమలు పరుస్తామని చెప్పారు. జనాభా నిష్పత్తి ప్రకారం సంక్షేమ ఫలాలు పంచేందుకు స్కీమ్స్ తీసుకొస్తామని హామీ ఇచ్చారు. మంగళవారం ఢిల్లీలోని తల్కటోర స్టేడియం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సంవిధాన్ రక్షక్ సదస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని ప్రసంగించారు. మేమెంతో మాకంత అనే మాట నిరూపించడానికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన ఉపయోగపడుతుందన్నారు. లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ సూచించిన కుల గణన ఆలోచనను తెలంగాణ అమలు చేస్తుందని వెల్లడించారు. దీనిపై ఒక కమిషన్ వేసి కుల గణన కొనసాగిస్తున్నట్టు వివరించారు. ఇప్పటి వరకు 95 శాతం కుల గణన పూర్తైందని వెల్లడించారు. తెలంగాణలో కొనసాగుతున్న కుల గణన దేశానికి దిక్సూచిగా నిలువబోతుందని చెప్పారు. అలాగే ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో భేటీ అయ్యారు.

బాపూఘాట్ అభివృద్ధికి భూమి ఇవ్వండి

(మొదటిపేజీ తరువాయి)

రెండో పెద్ద నగరమైన వరంగల్‌లో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు అవసరమైన నో అబ్జక్షన్ సర్టిఫికేట్ (ఎన్‌వోసీ)ను రాష్ట్ర ప్రభుత్వం జీఎంఆర్ నుంచి (రెండు ఎయిర్ పోర్ట్ ల మధ్య 150 కి.మీ.దూరం ఉండాలనే నిబంధన) పొందిందని సీఎం వివరించారు. దీనికోసం 253 ఎకరాల భూ సేకరణకు అవసరమైన రూ.205 కోట్లను భారత విమానయాన సంస్థ (ఏఏఐ)కి అందజేసిందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. విమానాశ్రయ పనులకు అవసరమైన అనుమతులు, అక్కడి నుంచి విమానాలు నడిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి సీఎం రిక్వెస్ట్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు గతంలో గుర్తించిన స్థలం అనువుగా లేనందున ప్రత్యామ్నాయంగా పాల్వంచలో 950 ఎకరాలు గుర్తించామని కేంద్ర మంత్రికి తెలిపారు. ఆ భూమి వివరాల ఏఏఐని అందజేశామని, వెంటనే విమానాశ్రయ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని కోరారు. పెద్దపల్లి జిల్లాలో గతంలో గుర్తించిన భూమి ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అనువుగా లేదని ఏఏఐ ప్రీ-ఫీజుబిలిటీ సర్వేలో తేలిందన్నారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా రాష్ట్ర ప్రభుత్వం అంతర్గాంలో 591.24 ఎకరాలు గుర్తించిందని... అక్కడి ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆదిలాబాద్‌లో భారత వైమానిక దళం (ఐఏఎఫ్) ఆధ్వర్యంలో ఇప్పటికే 369.50 ఎకరాల భూమి ఉందని, పూర్తి స్థాయి కార్యకలాపాలకు అదనంగా 249.82 ఎకరాలు అవసరమన్నారు. అదనంగా అవసరమైన భూమి సేకరించి అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గిరిజనులు ఎక్కువగా ఉన్న ఆదిలాబాద్‌కు వెంటనే విమానాశ్రయం మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు.

వరంగల్ ఎయిర్‌పోర్ట్ వంద శాతం ఏర్పాటు చేస్తాం : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

వరంగల్ విమానాశ్రయం విషయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రో యాక్టివ్‌గా వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈ దిశలో భూసేకరణకు సర్క్యులర్ కూడా జారీ చేసిందని చెప్పారు. ఈ నేపథ్యంలో తన హయాంలో వరంగల్ విమానాశ్రయాన్ని నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సీఎంతో భేటీ అనంతరం రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ... వరంగల్‌లో పూర్తిగా ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) ద్వారా విమానాశ్రయాన్ని నిర్మించి చూపిస్తామని చెప్పారు. వరంగల్ తోపాటు మరో మూడు (పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్) విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరినట్టు వెల్లడించారు. ఈ ఎయిర్ పోర్ట్‌ల విషయంలో ఫీజబిలిటీ స్టడీ చేయాల్సి ఉందని, వీటికి సంబంధించిన నివేదిక సానుకూలంగా వస్తే తర్వాత భూసేకరణకు వెళ్లొచ్చని చెప్పారు. ఆదిలాబాద్ విమానాశ్రయం రక్షణ శాఖ పరిధిలో ఉందన్నారు. ఆ శాఖ నుంచి అనుమతి ఉంటే అక్కడ కూడా విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తామని క్లారిటీ ఇచ్చారు. ఆదిలాబాద్‌కు ఓ వైపు ఛత్తీస్‌గఢ్, మరోవైపు మహారాష్ట్ర సరిహద్దులుగా ఉన్నాయన్నారు. ఈ జిల్లాలకు దరిదాపుల్లో విమానాశ్రయం లేదని, ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేస్తే చాలామందికి ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.

డిజైన్లు లేకుండానే సుందిళ్ల నిర్మాణం

- జస్టిస్ ఘోష్ కమిషన్ ఎదుట ఇంజినీర్ల వాంగ్మూలం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సుందిళ్ల బ్యారేజీలోని 2ఏ బ్లాకును డిజైన్ లేకుండానే నిర్మాణం ప్రారంభించినట్టు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట క్షేత్రస్థాయి ఇంజినీర్లు తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ముందు మంగళవారం 16 మంది క్షేత్రస్థాయి ఇంజినీర్లు విచారణకు హాజరయ్యారు. గతంలో వారు దాఖలు చేసిన అఫిడవిట్ల ఆధారంగా కమిషన్ వారిని ప్రశ్నించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన డిజైన్లు, నాణ్యతకు సంబంధించిన అంశాలపై డీఈ, ఏఈఈలను జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. రెండో బ్లాక్‌ను పరిగణనలోకి తీసుకొని సుందిళ్ల బ్యారేజీ 2ఏ బ్లాక్ నిర్మాణాన్ని డిజైన్ లేకుండానే ప్రారంభించినట్టు ఇంజినీర్లు తెలిపారు. అప్పటి చీఫ్ ఇంజినీర్ ఆదేశాల మేరకు పనులు చేపట్టామన్నారు. డిజైన్లు లేకుండా పనులు ఎలా చేపడతారని జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. దీనిపై కొందరు ఇంజినీర్ల సమాధానాలపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. సమస్యను తప్పుతోవ పట్టించొద్దనీ, అఫిడవిట్‌లో ఒక సమాచారం, విచారణలో మరొక సమాచారం ఇవ్వడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బహిరంగ విచారణలో ప్రమాణం చేసి, అబద్ధాలు ఎలా చెప్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలా చేస్తే చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పనులకు సంబంధించిన ప్లేస్‌మెంట్ రిజిస్టర్లు, మెజర్మెంట్ బుక్స్‌పై ఇంజినీర్ల సంతకాలు తీసుకుని, కమిషన్ వాటిని స్వాధీనం చేసుకుంది. బుధవారం మరో 18 మంది ఇంజనీర్లను కమిషన్ విచారించనుంది.

సచివాలయంలో రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఏడీ ప్రొటోకాల్ విభాగం డైరెక్టర్ వెంకట్‌రావు, పలువురు అదనపు కార్యదర్శులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అద్దె చెల్లించలేదని కార్యాలయానికి తాళం

- వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీలో ఘటన



నవతెలంగాణ- ఆత్మకూరు

వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీలోని మండల అభివృద్ధి అధికారి కార్యాలయానికి భవన యజమాని సురేందర్ తాళం వేశారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ.. దాదాపు నాలుగు లక్షలకు పైగా అద్దె చెల్లించాలని, అడిగితే ఎవరూ పట్టించుకోవడం లేదని అన్నారు. అందువల్లే తాళం వేసినట్టు చెప్పారు. అద్దె మొత్తాన్ని 20 రోజుల్లో చెల్లిస్తామని ఎంపీడీఓ హామీ ఇవ్వడంతో అతను తాళం తీశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. 22 నెలల అద్దెకుగాను 11 నెలలది చెల్లించామని, మిగతాది 20 రోజుల్లో ఇస్తామని అన్నారు.

రైతులకు, కార్మికులకు ఎల్ఐసీ ఉద్యోగుల మద్దతు

- జోనల్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కార్మిక సంఘాలు, కిసాన్‌మోర్చా పోరాటాలకు సంఘీభావంగా అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం హైదరాబాద్‌లో ఎల్ఐసీ జోనల్ ఆఫీసు వద్ద భోజన విరామ సమయంలో ఉద్యోగులు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ఐసీ ఉద్యోగుల జోనల్ కార్యదర్శి టీవీఎన్ఎస్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ..దేశంలో నెలకొన్న తీవ్ర నిరుద్యోగం, ఆకాశాన్నంటే నిత్యావసరాల ధరలు, పెరుగుతున్న ఆర్థిక అసమానతలతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరుగుతున్నదని చెప్పారు. దీంతో వారు పోరాటాల్లోకి వస్తున్నారన్నారు. ఈ సమయంలోనే ప్రజల్లో, కార్మికుల్లో మత పర విభజన తెచ్చి, సమస్యల నుండి దృష్టి మళ్ళించేందుకు కొందరు కుయుక్తులకు పాల్పడుతున్నారని విమర్శించారు. రాబోయే రోజుల్లో ప్రజల సమస్యలను ప్రధాన ఎజెండాగా మార్చి, పాలకులు తమ బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఎల్ ఐ సీ తో పాటు అనేక ప్రభుత్వ రంగ సంస్థలను మరింత బలోపేతం చేసి దేశ పురోగతికి తోడ్పడేట్టుగా మలచాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మిశ్రా, జోనల్ అధ్యక్షులు ఈ సతీష్, జోనల్ సంయుక్త కార్యదర్శి తిరుపతయ్య, ఉపాధ్యక్షులు సుజాత, హైదరాబాద్ డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గిరిధర్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు. జోనల్ కార్యాలయం డివిజనల్ కార్యాలయం తోపాటు నగరంలోని పలు బ్రాంచీల ఉద్యోగులు, నాయకులు నినాదాలు చేశారు. ఇటీవల 16 నుండి 19 వ తేదీ వరకు బెంగళూరులో జరిగిన 13వ జోనల్ మహా సభలలో ఎన్నికైన కొత్త కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు.

విద్యారంగ పటిష్టతకు ప్రజాభిప్రాయ సేకరణ

డిసెంబర్‌లో ప్రభుత్వానికి నివేదిక

- గత పదేండ్లలో విద్యావ్యవస్థ ధ్వంసం : రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి



నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

విద్యా వ్యవస్థ సమగ్ర అభివృద్ధి, పటిష్టత కోసం ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నామని, డిసెంబర్‌లో ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని రాష్ట్ర విద్యాకమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి తెలిపారు. విద్యావ్యవస్థ మెరుగుదల కోసం రాష్ట్ర ప్రభుత్వం విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసిందని చెప్పారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మంగళవారం విద్యావ్యవస్థపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. పలువురు విద్యావేత్తలు, మేధావులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, సంఘాల ప్రతినిధులు, ప్రాథమిక విద్య నుంచి మొదలుకొని యూనివర్సిటీ విద్య వరకు ప్రొఫెసర్లు, తల్లిదండ్రులు, విద్యార్థులు హాజరై ఆయా స్థాయిల్లో విద్యారంగాన్ని పటిష్టం చేసేందుకు వారి అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం విలేకర్ల సమావేశంలో కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి మాట్లాడారు. అన్ని జిల్లాల్లో, వివిధ స్థాయిల్లో అందరి అభిప్రాయాలు తీసుకుంటున్నామని, కళాశాలలు, పాఠశాలలు సందర్శించి యూనియన్లు, మేధావులు, విద్యావేత్తలతో చర్చిస్తున్నామని చెప్పారు. సమగ్ర విద్యావిధానాన్ని రూపొందించడానికి ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు.

గత పదేండ్ల కాలంలో తెలంగాణలో ప్రణాళిక ప్రకారం విద్యావ్యవస్థ ధ్వంసం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగంలో చాలా సమస్యలు ఉన్నాయని, ప్రత్యేకించి ప్రభుత్వ సంస్థల్లో విద్యార్థుల నమోదు బాగా పడిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పటిష్ట విద్యావ్యవస్థ రూపకల్పన అంశాన్ని ప్రభుత్వం విద్యా కమిషన్‌కు అప్పగించిందని, దానిపై తాము సీరియస్‌గా దృష్టికేంద్రీకరించి పనిచేస్తున్నామని చెప్పారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఫ్యాకల్టీ అందరితో సంప్రదించి సలహాలు, సూచనలు తీసుకుంటున్నామన్నారు. సమస్యలు అన్నింటినీ ప్రభుత్వానికి నివేదిస్తామని, ఏం చేస్తే విద్యార్థులకు, ప్రజలకు మేలు జరుగుతుందో ఆలోచిస్తామని అన్నారు. పాఠశాల స్థాయి విద్య, కళాశాలలు, సాంకేతిక పరమైన విద్యను మూడు విభాగాలుగా విభజించి నివేదిక అందజేస్తామని తెలిపారు. మూడేండ్లకోసారి సిలబస్‌లో మార్పు జరగాల్సి ఉండగా, గత పది సంవత్సరాల్లో అలాంటిదేమీ జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రాథమిక విద్య మొదలుకొని ఉన్నత విద్య వరకు విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పన, బడ్జెట్ కేటాయింపు, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సిలబస్ మార్పు, శిక్షణ, నైపుణ్యాలతో కూడిన విద్య ఇచ్చినప్పుడే విద్యా వ్యవస్థ పటిష్టమవుతుందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వర్, డాక్టర్ వెంకటేష్, జోత్స్నారెడ్డి, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డీఆర్‌ఓ అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఓఎస్‌డి ప్రొఫెసర్ అంజిరెడ్డి, ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ ఉపేందర్, డైట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



అత్తాపూర్ మూసీలో విషపూరిత కెమికల్స్ డంప్

- అర్ధరాత్రి పట్టుకున్న స్థానికులు
- పోలీసుల అదుపులో లారీ డ్రైవర్లు
- మూసీ పరిశుభ్రతపై సీఎం దృష్టి పెట్టాలి : జీహెచ్‌ఎంసీ విప్ తోకల శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-రాజేంద్రనగర్

అర్ధరాత్రి దాటిన తర్వాత నిత్యం అత్తాపూర్ మూసీలో అక్రమంగా కెమికల్స్ డంపు చేస్తున్నారు. దీన్ని గమనించిన స్థానికులు నిఘా పెట్టి డంప్ చేస్తున్న లారీలను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అత్తాపూర్‌లోని మూసీ నది పక్కన స్థానికంగా ఉన్న ఒక వ్యక్తి స్థలాన్ని కబ్జా చేసి అక్కడ ఇసుక, అక్రమంగా పార్కింగ్ నిర్వహిస్తున్నారు. అయితే కొంత కాలంగా ఆ ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున దుర్వాసన రావడంతో స్థానికులు ఈ అక్రమ లారీ పార్కింగ్‌పై నిఘా పెట్టారు. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత నగరం శివారులోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద లారీ ట్యాంకర్లు ఈ పార్కింగ్ స్థలానికి వచ్చాయి.

ఆ ట్యాంకర్‌లో నుంచి పైపులు వేసి మూసీలోకి అక్రమంగా కెమికల్ డంపు చేస్తున్నారు. ఇది గమనించిన స్థానికులు వెంటనే అక్కడకు చేరుకొని లారీ ట్యాంకర్స్‌ను పరిశీలించారు. విపరీతమైన దుర్వాసనతో కూడిన కెమికల్ యాసిడ్ వంటి విష వ్యర్థ పదార్థాలను ఒక ప్రత్యేక పైప్‌లైన్ ద్వారా మూసీలోకి వదులుతున్న విషయాన్ని గమనించారు. ఎక్కడ నుంచి తీసుకొని వస్తున్నారని డ్రైవర్లను స్థానికులు ప్రశ్నించగా వారు షాద్‌నగర్, జీడిమెట్ల, బొల్లారంలోని ఫార్మా కంపెనీల నుంచి తీసుకొని వస్తున్నామని చెప్పారు. ఇక్కడ కెమికల్ డంపు చేయడానికి ఒక లారీకి రూ.25 వేలు వసూలు చేస్తున్నారని స్థానికులు తెలిపారు. లారీ డ్రైవర్లను స్థానికులు పట్టుకొని పోలీసులకు సమాచారం అం దించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కెమికల్ డంపును పరిశీలి ంచి, లారీ డ్రైవర్లను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

మూసీ పరిశుభ్రతపై సీఎం దృష్టి పెట్టాలి : జీహెచ్‌ఎంసీ విప్

మూసీలో అక్రమంగా కెమికల్ డంప్ చేస్తున్నారన్న విషయం తెలుసుకున్న జీహెచ్‌ఎంసీ విప్ తోకల శ్రీనివాస్‌రెడ్డి స్థానికులతో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ కెమికల్‌ను ఏ విధంగా మూసీలో డంప్ చేస్తున్నారో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి మూసీ సుందరీకరణ పేరుతో పేద ప్రజల ఇండ్లు కూల్చి వేస్తున్నారని, మొదట ఇలాంటి కెమికల్ వ్యర్థ పదార్థాలు మూసీలో కలవకుండా చూడాలన్నారు. చాలాకాలంగా ఇంత పెద్ద ఎత్తున కెమికల్ డంపు జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. ఒకవైపు ప్రభుత్వం సుందరీకరణ చేస్తామని చెప్పడం, మరోపక్క కెమికల్ పదార్థాలు పెద్ద ఎత్తున డంపు చేస్తున్నా అధికారులు చూసీచూడనట్టు వ్యవహరించడం ఏంటనీ ప్రశ్నించారు. ఇప్పటికైనా మూసీ పరిశుభ్రతపై సీఎం దృష్టి పెట్టాలని కోరారు.

ప్రజావాణికి 574 దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 574 దరఖాస్తులు అందాయి. మైనార్టీ వెల్ఫేర్ శాఖకు 198, విద్యుత్ శాఖకు 99, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 98, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 55, విద్యా శాఖకు 26, ప్రవాసి ప్రజావాణికి 04, ఇతర శాఖలకు 94 చొప్పున దరఖాస్తులు అందినట్టు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేకాధికారి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

ఇద్దరు పిల్లలతో సహా తల్లి ఆత్మహత్య

నవతెలంగాణ- వనపర్తి రూరల్

చెరువులో దూకి తల్లి, ఇద్దరు పిల్లలు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన వనపర్తి జిల్లా కేంద్రంలోని తాళ్ళచెరువులో మంగళవారం జరిగింది. ఎస్‌ఐ హరిప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. భర్తతో గొడవల కారణంగా విసిగిపోయిన నసీం బేగం(34) తన ఇద్దరు పిల్లలు హబీబ్ (6), సన (4)ను తీసుకుని బయటకెళ్లింది. చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తులో ఉంది.

లైసెన్స్ లేని ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలి

- లేబర్ ఆఫీసు ఎదుట సెక్యూరిటీ గార్డ్స్, వాచ్‌మెన్, స్వీపర్స్, హౌస్‌కీపింగ్, వార్డ్ బాయ్‌ల ధర్నా



నవతెలంగాణ-కరీంనగర్

సెక్యూరిటీ గార్డ్స్, వాచ్‌మెన్, స్వీపర్స్, హౌస్ కీపింగ్, వార్డ్ బాయ్‌లకు జీతాలు పెంచాలని, లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న ప్రయివేటు సెక్యూరిటీ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ కరీంనగర్ జిల్లా ఎడ్ల రమేష్, సహాయ కార్యదర్శి పున్నం రవి డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని స్థానిక మంకమ్మతోట లేబర్ కమిషనర్ కార్యాలయం ఎదుట కరీంనగర్ జిల్లా ప్రయివేటు సెక్యూరిటీ గార్డ్స్, అలైడ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం అసిస్టెంట్ లేబర్ కమిషనర్ చక్రధర్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్యాంకులు, ఇన్సూరెన్స్, ఇతర ఆర్థిక సంబంధమైన సర్వీసుల భద్రతకు సంబంధించిన వ్యాపార వాణిజ్య సముదాయాలు, షోరూమ్స్ షాపింగ్ మాల్స్, గోదాములు, స్కూలు, కాలేజీ, హాస్పిటల్స్ అపార్ట్‌మెంట్లు, పబ్లిక్ పార్కుల్లో గ్రామీణ ప్రాంత యువతీయువకులు సెక్యూరిటీ గార్డ్స్, వాచ్‌మెన్, స్వీపర్, హౌస్ కీపింగ్ కార్మికులుగా తక్కువ జీతాలకు పని చేస్తున్నారన్నారు. వీరితో యాజమాన్యాలు వెట్టిచాకిరీ చేయిస్తూ, జీతాలు పెంచాలని కోరితే తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేట్ రంగ సంస్థలు ఏజెన్సీలకు రూ.18వేల వరకు ఒక్కొక్కరికి చెల్లిస్తున్నాయి..

కానీ ఏజెన్సీలు సెక్యూరిటీ గార్డ్స్‌కి రూ.9వేల నుంచి రూ.10వేలే ఇస్తూ దోచుకుంటున్నాయని చెప్పారు. కార్మిక శాఖ అధికారులు ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే కార్మిక శాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కనీస వేతనం రూ.26వేలు, పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వం జీవో నెంబర్ 21గేజిట్ చేసి అమలు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సెక్యూరిటీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రయివేటు సెక్యూరిటీ ఏజెన్సీల నియంత్రణ చట్టం-2005 అమలు చేయాలని, ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని కోరారు. ఏజెన్సీలు మారి నప్పటికీ సెక్యూరిటీ గార్డ్స్‌ను, కార్మికులను కొనసాగించాలని, నిబంధనలను ఉల్లంఘిస్తున్న సెక్యూరిటీ ఏజెన్సీలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఉట్ల ప్రభాకర్, కామాద్రి ఆంజనేయులు, కోశాధికారి సండే సారి ప్రసాద్, ఉపాధ్యక్షులు గున్నాల మల్లేశం, సహాయ కార్యదర్శి నోముల జగన్, ముకుంద కన్నయ్య, పరుశురాం, బెజ్జంకి స్వామి, సుధాకర్, సత్యనారాయణ చొక్కారావు, సామంతుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట మండలంలో డ్రగ్స్ తయారీ

రూ. 24 కోట్ల విలువైన 120 కిలోల డ్రగ్స్ పట్టివేత

- ముగ్గురి అరెస్టు, ఐదుగురు పరారీలో..
- రెండు కార్లు, నాలుగు సెల్‌ఫోన్లు సీజ్
- తెలంగాణ నార్కోటిక్ బ్యూరో, రాచకొండ పోలీసుల జాయింట్ ఆపరేషన్
- పోలీసులను అభినందించిన డీసీపీ



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలో డ్రగ్స్ తయారీ కలకలం రేపింది. రామాజీపేట శివారులో మూసేసిన యాదాద్రి లైఫ్‌సైన్స్ కెమికల్స్ పరిశ్రమలో నిషేధిత డ్రగ్స్ ఎఫెడ్రిన్, మెఫెడ్రోన్, సింథటిక్ తయారు చేసి ముంబయ్‌కి సరఫరా చేస్తున్న ముఠాను తెలంగాణ నార్కోటిక్ బ్యూరో, రాచకొండ పోలీసుల జాయింట్ ఆపరేషన్ లో పట్టుకున్నారు. సుమారు రూ.24 కోట్ల విలువైన 120 కిలోల డ్రగ్స్, రెండు కార్లు, నాలుగు సెల్ ఫోన్ల ను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో రాచకొండ కమిషనరేట్ భువనగిరి డీసీపీ రాజేష్‌చంద్ర విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి నిషేధిత డ్రగ్స్‌ను సరఫరా చేసేందుకు కెమికల్ ఫ్యాక్టరీతో కాంటాక్ట్ కుదుర్చుకున్నారు. కృష్ణారెడ్డి తన స్నేహితులు భాను ప్రసాద్, వాసుదేవా చారితో కలిసి యాదగిరిగుట్ట మండలం రామాజీపేట గ్రామ శివారులోని యాదాద్రి లైఫ్ సైన్సెస్ కెమికల్ ఫ్యాక్టరీలో మ్యాన్‌ఫ్యాక్చరింగ్ చేయడానికి పథకం రచించారు. ఎఫెడ్రిన్, మెఫెడ్రోన్, సింథటిక్ డ్రగ్స్ తయారు చేసేందుకు సిద్ధమయ్యారు. కృష్ణారెడ్డి మరో స్నేహితుడు సత్యనారాయణ ఆ కంపెనీలో పనిచేస్తున్నాడు. అతని సహాయంతో ఈ పథకానికి రచన చేశారు. ప్లాన్ ప్రకారం భానుప్రసాద్ రా మెటీరియల్‌ను ఫ్యాక్టరీకి తీసుకురాగా.. అసిస్టెంట్ ఆఫ్ సత్యనారాయణ, వాసుదేవాచారితో కలిసి నిషేధిత డ్రగ్స్‌ను తయారు చేసేవారు. ఆ డ్రగ్స్‌ను ముంబయిలో విక్రయించేందుకు ఫైజాన్‌అహ్మద్, ఇస్రార్ అహ్మద్, సల్మాన్ షేక్ డోలా సహాయం తీసుకున్నారు. ముగ్గురూ నిషేధిత డ్రగ్స్‌ని కృష్ణారెడ్డి, భాను ప్రసాద్ నుంచి తీసుకునేవారు. రెండు, మూడుసార్లు ఈ డ్రగ్స్‌ను ఫైజాన్ తీసుకొని విక్రయించాడు. పథకంలో భాగంగా ఈనెల 25న 100 కేజీల డ్రగ్స్‌ను ముంబయికి తరలించేందుకు కారులో బయలుదేరారు. కృష్ణారెడ్డి డ్రైవర్ సిహెచ్. సునీల్ డ్రైవ్ చేస్తున్నాడు. నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు తనిఖీ నిర్వహించగా బీబీ నగర్ రైల్వే అండర్ బిడ్జి టోల్ ప్లాజా వద్ద కారులో డ్రగ్స్ బయటపడింది. వెంటనే నేతి కృష్ణారెడ్డి, ఫైజాన్ అహ్మద్, చేవూరి సునీల్ (డ్రైవర్)ను అదుపులోకి తీసుకున్నారు. విచారించగా.. శ్రీ యాదాద్రి లైఫ్ సైన్సెస్ కెమికల్ ఫ్యాక్టరీలో డ్రగ్స్ తయారు చేస్తున్నట్టు చెప్పారు. దాంతో వెంటనే యాదగిరిగుట్ట పోలీసులకు సమాచారం అందించి ఫ్యాక్టరీలో తనిఖీలు నిర్వహించి నిషేధిత డ్రగ్‌ను సీజ్ చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు సమాచారం అందించారు.

యాదాద్రి లైఫ్ సైన్సెస్ కెమికల్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న వాసుదేవాచారి, పెద్దకొండూరుకు చెందిన భానుప్రసాద్, సల్మాన్ సలీం షేక్ డోలా (ముంబయి), సత్యనారాయణ పరారీలో ఉన్నారు. పట్టుబడిన 120 కిలోల డ్రగ్స్ విలువ సుమారు రూ.24 కోట్లు ఉంటుంది. చాకచక్యంగా వ్యవహరించి నిషేధిత డ్రగ్స్‌ను, తయారీ ముఠాను పట్టుకున్న పోలీసులను రాచకొండ కమిషనరేట్ సీపీ సుధీర్‌బాబు అభినందించారు. తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ పి.రమేశ్‌రెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ జయరాజు, నవీన్‌కాంత్, కానిస్టేబుల్స్ మధు, శుభమ్, ఉదయ్‌ను కూడా అభినందించారు. ఈ సమావేశంలో ఏసీపీ రవికిరణ్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ చంద్రబాబు ఉన్నారు.



మహిళలపై హింసను అరికట్టాలి

ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

- 'హింస వ్యతిరేక దినం'పై సెమినార్

నవతెలంగాణ-క్లాక్‌టవర్

మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని, దానికి మద్యం, మాదకద్రవ్యాలే ప్రధాన కారణమని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవనంలో మంగళవారం ఐద్వా జిల్లా అధ్యక్షులు పోలేబోయిన వరలక్ష్మి అధ్యక్షతన హింస వ్యతిరేక దినం'పై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ.. దేశంలో నేడు మహిళలపై అనేక రకాల హింసలు జరుగుతున్నాయన్నారు. వాటిని అరికట్టడంలో, మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బహిరంగంగా మహిళలను నగ్నంగా ఊరేగిస్తున్న సంఘటనలు, సామూహిక లైంగికదాడుల ఘటనలు తల్లిదండ్రులను భయాందోళనకు గురిచేస్తున్నాయన్నారు. ప్రభుత్వ విధానాల వల్ల మహిళల నిష్పత్తి తగ్గిపోతోందని చెప్పారు. ఇంకా మహిళలను రెండో పౌరులుగానే చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు సగౌరవంగా తలెత్తుకునే రోజు వచ్చిన నాడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టు అని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని, రాజ్యాంగపు ఫలాలు ప్రతి ఒక్కరికీ అందే విధంగా పోరాటాలు చేద్దామని చెప్పారు. ప్రతి ఒక్కరూ హింసకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రవ్యాప్తంగా హింసకు వ్యతిరేకంగా ఐద్వా ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలన్నారు. ప్రతి మహిళకూ 2500 రూపాయలు ఇస్తామన్న వాగ్దానం ఏమైందని ప్రశ్నించారు. రేషన్ కార్డులు ఇంకా ఇవ్వడం లేదని, ఇందిరమ్మ ఇండ్ల పథకం అడుగు ముందుకు వేయలేదని తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుంటే మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ అనురాధ, జిట్టా సరోజ, నిమ్మల పద్మ, జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మల పద్మ, చనబోయిన నాగమణి, సుల్తానా, మేకల వరుణ, జిల్లా కమిటీ సభ్యులు ఇందిర, కనుకుంట్ల ఉమా, కౌసల్య, జంజిరాల ఉమా,భార్గవి, పుష్ప, శశికళ, నాగమ్మ, లక్ష్మి, శీలం పద్మ పాల్గొన్నారు.

ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం స్టూడెంట్స్ విజయకేతనం

- 41 జూనియర్ లెక్చరర్స్ పోస్టులు కైవసం



నవతెలంగాణ -క్లాక్‌టవర్

ఈ నెల 25న ప్రకటించిన టీజీపీఎస్సీ ఎకనామిక్స్ జూనియర్ లెక్చరర్స్ ఫలితాల్లో నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం స్టూడెంట్స్ విజయకేతనం ఎగురవేశారు. మొత్తం 80 పోస్టులకుగాను ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం నేతృత్వంలో పనిచేస్తున్న 'ఎకనామిక్స్ ఫోరమ్' 41 పోస్టులు కైవసం చేసుకోవడం అభినందనీయమని ఫోరమ్ అధ్యక్షులు డా.అక్కెనపల్లి మీనయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దాదాపు 10 నెలలుపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో ప్రతిరోజూ 3 గంటలపాటు సాగిన విద్యార్థులు, ఫోరమ్ ఉపన్యాసకుల నిరంతర కృషి వల్ల ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. క్రమబద్ధంగా క్లాసులు, వాటికి అనుగుణంగా సీటీటీ పరీక్షలు నిర్వహించడం విజయానికి దోహదం చేసిందన్నారు. గురుకుల జూనియర్ లెక్చరర్స్, డిగ్రీ ఉపన్యాసకుల ఫలితాల్లోనూ 12 మంది జూనియర్ లెక్చరర్స్, 10 మంది డిగ్రీ లెక్చరర్స్‌గా ఉద్యోగాలు పొంది మొత్తం 63 మంది నల్లగొండ ఎకనామిక్స్ ఫోరమ్ ద్వారా ఎంపికయ్యారని తెలిపారు. ఫోరమ్ విద్యార్థులు అధిక సంఖ్యలో ఎంపిక కావడం పట్ల ఫోరమ్ అసోసియేట్ అధ్యక్షులు త్రిపురం భాస్కర్ రెడ్డి, సెక్రెటరీ షేక్ సుల్తానా, మహాత్మా గాంధీ యూనివర్సిటీ అంజిరెడ్డి, ఫాకల్టీ మెంబెర్స్ కృష్ణవేణి, సరస్వతి, వెంకటేశం, ఫోరమ్ కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ అండగా ఉంటున్న ప్రొఫెసర్ ఇంద్రకాంత్ హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగాలు పొందిన వారికి ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం ట్రస్టు బాధ్యులు జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నర్సింహారెడ్డి, సుధాకర్‌రెడ్డి, పుచ్చకాయల నర్సిరెడ్డి అభినందనలు తెలిపారు.

పోలీస్ నిర్బంధంలో దాబా..



నవతెలంగాణ-వాంకిడి

కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. వాంకిడి ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌కు గురై నిమ్స్‌లో చికిత్స పొంది మృతిచెందిన శైలజ(16) మృతదేహం మంగళవారం వేకువజామున స్వగ్రామం దాబాకు చేరుకుంది. ఈ నేపథ్యంలో గ్రామస్తులు అంబులెన్సును చుట్టుముట్టి తీవ్రస్థాయిలో నిరసన తెలిపారు. కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. దీంతో దాబా గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. ఈ క్రమంలో గ్రామానికి ఇతరులు ఎవరూ వెళ్లకుండా పోలీసులు ఆంక్షలు విధించారు. ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నాయకులతో పాటు మీడియాను సైతం అనుమతించలేదు. ఆందోళన చేపట్టిన గ్రామస్తులు, కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ దండె విఠల్, డీసీసీ అధ్యక్షులు విశ్వప్రసాద్‌రావు నచ్చజెప్పారు. ఇందిరమ్మ ఇల్లు, ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇప్పిస్తామని భరోసా ఇచ్చారు. కాగా, వాటితో పాటు రూ.50లక్షల పరిహారం అందించాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేయగా.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషిచేస్తామని హామీనిచ్చారు.

స్వగ్రామంలో విద్యార్థిని శైలజ అంత్యక్రియలు

- గ్రామస్తుల నిరసన..కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్
- ఇందిరమ్మ ఇల్లు, ఉద్యోగం ఇస్తామని ఎమ్మెల్సీ హామీ
- గ్రామంలోకి ఇతరులు రాకుండా పోలీసుల ఆంక్షలు

విద్యార్థి సంఘం నాయకులు దాబా గ్రామానికి వేకువజామునే చేరుకొని కుటుంబానికి న్యాయం చేయాలని ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు, విద్యార్థి సంఘం నాయకుల మధ్య స్వల్ప తోపులాట జరిగింది.

పోలీసు పహారాలో వాంకిడి మండలం..

వాంకిడి ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ మృతదేహం ఆమె స్వగ్రామం దాబాకు చేరుకున్న విషయం తెలియగానే వివిధ ప్రాంతాల నుంచి రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు అక్కడికి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. కానీ పోలీసులు ఎవరినీ గ్రామంలోనికి వెళ్లనీయకుండా ఆంక్షలు విధించారు. వాంకిడి మండల కేంద్రంతో పాటు గ్రామానికి వెళ్లే అన్ని రహదారులనూ దిగ్బంధం చేశారు. శైలజ బంధువులను సైతం అక్కడికి అనుమతించలేదు. దాంతో కొంత మంది వెనక్కి వెళ్లిపోగా.. మరికొందరు అంత్యక్రియలు ముగిసే వరకు అక్కడే వేచి ఉండి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆసిఫాబాద్, సిర్పూర్ ఎమ్మెల్యేలు కోవ లక్ష్మీ, పాల్వాయి హరీష్‌బాబు దాబాకు చేరుకొని శైలజ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కుమార్తె మృతితో విషాదఛాయలు..

దాబా గ్రామానికి చెందిన చౌదరి తుకారాం-హీరాబాయి దంపతులకు కూతురు శైలజతో పాటు ఏడో తరగతి చదువుతున్న కుమారుడు ఉన్నారు. వ్యవసాయం చేసుకొని జీవించే వీరి కుటుంబంలో శైలజ మృతితో తీవ్ర విషాదం నెలకొంది. తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతం. గ్రామంలోనూ విషాదఛాయలు అలుముకున్నాయి.

జీడిమెట్ల పారిశ్రామికవాడలో భారీ అగ్ని ప్రమాదం

- రాత్రి వరకు అదుపులోకి రాని మంటలు.. కమ్మేసిన పొగ



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

హైదరాబాద్ జీడిమెట్ల పీఎస్ పరిధిలోని ఎస్‌ఎస్‌వీ ప్లాస్టిక్ పరిశ్రమలో మంగళవారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. అయితే మంటలు ఆర్పేందుకు ఫైర్ సిబ్బంది, పోలీసులు తీవ్రంగా ప్రయత్నిస్తుండగా రాత్రి వరకు కూడా అదుపులోకి రాలేదు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భవనం మూడో అంతస్థులో ఉన్న ప్లాస్టిక్ పరిశ్రమలో ముందుగా మంటలు చెలరేగాయి. అక్కడి నుంచి 1వ అంతస్తు వరకు మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఆరు ఫైర్ ఇంజన్లతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలు ఆర్పేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఘటనా స్థలానికి జీడిమెట్ల సీఐ, బాలనగర్ ఏసీపీ చేరుకొని పర్యవేక్షిస్తున్నారు. మంటలు అంతకంతకూ పెరుగుతుండటంతో పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగ కమ్ముకుంది. స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎగిసిపడుతున్న మంటలతో కంపెనీ గోడలు కూలే ప్రమాదముంది. మంటలు పక్క కంపెనీలకు వ్యాపించకుండా అధికారులు యత్నిస్తున్నారు. ఎటువంటి ప్రాణాపాయం జరగలేదని తెలిపారు. ఆస్తి నష్టం భారీగా ఉండొచ్చని తెలుస్తోంది.

అంబేద్కర్‌ను గుర్తు చేసుకుందాం

కేటీఆర్ ట్వీట్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారతరత్న డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్‌ను, భారతీయులను ఐక్యంగా సూత్రాలను గుర్తు చేసుకోవాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆయన ట్వీట్ చేశారు. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం మనకందించింది రాజ్యాంగమని తెలిపారు. మన ప్రయాణంలో వీటిని ప్రతిబింబించాలే ఉండాలనీ, మరోసారి ప్రగతికాముక, సమ్మిళిత, సమానత్వ దేశ నిర్మాణం కోసం అంకితమవుదామని పేర్కొన్నారు.

పత్తికి కనీస మద్దతు ధర ఇవ్వాలి

- ఎన్నికల హామీ రూ.475 బోనస్ అందజేయాలి : తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్
- తెలంగాణ పత్తి రైతు సంఘం నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-కాశిబుగ్గ

పత్తి రైతులకు కనీస మద్దతు ధర అమలు చేయడంతో పాటు ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా క్వింటాకు రూ. 475 బోనస్ ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా ఏసీరెడ్డి నగర్‌లోని కుసుమ రఘునాథ్ భవన్‌లో పుచ్చకాయల కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ పత్తి రైతుల సంఘం సదస్సులో ఆయన మాట్లాడారు. తెలంగాణలో పత్తి సాగు విస్తీర్ణం క్రమంగా తగ్గుతున్నదని అన్నారు. 2024-25లో 43.76లక్షల ఎకరాల్లో సాగుచేయగా, 2023-24లో 44.52 లక్షల ఎకరాల్లో సాగైందని, అంతకుముందు గరిష్టంగా 55 లక్షల ఎకరాల్లో పత్తి సాగు అయిందని తెలిపారు. ఒకవైపు సాగు ఖర్చు పెరుగుతుండగా మరోవైపు ఆదాయం అస్థిరంగా తగ్గుతూ వస్తుండమే సాగు తగ్గుదలకు కారణమని అన్నారు. జాతీయ ఉత్పత్తిలో తెలంగాణ పత్తి 16.43శాతంతో మూడోస్థానంలో ఉండగా, మహారాష్ట్ర 26,68శాతం, గుజరాత్ 23.53 శాతంతో మొదటి రెండు స్థానాల్లో ఉన్నాయని చెప్పారు. పత్తి మద్దతు ధర 2024-25లో క్వింటాలుకు మధ్యస్థ పింజపొడుగు రకానికి రూ.7121 కాగా, పొడుగు పింజ రకానికి రూ.7521లుగా కేంద్రం నిర్ణయించిందని అన్నారు. ఈ ధరతో రైతులు పూర్తి ఉత్పత్తి ఖర్చులను రాబట్టుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పత్తి సాగు ఆర్థిక అంశాలను లోతుగా పరిశీలించి పత్తి రైతుల ఆదాయాన్ని పెంచే మార్గాలను సూచించాలని కోరారు. ఈ సదస్సులో పత్తి కొనుగోలు కేంద్రాలు సందర్శించాలని, పత్తి రైతుల సమస్యలపై కలెక్టర్‌కు వినతి పత్రం అందించాలని, జిల్లా పత్తి రైతుల సదస్సులు ఏర్పాటు చేయాలని కర్తవ్యాలు తీసుకున్నారు. అనంతరం తెలంగాణ పత్తి రైతుసంఘం రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం రాష్ట్ర కన్వీనర్‌గా వరంగల్ జిల్లాకు చెందిన పుచ్చకాయల కృష్ణారెడ్డి ఎన్నికయ్యారు. కో కన్వీనర్లుగా వాంకుడోత్ కోబల్ (భద్రాద్రి కొత్తగూడెం), వాసిరెడ్డి ప్రసాద్(ఖమ్మం), మార్తినేని పాపారావు (మహబూబాబాద్), భూక్య చందు నాయక్ (జనగాం), చెల్పూరి రాము (కరీంనగర్) కమిటీ సభ్యులుగా తుళ్లూరి నాగేశ్వరరావు (ఖమ్మం), గడ్డిపాటి రాజారావు (మహబూబాబాద్), చల్ల నరసింహారెడ్డి, కడియాల వీరాచారి (వరంగల్), మంగ బీరయ్య(జనగాం), గారేంపల్లి సంతోష్ (కరీంనగర్), మడిగే నాగరాజు (హనుమకొండ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సదస్సులో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, బొంతు రాంబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదినేని రమేష్, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

జనాభా ప్రకారమే వారి వాటా



కుల గణన సర్వే పూర్తి కాగానే సామాజిక న్యాయం

- మూడో మహాయుద్ధం ప్రకటిస్తాం
- తెలంగాణలో సామాజిక, ఆర్థిక, కుల సర్వే 92 శాతం పూర్తి : 'సంవిధాన్ రక్షక్ అభియాన్' సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశ జనాభాలో ఎవరెంతో... వారికంత (జితని భాగిదారి.. ఉతని హిస్సే దారి) కచ్చితంగా అమలు కావాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా కుల గణన అనేది కాంగ్రెస్ ఆధ్వర్యంలో సాధించే సామాజిక న్యాయం మూడో ఉద్యమం అని స్పష్టం చేశారు. ఈ దిశలో సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ మహా యుద్ధం ప్రకటించారని... ఆయన బాటలో నడుస్తూ తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సామాజిక, ఆర్థిక, కుల సర్వే మొదలుపెట్టిందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో సర్వే 92 శాతం పూర్తయిందని వెల్లడించారు. రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని ఢిల్లీలోని తల్కటొరా స్టేడియంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'సంవిధాన్ రక్షక్ అభియాన్' సదస్సు జరిగింది. ఈ వేడుకలో పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, లోక్ సభాపక్ష నేత రాహుల్ గాంధీ, పార్టీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ... పదేండ్లుగా దేశంలో రాజ్యాంగం ప్రమాదం లో ఉందని, రాజ్యాంగ రక్షణకు రాహుల్ గాంధీ దేశ వ్యాప్త ఉద్యమం చేపట్టారన్నారు. తెలంగాణలో కుల సర్వే పూర్తి కాగానే తాము సామాజిక న్యాయం మూడో మహా యుద్ధాన్ని ముందుకు తీసుకెళ్తామని సభ వేదికగా ప్రకటించారు. తొలి ప్రధాని పండిట్ నెహ్రూ నుంచి ఇందిరా గాంధీ వరకు ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు, బ్యాంకుల జాతీయీకరణ వంటి ప్రోగ్రాంలతో సామాజిక న్యాయం మొదటి దశ సాధిస్తే... రాజీవ్ గాంధీ హయాంలో 18 ఏండ్లకే ఓటు హక్కు.. మండల్ కమిషన్ నివేదిక వంటి కార్యక్రమాలతో సామాజిక న్యాయం 2.0 పూర్తయిందని చెప్పారు. ఇప్పుడు సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీల ఆధ్వర్యంలో కుల గణనకు సామాజిక న్యాయం 3.0 ప్రారంభమైందన్నారని చెప్పారు.



రాజ్యాంగ రక్షకులు... శత్రువుల మధ్య పోరాటం

ప్రస్తుత పోరాటం రాజ్యాంగ రక్షకులు... రాజ్యాంగ శత్రువుల మధ్యనే ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ పరివార్ రాజ్యాంగ రక్షణకు పూనుకుంటే... మోడీజీ పరివార్ అంటే సంఘ్ పరివార్ రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారని తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. సామాజిక న్యాయంపై రాహుల్ చేపట్టిన ఉద్యమంలో ప్రజలు భాగస్వాములైనందునే లోక్ సభ ఎన్నికల్లో మోడీ 400 వందల సీట్లు అడిగితే... ప్రజలు కేవలం 240 సీట్లకే పరిమితం చేశారని సీఎం అన్నారు. దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల్లో మోడీని ప్రజలు ఓడిస్తున్నారని.. వాయనాడ్, నాందేడ్ లోక్‌సభ ఉప ఎన్నికల రిజల్ట్స్ ఇందుకు నిదర్శనమన్నారు. మహారాష్ట్రలో బీజేపీ కూటమి గెలించిందని చెబుతోన్న బీజేపీ నేతలు... జార్ఖండ్‌లో కాంగ్రెస్ ఫోరం గెలిచిందన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. రాజ్యాంగ రక్షణ ఉద్యమం కేవలం రాహుల్ గాంధీకి పరిమితమైన అంశం మాత్రమే కాదని.. మనమంతా అందులో భాగస్వాములు కావాలని సీఎం పిలుపునిచ్చారు.

పల్లెల్లో పండగలా పనుల జాతర

- ములుగు జిల్లా ఇంచర్లలో ప్రారంభించిన మంత్రి సీతక్క
- నియోజకవర్గాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు
- రాజకీయాలకతీతంగా పండగ వాతావరణం
- రూ. 228.07 కోట్ల ఉపాధి నిధులతో 15,094 పనులకు శ్రీకారం
- రూ.42.21 కోట్లతో 28 గ్రామీణ రహదారుల పనులకు భూమి పూజ
- గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తాం : మంత్రి సీతక్క



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్/విలేకర్లు

భారత రాజ్యాంగ దినోత్సవం, ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాల సందర్భంగా మంగళ వారం గ్రామ పంచాయతీల్లో పండగ వాతా వరణం నెలకొంది. రాష్ట్ర వ్యాప్తంగా వందల కోట్ల నిధులతో పల్లెల్లో అభివృద్ధి పనులకు సంబంధించి శంకుస్థాపనల్లో నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. పనుల జాతర కార్యక్రమాన్ని ములు గు జిల్లా ఇంచర్లలో పంచాయతీ, గ్రామీణాభివృద్ధి మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) లాంఛనంగా ప్రారంభించారు. ఇంచర్ల గ్రామ శివారులోని జాతీయ రహదారి నుంచి సీఆర్పీఎఫ్ బెటాలియన్ వరకు 35 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, 50 లక్షల రూపాయలతో అంతర్గత సీసీ రోడ్లు, 20 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణ పనులకు సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ...గ్రామీణ ప్రాంతాల సమగ్రాభి వృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, ఇదే స్ఫూర్తిని ముస్ముందు కూడా కొనసాగిస్తామని చెప్పారు. 15,094 పనులను స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధుల ద్వారా ఒకే రోజు రూ. 228.07 కోట్ల నిధులతో పనులను పెద్ద ఎత్తున ప్రారంభిం చుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఒకే రోజు ఇంత పెద్ద సంఖ్యలో ప్రతి గ్రామంలోనూ ఇంత పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు పనులను ప్రారంభించడం ఒక గొప్ప విజయంగా పేర్కొ న్నారు. ఉపాధి హామీ చట్టాన్ని మరింత సమర్థవం తంగా నిర్వహించడానికి, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడానికి, ప్రతి కుటుంబానికి వేతనంతో కూడిన పనిని కల్పించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, ఉత్పాదకతను పెంచడం, సుస్థిరమైన ఆస్తులను సృష్టించడమే లక్ష్యంగా ఈ ప్రజా విజయోత్సవాల్లో పనులు చేపట్టినట్టు చెప్పారు. అన్ని నియోజకవర్గాల్లోనూ శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, పార్లమెంటు సభ్యులు పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేశారని తెలిపారు. ఒక యజ్ఞంలాగా ఒకే రోజు వేల సంఖ్యలో పనులు ప్రారంభించుకోవడం వల్ల గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొం దన్నారు. సంగారెడ్డి జిల్లా ఆంథోల్‌లో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఆలేరులో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండలో బీఆర్ఎస్ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఇల్లందులో ఎమ్మెల్యే కోరం కనకయ్య, భూపాలపల్లిలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, కాగజ్ నగర్‌లో సిర్పూర్‌లో బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు, నాగర్ కర్నూల్‌లో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, దుబ్బాకలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, నర్సాపూర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునితా లక్ష్మా రెడ్డి, ఇలా పదుల సంఖ్యలో ఎమ్మెల్యేలు పనుల జాతరలో పాల్గొన్ని శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు. గద్వాల్ జిల్లాలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ జీ. సృజన పనుల జాతరలో పాల్గొని పనులు ప్రారంభించారు.

హరీశ్‌రావును కలిసిన టీటీడీ చైర్మెన్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బీఆర్ నాయుడు మంగళవారం మాజీ మంత్రి హరీశ్‌రావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మీడియా రంగంలో సుదీర్ఘకాలంగా విశేష సేవలు అందించిన నాయుడు, కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి సేవ చేసే భాగ్యం లభించడం అదృష్టమని అన్నారు. టీటీడీలో తెలంగాణ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యుల సిఫారసు లేఖలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సిద్దిపేట, కరీంనగర్‌లో టీటీడీ దేవాలయం నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని కోరారు.

నిర్బంధం వద్దు

ప్రభుత్వానికి మాజీమంత్రి హరీశ్‌రావు సూచన

ప్రశ్నించే గొంతులపై దాడులు చేస్తూ, కేసులు పెట్టడాన్ని ప్రభుత్వం వదిలేయాలని మాజీమంత్రి టీ హరీశ్‌రావు అన్నారు. వాంకిడి గురుకులంలో ఫుడ్ పాయిజన్ వల్ల బిడ్డను కోల్పోయిన తల్లిదండ్రులను పరామర్శించేందుకు వారి గ్రామానికి వెళ్తున్న ఎమ్మెల్యే కోవా లక్ష్మి సహా ప్రజాప్రతినిధులు, మీడియాను కూడా అడ్డుకోవడం సరికాదన్నారు. వాంకిడి గురుకుల విద్యార్థిని మరణం ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే సంభవించిందన్నారు.

రైల్వే జీఎం తనిఖీలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



భద్రతా తనిఖీల్లో భాగంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మంగళవారం మల్కాజిగిరి-సీతాఫల్‌మండి సెక్షన్‌లో ప్రయాణించారు. సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్‌బీ, హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్ తదితరులు కూడా ఆయన వెంట ఉన్నారు. ట్రాక్‌ల భద్రతను మరింత పటిష్టం చేయాలని సూచించారు. కాజీపేట నుండి వచ్చే రైళ్లను మల్కాజ్‌గిరి లేదా సికింద్రాబాద్ స్టేషన్‌కు వెళ్ళకుండా నేరుగా కాచిగూడ, బెంగళూరు వైపు వెళ్లే రైళ్లను నేరుగా తరలించడంలో ఈ మార్గం సహాయపడుతుందని తెలిపారు. ఆలుగడ్డ బావి జంక్షన్ సమీపంలో రోడ్డు అండర్ బ్రిడ్జి నిర్మాణం, డబ్లింగ్ పనులు పూర్తికావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

మెడికల్ హబ్‌గా తెలంగాణ

- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మెడికల్ హబ్‌గా తెలంగాణా అభివృద్ధి చెందిదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం హైదరాబాద్‌ని మాదాపూర్‌లో ఇండో-బెల్జియన్ లైఫ్ సైన్సెస్ సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 33 శాతం వ్యాక్సిన్లు, జనరిక్ ఔషధాలు తెలంగాణ నుంచే సరఫరా అవుతాయని గుర్తు చేశారు. కొత్త అవకాశాలు, అనుకూల వాతావరణంతో బెల్జియం లైఫ్ సైన్సెస్ కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నామని అన్నారు. రాష్ట్రంలో నైపుణ్యం కలిగిన మానవ వనరులు, మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. యూరోపియన్ యూనియన్‌లో రెండో అతిపెద్ద ఔషధ ఎగుమతిదారుగా ఉన్న బెల్జియం, ఆరోగ్య రంగంలో విప్లవాత్మకమైన ఆవిష్కరణలతో ముందంజలో ఉందని శ్రీధర్ బాబు వెల్లడించారు. బలమైన భాగస్వామ్యం ద్వారా రెండు దేశాలు పరస్పర ప్రయోజనం పొందగలవన్న విశ్వాసం తమకుందని తెలిపారు. అత్యవసర సమయంలో ప్రాణాలు కాపాడే ఆవిష్కరణలను అందరికీ చౌకగా అందించడం వంటి లక్ష్యాలను పాటించే దిశలో రెండు దేశాలు ముందుకు సాగాలని కోరారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 24,26లలో హైదరాబాద్‌లో జరగనున్న బయోఏషియా ప్రపంచ సదస్సుకు రావాలని ఈ సందర్భంగా మంత్రి వారిని కోరారు. ఈ కార్యక్రమంలో బెల్జియం రాయబారి డిడియర్ వాండర్హాసెల్ట్, ద్వైపాక్షిక వ్యవహారాల డైరెక్టర్ జనరల్ జీరోన్ కూర్మన్, డాక్టర్ రెడ్డీస్ ఎమ్‌డీ జీవి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలతో సతమతం

- గిట్టుబాటు ధరల్లేక రైతుల ఇబ్బందులు :

ఎమ్మెల్సీ కోదండరామ్, రైతు కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి



నవతెలంగాణ-ఓయూ

ఆనాడు రైతే రాజు అని, ప్రస్తుతం రైతులకు సరైన గిట్టుబాటు ధర లేక, భూముల సమస్యలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్సీ కోదండరామ్, రైతు కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రైతులతో 'ప్రత్యేక భూమి సంవాద్' చర్చ కార్యక్రమం మంగళవారం హైదరాబాద్ తార్నాకలోని లీఫ్స్ సంస్థ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోదండరామ్, రైతు కమిషన్ చైర్మెన్ కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, భూమి సునీల్, తెలంగాణ ఆయిల్ సీడ్స్ చైర్మెన్ జంగ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్‌బీఐ గైడ్ లైన్స్ ప్రకారం బ్యాంక్‌లో రైతులకు తగిన రుణాలు అందక, ప్రయివేటు బ్యాంక్‌లో అధిక వడ్డీ కట్టలేక రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భూ సంస్కరణ వచ్చినప్పటి నుంచి రైతులను గుర్తించడం లేదన్నారు. కాబట్టి రైతులు- రాజ్యాంగం చర్చ జరగడం హర్షణీయం అన్నారు. ముఖ్యమంత్రి రైతు సంక్షేమంతో పాటు భూముల విషయంలో రైతు కమిషన్‌పై బాధ్యతలు పెట్టారని చెప్పారు. కమిషన్‌తో మంచి జరుగుతుందని తెలిపారు.

వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలివ్వాలి

- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటికి వీఆర్ఏ జేఏసీ వినతి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో 3,797 మంది వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలివ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వీఆర్ఏ జేఏసీ కోరింది. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి జేఏసీ నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వంగా రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌతంకుమార్, వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వంగూరు రాములు, నాయకులు కె.రమేశ్, సాగర్, యాదవ్, హరీశ్, భరత్, గంగమల్లు, శేఖర్, సంఘమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. జీవో నెంబర్ 81 ప్రకారం 61 ఏండ్లు పైబడిన వీఆర్ఏ స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు ఇప్పించాలని మంత్రిని కోరారు. గత ప్రభుత్వం వీఆర్ఏలకు పేస్కేలు, వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించిందనీ, అనేక పోరాటాలు, చర్చల తర్వాత జీవో నెంబర్ 81,85 విడుదలయ్యాయని తెలిపారు. అందులో భాగంగా విద్యార్హత ప్రకారం ఆయా శాఖల్లో 16,758 మందిని గత ప్రభుత్వం సర్దుబాటు చేసిందని తెలిపారు. మిగతా 3,797 మంది వీఆర్ఏ వారసులకు ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వకుండా 15 నెలలుగా ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇచ్చే విషయంపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హామీనిచ్చారు. అయితే, ఇంకా తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పారు.

బ్యాండు వాయిద్య కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

- వృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ ఎంవీ రమణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బ్యాండు వాయిద్య కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని వృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ ఎంవీ రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బ్యాండు వాయిద్య కళాకారుల సంగం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ కరోనా నుంచి ఇప్పటి వరకు వారు ఆర్థికంగా తీవ్ర నష్టాల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గుర్తించకపోవటం విచారకరమన్నారు. ఇప్పటికైనా వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో వారిని వినియోగించుకోవాలని సూచించారు. సంఘం నాయకులు గుమ్మడిరాజు నాగరాజు మాట్లాడుతూ బ్యాండ్ వాయిద్య కళాకారులకు రూ.10వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గుర్తింపు కార్డులు ఇవ్వాలనీ, రూ. 10లక్షల ప్రమాద బీమా, పక్కా ఇండ్లు, హెల్త్ కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రాజు, సాయి, శేఖర్, శ్రీను, చాంద్‌పాషా,వెంకన్న, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సీఎంను అనడమెందుకు... తన్నించుకోవడమెందుకు?:జగ్గారెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిను అనడమెందుకు.. .తన్నించుకోవడ మెందుకు? అని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావును ప్రశ్నించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నేతలు కోతల రాయుళ్లగా తయారయ్యారని ఎద్దేవా చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కేటీఆర్ తమ పార్టీ నాయకులపై లేనిపోనీ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

బిజినెస్

టెల్కోలకు బ్యాంక్ గ్యారంటీ నిబంధన రద్దు



- విఐ షేర్ల పరుగు

ముంబయి : టెలికం కంపెనీలు బ్యాంక్ గ్యారంటీలు సమర్పించాల్సిన నిబంధనను ఎత్తివేస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. దీంతో టెలికాం కంపెనీలపై ఆర్థికంగా భారం తగ్గనుందని ఆ పరిశ్రమ వర్గాలు తెలిపాయి. 2022కు ముందు నిర్వహించిన వేలంలో స్పెక్ట్రం దక్కించుకున్న టెలికాం కంపెనీలు బ్యాంకు గ్యారెంటీలు సమర్పించాలన్న నిబంధనను కేబినెట్ తొలగించింది. చెల్లించాల్సిన స్పెక్ట్రమ్ చెల్లింపులకు సంబంధించి వొడాఫోన్ ఐడియా వచ్చే 2025 అక్టోబర్ నుంచి 2026 సెప్టెంబర్‌ల మధ్య దాదాపు రూ.24,746 కోట్లు విలువైన బ్యాంకు గ్యారెంటీలను సమర్పించాల్సి ఉంది. తాజా నిర్ణయంతో తీవ్ర ఆర్థిక ఒత్తిడిలో ఉన్న విఐకి భారీ ఉపశమనం లభించినట్లయ్యింది. దీంతో మంగళవారం ఇంట్రాడేలో విఐ షేర్లు 17 శాతం మేర పెరిగాయి. తుదకు బిఎస్ఇలో 7.88 శాతంతో రూ.7.53 వద్ద ముగిసింది. ప్రభుత్వరంగ టెలికాం సంస్థ ఎంటిఎన్ఎల్ షేర్ 2.60 శాతం పెరిగి రూ.48.54 వద్ద ముగిసింది.

మార్కెట్లకు నష్టాలు..

మహారాష్ట్ర ఎన్నికల్లో ఎన్‌డిఎకి మెజారిటీ దక్కడంతో రెండు రోజులు లాభాల్లో సాగిన స్టాక్ మార్కెట్లు మంగళవారం నేల చూపులు చూశాయి. ఉదయం లాభాల్లో మొదలయిన స్టాక్స్.. మధ్యాహ్నం వరకు పెరుగుతూ వచ్చి.. ఆ తర్వాత చివరిలో అమ్మకాలను చవి చూశాయి. తుదకు బిఎస్ఇ సెన్సెక్స్ చివరకు 106 పాయింట్లు పతనమై 80,004కు దిగజారింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 27.40 పాయింట్ల నష్టంతో 24,194.50 వద్ద ముగిసింది. 2,179 షేర్లు లాభపడగా.. 1,580 షేర్లు నష్టపోగా.. 105 షేర్లు యథాతథంగా నమోదయ్యాయి.

మోతిలాల్ ఓస్వాల్ ఎంఎఫ్ నుంచి కొత్త ఫండ్

ముంబయి : మోతిలాల్ ఓస్వాల్ మ్యూచువల్ ఫండ్ కొత్తగా నిఫ్టీ కాపిటల్ మార్కెట్ ఇండెక్స్ ఫండ్‌ను ఆవిష్కరించింది. ఈ ఎన్ఎఫ్ఒ నవంబర్ 26న ప్రారంభమై.. డిసెంబర్ 10తో ముగియనుంది. డిసెంబర్ 20న తిరిగి తెరుచుకోనుంది. మార్కెట్ థీమ్ కింద జాబితా చేయబడిన స్టాక్స్ వృద్ధి సామర్థ్యాన్ని ఈ ఫండ్ అందిస్తుందని ఆ సంస్థ పేర్కొంది. నిఫ్టీ 500లో భాగమైన 15 కంపెనీలు కూడా ఉన్నాయని పేర్కొంది.

గ్రావ్టాన్ నుంచి క్వాంటా కొత్త ఎలక్ట్రిక్ మోటర్ సైకిల్ విడుదల



హైదరాబాద్: గ్రావ్టాన్ మోటార్స్ దేశంలోనే తొలిసారి టెర్రెన్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ 'క్వాంటా'ను విడుదల చేసింది. మంగళవారం హైదరాబాద్‌లో దీనిని ఆ కంపెనీ సిఇఒ పరశురాం పాక ఆవిష్కరించారు. దీని ధరను రూ.1.2 లక్షలుగా నిర్ణయించారు. ఇందులో దేశంలోనే తొలిసారి ఇంటిగ్రేట్ లిథియమ్ మంగనీస్ ఐరన్ పాస్ఫేట్ (ఎల్ఎంఎఫ్‌పి) బ్యాటరీని అమర్చినట్లు పరశురాం తెలిపారు. హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తోన్న తమ సంస్థ ఏడాదికి 30,000 యూనిట్ల తయారీ సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. ఇది తమ ఐదేళ్ల కష్టానికి ఫలితమన్నారు. ఇప్పటి వరకు రూ.40 కోట్లు పెట్టుబడులు పెట్టామని.. వచ్చే ఏడాదిన్నరలో మరో రూ.110 కోట్ల వ్యయం చేయనున్నామన్నారు.

జెఎల్ఆర్ నుంచి డిఫెండర్ జర్నీ మూడో ఎడిషన్

న్యూఢిల్లీ : ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ కంపెనీ జాగ్వర్ లాండ్ రోవర్ తన డిఫెండర్ జర్నీ మూడో ఎడిషన్‌ను ప్రారంభించినట్లు తెలిపింది. ఇందులో పాల్గొనే క్లయింట్లకు విలాసవంతమైన బస, ఆతిథ్యం అందించబడుతుందని పేర్కొంది. థార్ ఎడారి, జన్‌స్కార్ వ్యాలీ, ఉమ్లింగ్ లా పాస్, లద్దాఖ్ రీజియన్, స్పిటీ వ్యాలీ, కొంకణ్ రీజియన్ లాంటి కీలక ప్రదేశాల్లో ఈ సారి జర్నీ సాగనుందని ఆ సంస్థ తెలిపింది. తమ తొలి రెండు సీజన్లలో 420 మంది క్లయింట్లు ఉత్సాహంగా పాల్గొన్నారని జెఎల్ఆర్ ఇండియా ఎండి రాజన్ అంబ పేర్కొన్నారు.

ఇన్ఫోసిస్ ఉద్యోగులకు 85 శాతం బోనస్

బెంగళూరు : దేశంలోనే రెండో అతిపెద్ద టెక్ కంపెనీ ఇన్ఫోసిస్ తమ ఉద్యోగులకు సగటున 85 శాతం బోనస్ చెల్లించడానికి నిర్ణయించింది. 2024-25 రెండో త్రైమాసికంలో మెరుగైన ఫలితాలు ప్రకటించిన నేపథ్యంలో ఈ బోనస్‌ను ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. నవంబర్ నెల వేతనంతో పాటు ఈ బోనస్‌ను అందించనున్నట్లు ప్రకటించింది. సంబంధిత త్రైమాసికంలో ఉద్యోగి పనితీరు, సహకారం ఆధారంగా ఈ బోనస్ చెల్లింపులు చేయనున్నట్లు సమాచారం. ముఖ్యంగా డెలివరీ, సేల్స్ యూనిట్‌లో పనిచేసే మధ్యస్థ, జూనియర్ స్థాయి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో లబ్ధి పొందనున్నారని తెలుస్తోంది.

ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పోస్టులకు అభ్యర్థుల ఎంపిక : టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వ్యాధి నిరోధక ఔషధ సంస్థ ప్రజారోగ్యం, ల్యాబోరేటరీస్, ఫుడ్ (హెల్త్) పరిపాలన శాఖ పరిధిలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఆఫీసర్ పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేసినట్టు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ప్రకటించింది. ఈ మేరు టీజీపీఎస్సీ కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 24 పోస్టులకు రాష్ట్రవ్యాప్తంగా 1,638 మంది దరఖాస్తు చేశారని వివరించారు. 2022, నవంబర్ ఏడున రాతపరీక్షను నిర్వహించామని తెలిపారు. 1:3 నిష్పత్తిలో ఎంపికైన అభ్యర్థులకు ఈనెల ఏడు, ఎనిమిది తేదీల్లో ధ్రువపత్రాల పరిశీలన చేపట్టామని పేర్కొన్నారు. ఇతర పరిశీలనలు పూర్తయ్యాక 24 ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పోస్టులకు 24 మంది అభ్యర్థులను ఎంపిక చేశామని వివరించారు. ఆ వివరాలను www.tspsc.gov.in వెబ్‌సైట్‌లో పొందుపర్చామని తెలిపారు. 24 ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పోస్టుల భర్తీకి 2022, జులై 21న టీజీపీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే.

నైపుణ్య కేంద్రాలను ప్రారంభించాలి

- మన దేశంలో అధిక యువశక్తి : మహారాష్ట్ర మాజీ గవర్నర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మనదేశంలో అత్యధిక జనాభాతో పాటు అత్యధిక యువశక్తి ఉందనీ, నిక్షిప్తంగా దాగివున్న శ్రమశక్తిని బయటకు తీసేందుకు నైపుణ్య కేంద్రాలను ప్రారంభించాల్సిన అవసరం ఉందని మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్.విద్యాసాగర్‌రావు నొక్కిచెప్పారు. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం ముందుకెళు న్నదన్నారు. యావత్ ప్రపంచంలోనే భారత్ అజేయ శక్తిగా ఆవిర్భవించనుందని చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

మేలో ప్రవేశ పరీక్షలు!

- ఎప్‌సెట్ నిర్వహణే కీలకం
- జాతీయ ప్రవేశ పరీక్షల తేదీల పరిశీలన
- ఉన్నత విద్యామండలి కసరత్తు షురూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్‌తోపాటు వివిధ వృత్తివిద్యా కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే వివిధ ప్రవేశ పరీక్షలకు సంబంధించి ఉన్నత విద్యామండలి అధికారులు కసరత్తు ప్రారంభించారు. ప్రవేశ పరీక్షల నిర్వహణ, నోటిఫికేషన్ విడుదల, రాతపరీక్షల తేదీలు, విశ్వవిద్యాలయాల ఎంపిక, కన్వీనర్ల నియామకం వంటి అంశాలపై ప్రాథమిక సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఇప్పటికే ప్రవేశ పరీక్షల నిర్వహణ బాధ్యతను టీసీఎస్‌కు అప్పగించారు. దేశంలోనే ప్రతిష్టాత్మకమైన ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్‌ఐటీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) మెయిన్స్, అడ్వాన్స్‌డ్ రాతపరీక్షల తేదీలను పరిశీలిస్తున్నారు. ఆ పరీక్షల తేదీలకు ఇబ్బంది లేకుండా ఎప్‌సెట్ షెడ్యూల్‌ను తయారు చేసే అవకాశమున్నది. వచ్చే ఏడాది జనవరి 22 నుంచి 31 వరకు జేఈఈ మెయిన్స్ మొదటి విడత, ఏప్రిల్ ఒకటి నుంచి ఎనిమిది వరకు రెండో విడత రాతపరీక్షలు జరుగుతాయని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ప్రకటించింది. జేఈఈ అడ్వాన్స్‌డ్ నిర్వహణ తేదీని ఇంకా నిర్ణయించలేదు. ఈ ఏడాది మే 26న జేఈఈ అడ్వాన్స్‌డ్ రాతపరీక్షను నిర్వహించింది. నీట్ రాతపరీక్షను ఈ ఏడాది మే ఐదున జరిపింది. వచ్చే ఏడాది జేఈఈ అడ్వాన్స్‌డ్, నీట్ రాతపరీక్షల తేదీలను ఇంకా ప్రకటించకపోవడం గమనార్హం. రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఎప్‌సెట్ నిర్వహణ కీలకంగా ఉండనుంది. జాతీయ ప్రవేశ పరీక్షల ఆధారంగా ఎప్‌సెట్ పరీక్షల తేదీలు ఉండనున్నాయి. వచ్చే ఏడాది మేలో ఎప్‌సెట్‌తోపాటు ఐసెట్, ఈసెట్, ఎడ్‌సెట్, లాసెట్, పీజీఈసెట్, పీఈసెట్ రాతపరీక్షలను నిర్వహించే అవకాశమున్నట్టు తెలిసింది. అయితే ప్రతి ఏటా రాతపరీక్షల నిర్వహణ, ఫలితాల విడుదల సకాలంలోనే జరుగుతున్నది.

కానీ ఇంజినీరింగ్‌తోపాటు వివిధ వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాల ప్రక్రియ ఆలస్యమవుతున్నది. జాతీయ స్థాయిలో కాలేజీలకు అనుమతి ఇవ్వడంతోపాటు విశ్వ విద్యాలయాల అనుబంధ గుర్తింపు ఇవ్వడం కూడా ప్రభావం చూపుతు న్నది. దీనిపై ఉన్నత విద్యామండలి అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించనున్నట్టు తెలిసింది. వచ్చే విద్యాసంవత్సరంలో ప్రవేశాలు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకునేందుకు కసరత్తు చేస్తున్నారు.

విద్యా కమిషన్‌తో ఉన్నత విద్యామండలి అధికారుల సమావేశం

విద్యా కమిషన్ చైర్మెన్, సభ్యులతో ఉన్నత విద్యామండలి అధికారులు సోమవారం సమావేశమ య్యారు. విద్యా కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి, సభ్యులు పీఎల్ విశ్వేశ్వరరావు, చారకొండ వెంకటేశ్, జ్యోత్స్న శివారెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మెన్లు ఇటిక్యాల పురుషోత్తం, ఎస్కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ పాల్గొన్నారు. ఇందులో ఉన్నత విద్యామండలి అధికారాలు, హక్కుల గురించి వివరించారు. ఉన్నత విద్యారంగంలో ప్రస్తుతం ఉన్న విధానాలు, తేవాల్సిన సంస్కరణల గురించి చర్చిం చారు. రాబోయే ఐదేండ్లలో ఉన్నత విద్యారంగం అభివృద్ధి కోసం చేపట్టాల్సిన మార్పుల గురించి ఉన్నత విద్యా మండలి రూపొందించిన రోడ్‌మ్యాప్‌ను వివరించారు. దానిపై విద్యా కమిషన్ సంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది.



హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు సన్మానం

నవతెలంగాణ-హయత్‌నగర్

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, బుద్దా సత్యనారాయణలను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు చెన్నగోని రవీందర్ గౌడ్, శ్రీనివాస యాదవ్, శ్రీనివాస్, సుధాకర్, శ్రీనివాస్ ముదిరాజ్, పప్పీ, ప్రకాష్, సల్మాన్ ఖాన్, మనోజ్, గోవర్ధన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఎల్లమ్మ తల్లి కల్యాణం

నవతెలంగాణ- నాగోల్



పెద్ద అంబర్‌పేటలోని సాయి శ్రీనివాస బాటిల్ కంపెనీలో జరిగిన ఎల్లమ్మ తల్లి కల్యాణంలో టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త మంగళవారం తన కుటుంబ సభ్యులతో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బంధు మిత్రులు, సాయి శ్రీనివాస, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్య వైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇస్లావత్ శ్రావ్య మృతిపై

విచారణ వేగవంతం చేయాలి : ఐద్వా



నవతెలంగాణ- మలక్‌పేట్

హైదరాబాద్ మలక్‌పేట జయదుర్గ కన్సల్టెన్సీపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇస్లావత్ శ్రావ్య మృతిపై విచారణ వేగవంతం చేయాలని ఐద్వా హైదరాబాద్ సౌత్ ప్రతినిధి బృందం కోరింది. ఈ మేరకు మంగళవారం ఐద్వా హైదరాబాద్ సౌత్ ప్రతినిధి బృందం పోలీసు అధికారులను కలిసింది. ఈ సందర్భంగా అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి పి.శశికళ మాట్లాడుతూ ఆదివారం రాత్రి మలక్ పేట్‌లోని జయదుర్గా కన్సల్టెన్సీ సంస్థలో అనుమానాస్పదంగా మృతి చెందిన గిరిజన యువతి ఐస్లావత్ శ్రావ్య (20) ఘటనపై పోలీసులు సత్వర విచారణ పూర్తి చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర రాజధానిలో గిరిజన యువతికి రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. పనిచేసే ప్రదేశంలో, సెలవు దినం ఆదివారం రోజున ఆ యువతిని ఎందుకు ఆఫీస్‌కు పిలిపించారని ప్రశ్నించారు. ఘటన జరగటానికి కొన్ని గంటల ముందు కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఆ యువతి.. ఫ్యాన్‌కు ఉరివేసుకొని చనిపోవడానికి గల కారణాలు ఏంటో త్వరగా తెలుసుకోవాలని కోరారు. ఈ ఘటనపై త్వరగా విచారణ చేసి, నిందితులను కఠినంగా శిక్షించాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. విచారణలో ఆలస్యం చేస్తే రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేస్తామని హెచ్చరించారు. పోలీసులకు కలిసిన వారిలో ఐద్వా సౌత్ జిల్లా ప్రతినిధి బృందం స్వరూప, కవిత తదితరులు ఉన్నారు.

15 రోజుల్లో 66 మంది పోకిరీలు పట్టివేత

నవతెలంగాణ-హయత్‌నగర్

గత పదిహేను రోజుల్లో 66 మంది పోకిరీలను పట్టుకున్నామని రాచకొండ షీ టీమ్స్ వెల్లడించింది. బాలికలను, మహిళలను వేధించే పోకిరీలను రాచకొండ షీ టీమ్స్ పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తి లేదని, మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ షీ టీమ్స్ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని, బాలికలను, మహిళలను వెంబడించే, వేధించే పోకిరీల చేష్టలను సాక్ష్యాధారాలతో సహా పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరుస్తూ, వారి తల్లీదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇస్తున్నారని అన్నారు.

రాచకొండ కమిషనరేట్ పరిధిలో మహిళలను, యువతులను వేధింపులకు గురిచేస్తున్న 66 (మేజర్స్-37, మైనర్స్-29) మందిని షీ టీమ్స్ తాజాగా పట్టుకుంది. వారికి మంగళవారం ఎల్బీనగర్ సీపీ క్యాంప్ కార్యాలయంలో (ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆఫీసు)లో కౌన్సెలర్స్‌తో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ నెల 1 నుంచి 15 వరకు 93 ఫిర్యాదులు అందాయని, ఫోన్ల ద్వారా వేధించినవి 23 కాగా.. సోషల్ మీడియా యాప్స్ ద్వారా వేధించినవి 32 అని, నేరుగా వేధించినవి 38 అని తెలిపారు. వాటిలో క్రిమినల్ కేసులు-6, పెట్టి కేసులు-10 ఉన్నాయన్నారు. 54 మందికి కౌన్సెలింగ్ ఇచ్చామని విమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ ఉషా విశ్వనాథ్ తెలిపారు.

అవగాహన కార్యక్రమాలు..

ఈ నెల 1 నుంచి 15 వరకు షీ టీమ్స్ రాచకొండ మొత్తం 58 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి దాదాపు 20,450 మందికి మహిళా చట్టాలు, హక్కులు, నేరాలు, జాగ్రత్తల గురించి వివరించి అవగాహన కల్పించారు.

మెట్రో-రైల్ డెకాయ్ ఆపరేషన్స్..

రాచకొండ షీ టీమ్స్ మెట్రో రైళ్లలో డెకాయ్ ఆపరేషన్సు నిర్వహించి, మహిళా కంపార్మెంట్‌లోకి వెళ్ళి ప్రయాణిస్తున్న ఏడుగురు పురుషులను పట్టుకుని మెట్రో స్టేషన్ అధికారుల ద్వారా ఫైన్ వేయించారు. మహిళలు వేధింపులకు గురి అయినప్పుడు వెంటనే షీ టీమ్స్‌ని, రాచకొండ వాట్సాప్ నెంబర్ 8712662111 ద్వారా లేదా ఆ ప్రాంత షీ టీమ్ అధికారుల నెంబర్లు భువనగిరి ఏరియా- 8712662598, చౌటుప్పల్ ఏరియా - 8712662599, ఇబ్రాహీంపట్నం -8712662600, కుషాయిగూడ ఏరియా - 8712662601, ఎల్బీనగర్ 8712662602, మల్కాజిగిరి 8712662603, వనస్థలిపురం 8712662604 నెంబర్లకు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని తెలిపారు. విమెన్ సేఫ్టీ ఇన్‌స్పెక్టర్ ముని, అడ్మిన్ ఎస్ఐ రాజు, షీ టీమ్స్ సిబ్బంది, కౌన్సెలర్లు పాల్గొన్నారు.



మహిళలను గౌరవించాలి, వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు : రాచకొండ సీపీ సుధీర్‌బాబు

మహిళా భవన్‌లో 'ఎల్బీనగర్' సీపీఐ(ఎం) ద్వితీయ మహాసభలు



నవతెలంగాణ-హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని భూపేష్ గుప్త నగర్ కాలనీలో ఉన్న మహిళా భవన్‌లో మంగళవారం ఎల్బీనగర్ సర్కిల్ సీపీఐ(ఎం) ద్వితీయ మహాసభలు జరిగాయి. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చంద్ర మోహన్, కే. కవిత, జిల్లా కమిటీ సభ్యులు కీసరి నర్సిరెడ్డిలు ప్రసంగించారు. అనంతరం ఎల్బీనగర్ సర్కిల్ సీపీఐ(ఎం) కార్యదర్శిగా ఆలేటి ఎల్లయ్యను, నూతన కమిటీ సభ్యులుగా ఎండి కమార్, రాధ, మంతని యాదయ్య, గడ్డం రవీందర్, పురుషోత్తం చారి, పి.రామస్వామి, బి. దుర్గారావు, కాశయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సర్వే నమోదుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు

కమిషనర్ అమరేందర్ రెడ్డి

నవాతెలంగాణ-తుర్కయంజాల్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి సర్వే వివరాల నమోదుకు తుర్కయంజాల్ మున్సిపల్ ఆఫీసులో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు కమిషనర్ అమరేందర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ అనివార్య కారణాల వల్ల సర్వేలో వివరాలు నమోదు చేయించుకోని వారి కోసం ఈ నెల 27, 28 తేదీల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో సర్వే దాదాపు పూర్తయిందని, ఏదైనా కారణాల రీత్యా వివరాలు నమోదు చేయించుకోనివారు ఈ రెండురోజుల్లో ఆఫీసుకు వచ్చి నమోదు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు ఫోన్: 90144 91650, 98662 94894 నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి : ఎమ్మెల్యే

నవతెలంగాణ - మలక్‌పేట్



నియోజకవర్గ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే బలాల అధికారులకు సూచించారు. ఎంఐఎం క్యాంప్ కార్యాలయం పంజేషలో మంగళవారం జీహెచ్ఎంసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే...ప్రాంతాల వారీగా జరుగుతున్న పనులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా తాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎంసీ జయంత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రావ్య కుటుంబానికి న్యాయం చేయాలి



నవతెలంగాణ-చంపాపేట్

ఇస్లావత్ శ్రావ్య కుటుంబానికి న్యాయం చేయాలని ఏఐఎఫ్‌డీవై రాష్ట్ర నాయకులు ఇస్లావత్ దశరథ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం తక్రాజ్‌గూడ తాండకు చెందిన ఇస్లావత్ రమేష్, కంసీ దంపతుల కూతురు శ్రావ్య.. ఎల్బీనగర్‌లో మహాత్మా గాంధీ లా కాలేజీలో మూడో సంవత్సరం చదువుతున్నదని చెప్పారు.ఓ సీనియర్ న్యాయవాది దగ్గర జూనియర్‌గా ఉంటూనే మలక్‌పేట్ ముసరంబాగులోని ఓ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీలో పార్ట్‌టైమ్ జాబ్ చేస్తుందని తెలిపారు. ఆ కన్సల్టెన్సీలోనే ఆదివారం అనుమానాస్పందంగా శ్రావ్య మృతిచెందిందని అన్నారు. ఆమె మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని చెప్పారు. ఆమె మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. శ్రావ్య కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

దేశంలో పెరుగుతున్న మతోన్మాదం : కూనంనేని



నవతెలంగాణ - దిల్ సుఖ్‌నగర్

దేశంలో మతోన్మాదం పెరుగుతుందని, లౌకికవాద శక్తులు ఐక్యం కావాలని ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విజ్ఞప్తి చేశారు. ఆర్కేపురం డివిజన్ పరిధిలోని బీజేఆర్ భవన్‌లో మంగళవారం ఎల్బీనగర్ నియోజకవర్గ సీపీఐ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య వక్తగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ...దేశ వ్యాప్తంగా వామపక్ష, లౌకికవాద, ప్రజాస్వామ్య శక్తులు ఐక్యం కావాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజాస్వామ్య వాదులు వ్యతిరేకంగా దీర్ఘ కాలిక పోరాటాలు చేయాలన్నారు. దేశంలో నేడు విశృంఖలంగా మత, కుల, జాతి వైరుధ్యాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలే శరణ్యం అన్నారు. దేశ సమగ్రత, సమైక్యత, సౌభ్రాతృత్వం, సమానత్వం కోసం పాటుపడుతున్న పార్టీ సీపీఐ అని అభిప్రాయపడ్డారు. బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాడిన ఉద్యమ చరిత్ర సీపీఐకి ఉందన్నారు. గుర్తు చేశారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో కమ్యూనిస్టులు ప్రాణ త్యాగానికి సైతం వెనుకాడలేదని వెల్లడించారు. దేశ స్వాతంత్ర్యంతో పాటు ఫ్యూడల్ సంస్థానాల విముక్తి కోసం వీరోచిత పోరాటాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదేనని వివరించారు. ప్రపంచ చరిత్రలో చెప్పుకోదగ్గ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని నడిపింది కూడా కమ్యూనిస్టు పార్టీ అని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో 4 వేల ఐదు వందల మంది బలిదానాలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. భూమి, భుక్తి, విముక్తి, వెట్టి చాకిరీ విముక్తి కోసం దీర్ఘ కాలిక పోరాటాలు చేయడం జరిగిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల గడిచినా ఇంకా కూడు, గూడు, నీడ లేని నిరుపేదలు ఎందుకు ఉన్నారో పాలకులు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. అణగారిన వర్గాల హక్కులు, సమసమాజ నిర్మాణం కోసం భారత కమ్యూనిస్ట్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి, ఎల్బీనగర్ నియోజకవర్గ కన్వీనర్ సామిడి శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పి. జంగయ్య, పిఎస్ ఎం రాష్ట్ర కార్యదర్శి పల్లె నర్సింహ, సీపీఐ నాయకులు యాదిరెడ్డి, పర్వతాలు, ఫమిద, నరసింహ, శ్రీదేవి, రామ్ నారాయణ, కృష్ణ, రాములు గౌడ్, వంశీ వర్ధన్ రెడ్డి, సుధాకర్, శోభన్, అరుణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గొప్ప మేధావి



- జీఎస్ఐ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎల్.పి సింగ్

నవతెలంగాణ- నాగోల్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గొప్ప మేధావి అని, భారతదేశానికి ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందించారని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అన్నారు. నాగోలు డివిజన్‌లోని బండ్లగూడలో ఉన్న జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా కార్యాలయంలో డైరెక్టర్ అండ్ హెడ్ హర్మోహన్ మిసరా ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. తర్వాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరాని వాడంటూ...అడుగడుగునా అవమానాలు భరించిన ఆయన అసాధారణ ప్రతిభ గల వారని కొనియాడారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి అని, రిజర్వేషన్ల రూపకల్పలో ఆయన కృషి ఎంతో ఉందని పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాటలో అందరూ నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ జనరల్, ఏపి ఎస్ ఎన్ పాత్ర, డైరెక్టర్ అండ్ హెడ్ అఫ్ ఆఫీస్ హర్మోహన్ మిషరా, డిప్యూటీ డైరెక్టర్ రాజగోపాల్, జీఎస్ఐఎస్‌సిఎస్‌టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ సెక్రటరీ దళిత రత్న మధిర సత్యనారాయణ, సిఈసి మరియు సంఘం ప్రతినిధులు/సభ్యులు బి.శ్రీనివాసరావు, ఎ.మేఘరాజ్, బి. ఆనంద్ కుమార్, కిశోర్ కుమార్, బి.లింగయ్య, జి.మల్లేష్, ఇ.చంద్రయ్య చక్రేశ్వర్, ఏ.శివ శంకర్, డి.దయానంద్, జె.సత్యనారాయణ, మహిళా ప్రతినిధి బి.విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హయత్‌నగర్

హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ విభాగం0 అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి. నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి.హెచ్ ప్రసాద్ మాట్లాడుతూ వైవిధ్య భారతానికి రాజ్యాంగం అనేది ఒక గుండెకాయలాంటిదని అన్నారు. తర్వాత రాజ్యాంగ మూలాలు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్, డాక్టర్ బి. నరసింహ, డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ గంగాధర్, డాక్టర్ ఇందిర, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-హయత్‌నగర్

రాజ్యాంగ దినోత్సవ సంబరాలను మన్సూరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో అర్బన్ బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్. అంబేద్కర్ నేతృత్వంలోని డ్రాఫ్ట్ కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగం రూపొందిచడం జరిగిందన్నారు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది కానీ..ఆ రాజ్యాంగానికి ఆమోదముద్ర పడింది మాత్రం గణతంత్ర్య దినోత్సవానికి సరిగ్గా రెండు నెలల ముందు అని గుర్తు చేశారు. అంటే 1949 నవంబర్ 26న అని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, కార్పొరేటర్ ప్రేమ మహేశ్వర్ రెడ్డి, అంజన్ కుమార్ గౌడ్, కసిరెడ్డి పద్మ రెడ్డి, ఆనంద్ కుమార్, పీతం ప్రదీప్ కుమార్, విజయ్ భాస్కర్, జయ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



ఓఎల్ఎక్స్‌లో మోసపోయిన వ్యక్తి

నవతెలంగాణ-హయత్‌నగర్

ఫోన్ కోసం ఓఎల్ఎక్స్ యాప్‌లో ఓ వ్యక్తిని సంప్రదించి మోసపోయిన ఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మన్సూరాబాద్‌లోని శ్రీనివాస కాలనీకి చెందిన బురు రెస్వంత్ ఫోన్ కోసం ఈ నెల 14న ఓఎల్ఎక్స్ యాప్‌లో వెతికాడు. ఫోన్ కోసం తన ఆసక్తిని విక్రేతకు తన సందేశాన్ని బాధితుడు పంపాడు. విక్రేత 9701614642 ఫోన్ నెంబర్ నుండి రెస్వంత్‌ను సంప్రదించి.. తన స్నేహితుడు మెట్రో స్టేషన్‌కు ఐ ఫోన్ 16 తీసుకుని వస్తాడని తెలిపాడు. ఈ క్రమంలో బాధితుడు 14వ తేదీన మెట్రో స్టేషన్ వద్దకు వెళ్లి ఐఫోన్ 16 తెచ్చిన కుస్మయంత్ జయంత్‌ని కలిసాడు. వెంటనే ఈ 9701614642 నెంబర్‌కు 80వేల రూపాయలను యూపీఐ ద్వారా చెల్లించాడు. తర్వాత రెస్వంత్ ఫోన్ అడిగితే.. నగదు తనకు రాలేదని చెప్పాడు. దీంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు వెంటనే పోలీసులు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అపరిచిత కాల్స్‌కు దూరంగా ఉండాలి



ఎస్సై సుబ్బారెడ్డి

నవతెలంగాణ-కొత్తపేట


అపరిచిత కాల్స్‌కు దూరంగా ఉండాలని ఎస్సై సుబ్బారెడ్డి అన్నారు. కొత్తపేట నుండి నాగోల్ వెళ్లేదారిలో పాల డబ్బా చౌరస్తా వద్ద మంగళవారం చైతన్యపురి పోలీస్ సిబ్బంది యువతకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుబ్బారెడ్డి మాట్లాడుతూ యువత మొబైల్ వాడడం తగ్గించుకోవాలని సూచించారు. అనవసరమైన యాప్‌లను వాడకూడదన్నారు. సైబర్ నేరగాళ్లతో చాలా జాగ్రత్తగా ఉండాలని కోరారు. వాట్సప్, ఇన్స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లలో వచ్చే లింకులను నొక్కకూడదని యువతకు సూచించారు. అంతేకాదు ఓటీపీలు ఎవరికీ చెప్పకూడదని, ఓటీపీతో బ్యాంకు ఖాతాలోని డబ్బులు మాయం చేస్తారని వివరించారు. అపరిచిత కాల్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ఎలాంటి ఆపదకైనా వంద నెంబర్ డయల్ చేసి, కంప్లైంట్ ఇవ్వాలని అన్నారు.

'ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఉండాలి'

నవతెలంగాణ-చంపాపేట్



ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఉండాలని ట్రాఫిక్ సీఐ రవికుమార్, ఏసీపీ శంకర్ రాజులు అన్నారు. శ్రీ చైతన్య స్కూల్ ఆధ్వర్యంలో మంగళవారం ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా తల్లీదండ్రులు అవగాహన కల్పించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వలనే యాక్సిడెంట్లు జరుగుతున్నాయన్నారు. తర్వాత విద్యార్థులకు రహదారి భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



చిరు వ్యాపారులకు చలాన్లు

నవతెలంగాణ - దిల్‌సుఖ్‌నగర్

ఆర్కేపురం డివిజన్ పరిధిలోని రైతు బజార్ ఎదుట ఉన్న చిరు వ్యాపారులకు జీహెచ్ఎంసీ ఎన్‌ఫోర్స్ మెంట్ జవాను సాయికృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం జీహెచ్ఎంసీ సిబ్బంది చలాన్లు విధించారు. ఈ సందర్భంగా సాయికృష్ణ మాట్లాడుతూ చిరు వ్యాపారులు పండ్లు విక్రయించిన అనంతరం చెత్తను వదిలి వెళ్తున్న క్రమంలో ఈ చలాన్లు విధించినట్టు తెలిపారు. బీజేఆర్ భవన్ నుంచి పెట్రోల్ బంక్ వరకు వందల సంఖ్యలో చిరు వ్యాపారులు వివిధ రకాల పండ్లను విక్రయిస్తున్నారని చెప్పారు. విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిపై ఉన్న ఈ రైతు బజార్‌కు వందలాది మంది వచ్చి కూరగాయలు, పండ్లు, పూలు, చేపలు తీసుకపోతుంటారని వివరించారు. జాతీయ రహదారి పైన కూడా తోపుడు బండ్ల వ్యాపారులు వివిధ రకాల పండ్లను విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. దీనికి తోడు రైతు బజార్‌కు వచ్చే వాహనదారులు వాహనాలను జాతీయ రహదారి పైనే పార్కింగ్ చేస్తుండడంతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని చెప్పారు.

సోదరి రజినీకి ఇచ్చిన ఉద్యోగం పట్ల అపహేళనగా మాట్లాడటం బీజేపీ నాయకులకు సరికాదని సంవత్సరాలలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు, సంక్షేమ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'జయచంద్రారెడ్డి' ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు

నవతెలంగాణ-హయత్‌నగర్



ఆటోనగర్ డీర్ పార్క్‌లో జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి దేవి రెడ్డి కమల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ..ఈ కార్తీక వనభోజన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందన్నారు. అనంతరం ఆట, పాటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని సీనియర్ మహిళలు, పలు డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాళ్ళు, యువతులు తదితరులు పాల్గొన్నారు.

'వికలాంగులను సాటి మనుషులుగా గుర్తించాలి'

నవతెలంగాణ-మలక్‌పేట్

సమాజంలో వికలాంగులను సాటి మనుషులుగా గుర్తించాలని చైర్మెన్ ముత్తినేని వీరయ్య అన్నారు. మలక్‌పేట్‌లోని వికలాంగుల సంక్షేమ భవనంలో మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగ అన్నారు. బీజేపీ నాయకులు వికలాంగుల పట్ల వివక్షత చూపుతున్నారని, మంత్రి కిషన్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేయవలసి ఉందని నిర్ణయించినట్టు తెలిపారు. గత పది



ఎమ్మెల్సీ కవితను కలిసిన ఆర్. నర్సింగ్



నవతెలంగాణ-నేరేడ్ మెట్

గౌతమ్ నగర్ డివిజన్‌కి చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు ఆర్.నర్సింగ్ మంగళవారం ఎమ్మెల్సీ కవితను ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నర్సింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు నెరవేరలేని హామీలను ఇచ్చి మోసం చేసిందని, రానున్న కాలంలో మాజీ సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్‌దే భవిష్యత్తని, తప్పకుండా అధికారంలోకి వస్తుందని తెలిపినట్లు అన్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వం ఇచ్చిన హామీలను, అమలుపరిచే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తూ, ప్రజలకు అండగా నిలవాలని పేర్కొన్నట్లు తెలిపారు.

తమ్మినేని వీరభద్రంకు సత్కారం



నవతెలంగాణ-కీసర

హైదరాబాద్‌లోని జనగామ జిల్లా బీఆర్ఎస్ నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ నివాసానికి మంగళవారం సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం విచ్చేశారు. ఈ సందర్భంగా కల్లుగీత పారిశ్రామిక అధ్యక్షులు, నాగారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడురు మహేష్ గౌడ్ తమ్మినేని వీరభద్రంకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం అల్పాహార విందులో పాల్గొని రాజకీయ భవిష్యత్తు కార్యాచరణపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలగాని అశోక్, పరిదుల నరేష్, వడ్లకొండ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

జనసేవ ఐకానిక్ అవార్డు అందుకున్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-చర్లపల్లి

మల్లాపూర్ డివిజన్ స్వాగత్ కన్వెన్షన్‌లో మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డికి జనసేవ ఐకానిక్ అవార్డ్‌ను ఈనావ చారిటబుల్ ట్రస్ట్ వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ ముస్లీమ్ మైనారిటి అధ్యక్షులు బద్రుద్దీన్, చిలకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జేన్ శేకర్, హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

మార్గం మార్చేందుకు కృషి చేసా



- **ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి రైల్వే టెర్మినల్ మార్గం కోసం ప్రత్యామ్నాయ రహదారులు ఉన్నపటికీ మహాలక్ష్మి నగర్ కాలనీలోని ఇండ్లు తొలగించాలని అధికారులు తీసుకున్న నిర్ణయం వెనక్కి తీసుకునేలా ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆయనకు మంగళవారం చర్లపల్లి కాలనీల సమాఖ్య సీసీఎస్ నూతన కార్యవర్గం కలిసి ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు విన్నవించారు. సీసీఎస్ చేపట్టే కార్యక్రమాలను ఎమ్మెల్యే అభినందించి నూతన కార్యవర్గాన్ని సత్కరించారు. సీసీఎస్ తీసుకొచ్చే ప్రజల సమస్యలను వందశాతం పరిష్కారం చేస్తానని భరోసా ఇచ్చారు. అధికారులు సైతం సీసీఎస్ వేదికగా వెలుగులోకి వచ్చే ఇబ్బందులు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సీసీఎస్ అధ్యక్షుడు ఎంపల్లి పద్మా రెడ్డి, నాయకులు నేమురి మహేష్ గౌడ్, ఉపాధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, గంప కృష్ణ, శ్రీనివాస్ నాయక్, కట్కూరి బుచ్చిరెడ్డి, పనగట్ల చక్రపాణి గౌడ్, సారా వినోద్ ముదిరాజ్, సింగిరెడ్డి నరసింహారెడ్డి, యావపురం రవి, బీవీ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గానికి అభినందనలు

- **కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రేటర్ కన్వీనర్ తోటకూర శ్రీకాంత్**



నవతెలంగాణ-కాప్రా

మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం పదవీ ప్రమాణస్వీకారం చేసిన సభ్యులకు మంగళవారం కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రేటర్ కన్వీనర్ తోటకూర శ్రీకాంత్ అభినందనలు తెలిపారు. ముఖ్యంగా వర్గం కమిటీ వైస్ చైర్మెన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన విఠల్ నాయక్‌ను శాలువా కప్పి అభినందనలు తెలిపారు. అదేవిధంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన పూర్ణ యాదవ్‌ను అభినందించారు. ప్రభుత్వం సూచించిన విధంగా జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ కృషి మరువలేనిది



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మల్కాజిగిరిలోని ఎస్సీ. సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మల్కాజిగిరి చింతల బస్తీలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ రాజ్యాంగం భారతదేశంలోని ప్రజలందరికీ స్వేచ్ఛను, సమానత్వాన్ని, సోదర భావాన్ని, న్యాయాన్ని సమానంగా అందరికీ అందేలా అంబేద్కర్ ఆలోచన మేరకు రూపొందించబడిందని, రాజ్యాంగ నిర్మాణంలో ఆయన కృషిని ఎప్పటికీ మరువలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ. సంక్షేమ సంఘం నాయకులు ఉపేందర్, నర్సింగ్ రావు, నీలం సతీష్, బి.మనోహర్, సంధిగారి నర్సింగ్, చిరంజీవి, కన్నయ్య, ప్రభాకర్, నరేష్, రామరాజు, లక్ష్మణ్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



నవతెలంగాణ-కాప్రా

కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాప్రా లైఫ్ లైన్ ఆస్పత్రిలో కుమార్(40) అనారోగ్యంతో ఆస్పత్రికి వచ్చి చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతడికి ఓ బాబు, పాప ఉన్నారు. అయితే సరైన వైద్యం అందించకుండా ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే కుమార్ మృతి చెందాడని ఆస్పత్రి ఎదుట కుమార్ బంధువులు ధర్నాకు దిగారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆందోళన కారులను అదుపు చేశారు. మృతుడు కుషాయిగూడ పరిధిలోని చిన్న తరహా పారిశ్రామిక వేత్త కావడంతో స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ నాయకులు చేరుకుని మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని ఆస్పత్రి యాజమాన్యాన్ని కోరారు. స్పందించిన ఆస్పత్రి యాజమాన్యం మృతుడి పాపకి రెండు లక్షలు, బాబుకి లక్ష రూపాయల చెక్కును బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ స్మాల్ ఇండస్ట్రీ అధ్యక్షులు యాదయ్య, హీరా లాల్, ప్రసాద్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టు రోగ నిర్ధారణపై జిల్లా స్థాయి వర్క్‌షాప్



నవతెలంగాణ-సిటీబ్యూరో

కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జిల్లాలో కుష్టురోగ నిర్ధారణ కార్యక్రమంపై మంగళవారం జిల్లా స్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కుష్టురోగ నిర్ధారణ కార్యక్రమాన్ని పల్స్ పోలియో కార్యక్రమంతో అనుసంధానించి అమలు చేయడానికి ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ టి.రఘునాథస్వామి మాట్లాడుతూ.. ఎల్‌సీడీసీ కార్యక్రమాల ప్రణాళిక, సమన్వయం, అమలు, పర్యవేక్షణ, కుష్టురోగాన్ని ప్రారంభ దశలో గుర్తించడం, చికిత్స అందించడం ద్వారా వ్యాధిని నిర్మూలించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. జిల్లాలో కుష్టురోగ నిర్మూలనకు కృషి చేయడంలో ఈ వర్క్‌షాప్ ముఖ్యమైన పాత్ర పోషించడంతో పాటు, ఆరోగ్య సంరక్షణలో జిల్లా అధికారులను జిల్లా పరిధిలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో కుష్టురోగ నిర్ధారణ కార్యక్రమంను డిసెంబర్ 2 నుంచి 15వ తేదీ వరకు అమలు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేసులను త్వరగా గుర్తించాల్సిన అత్యవసరత ఉందన్నారు. కేసుల గుర్తింపులో ఏదైనా ఆలస్యం జరిగితే కుష్టురోగం గ్రేడ్-2 వికలాంగతకు దారితీసే అవకాశం ఉందనీ, అందుకే ప్రారంభ దశలోనే కేసులను గుర్తించి, ఈ కార్యక్రమాన్ని ప్రచార మాదిరిగా నిర్వహించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ సమావేశంలో ఉప జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, మల్కాజిగిరి డివిజన్ డాక్టర్ శోభారాణి, జిల్లా ప్రోగ్రామ్ అధికారి, నేషనల్ సెంటర్ ఫర్ వెక్టర్ బోర్న్ డిసీసెస్ కంట్రోల్ డాక్టర్ శ్రీదేవి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ సరస్వతి, జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ గీతా ప్రసాద్, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ డాక్టర్ మల్లేశ్వరి, జిల్లా ప్రోగ్రామ్ అధికారి, నాన్ కమ్యూనికేబుల్ డిసీస్ డాక్టర్ పద్మావతి, జిల్లా ప్రోగ్రామ్ అధికారి, తెలంగాణ డయాగ్నస్టిక్స్ మినీ హబ్స్ సింహరాజు, జిల్లా పారా మెడికల్ అధికారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ పీహెచ్‌సీల వైద్యాధికారులు, పీఎంవోలు, డీపీఎంవోలు, ఏపీఎంవోలు, ఆర్‌బీఎస్‌కే వైద్యాధికారులు పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం కమలానగర్ ఆఫీసు హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు కోమటి రవి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం చాలా విశిష్టమైందన్నారు. ప్రపంచంలోని అనేక రాజ్యాంగాల కన్నా సమగ్రంగా రూపొందించింది అని చెప్పారు. ఇదే రోజున బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని ప్రజలకు అంకితం ఇచ్చిన రోజని తెలిపారు. రాజ్యాంగ పరిషత్‌లో అనేకమంది భాగస్వామ్యం అయ్యి రాజ్యాంగాన్ని పరిపుష్టం చేశారు. దానిలో బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రధాన బాధ్యతని తీసుకొని సమగ్రంగా రూపొందించారని పేర్కొన్నారు. ప్రపంచంలోని అనేకమంది మేధావులు ఈ రాజ్యాంగాన్ని పొగిడారని, నేటి పాలకులు దానికి సంబంధించిన రాజకీయ నాయకులు ఈ రాజ్యాంగాన్ని మార్చటానికి దాన్లోని మౌలికమైన సూత్రాలను తొలగించడానికి పడరాని పాట్లు పడుతున్నారని చెప్పారు. సుప్రీంకోర్టులో సోషలిజం, సెక్యులరిజాన్ని రాజ్యాంగ పీఠిక నుంచి తీసివేయాలని విఫల ప్రయత్నం చేశారు. కానీ సుప్రీంకోర్టు అది భారత రాజ్యాంగంలో మౌలికమైన అంశమని అది తప్పనిసరిగా ఉండాలని నొక్కి చెప్పారు. మనువాదాన్ని తిరిగి తీసుకురావాలని నేటి పాలకులు ప్రయత్నిస్తున్నారని దాన్ని గట్టిగా ప్రతిఘటించి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని చెప్పారు. ఐద్వా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద రాజ్యాంగ విశిష్టత గురించి చెప్పి రాజ్యాంగ పీఠికను అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగాన్ని కాపాడుకుందాం దేశ సమగ్రతను సుసంపన్నంగా నిలుపుకుందామని నినాదాలతో అందరి చేత పలికించారు. సభికులందరూ భారతీయ పతాకమైన త్రివర్ణ పతాకానికి సెల్యూట్ చేసి నినాదాలు చేశారు. స్ఫూర్తి గ్రూపు యువ నాయకుడు గిరీష్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో చందన్ రాజు, శివరామకృష్ణ, శ్రీనివాసరావు, వినోద, శారద, గౌసియా, శోభ, కోమటి రవి, యాదగిరిరావు, గిరీష్, బాలు, సఫియ సుల్తానా, నాగమణి, గీత, నూర్జహాన్, సుభాషిణి, మాసంబి, ప్రమీల, నాగరాణి, రేష్మా ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో బీసీలకు ప్రత్యేక నిధులు కేటాయించేలా అసెంబ్లీలో చర్చించాలి



- **ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన నేరేడ్ మెట్ పాపన్న గౌడ సేన సభ్యులు**

నవతెలంగాణ-నేరేడ్ మెట్

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు ప్రతి సంవత్సరం ప్రత్యేక నిధులు కేటాయించేలా అసెంబ్లీలో మీ గలమెత్తి వాదించాలని కోరుతూ మంగళవారం బోయిన్ పల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని నేరేడ్ మెట్ పాపన్న గౌడ సేన సభ్యులు కలిసి వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా సాయి గౌడ్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రకారం, జనాభా ప్రాతిపదికన బీసీ కులం వర్గీకరణ జరగాలని, బీసీలకు వర్గీకరణ ప్రకారం రాజకీయ రిజర్వేషన్లను ప్రకటించేలా అసెంబ్లీలో చర్చ పెట్టిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యేను కోరడం జరిగిందని తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా అసెంబ్లీ సమావేశాలలో తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేరేడ్ మెట్ పాపన్న గౌడ సేన సభ్యులు నరేందర్ గౌడ్, అభిషేక్, ఈశ్వర్ గౌడ్, శివ కుమార్ గౌడ్, రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌కు చేరుకున్న మాలల మహా పాదయాత్ర



నవతెలంగాణ-మేడ్చల్

కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పేరుతో మాల,మాదిగల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తోందని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో చేపట్టిన 1000 కిలోమీటర్ల పాదయాత్ర మంగళవారం మేడ్చల్‌కు చేరుకుంది. మండలంలోని ఎల్లంపేట గ్రామ శివారు వద్ద పాదయాత్రగా వచ్చిన మాల మహానాడు నాయకులను మంగళ హారతులతో స్వాగతం పలికి శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. అనంతరం పాదయాత్రగా మేడ్చల్ పట్టణానికి చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ముగించారు. ఈ సందర్భంగా సుధాకర్, ఉపాధ్యక్షుడు బేరి ఈశ్వర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ అనే పేరుతో దళితులను విడగొట్టి దళితుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని పిల్లి సుధాకర్ మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలని తక్షణమే విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తెలుగు రాష్ట్రాలలో ఏ ఒక్కరు కూడా చేయని విధంగా మాల మహా పాదయాత్ర గత నెల 25వ తేదీన భద్రాచలంలో ప్రారంభమై 38రోజులుగా వేయి కిలోమీటర్లు, 35 నియోజకవర్గాలు,16 ప్రచారం ఎవరు నమ్మకూడదని ఆయన చెప్పారు. డిసెంబర్ 1న హైదరాబాద్ జింఖానా గ్రౌండ్స్ జరగనున్న మాలల సింహ గర్జన కార్యక్రమాన్ని రాష్ట్రంలో ఉన్నటువంటి మాల కులస్తులు తరలివచ్చి విజయవంతం చేయాల్సిందిగా పిల్లి సుధాకర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు ఉద్దండపురం సత్యనారాయణ, నాగభూషణం, జకట దేవ, బైరి సంజీవయ్య, దుడ్డు సంజీవ, కోలా వెంకటేష్, మహేష్, కనకాల సూర్యం, రాగం అర్జున్, దేవక మహేష్, వెంకటేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్, గ్రంథాలయ కమిటీ సభ్యులకు అభినందనలు



- **మేయర్ శాంతి కోటేష్ గౌడ్**

నవతెలంగాణ-జవహర్ నగర్

మేడ్చల్ మార్కెట్ కమిటీ, గ్రంథాలయ కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ పాల్గొన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మెన్ బొంగులూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మెన్ బొమ్మలపల్లి నర్సింగ్ యాదవ్, డైరెక్టర్ ఈగ శ్వేతా రాజు ముదిరాజ్, పాలక వర్గ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ శాంతి మాట్లాడుతూ.. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గ్రంథాలయ సమస్యలను, మార్కెట్ సమస్యలను కొత్తగా ఎన్నికైనటువంటి పాలక సభ్యులు పరిష్కరించి మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తారని ఆశిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమల శ్రీనివాస్, గొడుగు వేణు, కూతాడి సాయి, నాయకులు కోటేష్ గౌడ్, మనోదర్ రెడ్డి, కూతాడి ముఖేష్, పాల్గొన్నారు.

లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన విద్యుత్ అధికారులు



నవతెలంగాణ-ఘట్కేసర్

విద్యుత్ వైర్లను పాత పోల్ నుంచి కొత్త పోల్‌కు మార్చేందుకు మధ్యవర్తి ద్వారా లంచం డిమాండ్ చేసిన ఘట్ కేసర్ ఏఈ, లైన్ ఇన్‌స్పెక్టర్లను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ సంఘటన ఘట్కేసర్‌లో చోటు చేసుకుంది. ఏసీబీ రంగారెడ్డి రేంజ్ డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం ఘట్ కేసర్ మండల విద్యుత్ కార్యాలయంలో ఏఈగా బలరాం నాయక్, లైన్ ఇన్‌స్పెక్టర్‌గా బి.హేమంత్ నాయక్‌లు పని చేస్తున్నారు. ఇటీవల ఓ వ్యక్తి తన ఇంటి సమీపంలోని 11 కేవీ వైర్లను పాత పోల్ నుంచి కొత్త పోల్‌కు మార్చటంతో పాటు సైడ్ ఆర్మ్‌ను మరోక పోల్‌కు ఇన్‌స్టాల్ చేయడానికి ఆశ్రయించాడు. అధికారికంగా ఆమోదించేందుకుగాను ఇరువురు అధికారులు లంచం డిమాండ్ చేశారు. ఏఈ బలరాం నాయక్ రూ.10 వేలు డిమాండ్ చేయగా, లైన్ ఇన్‌స్పెక్టర్ హేమంత్ నాయక్ ఐదువేలను యంనంపేటకు చెందిన మధ్యవర్తి బి.మహేష్ ద్వారా డిమాండ్ చేశారు. వారు డిమాండ్ చేసిన రూ.15 వేల నగదును మంగళవారం మధ్యాహ్నం అందజేస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

అధికారుల డిమాండ్ మేరకే లంచం తీసుకున్నట్టు చెప్పటంతో పాటు ఆధారాలు లభించటంతో ఏఈ బలరాం నాయక్, లైన్ ఇన్‌స్పెక్టర్ హేమంత్ నాయక్, మధ్యవర్తి బి. మహేష్‌లను అరెస్టు చేసినట్టు తెలిపారు. నిజాయితీగా ఉండాల్సిన అధికారులు తమ అధికారిక అనుకూలతను చూపి ఫిర్యాదు దారుల నుంచి లంచం డిమాండ్ చేసినట్టు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్టు ఏసీబీ అధికారులు వెల్లడించారు.

వర్కింగ్ జర్నలిస్టులందరికీ సంక్షేమ పథకాలు అందాలి



- **టీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గుమ్మడి హరి ప్రసాద్**

నవతెలంగాణ-నేరేడ్ మెట్

నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై, సంక్షేమం, మీడియా స్వేచ్ఛ పరిరక్షణ కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తున్న టీడబ్ల్యూజేఎఫ్ సంఘంతోనే తమకు న్యాయం జరుగుతుందనే నమ్మకం జర్నలిస్టుల్లో ఉందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్ అన్నారు. మంగళవారం మల్కాజిగిరి నియోజక వర్గం మొదటి కార్యవర్గ సమావేశంను ఆనంద్ బాగ్ చాణిక్యపురిలోని జర్నలిస్ట్ సత్య కార్యాలయంలో నియోజకవర్గ టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు పబ్బు మల్లేష్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హరి ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ.. వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చే సంక్షేమ పథకాలు, పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టుకు అందించాలని తీర్మానం చేశారన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు కేటాయింపుపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో యూనియన్ నిర్మాణం, జర్నలిస్టు కుటుంబాల సంక్షేమ సమస్యలపై చర్చించారు. జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్ని వర్తించాలని, అందుకు ప్రభుత్వం, ప్రజానాయకులు చర్యలు తీసుకోవాలని టీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మల్కాజిగిరి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సత్య, ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి, సుధాకర్, ఎల్లాగౌడ్, గుంటి సహదేవ్, దుర్గ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గోద్రెజ్ మిల్క్ రిపోర్టు వెల్లడి

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ వాసులు పాలకు మాత్రమే కాకుండా సాంప్రదాయ, ఆధునిక విలువ ఆధారిత పాల ఉత్పత్తులకు కూడా అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని గోద్రెజ్ జెర్సీ మిల్క్ రిపోర్ట్ వెల్లడించింది. పెరుగు 81శాతం వద్ద అత్యధిక ప్రాధాన్యత కలిగిన ఉత్పత్తిగా ఉద్భవించగా, నెయ్యికి 70 శాతం ప్రాధాన్యత ఇస్తున్నారని ఈ నివేదిక వెల్లడించింది, సాంప్రదాయ పాడితో హైదరాబాద్‌కు బలమైన అనుబంధం పనీర్‌తో 60 శాతం, వెన్నతో 59 శాతం వినియోగదారుల ప్రాధాన్యతతో కొనసాగుతుందని వెల్లడించింది. ఆధునిక డైరీ వేరియంట్‌లు కూడా ఆమోదం పొందుతున్నాయని తెలిపారు. 46శాతం మంది వినియోగదారులు తమ ఆహారంలో పెరుగును చేర్చుకుంటున్నారనీ, 47శాతం మంది ఫ్లేవర్డ్ పాల ఎంపికలపై ఆసక్తిని వ్యక్తం చేస్తున్నారని రిపోర్టులో పేర్కొంది.

సత్యనారాయణ స్వామి బ్రహ్మోత్సవాల్లో మల్లారెడ్డి దంపతులు



నవతెలంగాణ-శామీర్ పేట

మండలంలోని అలియాబాద్ చౌరస్తాలోని శ్రీరమ సహిత సత్యనారాయణ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆలయ వ్యవస్థాపకులు పల్లె జ్యోతి రాములు గౌడ్ ఆధ్వర్యంలో వేదపండితులు నిర్వహించిన పూర్ణ అహుతి హోమం కుంభబిఅభిషేకం, కళ్యాణోత్సవాలలో మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సతి సామెతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హంపి పీఠధిపతి స్వరూపనంద స్వామి, ఆలయ ధర్మకర్తలు, మాజీ జడ్పీటీసీ అనిత లాలి, మాజీ ఎంపీపీ ఎల్లూభాయి, మాజీ సర్పంచ్ గురక కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సరసం మోహన్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు బి.నర్సింహ రెడ్డి, సీనియర్ నాయకులు తాళ్ల జగదీష్ గౌడ్, వంగ వెంకట్ రెడ్డి, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఏఎస్.రావునగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్. నిమ్మల కన్వెన్షన్ మేడ్చల్‌లో జరిగినటివంటి మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో కేశెట్టి ప్రసాద్ పాల్గొని నూతన వైస్ చైర్మెన్‌గా ఎన్నికైనటువంటి గుగులోత్ విట్టల్ నాయక్, డైరెక్టర్ అల్లం పూర్ణ యాదవ్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి అజీజ్, లింగస్వామి, నర్సింహ, ప్రవీణ్ కుమార్ తధితరులు పాల్గొన్నారు. **నవతెలంగాణ-కాప్రా**

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌ను కలిసి పలు ఆహ్వాన పత్రికలు, వినతి పత్రాలు అందజేయగా సానుకూలంగా స్పందించారు.

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం

నవతెలంగాణ-దుండిగల్



నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన కమిషనర్ సాబేర్ అలీతో కలసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం ఎన్ఎంసీ ఆయా విభా గాల అధికారులు, సిబ్బందితో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో పలు నిర్మాణ అభివద్ధి పనులు,పెండింగ్ దశలో ఉన్న పలు పనులు వాటి పూర్తి, అదే విధంగా కౌన్సిల్ సమావేశం నిర్వహణ, వంటి కీలక అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి,ఎస్.ఈ సత్యనారాయణ,మేనేజర్ పవన్ కుమార్, టీపీఓ జ్యోత్స్న,ఇతర ముఖ్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రూ.31వేల కోట్లతో రూ.2లక్షల రుణమాఫీ

- రైతులకు పథకాలు అందేలా చూడాలి
- వరి ధాన్యం కొనుగోలు వేగవంతం
- ప్రతి మండల కేంద్రంలో గ్రంథాలయం
- ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్/దుండిగల్/ కేపీహెచ్‌బీ/సిటీబ్యూరో

రైతులకు రూ.31 వేల కోట్ల నిధులతో రూ.రెండు లక్షల రుణమాఫీ చేశామని ప్రభుత్వ విప్ చీఫ్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో రుణమాఫీ చేశామని చెప్పారు. మంగళవారం కూకట్‌పల్లి, మేడ్చల్ నియోజకవర్గాల్లో పట్నం మహేందర్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ చైర్మెన్‌గా నియమితులైన శ్రీనివాస్‌రెడ్డి ప్రమాణస్వీకారం, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మెన్, నూతన పాలకమండలి ప్రమాణస్వీకారం కార్యక్రమాల్లో రాష్ట్ర గ్రంథాలయ చైర్మెన్ రియాజ్, రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ శోభారాణి తదితరులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం రూ.2 కోట్లా 34 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన భవనాన్ని ప్రారంభించారు. అంతకుముందు కూకట్‌పల్లి తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే కృష్ణారావుతో కలిసి 504 మంది మహిళలకు రూ.5 కోట్లకు పైచిలుకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ సాంకేతిక కారణాలతో కొందరు రైతులకు రుణమాఫీ కాలేదనీ, త్వరలోనే పూర్తవుతుందని తెలిపారు. ప్రస్తుతం ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించిన ఉత్పత్తులను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందనీ, కొనుగోలును మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ, ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చూస్తుందన్నారు. సామాజిక ఉద్యమం, అభివృద్ధి, చైతన్యానికి గ్రంథాలయాలు ఎంతో తోడ్పడుతాయనీ, ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సందర్శించేలా అలవర్చుకోవాలని సూచించారు. రైతులకు మార్కెట్ కమిటీల ఆధ్వర్యంలో శిక్షణ ఇప్పించి ఉత్పత్తులను పెంచాలన్నారు. మూడు జిల్లాల్లోని జిల్లా గ్రంథాలయ సంస్థల్లో ఉన్న నిధులతో అన్ని మండలాల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేసి పుస్తక పఠనం అలవాటు పెంచాలన్నారు. గతంలో మాదిరి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఆర్థిక సహాయం నిధులు ఆలస్యం కాకుండా వెంటనే అందేలా చూడాలని అధికారులకు ఆదేశిస్తున్నామన్నారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర గ్రంథాలయ చైర్మెన్ రియాజ్, రాష్ట్ర మహిళా సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

వ్యవసాయాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమనీ, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మెన్, పాలకవర్గం పదవీ, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు. మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతుల అభివద్ధి కోసం పని చేయాలని సూచించారు. అనంతరం కండ్లకోయలో నూతనంగా నిర్మించిన మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హనుమంత్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు భూపాతి రెడ్డి, సరిత వెంకటేష్, తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ మెంబెర్ మహమ్మద్ ముజీబుద్దీన్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ బొమ్మలపల్లి నర్సింహా యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ చైర్మెన్ దీపికా నర్సింహా రెడ్డి, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ యాదవ్, ఘట్కేసర్ మున్సిపల్ చైర్మెన్ ముళ్ల పావని జంగయ్య యాదవ్, జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం, మండల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాలరాసే బీఎంఎస్‌ను నమ్మొద్దు



- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కార్మికుల పొట్టగొట్టే యాజమాన్యాలతో కలిసి కార్మికుల హక్కులను కాలరాసే బీఎంఎస్ యూనియన్‌ను నమ్మొద్దని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్,కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్‌లు అన్నారు. మంగళవారం హైదరాబాద్ (ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కలెక్షన్ అండ్ ట్రాన్స్ఫర్ట్ ఎంప్లాయిస్ యూనియన్) సీఐటీయూ (హెచ్ఐఎంఎస్‌డబ్ల్యూ) జగద్గిరిగుట్ట సైట్ పైప్ లైన్ రోడ్డులో నూతనంగా హెచ్ఐఎంఎస్‌డబ్ల్యూ సీఐటీయూ జెండా వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాజమాన్యం కార్మికులకు చట్ట ప్రకారం రావలసిన వేతనాలు అమలు చేయకుండా కార్మికులను మోసం చేస్తున్నదన్నారు. అందుకోసం హైదరాబాదులో ఉన్న 42 సైట్లల్లో హెచ్ఐఎంఎస్‌డబ్ల్యూ సీఐటీయూ జెండా ఎగరవేసే కార్యక్రమాలు చేస్తున్నామని పేర్కొన్నారు. బీఎంఎస్ యూనియన్‌ను కొంతమంది కార్మికులను మాయమాటలు చెప్పి చీల్చి ఏర్పాటు చేయించి కార్మికులకు అమలు కావలసిన అగ్రిమెంటును మధ్యలో ఆపివేసి యాజమాన్యం బీఎం ఎస్ యూనియన్ రెండూ కలిపి కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్నాయని విమర్శించారు. కార్మికులతో వెట్టిచాకిరి చేయించాలని కుట్ర పన్నుతున్నారని యాజమాన్యం బీఎంఎస్ యూనియన్ ను పావు గా వాడుకుని కార్మికులకు తీవ్ర అన్యాయం చేయాలని చూస్తున్నదని అన్నారు. ఈ కుట్రను కార్మికుల్లోకి తీసుకెళ్లి యాజమాన్యం బీఎంఎస్ మోసాలను తెలియపరుస్తామని చెప్పారు. సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కార్మికులకు ఎక్కడ ఎప్పుడు అన్యాయం జరిగినా సీఐటీయూ ఎర్రజెండా అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కారం చేసిందన్నారు. ఒక పక్క కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను సమర్థిస్తూనే ఇంకోపక్క కార్మికులకు న్యాయం చేస్తామనడం బీఎంఎస్ నాయకులు ఆలోచన చేయాలన్నారు. కార్మిక చట్టాలని మొత్తం సమూలంగా మార్చి కార్మికులను కట్టు బానిసలుగా, యజమానులకు బానిసలుగా ఉండే కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఆవిష్కరించిందని అన్నారు. ఆ విధానాలను వ్యతిరేకిస్తూ సీఐటీయూ అలుపెరగని పోరాటం చేస్తుందని ఈ పోరాటానికి కార్మిక వర్గం మొత్తం అండగా ఉండాలన్నారు. హైదరాబాద్‌లో ఉన్న మొత్తం వేలాది మంది కార్మికులను ఐక్యం చేసి హెచ్ఐఎంఎస్‌డబ్ల్యూలో యూనియన్ పెడితే అది సహించని కొద్దిమంది కార్మికులను మోసం చేసి బీఎంఎస్ పేరుతో కుట్రలు చేసి వేతనాలు పెంచకుండా అడ్డుపడుతున్నారని అన్నారు.యాజమాన్యం వెంటనే దిగివచ్చి కార్మికుల అగ్రిమెంటును వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు పసుల అంజయ్య,శంకర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఐ.రమేష్,ఉపాధ్యక్షులు కుమారస్వామి, వెంకటేష్,కాత రమేష్, సిరాజ్, సారయ్య, యాకన్న, ఆంజనేయులు, లలిత,అస్లాం,సల్మాన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బీఎంఎస్ యూనియన్ నుండి సీఐటీయూ సంఘంలో చేరిన 15 మంది కార్మికులకు సీఐటీయూ కండువా వేసి ఆహ్వానించారు.

'లగచర్ల గ్రామంలో గిరిజనుల సమస్యలను పరిష్కరించాలి'

- మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసి సమస్యలు వివరించిన ధారావత్ వినోద్ నాయక్



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

లగచర్ల గ్రామంలో గిరిజనుల సమస్యలను తెలుపుతూ పరిష్కారం దిశగా సహకరించాలని కోరుతూ జేఎన్టీయూహెచ్ బంజారా విద్యార్థి సంఘం అధ్యక్షులు ధారావత్ వినోద్ నాయక్ మంగళవారం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును కలిశారు ఈ సందర్భంగా పలు సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ధారావత్ వినోద్ నాయక్ మాట్లాడుతూ గిరిజన రైతుల భూములను అన్యాయంగా లాక్కోవద్దని, గిరిజనులకు న్యాయం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక చర్యలు రూపొందించాలన్నారు. గిరిజనులకు అన్యాయం జరిగితే రాష్ట్రంలోని అన్ని గిరిజన విద్యార్థి సంఘాలు ఏకమై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తుందన్నారు. గ్రూప్-1లో గిరిజనులకు రిజర్వేషన్ ఇవ్వకపోవడం మెల్ల మెల్లగా గిరిజనుల రిజర్వేషన్ తీసివేయడం లాంటి కుట్రలు మానుకోవాలన్నారు. రిజర్వేషన్ పట్ల గాని గిరిజనుల భూముల విషయంపై గాని గిరిజన ప్రజలతో సంప్రదింపులు చేసిన తరువాత వారి అంగీకారం తో మాత్రమే భూములను తీసుకోవాలన్నారు. గిరిజన మహిళలపై అనుచితంగా ప్రవర్తించిన పోలీసుల పై చర్యలు తీసుకోవాలన్నారు. భూములపై ఆధారపడి జీవిస్తున్న గిరిజనులకు నష్టపరిహారంగా భూమి ప్రస్తుత విలువకు 10 రెట్లు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బంజారా విద్యార్థి సంఘం తరపున డిమాండ్ చేశారు.

డివిజన్ ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యం



- కార్పొరేటర్ కొలుకుల జగన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట డివిజన్ ప్రజల సహకారాలతోనే అభివద్ధి చేస్తున్నానని స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు.మంగళవారం డివిజన్ పరిధి భూదేవి హిల్స్ (డి) బ్లాక్ లో సుమారు రూ.33 లక్షల వ్యయంతో జరుగుతున్న సీసీ రోడ్డు,భూగర్భ డ్రయినేజీ పనులను స్థానికులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జగద్గిరిగుట్ట డివిజన్ అభివద్ధి కోసం శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తాను కార్పొరేటర్‌గా ఎన్నికైన నాటినుండి డివిజన్‌ను అన్ని రంగాలలో అభివద్ధి చేస్తున్నామన్నారు. పార్టీలకతీతంగా గ్రేటర్‌లోనే ఆదర్శ డివిజన్‌గా జగద్గిరిగుట్టను తీర్చిదిద్దేందుకు సేవకుడిలా పనిచేస్తానన్నారు. ఏ సమస్య ఉన్నా తన దష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భూదేవి హిల్స్.(డి 2) బ్లాక్ వాసులు శ్రీకాంత్ రెడ్డి, యాదగిరి, శ్రీనివాస్, కష్ణ, తిరుమల్ రెడ్డి, రామస్వామి, జూపల్లి వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, అంజయ్య, రామదాసు గౌడ్,నాయకులు డివిజన్ బీసీ సెల్ అధ్య క్షులు విఠల్ ముదిరాజ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు చుండూరు దాసు, త్రివేణి, మురళి, శ్యామల రావు,మౌనిక తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాలలో

జిల్లా స్థాయి మాస్టర్ అథ్లెట్ల ఎంపిక



నవతెలంగాణ-దుండిగల్

దూలపల్లిలోని సెయింట్ మార్టిన్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం 2024-2025 సంవత్సరానికి నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆఫ్ మేడ్చల్ జిల్లా స్థాయి మాస్టర్ అథ్లెట్ల ఎంపిక నిర్వహించారు. అతిథులుగా మేడ్చల్ జిల్లా ఎన్ఎంఏఎమ్ అధ్యక్షులు సెయింట్ మార్టిన్ కళాశాల చైర్మెన్ ఎం. లక్ష్మణ్ రెడ్డి, సెయింట్ మార్టిన్ కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.చంద్రశేఖర్ యాదవ్, కళాశాల ప్రొఫెసర్ గ్రూప్ డైరెక్టర్ డా.పి.సంతోష్ కుమార్ పాత్రా హాజరై మాట్లాడారు. యాంత్రిక జీవితంలో శారీరక శ్రమ తగ్గిందని, శారీరక శ్రమ తగ్గడంతో ఎక్కువ శాతం చిన్న వయసు లోనే అనేక రుగ్మతల పాలవుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యాయామం ద్వారా శారీరక దఢత్వం పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా తాజా అథ్లెట్ల పోటీలో వయోపరిమితి 30 ప్లస్ నుండి 95 ప్లస్ వరకు అని,ఆర్గనైజ్ ఈవెంట్‌లు 100 మీటర్ రన్నింగ్, 200 మీటర్ రన్నింగ్, షాట్‌పుట్, లాంగ్ జంప్, జావెలిన్ త్రో, 500 మీటర్ వాకింగ్, 2 కిలోమీటర్లు వాకింగ్ నిర్వహించారు. ఎంపిక ప్రక్రియలో పాల్గొనే వారందరూ చురుకుగా పాల్గొన్నారు. ఈ పోటీలో పాల్గొని అద్భుతమైన ప్రతిభ కనపరిచిన విజేతలకు ఎంచుకొని విశిష్ట పతకాలు ధ్రువపత్రాలు అందించారు. ఈ కార్యక్రమం లో ఎన్ఎమ్ఏఎమ్ కార్యదర్శి డా పి జె వి.రత్న కుమార్, కోశాధికారి సి. లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



రాజ్యాంగం ఎంతో పవిత్రమైంది

- ప్రతి ఒక్కరూ రాజ్యాంగ నిబంధనలు పాటించాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

భారతదేశ రాజ్యాంగం ఎంతో పవిత్రమైందనీ, రాజ్యాంగంలోని నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలనీ, రాజ్యాంగాన్ని గౌరవించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కృషి కారణంగానే భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలిచిందన్నారు. వ్యక్తిగత, ప్రజా జీవితాల్లో రాజ్యాంగంలోని అంశాలను విధిగా పాటించాలన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడు జీవించడానికి సమాన హక్కులు కల్పించిందనీ, రాజ్యాంగ సూత్రాల పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం భారత రాజ్యాంగం పట్ల విధేయతతో నడుచుకొంటామనీ, రాజ్యాంగాన్ని గౌరవిస్తామని అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ రామ్మోహన్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



డి.పోచంపల్లి నుంచి మొదలైన బొంగునూరి శ్రీనివాసరెడ్డి ర్యాలీ

నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని డి.పోచంపల్లి కి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొంగునూరి శ్రీనివాసరెడ్డికి మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మెన్ పదవి లభించింది. ఈ నేపథ్యంలో మంగళవారం మొదట డి. పోచంపల్లి వార్డు కార్యాలయం వద్ద గల మాజీ ఎంపీటీసీ బొంగునూరి మాధవ రెడ్డి విగ్రహానికి ఆయన సతీమణి మాజీ సర్పంచ్, ప్రస్తుత 6 వ.వార్డ్ కౌన్సిలర్ రమ మాధవ రెడ్డి, అలాగే ఆరో వార్డు కౌన్సిలర్ ముడిమాల రాము గౌడ్,10 వ వార్డు కౌన్సిలర్ బొంగు నూరి నవనీతలతో కలిసి బొంగు నూరి శ్రీనివాస్ రెడ్డి పూల మాలలు వేసి ఘనంగా ఆయనకు నివాళులర్పించారు. అక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భారీ ర్యాలీగా కాన్వాయ్ లతో గండి మైసమ్మ వరకు మరలా తిరిగి ప్రధాన గాగిల్లాపూర్ రోడ్డు వైపు వెళ్లి మరలి మేడ్చల్ వైపు ప్రమాణ స్వీకారానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మెన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నాకు ఈ పదవి, గుర్తింపు లభించినందుకు తన రాజకీయ గురువు అయినటువంటి కీర్తిశేషులు బొంగు నూరి మాధవ రెడ్డి స్ఫూర్తి అని, గ్రామానికి ఇప్పటివరకు లభించిన మొదటి పదవి ఇదేనని తెలిపారు. అలాగే తనపై నమ్మకంతో పదవి ఇచ్చిన కాంగ్రెస్ నాయకత్వం, ప్రజా ప్రతినిధులు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. తన స్వగ్రామ ప్రజలతో పాటు, జిల్లా ప్రజలందరికీ అభివద్ధి జరిగే విధంగా కషి చేస్తానని తెలిపారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కౌన్సిలర్ రాము గౌడ్ , కౌన్సిలర్ రమా మాధవరెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

పాక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదు

నవతెలంగాణ-హాయత్‌నగర్

పాక్సో కేసులో నిందితుడికి రంగారెడ్డి జిల్లా ఫాస్ట్ ట్రాక్ కోర్టు జీవిత ఖైదు విధించింది.బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2020లో చాంద్రాయణగుట్ట కు చెందిన 52 ఏండ్ల ఫిలిప్ జోసెఫ్ ఓ బాలికపై లైంగికదాడికి పాల్పడగా నిందితుడికి రంగారెడ్డి జిల్లా ఫాస్ట్ ట్రాక్ కోర్టు జీవిత ఖైదుతో పాటు రూ. 25వేల జరిమానా విధించింది. బాధితురాలికి 10 లక్షల రూపాయల నగదు చెల్లించారు.

తెలంగాణకు స్వాతంత్ర్యాన్ని తెచ్చిన జాతిపిత కేసీఆర్



- శాసనమండలి మాజీ చైర్మెన్ స్వామి గౌడ్.

నవతెలంగాణ-దుండిగల్

గత పాలకుల పాలనలో అడుగడుగునా వివక్షకు గురైన తెలంగాణ ప్రాంత అభివృద్ధి కేవలం స్వరాష్ట్ర సాధనతోనే సాధ్యమని నమ్మి "తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో" అనే ఉద్యమ పంథాలో తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసిన దార్శనికుడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని దీక్షా దివాస్ కార్యక్రమ జిల్లా ఇన్‌చార్జి, శాసనమండలి మాజీ చైర్మెన్ స్వామి గౌడ్ అన్నారు. తెలంగాణకు స్వాతంత్ర్యాన్ని తెచ్చిన జాతిపిత కేసీఆర్ అన్నారు.

దీక్ష దివాస్ కార్యక్రమ నిర్వహణపై గండిమైసమ్మలోని బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా కార్యాలయంలో బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అధ్యక్షతన మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మా రెడ్డి, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్, మల్లారెడ్డి, మాధవరం కృష్ణారావు, బండారి లక్ష్మారెడ్డి, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో మంగళవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన అనతి కాలంలోనే రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థాయికి అభివద్ధి పరిచిన తెలంగాణ అభివద్ధి ప్రదాత కేసీఆర్ అని, గత పదేళ్ల కాలంలో జరిగిన అభివద్ధి ప్రభుత్వ మార్పుతో నాడు అభివృద్ధి - సంక్షేమం లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ ప్రజలను అవస్థల పాలు చేస్తున్న కాంగ్రెస్, బీజేపీలను ఎండగట్టేందుకు తెలంగాణ సమాజాన్ని మరోమారు ఐక్యం చేస్తూ రానున్న రోజుల్లో ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వంతో కొట్లాడే బాధ్యత మనందరిపై ఉందన్నారు. దీక్షా దివాస్ రోజును స్మరించుకుంటూ దీక్షా దివాస్ రోజున ప్రతి కార్యకర్త తమ ఇంటి ముందు కేసీఆర్ ఫోటోతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. ఈనెల 29వ తేదీన ఉదయం 10:30 గంటలకు ప్రారంభమయ్యే దీక్షా దివాస్ కార్యక్రమానికి ప్రతి నాయకుడు, కార్యకర్త స్వచ్ఛందంగా తరలివచ్చి దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కేవలం 11 నెలల వ్యవధిలో అభివద్ధిలో దేశంలోనే రాష్ట్రాన్ని అట్టడుగు స్థానంలో నిలిపి సామాన్య మధ్యతరగతి ప్రజలతో పాటు అన్ని వర్గాల ప్రజల అభివద్ధి, సంక్షేమాన్ని మరిచి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలపై సమర శంఖం పూరించేందుకు దీక్షా దివాస్ కార్యక్రమంతోనే మరో మారు అంకురార్పరణ జరగాలని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త, అభిమానులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాకు చెందిన కార్పొరేటర్లు, మేయర్లు, మున్సిపల్ చైర్మెన్‌లు, కౌన్సిలర్లు, పాక్స్ డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ అధ్యక్షులు, మహిళా నాయకురాలు, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్రం

- సీఐటీయూ మండల కమిటీ సభ్యుడు
  బి. రాములు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు వ్యవసాయ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని సీఐటీయూ మండల కమిటీ సభ్యుడు , భవన నిర్మాణ కార్మిక సంఘం కూకట్ పల్లి అడ్డా కార్యదర్శి బి. రాములు అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ మంగళవారం భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ) కూకట్ పల్లి అడ్డాలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ మండల కమిటీ సభ్యుడు భవన నిర్మాణ కార్మిక సంఘం కూకట్ పల్లి అడ్డా కార్యదర్శి బి రాములు, సభ్యులు విజయ్, రవిలు పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెడుతున్నదన్నారు. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు 10 జాతీయ కార్మిక సంఘాలు కలిసి ఐక్య ఉద్యమాలకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. అన్ని మండల జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం కండ్లు తెరిచి కార్మిక రైతు వ్యవసాయ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడకుండా వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కూకట్ పల్లి మండల కార్యదర్శి కే కష్ణ నాయక్, రవి, చంద్రయ్య ,శంకర్, రమేష్, సుభాష్, లాజర్, భారతమ్మ, మంగా, శివ లీల, మణెమ్మ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జగ్మోహన్ సింగ్‌కు ఘన స్వాగతం



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

భగత్ సింగ్ మేనల్లుడు ప్రొఫెసర్ జగ్మోహన్ సింగ్ హైదరాబాద్ పర్యటనలో భాగంగా షాపూర్ నగర్ విచ్చేసిన సందర్భంగా మంగళవారం షాపూర్ నగర్ హమాలీ యూనియన్ నాయకులు స్వామి అధ్యక్షతన ఆయనను కలిసి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, ఏఐటీయూసీ నాయకులు నర్సింహారెడ్డి,కనకయ్య, సీపీఐ శాఖ కార్యదర్శి శ్రీనివాస్,సీఐటీయూ నాయకులు దేవదానం, సీపీఐ,ఏఐటీయూసీ నాయకులు పాల్గొని ఆహ్వానించారు.

అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఏడుగురు ట్రాన్స్‌జెండర్ల అరెస్ట్

నవతెలంగాణ-సిటీబ్యూరో

డబ్బులు డిమాండ్ చేయడంతోపాటు, రోడ్లపై అసభ్యకరంగా ప్రవర్తించడం, దుకాణదారులు, వాహనదారులను వేధింపులకు గురిచేస్తున్న ఏడుగురు ట్రాన్స్‌జెండర్లను జూబ్లీహిల్స్ పోలీసులతో కలిసి టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. డీసీపీ సుధీంద్రా తెలిపిన వివరాల మేరకు బోయ్‌గుడాకు చెందిన పప్పీ, మాదాపూర్‌కు చెందిన కే.చౌహాన్, మోహినీ, అంజలీ, శాంతీనగర్‌కు సీతల్ రాయ్, యూసుఫ్‌గూడా సాయి పల్లివిలు దుకాణదారులను, ఇంటి యజమానులతోపాటు ఎక్కడ శుభకార్యాలు జరిగినా డబ్బుల కోసం వారిని వేధింపులకు గురిచేస్తున్నారు. అధికమొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. డబ్బులు చెల్లించని వారిపట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతోపాటు వేధింపులకు గురిచేస్తున్నారు. వీరి వేధింపులు రోజురోజుకు శృతిమించుతుండడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదుతో ప్రత్యేక నిఘా వేసిన పోలీసులు ఏడుగురిని అరెస్టు చేశారు. ఎవరైనా డబ్బుల ఇవ్వాలని డిమాండ్ చేసినా, వేధింపులకు గురిచేసినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని డీసీపీ హెచ్చరించారు.

సికింద్రాబాద్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్‌గా ప్రొ. తలారి గంగాధర్



నవతెలంగాణ-ఓయూ

ఓయూ సికింద్రాబాద్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఓయూ కెమిస్ట్రీ విభాగం ప్రొఫెసర్ ప్రొ. తలారి. గంగాధర్‌ను నియమిస్తూ ఓయూ వీసీ ప్రొ. కుమార్ నియామక పత్రం అందజేశారు. ప్రొ. గంగాధర్ 2007 సంవత్సరంలో ఓయూలో నియామకమై పీజీ అడ్మిషన్స్ జాయింట్ డెరైక్టర్‌గా,నిజాం కళాశాల ఎన్సీసి ఎఎన్‌ఓగా గతంలో సేవలు అందజేశారు. ఆయన ప్రస్తుతానికి ఓయూ ఔటా జాయింట్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. మంగళవారం ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించారు. మాజీ ప్రిన్సిపాల్ ప్రొ. రవి కుమార్ , ఆయనకు ఔటా అధ్యక్షుడు ప్రొ.మనోహర్, కెమిస్ట్రీ ప్రొఫెసర్స్ రాం చందర్, సక్రమ్ ,యాదగిరి, డా.మురళీధర్ రెడ్డి, లక్ష్మ రెడ్డి, విజయ్ కుమార్, అరవింద్ ,కొటేశ్వర్ రావు, జగదీశ్ , పద్మ , మదులలు శుభాకాంక్షలు తెలియజేస్తు సత్కరించారు.

ఫిలింనగర్‌లో ఆపరేషన్ రోప్

- ప్రజల రక్షణ కోసం పనిచేస్తున్న మాకు సహకరించండి : సీపీ ఆనందర్



నవతెలంగాణ-బంజారాహిల్స్

మంగళవారం వెస్ట్ జోన్ పరిధిలోని ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సెక్రెటరీ దర్గా నుంచి పరమౌంట్ కాలనీ ప్రధాన రహదారి ఫ్లైఓవర్ కింద పలువురు రహదారులపై చిన్నపాటి గుడిసెలు వేసుకుని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. అయితే రోప్ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా వారి అవగాహన కల్పించినా తీరు మారకపోవడంతో నగర సీపీ సీవీ ఆనంద్ కుమార్ రంగంలోకి దిగారు. ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా వాటన్నింటిని తొలగించి ప్రతి ఒక్కరూ రూల్స్‌ను పాటించాలని సూచించారు. లేని యెడల చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఈ తరుణంలో అక్కడున్న స్థానికులు వాటిని తొలగించడానికి అంత సులభంగా ఒప్పుకోలేదు. దాంతో కొద్దిపాటి అంతర్గత అలజడి మొదలుకాగా పోలీసులు దాన్ని పసిగట్టి వెంటనే భారీ బలగంతో గుడిసెలను తొలగిస్తూ వాహనాల్లోకి ఎక్కించారు. ఎన్నో ఏండ్లుగా తమ కుటుంబానికి తమకు జీవనోపాధిగా ఉన్న ఈ పనినీ ఇకనుండి లేకుండా చేస్తున్నారనీ ఓ యువకుడు సీపీతో మాట్లాడుతూ తన ఆవేదన వ్యక్తపరిచారు. దీనికి స్పందించిన సీపీ ఇదేమీ వ్యాపార సముదాయం కాదని తామందరం ప్రజల రక్షణ కోసం పనిచేస్తున్నామని ప్రజల రక్షణ ధ్యేయంగా పనిచేసే తమకు సహకరించాలన్నారు. రహదారులను వ్యాపారమయం చేయకూడదని.. అది ఎన్నో అనార్థాలకు దారితీస్తుందని తెలిపారు. ముఖ్యంగా ట్రాఫిక్ ఇక్కట్లు యాక్సిడెంట్లు జరిగే విధానం ఎక్కువగా ఉందని వివరించారు. మరో యువకుడు తాము స్థానిక అధికారులతో పాటు జీహెచ్ఎంసీ అధికారులకు సైతం వారు అడిగింది ఇవ్వడం వలన తమ వ్యాపారాలు సవ్యంగా కొనసాగుతున్నాయని మీరు వచ్చి వీటిని తొలగించేస్తే మళ్లీ ఖర్చు చేసి దీని నిర్మించుకోవడం తమకు భారమవుతుందని, తాము ఎలా జీవించాలో మార్గం చూపాలని కోరారు. ఎవరికి మామూలు ఉచితాలు ఇవ్వకుండా చట్టపరంగా మీ వ్యాపారాలు కొనసాగించుకోండి అని వారికి సీపీ సూచించారు. కానీ ఇలా బహిరంగంగా రహదారులకు పాకాలు వేసి చట్టవిరుద్ధంగా కొనసాగించవద్దని హితవు పలికారు. ఇప్పటికే మీ అందరికీ పలుమార్లు అవగాహన కల్పించామని అయినా వినకుండా వ్యాపారాలు కొనసాగించారని.. కావున వీటిని తొలగిస్తున్నట్టు తెలిపారు. మీడియా సమావేశంలో వివరాలను సీపీ వెల్లడించారు. అనంతరం వ్యాపారాలు నిర్వహిస్తున్న వారందరి వాయిస్ రికార్డు మైకులను రోలర్లతో ధ్వంసం చేశారు.

ఎఫ్‌ఆర్‌ఎస్ హాజరులో జిల్లాకు ద్వితీయ స్థానం

- పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలి : హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణ, మార్గదర్శనం, ప్రయత్నంతో ఎఫ్ఆర్ఎస్‌లో పిల్లల హాజరు శాతం పెరిగి రాష్ట్రంలో హైదరాబాద్ జిల్లాను ద్వితీయ స్థానంలో నిలిపిన ప్రధానోపాధ్యాయులకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అభినందించారు. మంగళవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో పాఠశాలల్లో ఎఫ్ఆర్ఎస్ యాప్‌లో విద్యార్థుల హాజరు శాతం ఈ వారం పెంచిన పది పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఏర్పాటు చేసిన "కాఫీ విత్ కలెక్టర్' కార్యక్రమంలో డీఈవో ఆర్. రోహిణి తో కలసి కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధికంగా పిల్లల హాజరు శాతం పెరిగేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను పిలిపించి కలెక్టర్ వారితో కలసి కాఫీ సేవించారు. పాఠశాలల్లో హాజరు శాతం పెంచడంతోపాటు పిల్లలకు నాణ్యమైన విద్యా బోధన అందేలా చూడాలన్నారు. ఉపాధ్యాయులు పిల్లలతో అనుబంధం పెంచుకొని వారికి మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నారు. ఎఫ్ఆర్ఎస్ హాజరులో రాష్ట్రంలోనే హైదరాబాద్ జిల్లాను అక్టోబర్ 21 నుంచి 26 వరకు మొదటి స్థానంలో, ఇప్పుడు ద్వితీయ స్థానంలో నిలిపి నందుకు అభినందించారు. పాఠశాలల్లో పిల్లల హాజరు శాతం పెరిగేలా కృషి చేయాన్నారు. పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉన్నత లక్ష్యంతో పని చేయాలన్నారు. ఈ వారం పాఠశాలల్లో హాజరు శాతం బాగా పెంచిన రహీం పూర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్, జీబీహెచ్ఎస్ కాచిగూడ హెచ్ఎం వరప్రసాద్ రెడ్డి, జీహెచ్ఎస్ మాదన్నపేట్ హెచ్ఎమ్ ఆర్.లక్ష్మి, తిరుమలగిరి జీబీహెచ్ఎస్ హెచ్ఎంలు విష్ణు వర్ధన్ రెడ్డి, బాబిత దేవి, జీహెచ్ఎస్ రాజ్ భవన్ హెచ్ఎం వి.ఎ.ఎస్.కరుణ శ్రీ, గోపాల్, జీహెచ్ఎస్ ఎల్లారెడ్డి గూడ హెచ్ఎం మెర్సీ, జీబీహెచ్ఎస్ కోట్ల అలీజ అజీమ్ సాజిద్, ఇక్బాల్ ఖదీర్, జీబీహెచ్ఎస్ లాలాపేట్ మార్కెట్ హెచ్ఎం ప్రతాప్ రెడ్డి, జీహెచ్ఎస్ ఎర్రమంజిల్ హెచ్ఎం ఏ.వెంకట్ రెడ్డి, జీపీఎస్ చిక్కడపల్లి హెచ్ఎం పి. భవాని... మొత్తం పది పాఠశాలల ప్రధానో పాధ్యాయుల పని తీరు చాలా బాగుందని ప్రశంసిస్తూ, హాజరు శాతం మరింత పెరిగేలా కృషి చేయాలన్నారు. అనంతరం ప్రధా నోపాధ్యాయులతో కాఫీ సేవిస్తూ వారితో ఇష్టగోష్టిగా మాట్లాడారు. వారి పనితీరు, అనుభవాలు తెలుసుకొని వారి సేవలకు ప్రశంసించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి, హెడ్‌మాస్టర్లు పాల్గొన్నారు.



విద్యార్థులు క్రీడల కోసం సమయం కేటాయించాలి



- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల కోసం కొంత సమయం కేటాయించాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం సనత్ నగర్‌లోని వెల్ఫేర్ గ్రౌండ్‌లో గుర్తింపు పొందిన పాఠశాలల విద్యార్థులకు మూడు రోజుల పాటు నిర్వహించే స్పోర్ట్స్ మీట్‌కు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా విద్యార్థులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో 100 పాఠశాలలకు చెందిన సుమారు 2 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేవలం చదువుకే పరిమితం కావడం వల్ల మానసిక ఒత్తిడి కి గురవుతారని, కొంత సమయం క్రీడలలో పాల్గొనడం వల్ల రిలాక్స్ పొందడమే కాకుండా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. క్రికెట్, ఖోఖో, చెస్, వాలీబాల్, ఫుట్ బాల్ వంటి అనేక క్రీడలలో మీకు ఆసక్తి కలిగిన రంగంలో రాణించాలన్నారు. క్రీడలలో గెలుపు, ఓటములు సహజమని, రెండింటిని ఒకే విధంగా స్వీకరించాలన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ఆసక్తి ఉన్న రంగాలలో ప్రోత్సహించాలని కోరారు. ఉత్తమ విద్యాబోధన చేయడంతో పాటు విద్యార్థులను క్రీడలలో కూడా ప్రోత్సహించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం స్పోర్ట్స్ మీట్‌ను నిర్వహిస్తున్న ఆర్ఎస్ఎంఏ అసోసియేషన్ ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించారు. గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాలకు తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సనత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, ఆర్ఎస్ఎంఏ అధ్యక్షుడు అగస్టిన్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, ఉమా మహేశ్వర రావు, ఎంఎస్.ప్రసాద్, ప్రశాంత్, కుతుబద్దీన్, సీత తదితరులు పాల్గొన్నారు.

అధికారులు ప్రొటోకాల్ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు



- ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ ఆగ్రహం

నవతెలంగాణ-ఓయూ

అధికారులు ప్రోటోకాల్ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రవర్తనను మార్చుకోని అధికారుల తీరుపై స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ మంగళవారం సితాఫల్ మండీలోని మధురా నగర్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని కార్పొరేటర్లు, అధికారులు, నాయకులతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికల హామీ ఏమైందని లబ్దిదారులు తమను ప్రశ్నిస్తున్నారని తెలిపారు. అధికారులు ప్రోటోకాల్ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని, ఇక నుంచి అన్ని చెక్కుల పంపిణీ కార్యక్రమాలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గాని, సితాఫలమండీలో ని జీ.హెచ్.ఎం.సీ. ఫంక్షన్ హాల్ లో గాని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. చెక్కులను పొందడంలో ప్రజలు దళారీలను ఆశ్రయించరాదని, సితాఫలమండీలోని తమ క్యాంపు కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. కార్పొరేటర్లు సామల హేమ, రాసురి సునీత రమేష్, కంది శైలజ, కంది నారాయణ, తాసిల్దార్లు భూపతి గౌడ్, ప్రతాప్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారేడుపల్లి, ముషీరాబాద్ మండలాలకు సంబంధించిన దాదాపు రూ. కోటీ 98 లక్షల విలువజేసే సుమారు 198 కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పద్మారావు గౌడ్ అందించారు.



సీపీఐ(ఎం) మహాసభలకు అనుమతివ్వండి

- సర్కిల్ 19 డీసీకి వినతిపత్రం అందజేసిన పార్టీ నాయకులు

నవతెలంగాణ - జూబ్లీహిల్స్

నవంబర్ 30, డిసెంబర్ 1న జూబ్లీహిల్స్ నియోజక వర్గంలోని శ్రీనివాస్ నగర్ కమిటీ హాల్‌లో జరిగే సీపీఐ(ఎం) హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ మహాసభ లకు అనుమతివ్వాలని కోరుతూ యూసుఫ్ గూడ సర్కిల్ నెంబర్-19 డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ జకియా సుల్తానను సీపీఐ(ఎం) నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. అలాగే మహాసభలకు జీహెచ్ఎంసీ నుంచి సహకారం అందించాలని, వివిధ రకాల అనుమతులు కూడా మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు సాయి శేషగిరిరావు మాట్లాడుతూ పార్టీ కేంద్ర బ్యూరో సభ్యులు, బీవీ రాఘవులు, పార్టీ రాష్ట్ర ముఖ్య నాయకులు, ఈ సభలకు హాజరవుతున్నారని తెలిపారు. బోరబండ, యూసఫ్ గూడా, వెంగళరావు నగర్, రహమత్ నగర్ ,అమీర్‌పేట్ చౌరస్తా నుంచి ఎర్రగడ్డ వరకు, కేంద్ర రాష్ట్ర నగర నాయకులకు ఆహ్వానం పలుకుతూ ఫ్లెక్సీలు, జెండాలు, తోరణాలను ప్రధాన కూడళ్లలో రెండు రోజులు ముందుగానే ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. వాటికి అనుమతి కావాలని, కనీసం ఐదు ఆరు రోజులు వాటిని జీహెచ్ఎంసీ వారు తీసివేయకుండా చూడాలని, అధికారు లను ఆ విధంగా ఆదేశించాలని వినతి పత్రంలో కోరినట్టు తెలిపారు. అదేవిధంగా మహాసభలకు జీహెచ్ఎంసీ వారి పూర్తి సహకారం కావాలన్నారు. డీఎంసీని కలిసిన వారిలో జూబ్లీహిల్స్ జోన్ నాయకులు జాకటి స్వామి, సికిందర్, తదితరులు ఉన్నారు.

హిందీ మహావిద్యాలయం విద్యార్థులు ఆందోళన చెందొద్దు



నవతెలంగాణ-ఓయూ

ఓయూ అనుబంధ గుర్తింపు కోల్పోయిన హిందీ మహావిద్యాలయంలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఓయూ మంగళ వారం ఓ ప్రకటనలో తెలిపింది. విద్యార్థుల భవిష్యత్తు దష్ట్యా వారి కోసం ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ ప్రొ. నరేష్ రెడ్డి హామీ ఇచ్చారు. ఫెయిలైన విద్యార్థులకు కూడా అవసరమైతే ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. హిందీ మహావిద్యాలయంలో ప్రస్తుతం విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థుల అకడమిక్ భవిష్యత్తుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విద్యార్థులకు తరగుతులు హిందీ మహావిద్యాలయంలోనే నిర్వహించ నున్నట్టు వెల్లడించారు. ఇప్పటికే ఈ విషయాన్ని కళాశాల యాజమాన్యానికి లిఖితపూర్వకంగా తెలిపినట్టు గుర్తు చేశారు. విద్యార్థుల ప్రయోజనాలే వర్సిటీ మొదటి ప్రాధాన్య మన్న వర్సిటీ యాజమాన్యం ఓయూ ప్రతిష్ఠకు భంగం కలిగించే ఎలాంటి చర్యలనూ ఉపేక్షించబోమని స్పష్టం చేసింది.

ఎస్సీ ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయండి



నవతెలంగాణ-ఓయూ

ఓయూలో టీచింగ్, నాన్ టీచింగ్ ఎస్సీ ఎస్టీ బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని కోరుతూ ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. జి. నరేష్ రెడ్డిని ఉస్మానియా యునివర్సిటీ స్కాలర్స్, డాక్టరేట్స్ , ఎస్సి ఎస్టీ విద్యార్థుల ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేశారు. 2005 జీఓ ప్రకారం ఖాళీలుగా ఉన్న ఎస్సీ ఎస్టీ బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో డాక్టర్ మేడి రమణ, డాక్టర్ కొత్తపల్లి తిరుపతి, దర్శనం జాన్, డాక్టర్ దార సతీష్, డాక్టర్ రవికుమార్ నాయక్, కొమ్ము అంబేద్కర్ పాల్గొన్నారు.

విద్యార్థుల ఆర్థిక చైతన్యానికి పునాది 'అభయ'



- మహిళా భద్రతా క్లబ్, FICCI YFLO హైదరాబాద్ ఆధ్వర్యంలో సెషన్

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జి. నారాయణమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (జీఎన్ఐటీఎస్) లోని అంతర్గత ఫిర్యాదుల కమిటీ (ఐసీసీ) పరిధిలోని మహిళా భద్రతా క్లబ్ అభయ (ABHAYA), FICCI YFLO హైదరాబాద్ సంయుక్తంగా మనీ వైజ్: ఫైనాన్షియల్ లిటరసీ ఫర్ ఫ్యూచర్ లీడర్స్ పేరుతో ఒక అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసిద్ధ నిపుణులు సీఏ బాల్లవ్ ముంద్రా, సీఏ మను శర్మలు ముఖ్య అతిథు లుగా పాల్గొన్నారు. ఆర్థిక స్వతంత్రతను సాధించడంపై వారి అమూల్యమైన విజ్ఞానాన్ని విద్యార్థులతో పంచుకు న్నారు. వ్యక్తిగత ఆర్థిక నిర్వహణను, బడ్జెట్ సిద్ధం చేయడం, పొదుపు, పెట్టుబడి వ్యూహాలు, ఆర్థిక ప్రణాళికలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఈ సదస్సు విద్యార్థులను ఆర్థిక బాధ్యతతో కూడిన ఒక భద్రమైన భవిష్యత్తు కోసం తగిన నైపుణ్యాలతో సన్నద్ధం చేసింది. ఈ కార్యక్రమానికి లిమిస్ రిధి జైన్‌లి, వైఎఫ్ఎల్ఓ హైదరాబాద్ చైర్‌పర్సన్, ఇతర వైఎఫ్ఎల్ఓ ప్రతినిధులు, అభయ క్లబ్ ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని మిసెస్ అపర్ణ తనం, మహిళా భద్రతా క్లబ్ కోఆర్డినేటర్ సమర్థంగా నిర్వహించారు. తాజా తరం యువత ఆర్థికంగా స్వతంత్రంగా మారేందుకు, నాయకత్వానికి అవసరమైన నైపుణ్యాలను అభి వద్ధి చేయడంలో ABHAYA , FICCI YFLO హైదరాబాద్ చూపిస్తున్న కట్టుబాటును ఈ కార్యక్రమం మరోసారి రుజువు చేసింది.





ఓయూలో నియామకాలు

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం వీసీ ప్రొ. ఎం.కుమార్ మంగళవారం పలు నూతన నియామకాలు చేపట్టారు. ఆంగ్ల భాష ప్రొఫెసర్ విజయ ను యు ఎఫ్ ఆర్ ఓ డైరెక్టర్ గా, బొటనీ విభాగానికి చెందిన ప్రొ. రమాదేవి ని ఓయూ ఆడిట్ సెల్ జాయింట్ డైరెక్టర్‌గా, ఓయూ లా కళాశాల ప్రొఫెసర్ రాధిక యాదవ్ ను అడీషినల్ కంట్రోలర్‌గా నియమించారు. వారికి నియామక పత్రాలు అందజేశారు.

కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్‌లో ఆర్థోస్కోపిక్ కార్టిలేజ్ షోల్డర్ రిపేర్



- చీఫ్ షోల్డర్ సర్జన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అరుదైన శస్త్ర చికిత్స

నవతెలంగాణ-బేగంపేట్



సన్ షైన్ బోన్ అండ్ జాయింట్ ఇన్‌స్టిట్యూట్‌లోని షోల్డర్ సర్జరీ విభాగం, కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్‌లో ఆర్థోస్కోపిక్ కార్టిలేజ్ షోల్డర్ రిపేర్ అరుదైన సిస్టర్ చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. బాస్కెట్‌బాల్ ఆడుతూ భుజానికి గాయమైన 25 ఏండ్ల యువకుడికి హైదరాబాద్‌లో మొట్టమొదటిసారిగా ఆర్థోస్కోపిక్ కార్టిలేజ్ రిపేర్ సర్జరీని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ చీఫ్ షోల్డర్ సర్జన్ డాక్టర్ బి.చంద్రశేఖర్ నేతృత్వంలో నిర్వహిం చారు. గాయం కారణంగా తీవ్రమైన భుజం నొప్పితో 25 ఏండ్ల యువకుడు బేగంపేటలోని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్‌కు వచ్చాడు. చీఫ్ ఆఫ్ షోల్డర్ సర్జన్ డాక్టర్ బి.చంద్రశేఖర్ నేతృత్వంలోని నిపుణుల బృందం పరీక్షించి భుజం లోపల కార్టిలేజ్ దెబ్బతిన్నట్టు గుర్తించారు. ఆర్థోస్కోపిక్ విధానంలో కార్టిలేజ్ రిపేర్ చేయాలని నిర్ణయించి విప్లవాత్మక కొండ్రో పిల్లర్ సాంకేతికతను ఉపయోగించి శస్త్ర చికిత్సను పూర్తి చేశారు. ఈ శస్త్ర చికిత్స విజయవంతం అవడంతో పాటు రోగి ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయ్యారని డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఆర్థోపెడిక్ సర్జరీలలో భుజంలో కార్టిలేజ్ రిపేర్ శస్త్ర చికిత్స అత్యంత సవాళ్లతో కూడుకున్నదన్నారు. ఇలాంటి సమస్యలకు సంప్రదాయ చికిత్సల ద్వారా తాత్కాలిక ఉపశమనం మాత్రమే దొరుకుతుందని చెప్పారు. ఆర్థోస్కోపిక్ సర్జరీలో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని కొండ్రో పిల్లర్ టెక్నాలజీ సాయంతో కార్టిలేజ్ రిపేర్‌ను చేయగలిగామని తెలిపారు. ఈ చికిత్స తరువాత రోగి వేగంగా కోలుకోవడంతో పాటు మెరుగైన ఫలితాలు ఉంటాయని, ఈ శస్త్ర చికిత్స కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్‌లో అరుదైన శస్త్ర చికిత్సగా డాక్టర్ పేర్కొన్నారు.

సకాలంలో భుజం డిస్ లొకేషన్, కార్టిలేజ్ గాయాలను చాలామంది నిర్లక్ష్యం చేయడంతో పాటు ఇతరత్రా చికిత్సల కారణంగా షోల్డర్ ఆర్థరైటిస్ వంటి కోలుకోలేని పరిస్థితికి దారితీస్తుందని, ప్రాథమిక దశలోనే గుర్తించి నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో చికిత్స తీసుకోవడం అవసరమని డాక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. భుజం గాయాలు, నొప్పి, కదలికలు సరిగ్గా లేకపోవడం, డిస్ లొకేషన్ వంటి సమస్యలతో బాధపడుతుంటే తప్పని సరిగా సరైన చికిత్స తీసుకోవడం అవసరం అన్నారు. కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్‌లో ప్రపంచ స్థాయి ఆర్థోపెడిక్ కేర్‌ను అందించడంతోపాటు అత్యాధునిక సదుపాయాలు, నిపుణులైన డాక్టర్ల బందంతో అత్యుత్తమ సెంటర్‌గా గుర్తింపు పొందిందని తెలిపారు.

డిసెంబర్ 21న ఓయూలో బహిరంగ సభ

- ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్
- సభ పోస్టర్లు ఆవిష్కరణ



నవతెలంగాణ-ఓయూ

డిసెంబర్ 21న ఓయూలో ప్రజా పాలనకు కతజ్ఞతగా భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కోరారు. సభకు సంబంధిం చిన పోస్టర్స్‌ను మంగళవారం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, గ్రంథాల య రాష్ట చైర్మెన్ రియాజ్‌లు ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట సభ నిర్వాహకుడు టీపీసీసీ అధికార ప్రతినిధి దయాకర్ తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నిరుద్యోగులకు అండగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. బీఆర్ఎస్ హయాంలో నిర్వహించలేని ఉద్యోగాల నోటిఫికేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే నిర్వహించిందన్నారు. 100ఏండ్ల ఓయు వేడుకల సందర్భంగా కేసీఆర్ దొడ్డిదారిన వచ్చి వెళ్లాడని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దగ్గరకు వెళ్లి బాధ్యతగా పని చేస్తుందని చెప్పారు. ఏడాది లోనే 58000 ఉద్యోగాలు భర్తీ జరిగిందని, 21న, జరిగే బహిరంగ సభలో ఎవరికైనా ఏమైనా సమస్యలు ఉంటే, అనుమానాలు ఉన్నా ఆలోచన చేస్తామన్నారు. నిరుద్యోగులకు ఎప్పుడు సమస్య ఉన్నా అర్ధరాత్రి 12 గంటలకు కూడా స్పందిస్తానన్నారు.

రాష్ట గ్రంథాలయ చైర్మెన్ రియాజ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వచ్చాక తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందని తెలిపారు. ఓయూలో ఉద్యోగాల కోసం అడిగితే ఉక్కుపాదం మోపారని, కాంగ్రెస్ ప్రభుత్వం లో నిరుద్యోగుల న్యాయం జరిగిందన్నారు. చనగాని దయాకర్ మాట్లాడుతూ.10 ఏండ్లు పాలించిన బీఆర్ఎస్ అనేక నిర్బంధాలు పెట్టిందని, ఓయూ లాంటి యూనివర్సిటీని బంధిఖానా చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే యూనివర్సిటీలకు మోక్షం కలిగిందన్నారు. సభకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ ముఖ్య అతిథిగా రాబోతున్నారన్నారు. ఇతర ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు ,ప్రజా ప్రతినిధులు, చైర్మెన్లు కూడా హాజరవుతారన్నారు.నిరుద్యోగులు భారీ ఎత్తున తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ మీడ శ్రీను, ఓయు నేత, క్రాంతి కుమార్, సతీష్, వినయ్, మోహన్, భార్గవ్, శ్రీధర్ రెడ్డి,పాల్గొన్నారు.

జలమండలిలో రాజ్యాంగ దినోత్సవం



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలిలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎండీ అశోక్‌రెడ్డి హాజరై రాజ్యాంగ ప్రవేశికను చదివి ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలని, రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించడానికి పాటు పడాలని తెలిపారు. రాజ్యాంగ ఔన్నత్యాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈఎన్సీ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్.ప్రవీణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ రవి కుమార్, సీజీఎంలు మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, కేదారేశ్వరి, రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో రాజ్యాంగ దినోత్సవం



నవతెలంగాణ-సిటీబ్యూరో

భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో అదనపు కలెక్టర్ కదిరవన్ పలని, జిల్లా రెవెన్యూ అధికారి ఈ.వెంకటాచారి జిల్లా అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జి. ఆశన్న, కోటాజి, అబ్దుల్ కలీం, శ్రీశైలం, జయ శంకర్, రమేష్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భారత్ త్వరలోనే ప్రపంచానికి నాయకత్వం వహించాలి

- ఓయూ వీసీ ప్రొ. కుమార్ మొలుగరం
- ఓయూలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



నవతెలంగాణ-ఓయూ

రాజ్యాంగానికి 75 ఏండ్లు పూర్తైన సందర్భంగా ఓయూ వీసీ ప్రొ. కుమార్ మొలుగరం విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం అందించిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన పౌరుడిగా దేశ సమగ్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం అమలు ద్వారా దేశంలో ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా విరాజిల్లుతున్న భారత్ త్వరలోనే ప్రపంచానికి నాయకత్వం వహించాలని ఆకాంక్షించారు. భారత రాజ్యాంగ స్ఫూర్తిని, విలువలను చిట్టచివరి వ్యక్తివరకు చేరవేసే బాధ్యత అధ్యాపకులుగా మనందరిపైనా ఉందని హితవు పలికారు. రాజ్యంగ మౌళిక సారాన్ని విషదీకరించి. ఆరోగ్యకమైన సమాజ నిర్మాణంలో అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు భాగస్వాములవ్వాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని మరింత పరిపుష్టం చేస్తూ... ఉజ్వల భవిష్యత్తు దిశగా భారత ప్రగతి ప్రస్థానంలో ఓయూ తనదైన పాత్ర పోషిస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఓయూలోని డాక్టర్. బి ఆర్ అంబేద్కర్ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరయ్యారు. అంబేద్కర్, జ్యోతిబా పూలే విగ్రహానికి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో పాటు రిజిస్ట్రార్ ప్రొ. జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొ. జితేంద్ర నాయక్, డైరెక్టర్ ప్రొ. మంగు, ప్రొఫెసర్ సైద అజీమ్ ఉన్నిసా, డాక్టర్. కె. అరుణా దేవి హాజరయ్యారు. భారత రాజ్యాంగ వార్షికోత్సవాన్ని ఓయూలోని ఆర్ట్స్, సైన్స్, లా, నిజాం కళాశాల, పీజీ లా కళాశాల సహా క్యాంపస్, అనుబంధ కళాశాలల్లో ఘనంగా నిర్వహించారు.

ఐదు వసంతాల ధ్వజస్థంభ వేడుకలు

- పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత



నవతెలంగాణ-బంజారాహిల్స్

బంజారాహిల్స్ వెంకటేశ్వర కమిటీ డివిజన్ నంది నగర్‌లోని వీరాంజనేయ స్వామి ఆలయంలో ఐదు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ధ్వజస్తంభ ప్రత్యేక పూజా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత, స్థానిక కార్పొరేటర్ మన్నే కవిత రెడ్డి, దేశపతి శ్రీను బీఆర్ఎస్ స్థానిక నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఏడాది గడుస్తున్నా విద్యాశాఖ మంత్రి జాడ ఎక్కడ..?

- ప్రజాప్రభుత్వంలో రియంబర్స్‌మెంటుకి ఎందుకింత నిర్లక్ష్యం
- తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బారి అశోక్ కుమార్



నవతెలంగాణ-ఓయూ

ఏడాది గడుస్తున్నా విద్యాశాఖ మంత్రి జాడ ఎక్కడ.. అని, ప్రజాప్రభుత్వంలో రియంబర్స్‌మెంటుకి ఎందుకింత నిర్లక్ష్యం అనితెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బారి అశోక్ కుమార్ ప్రశ్నించారు. మంగళవారం ఓయూలో ఆయన మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో గత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగ విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తీవ్రంగా విమర్శించిందని.. విద్యార్థి నిరుద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకుంటే ఏడాది గడుస్తున్నా విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. విద్యాశాఖ మంత్రి లేక ప్రయివేటు, కార్పొరేట్, విద్యా సంస్థల శక్తులు ఇష్టానుసారంగా విద్యార్థుల నుంచి ఆర్థిక దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. ఫీజు రియంబర్స్‌మెంటు అందకపోవడంతో ప్రయివేటు కాలేజీ యాజమన్యాలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో, సంక్షేమ హాస్టళ్లలో ప్రభుత్వ సరైన దృష్టి పెట్టక ఫుడ్ పాయిజన్ లాంటి కారణాల వలన విద్యార్థులు మృత్యువాత పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఇది ఇలాగే కొనసాగితే పేద, బలహీన వర్గాలు విద్యకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కండ్లు తెరుచి తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని, ఫీజు రియంబర్స్‌మెంటు విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నూకల మధు, పవణ్, మహేష్, కిరణ్, తేర్రీసా, నరేష్, అరవింద్, విక్రమ్, కుమార్ పాల్గొన్నారు.

ఓటర్ అవేర్నెస్ ప్రోగ్రాం

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



జూబ్లీహిల్స్ నియోజకవర్గం జీహెచ్ఎంసి సర్కిల్ 19 పరిధిలోని కృష్ణ కాంత్ పార్క్ వద్ద జీహెచ్ఎంసీ అధికారులు ఓటర్లకు ఓటు నమోదు చేసుకోవాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానికులతో కలిసి అధికారులు భారీ ర్యాలీ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ జికియ సుల్తానా, డీపీఓ వెంకట కష్టారావు, అసిస్టెంట్ మోడల్ ఆఫీసర్ ఎస్‌పీఈఈటీ, శానిటరీ సూపర్వైజర్, ఎస్‌హెచ్‌జీ మెంబర్స్, ఆర్పీ, బీఎల్ఓ, జీహెచ్ఎంసీ అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

దక్షిణాది ఉద్యమాన్ని గ్రేటర్‌లో ఉధృతం చేస్తాం

ప్రొ. గాలి వినోద్ కుమార్



నవతెలంగాణ-ఓయూ

దక్షిణాది ఉద్యమాన్ని గ్రేటర్‌లో ఉధృతం చేస్తామనిప్రొ. గాలి.వినోద్ కుమార్ అన్నారు. డి జేఏసీ జాతీయ చైర్మెన్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ మంగళవారం తార్నాకలోని కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 59 దళిత కులాలను ఏకం చేస్తూ దక్షిణాది గ్రేటర్ హైదరాబాద్ దళిత సంఘాల జేఏసీ చైర్మెన్‌గా గట్టు అశోక్, గౌరవ అధ్యక్షులుగా బూడాల విజయ భాస్కర రావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆంజనేయులు వైస్ చైర్మెన్‌గా మన్నే సత్తయ్య, జనరల్ సెక్రటరీగా జీజ్ రత్నం, జాయింట్ సెక్రటరీగా ప్రభుదాస్‌ను నియమించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజేఏసీ కళామండలి చైర్మెన్ పలాది శ్రీకాంత్, డి జేఏసీ చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జ్ సుంకే సంపత్, డి6 ఛానల్ సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ శ్యామ్ పాల్గొన్నారు.

28న 'కుదురు', 'బహుళ' పత్రికల ఆవిష్కరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సాహితీ అకాడమీ, బహుళ త్రైమాసిక మహిళా పత్రిక సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 28న రవీంద్రభారతి మినిహాల్‌లో రెండు పుస్తకాలను ఆవిష్కరించనున్నారు. కవయిత్రి, రచయిత, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు అయిన నాంపల్లి సుజాత రాసిన 'కుదురు' పుస్తకాన్ని కవి, రచయిత గోగు శ్యామల, 'బహుళను 'తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారి ఆవిష్కరిస్తారు. ఈ సభ ప్రముఖ రచయిత్రి, డాక్టర్ తిరునగరి దేవకీదేవి అధ్యక్షత వహించనుండగా ముఖ్య అతిథిగా తత్వవేత్త బీఎస్ రాములుతో పాటు గౌరవ అతిథులుగా హైదరాబాద్ బుక్ ఫెయిర్ చైర్మెన్ యాకుబ్, కవి, విమర్శకులు డాక్టర్ నాళేశ్వరం శంకరం పాల్గొంటారు. ఆత్మీయ అతిథులు కొండవీటి సత్యవతి, మహజబీన్, విమలక్క, మానస ఎండ్లూరి, గీతాంజలి, సిహెచ్ ఉషారాణి, మారోజు దేవేంద్ర పాల్గొననున్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించనున్న ఈ సభకు కవులు, రచయితలు, సాహితీ ప్రియులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాల్సిందిగా సభ నిర్వాహకులు ఒక పత్రికా ప్రకటనలో కోరారు.

ఇన్‌స్పైర్, బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శనలపై అవగాహన సదస్సు



నవతెలంగాణ-సిటీబ్యూరో

వచ్చేనెల 6, 7 తేదీలలో నిర్వహించనున్న జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్, బాల్ వైజ్ఞానిక్ జిల్లా ప్రదర్శనలపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గైడ్ టీచర్స్‌కు అవగాహన సదస్సు నిర్వహించారు. ముషీరాబాద్ మండలంలోని సెయింట్ పౌయిస్ హై స్కూల్‌లో మంగళవారం మండల ఉప విద్యాశాఖధికారి చిరంజీవి అధ్యక్షతన జరిగిన సదస్సులో ముఖ్యఅతిథిగా డీఈవో ఆర్.రోహిణీ డీఎస్‌వో సి. ధర్మేందర్ రావ్, మాజీ డీఎస్‌వో జి.ప్రభాకర్, ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్ జిల్లా స్థాయిలో సెలెక్ట్ అయినా స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు, గైడ్ టీచర్స్‌కు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం డీఈవో రోహిణీ మాట్లాడుతూ విద్యార్థులలో నూతన ఆలోచనలను ప్రోత్సహించి.. వారిని భావి శాస్త్రవేతలుగా తీర్చిదిద్దేందుకు జిల్లా స్థాయి ప్రదర్శనలు ఉపయోగ పడుతాయని తెలిపారు. అనంతరం వివిధ కమిటీలు ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు, డిప్యూటీ ఐవోఎస్‌లు పాల్గొన్నారు.

నకిలీ పత్రాలతో స్థిరాస్తులను విక్రయిస్తున్న నిందితుడి అరెస్ట్

నవతెలంగాణ-సిటీబ్యూరో/నాగోల్

నకిలీ పత్రాలను సృష్టించి స్థిరాస్తులను విక్రయిస్తున్న నిందితుడిని ఎల్బీ నగర్ పోలీసులతో కలిసి ఎస్‌వోటీ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుని నుంచి సెల్‌ఫోన్‌తోపాటు తదితర పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపిన వివరాల మేరకు ఏఎస్‌రావునగర్‌లోని లక్ష్మీపురి కాలనీకి చెందిన ఎం.సంతోష్‌కుమార్ రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. సులువుగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్న నిందితుడు అమాయకులను ఎంచుకునేవాడు. మాయమాటలతో వారికి తప్పుడు పత్రాలతో ఓపెన్‌ప్లాట్స్, అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్లు, కమర్షియల్, రెస్సిడెన్సీ ప్లాట్ల విక్రయిస్తున్నాడు. కొన్ని స్థిరాస్తులను డబుల్ రిజిస్ట్రేషన్ చేసి విక్రయించి పెద్దఎత్తున డబ్బులు దండుకున్నాడు. 2021 నుంచి నకిలీ పత్రాలు సృష్టించి అమాయకులను మోసం చేస్తూ పెద్దఎత్తున డబ్బులు వసూళ్లు చేశాడు. ఇదే తరహాలో ఎల్బీనగర్‌కు చెందిన పలువురిని మోసం చేసిన నిందితుడు స్థానికంగా నివాసముండే కే.శ్రీధర్ వద్ద నుంచి రూ.40లక్షలు, భారతీ దేవి నుంచి రూ.30లక్షలు దండుకున్నాడు. బాధితుల ఫిర్యాదుతో విచారించిన ఎల్బీనగర్ పోలీసులు, ఎస్‌వోటీ పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. నిందితుడిపై ఎల్బీనగర్, నేరేడ్‌మెంట్, సంజీవరెడ్డి నగర్ పోలీస్ స్టేషన్లలో కేసులున్నాయని డీసీపీ తెలిపారు. ఎవరైనా స్థిరాస్తులను కొనుగోలుచేసుకునే ముందు అన్ని పత్రాలను సరిచూసుకోవాలని డీసీపీ కొనుగోలు దారులకు సూచించారు.

BEFORE THE CHIT ARBITRTOR DEPUTY REGISTRAR OF CHITS, AT: KARIMNAGAR
A.R.B.NO: 487 / 2024

SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Sircilla Branch, ...Disputant

AND

Parne Santhosh Reddy & Others ...Opponents

OP.No: 01. Parne Santhosh Reddy, S/o: Gopal Reddy, Age:35 Years, Occ; Pvt. Employee, R/o: H.No. 3-48/C, Achampally, Gangadhara, Dist. Karimnagar.

OP.No: 02. Amudagani Rajashekar, S/o: Devaiah, Age:37 Years, Occ; Police Constable (Civil). Employee ID No. 1549793, O/o. Police Comissionerate, Karimnagar, R/o. H.No. 1-73, Achampally, Gangadhara, Dist. Karimnagar.

To.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money. summon we issued on you, but you failed to received the same. The above dispute is **posted on: 13-12-2024** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex- parte.

Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits, Karimnagar.

IN THE COURT OF HON'BLE VII th SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD.T.G
O.S.No.168 of 2024
Between:-

M/s Myra Mayuri (P) Ltd
Represented by C. Kiran Kumar ...Plaintiff

And

J.Shivkumar ....Defendant

To.
J.Shiv Kumar S/o J.S.A.N. Grammappa R/o H.No.18-1-101/3/121 Shiv Sai Nagar, Uppuguda, Hyderabad.-53

The Plaintiff above named has filed the above suit in O.S.NO. 168/2024 against you for possession and arrears of rent, future rents in respect of H.No.18-1-101/3/121 adm. 100 Sq. yards situated at Shiv Sai Nagar, Uppuguda, Hyderabad-53, and the case stands posted on 17-12-2024, you are called upon to appear in the said Court in person or through counsel, failure on your part to appear on 17-12-2024 the matter will be decided by the Court in your absence.

// BY ORDER OF COURT //
A.G.DESHMUKH
Advocate
#20-2-157, 3rd Floor Kishan Yadav Complex, Chote Bazar, Hyderabad, Cell No.9392259154

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT COURTS, AT: MEDCHAL
O.S.NO.842 OF 2022
BETWEEN:

H.Srikanth ...Plaintiffs

AND

Katta @ Talla Prameela and others ...Defendants

To
(1)Kapu Vijaya Laxmi wife of Late B.Krishna Reddy,
(2)Deepak Reddy son of Late B. Krishna Reddy,
(3)Saikar Reddy son of Late B. Krishna Reddy,
(4)B.Uma Rani wife of Late B. Krishna Reddy,
All are resident of Plot No.24/25-B, Dowton Bazar, Bollaram, Scunderabad-500010.

Take Notice that, the above Plaintiff has filed Suit bearing O.S.No.842 of 2022 against Katta @ Talla Prameela and others before the II Additional District Judge, Medchal Malkajgiri District Courts at Medchal seeking to declare the judgement and preliminary decree dated 21.03.2005 in O.S.NO.1394 OF 2005 as null & void, further the Hon'ble Court had order the notice to you through publication in I.A.NO.1139 OF 2024 IN O.S.NO.842 OF 2022 and posted the matter to 18.12.2024 for your appearance. Hence you are hereby required to appear on 18.12.2024 at 10:30 A.M. in the said Court, failing which the matter will be decided on merits against you.

(By Order of the Court)
Sd/-
M. Srujana
Advocate,
14, Akruthi Enclave, Road No.4, Phase-I, KPHB Colony, Kukatpally, Medchal Malkajgiri District-500072.

IN THE COURT OF THE IXth ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
E.P.No.224 OF 2024
IN
O.S.No.792 OF 2017
BETWEEN:

M/s.Ineffects Marketing ...Decree Holder.

AND

Sri.Premaram Dewasi ...Judgement DebtorTo,

Sri.Premaram Dewasi S/o Sutaram Dewasi, Aged Major, C/o M/s. Kailash Hardware, D.No. 5-3-23/1, Backside Hazari Bhavan, Chaknawadi, Goshamahal, Hyderabad.

Take notice in the above E.P. No. 224 of 2024 filed for execution of judgment dated 30-10-2023 in O.S. No. 792 of 2017 on the file of IXth Additional Chief Judge, City Civil Court, Hyderabad against you and the same is posted on 10-12-2024 for your appearance. You have to appear either by person or through pleader on the above said date on 10-12-2024 at 10.30 A.M., otherwise, the case may be proceeded as ex-parte.

The Decree Holder has filed the suit O.S.No.792 of 2017 for recovery of Rs.25,37,414/- with interest @18% per annum from the date of suit till the date of realisation before this Hon'ble Court. This Hon'ble Court was pleased to decree the suit for Rs.25,37,414/- with interest @18% per annum from the date of suit till the date of decree till the date of realisation with costs. After passing the decree also, the Judgement Debtor did not paid the decree amount though he is having sufficient means to pay the decreetal amount.

"By the order of the court"
M/s. G.V.V.S. VARA PRASAD, A.CHANDRASEKHAR REDDY, P.PRASHAMSHA
Advocates
MC#287, B-Block, Mumtaz College Road, Panchamukha Hanuman Temple Back side, Malakpet Colony, Malakpet-36

CHANGE OF NAME

I, PITTA SUSHMA REDDY w/o BUJALA CHANDRA SHEKAR REDDY R/o H.No: 5-4-1664/2/P243SP, P.No: 243, Sharadha Nagar, Vanasthalipuram, Ranga Reddy district - 500070, Telangana state, have changed my name from PITTA SUSHMA REDDY (old name) To PITTA SUSHMA (new name) for all purposes

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: MAHESWARAM
O.S.No.244 OF 2024
Between:

Pandala Prashanthi ...PLAINTIFF

AND

1.The Tahasildar Kandukur Mandal
2.All Concerned ...DEFENDANTS

To
All Concerned

Place take notice that the plaintiff filed the present suit seeking relief to grant legal heir certificate in favour of plaintiff in respect of suit schedule of the deceased PANDALA PRABHAKAR died on 29-12-2023 and the suit is posted on 09-12-2024, for appearance of defendant for any filing objections or required to appear before the JUNIOR CIVIL JUDGE MAHESHWARAM COURT AT about 10-30 A.M. either personally or through advocate which the material would be exparty.

SUIT SCHEDULE PROPERTY

All that the House bearing No.1-99, house built up area 1332 Sq feets for RCC, Plot admeasuring area 213 Square Yards, of 178.08 Sq. Feets, Plot admeasuring 213 Square yards or 178.08 Sq. Meteors (Assessment No.100), situated at Lemoor Revenue Village and Grampanchayat, Kandukur Mandal, Ranga Reddy District, bounded by:NORTH House of A. Venkat Reddy and others., SOUTH :15-0" Wide Road. EAST: House of Bixapathy. WEST:House of A. Venkat Reddy.

"By Order of the Court"
M/S.S.MURALI GOUD, ADVOCATE.
H.NO.6-54, Kandukur X Road Village, Kandukur Mandal, R.R.District. 9948872977.

మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ క్రిష్ణా జిల్లా మచిలీపట్నం అదనపు సీనియర్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.NO. 40 / 2023

Between :

రాజనాల మోహనరావు ...వాది

మరియు

రాజనాల రమేష్ వగైరా ...ప్రతివాదులు

TO :
4వ ప్రతివాది :
రాజనాల సురేష్ తండ్రి: (లేటు) పురుషోత్తంబాబు, ఫ్లాట్ నెం. 272, 2వ ఫ్లోర్, శాతవాహనకాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్.

పై నెంబరు దావాలో 4వ ప్రతివాది అయిన మీ హాజరు నమిత్తం ది. 11-12-2024నకు వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై మీకు గల అక్షేపణలు తెలుపు కొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందు మూలంగా తెలియ జేయుటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది : 11-12-2024
O.S.A. శివకుమార్
వాది తరుపున న్యాయవాది
మచిలీపట్నం

మచిలీపట్నం
తేది:26-11-2024

IN THE COURT OF THE IXth ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
E.P.No.224 OF 2024
IN
O.S.No.792 OF 2017
BETWEEN:

M/s.Ineffects Marketing ...Decree Holder.

Sri.Premaram Dewasi ...Judgement Debtor

To,
Sri.Premaram Dewasi S/o Sutaram Dewasi, Aged Major, C/o M/s. Kailash Hardware, D.No.5-3-23/1, Backside Hazari Bhavan, Chaknawadi, Goshamahal, Hyderabad.

Take notice in the above E.P. No. 224 of 2024 filed for execution of judgment dated 30-10-2023 in O.S. No. 792 of 2017 on the file of IXth Additional Chief Judge, City Civil Court, Hyderabad against you and the same is posted on 10-12-2024 for your appearance. You have to appear either by person or through pleader on the above said date on 10-12-2024 at 10.30 A.M., otherwise, the case may be proceeded as ex-parte. The Decree Holder has filed the suit O.S. No.792 of 2017 for recovery of Rs.25,37,414/- with interest @18% per annum from the date of suit till the date of realisation before this Hon'ble Court. This Hon'ble Court was pleased to decree the suit for Rs.25,37,414/- with interest @18% per annum from the date of suit till the date of decree till the date of realisation with costs. After passing the decree also, the Judgement Debtor did not paid the decree amount though he is having sufficient means to pay the decreetal amount.

"By the order of the court"
M/s.G.V.V.S. VARA PRASAD, A.CHANDRASEKHAR REDDY, P.PRASHAMSHA
Advocates
MC#287, B-Block, Mumtaz College Road, Panchamukha Hanuman Temple Back side, Malakpet Colony, Malakpet-36.

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
A.S.NO.62 OF 2024
BETWEEN:

N.P.SHANKAR ...APPELLANT

AND

SMT. MARIAMMA & OTHERS ...RESPONDENTS

TO
1.SRI G. SUDHAKAR RAO, S/O G. KANTHA RAO, AGED ABOUT 41 YEARS, OCC: SERVICE,
2.SRI G. GNANAPURUSHOTHAM, S/O G. KANTHA RAO. AGED ABOUT 40 YEARS, OCC: SERVICE.
3.SMT S.SUJATHA, W/O LATE G. PRABHAKAR RAO, AGED ABOUT 45 YEARS, OCC: GOVT.TEACHER,
4.SRI G.SONAL, S/O LATE G.PRABHAKAR RAO, AGED ABOUT 19 YEARS, OCC: STUDENT. ALL ARE R/O H.NO. 1-6-212/12, ZAMISTHANPUR, PARSIGUTTA, HYDERABAD (THE RESPONDENTS NO.6 To9)

Sir.
Whereas the above named Appellant has filed the above Appeal against the Respondents aggrieved by the Judgment and Decree passed by the file of the Hon'ble X Additional Junior Civil Judge. City Civil Court at Hyderabad in O.S. No.5186/2002. The Hon'ble Court was posted the matter on 13-12-2024 at 10.30 a.m. for your appearance.

Therefore, you are requested to appear before this Hon'ble IX Additional Chief Judge, City Civil Court at Hyderabad, on 13-12-2024 at 10.30 a.m.. either in person or through Counsel duly instructed. Otherwise the matter will be heard and decided exparte in your absence.

(" BY ORDER OF THE COURT")
(V.RANGA REDDY)
ADVOCATE
Plot No.33 & 34, Vikasnagar, Saroornagar. HYDERABAD-35. Ph:24055849/9848079418 (COUNSEL FOR THE APPELLANT)

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT: AT: HYDERABAD
I.A.No.1619 OF 2024
In
O.S.No. 4827 OF 2024
BETWEEN:

Y.Bhaskar and another ...Petitioners/Plaintiffs

And

Mohammed Ghouse and another ...Respondents/Defendants

To,
K.Balaiah S/o.K.Raja Mallaiah, Aged: 96Yrs, Occ: Service, R/o.16-11-30/1/30, Phase-II, Indraprastha Township, Saidabad, Hyderabad-500059, Telangana State. ...Respondent.No.2/Defendant No.2

You are hereby informed that the above-named petitioners/Plaintiffs have filed the above petition against you and another for grant of ad interim injunction., and same has been posted on 12-12-2024 for your appearance. You are therefore hereby directed to appear before the Hon'ble V Junior Civil Judge, City Civil Court, Hyderabad, on 12th December, 2024, at 10:30 A.M., either in person or through your counsel, failing which matter will be decided exparte, as per law by this Hon'ble Court.

// BY ORDER OF THE HONOURABLE COURT//
M/s.V.Venkata Srinivas
Mohammed Q Sirajuddin
Advocates
Office at 12-2-790/116, Ground Floor, Dream Estate, A.N. Colony, Mehdipatnam Hyderabad – 500028. Cell: 8019318019

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT AT:: KUSHAIGUDA
O.S.NO.118 OF 2024
BETWEEN:

SRI PALADHI PARAMESHWAR & 3 OTHERS ...PLAINTIFFS

AND

M/S NEW PARINAYAM GRAND, REP BY ITS PROPRIETOR, SRI G. CHANDRASEKHAR AND ANOTHER ....DEFENDANTS

TO
1.M/S NEW PARINAYAM GRAND, REP BY ITS PROPRIETOR, SRI G.CHANDRASEKHAR S/O G.RAM REDDY. R/O FLAT NO.103, ORCHID 'C' BLOCK, ARK HOMES. RAILWAY EMPLOYEES COLONY, BOLLARAM, HYDERABAD
2. SRI TALARI CHANDRA SEKHAR, S/O T.ANJAIAH AGED ABOUT 48 YEARS, OCC: BUSINESS. R/OH.NO.6-6-269/99 ARUN JYOTHI COLONY, GANDHINAGAR, NEAR BHARATH GAS GODOWN, GANDHINAGAR, SUCUNDERABAD-500080. (THE DEFENDANTS NO.1 & 2)

Sir.
Whereas the above named Plaintiffs have filed the above suit seeking eviction and recovery of arrears of rents against the Defendants in respect of the suit schedule property. The Hon'ble Court posted the matter on 19-12-2024 at 10.30 a.m. for your appearance.

Therefore, you are requested to appear before this Hon'ble II Additional Senior Civil Judge, Medchal Malkajgiri District at Kushaiguda on 19-12-2024 at 10-30 am. either in person or through Counsel duly instructed. Other wise the matter will be heard and decided exparte in your absence.

(BY ORDER OF THE COURT")
V.RANGA REDDY
ADVOCATE
Plot No.33 & 34, Vikasnagar.Saroornagar. HYDERABAD-35. Ph:24055849/9848079418 (COUNSEL FOR THE PLAINTIFFS)

తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా జె.బాలసుబ్రహ్మణ్యం



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రంగారెడ్డి జిల్లాకు చెందిన జె. బాలసుబ్రహ్మణ్యంను తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమిస్తున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మోతుకూరి రాంచందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలో రంగారెడ్డి జిల్లాలో అసోసియేషన్ సభ్యత్వాన్ని పెంచడానికి తన వంతు కృషి చేస్తానని, విద్యార్థుల్లో పెరుగుతున్న విపరీత పోకడలకు మానసికంగా అపసవ్యంగా ఉండడమే కారణమని, సైకాలజిస్టులకు రాష్ట్ర స్థాయిలో 'సైకాలజిస్ట్స్ కౌన్సిల్'ను ఏర్పాటు చేయాల్సిన అవసరముందని, ప్రతి కళాశాలలో ఒక సైకాలజిస్టును నియమించాలని జె. బాల సుబ్రహ్మణ్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు డా.మోతుకూరి రాంచందర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

చంద్రికపూర్ పాఠశాలను పునఃప్రారంభించాలి

- కాలనీ ప్రెసిడెంట్ ఏ.కృష్ణ నాయక్



నవతెలంగాణ-ధూల్‌పేట్

రవీంద్ర నాయక్ నగర్ కాలనీ చంద్రికపూర్ పాఠశాలను పునఃప్రారంభించాలని కాలనీ ప్రెసిడెంట్ ఏ.కృష్ణ నాయక్ అన్నారు. కాలనీ కమిటీతో కలిసి బండ్లగూడ మండల అధికారి దశరత్, ఆదిత్య ఓం కార్‌లకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. రవీంద్ర నాయక్ నగర్ కాలనీలో దాదాపుగా వెయ్యి మంది పేద, మధ్య తరగతి విద్యార్థులు ప్రయివేట్ పాఠశాలలకు వెళ్తున్నారన్నారు. తల్లిదండ్రులు ఫీజులు చెల్లించలేని పరిస్థితిలో చాలామంది విద్యార్థులు మధ్యలోనే స్కూలు మానేస్తున్నారని వాపో యారు. ప్రభుత్వ స్కూల్‌లో ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేసి చంద్రికపూర్ స్కూల్ ప్రారంభించాలని కోరారు. అధికారులు సానుకూలంగా స్పందిస్తూ పాఠశాలను వెంటనే పునః ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రవిందర్ నాయక్ నగర్ కాలనీ నాయకులు కిషన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఫ్లైఓవర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆరాంఘర్ నుండి జూపార్కు వరకు నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు. మంగళవారం హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, వాటర్ వర్క్స్ ఈడీ మాయంక్ మిట్టల్, ఇతర అధికారులతో కలిసి ఫ్లైఓవర్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఇలంబర్తి కాలి నడకన ఆరాంఘర్ ఫ్లై ఓవర్ పనులు పరిశీలించారు. ప్రధాన ఫ్లైఓవర్ పనులు నవంబర్ 30 వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వీస్ రోడ్డు నిర్మాణానికి మొత్తం 17 ఆస్తులు సేకరించాలని, ప్రస్తుతం పని జరిగేందుకు 5 ఆస్తులు సత్వరమే సేకరణ చేసిన పక్షంలో సర్వీస్ రోడ్డు పనులు ప్రారంభించే అవకాశం ఉంటుందని అధికారులు కమిషనర్‌కు వివరించారు. సమస్య పరిష్కారం కోసం జోనల్ టౌన్ ప్లానింగ్ అధికారులను వెంటనే చర్యలు తీసుకోవాలని, నష్టం పరిహారం చెల్లింపునకు సంబంధిత ప్రతిపాదనను త్వరగా పంపిస్తే వెంట మంజూరు చేస్తానని కమిషనర్ హామీ ఇచ్చారు. జోనల్ కమిషనర్ వెంకన్నకు పనులు రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఎస్ఈ దత్తు పంతు, జోనల్ కమిషనర్ వెంకన్న, డిప్యూటీ కమిషనర్లు రవి కుమార్, ఇజ అరుణతోపాటు తదితరులు పాల్గొన్నారు.

'నవభారత నిర్మాణానికి భారత రాజ్యాంగమే మూలం'

- ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ ఎం.కోదండరాం



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

నవభారత నిర్మాణానికి భారత రాజ్యాంగమే మూల కారణమని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ ఎం.కోదండరాం అన్నారు. నిజాం కళాశాలలో బీసీ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం '75వ కానిస్టిట్యూషన్ డే' ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ ఎం.కోదండరాం మాట్లాడుతూ సార్వభౌమ, ప్రజాస్వామిక, సమానత్వ, లౌకిక దేశంగా భారత్ ఏర్పాటు కావడానికి భారత రాజ్యాంగంతోనే సాధ్యమైందన్నారు. భిన్నత్వంతో కూడిన భారతదేశంలో విభిన్న వర్గాల ప్రజల సంక్షేమంతో పాటు సామాజిక న్యాయం, అభివృద్ధి జరగడానికి రాజ్యాంగం అమలుతోనే నేడు మార్గం సుగమం అవుతుందన్నారు. ప్రజలకు హక్కులు కల్పించడంతో పాటు బాధ్యతలను సూచించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలలోనే ఒక గొప్ప రాజ్యాంగం అని వివరించారు. అనంతరం నిజాం కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ ఏపీ.రాజశేఖర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రాధాన్యతను వివరిస్తూ అన్ని కోర్సుల విద్యార్థులు రాజ్యాంగం గురించి తెలుసుకోవాలని సూచించారు. రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ ఎం.కోదండరాం పాత్రను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిజాం కళాశాల అకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.రేణుక, బీసీ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు, ఐక్యూ ఏసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ మెలిస్సా, నిజాం కళాశాల పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ డా.కవితా షిండే పాల్గొన్నారు.

పాత బస్తీలో ప్రజల సమస్యల మీద స్పందించేది సీపీఐ(ఎం) ఒక్కటే

- సౌత్ జిల్లా సెక్రటేరియట్ మెంబర్ ఎల్.కోటయ్య



నవతెలంగాణ-ధూల్‌పేట్

రోజురోజుకీ దినదిన పరివర్తమానంగా విస్తరిస్తున్న హైదరాబాద్ మహానగరంలో పాతబస్తీ మాత్రం సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నట్టు సీపీఐ(ఎం) పార్టీ హైదరాబాద్ సౌత్ జిల్లా సెక్రటేరియట్ మెంబర్ ఎల్.కోటయ్య అన్నారు. మహాసభలో సెక్రటేరియట్ మెంబర్ ఎన్నికైన సందర్భంగా ఆయన పాతబస్తీనుద్దేశించి మాట్లాడుతూ.. ముఖ్యంగా పాతబస్తీలో ఉన్న ఏడు నియోజకవర్గాలలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా పట్టించుకునే పార్టీలు ఒక్కటి కూడా లేవన్నారు. ఒక వైపున బీజేపీ మరొకవైపున ఎంఐఎం తదితర పార్టీలన్నీ ప్రజలను మభ్యపెట్టేటందుకే ఉన్నాయన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఏ పార్టీ లేదని ఆరోపించారు. హైదరాబాద్ మహానగరంలో ఎంపీ, ఎమ్మెల్యేలు కార్పొరేటర్‌లు, వార్డు కమిటీల్లో సహితం ఎంఐఎం పార్టీయే ఉంటుందన్నారు. పేదలకు ఇండ్లు లేక ఎన్ని ఇబ్బందులు పడుతున్నా, ఇక్కడి పేదలకు ఇండ్లు ఇవ్వాలనే దృష్టి కొరవడిందన్నారు. ఈ క్రమంలో సీపీఐ(ఎం) ఒక్కటే ప్రజలకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా పోరాటం చేస్తుందని ప్రజల పక్షాన తమ గొంతు విప్పుతోందన్నారు. సీపీఐ(ఎం) 4వ మహాసభలో తనను కార్యదర్శి వర్గంలోకి తీసుకున్న ప్రధాన కమిటీ నాయకత్వంతో కలిసి ప్రజలతో మమేకమై పోరాటం చేస్తామని తెలియజేశారు.

హైమావతి హైస్కూల్లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-అంబర్‌పేట

భారత 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను అంబర్‌పేట డివిజన్ పరిధిలోని హైమావతి హైస్కూల్‌లో ఘనంగా జరుపుకున్నారు. భారత రాజ్యాంగం యొక్క గొప్పతనం, భారత రాజ్యాంగం యొక్క అవసరం, రాజ్యాంగం తయారు చేయడంలో వివిధ దశలు, రాజ్యాంగ తయారీలో పాల్గొన్న మేధావులు మొదలైన అంశాలను విద్యార్థులు చర్చించారు. పాఠశాల ప్రిన్సిపల్ హైమావతి పిల్లలందరి చేత రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో హైమావతి గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మెన్ ఆవుల నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

గుర్తుతెలియని మృతి దేహాన్ని స్వాధీనం చేసుకున్నామని అబిడ్స్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సుమన్ తెలిపారు. కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రి ఎదురుగా ఉన్న ఎస్‌బిఐ బ్యాంక్ ఫుట్‌పాత్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి చెంది ఉన్నట్లు సమాచారం వచ్చిందని వెంటనే అక్కడికి చేరుకొని మృతిదేహన్ని స్వాధీనం చేసుకొని ఉస్మానియా మార్చరీకి తరలించామని మంగళవారం తెలిపారు. మృతుని సంబంధికులు ఎవరైనా ఉంటే అబిడ్స్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు.

అభివృద్ధి నమూనా అంతా ప్రకృతి విధ్వంసానికే



- ప్రొఫెసర్ లక్ష్మణ్

నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రభుత్వం తీసుకువచ్చిన అభివృద్ధి నమూన అంతా ప్రకృతి విధ్వంసానికేనని పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. ప్రకృతి విద్వాంసం అంతా మానవాళి మనుగడకే ప్రమాదకరంగా మారిందన్నారు. లగచర్లలో గిరిజనులను కొట్టి భూములను లాక్కోవాలని ప్రభుత్వం చూస్తుందని ఇది అత్యంత హేయమైన చర్య అన్నారు. ప్రజలకు ఇష్టం లేని భూసేకరణ చేయాల ని చూస్తున్నారని విమర్శించారు. ఈ అభివృద్ధి నమూన రాజ్యాంగానికి ప్రజలకు వ్యతిరేకమ న్నారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తూ పాలకులు చేస్తున్న ఇలాంటి చర్యలను ఖండించాలన్నారు. పర్యావరణం ప్రజలు జీవించే హక్కును న్యాయ వ్యవస్థ కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి నారాయణరావు, హైకోర్టు అడ్వకేట్ వెంకన్న, పీకేఎం నాయ కులు జాన్, సీఎంఎస్ నాయకురాలు జ్యోతి, విరసం నేత రాము, డి.సుదర్శన్, డేవిడ్, తెలంగాణ ప్రజాఫ్రంట్ నాయకులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

శైలజకు మెరుగైన వైద్యం అందించడంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-ముషీరాబాద్

ఆసిఫాబాద్ జిల్లా గాంధార గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ గత 20 రోజుల నుండి గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నిన్న సాయంత్రం తుదిశ్వాస విడిచిన చిన్నారి శైలజ మృతిపై విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఘటనకు కారణమైన వారిని సస్పెండ్ చేయాలని పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బోనగిరి మధు, పొడపంగి నాగరాజులు మంగళవారం పత్రిక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫుడ్ పాయిజన్ జరిగి తీవ్రమైన అనారోగ్యానికి గురైన విద్యార్థిని శైలజకు మెరుగైన వైద్యం అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. తక్షణమే శైలజ మృతికి కారకులైన వారిని ఉద్యోగం నుండి డిస్మిస్ చేయాలని ఆ కుటుంబాన్ని ఆదుకునే విధంగా రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియాను చెల్లించి ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. దొడ్డు బియ్యాన్ని సరఫరా చేస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వాలకు బుద్ధి చెప్పేలా ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

వికలాంగుల హక్కుల చట్టం పూర్తిస్థాయిలో అమలు చేయాలి

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



నవతెలంగాణ-ముషీరాబాద్

వికలాంగుల హక్కుల చట్టం రెండు వికలాంగుల హక్కుల చట్టం 2016 రాష్ట్రంలో పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం వికలాంగుల హక్కుల సాధనకై వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికాంగుల పెన్షన్ రూ.6వేలు పెంచుతామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. కండరాల క్షీణిత వారికి రూ.15 వేల పెన్షన్ ప్రతినెల 5వ తారీఖు లోపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల చట్టం 2016 రాష్ట్రంలో పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. వికలాంగుల సంక్షేమ శాఖ జీవో నెంబర్ 34ను తక్షణమే అమలు చేయాలన్నారు. ఈ ధర్నాలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య, జాతీయ కోర్ కమిటీ చైర్మెన్ గోపాలరావు, జాతీయ అధ్యక్షులు సుజాత సూర్య వంశీ, జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మెన్ అందే రాంబాబు, పెద్దపల్లి సత్యనారాయణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు పోటీ అవసరంలేదు





నవతెలంగాణ-కల్చరల్

సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు మీరు ఎవరితో పోటీ అవసరం లేదని మీకు మీరే పోటీగా ఎదగాలని హై కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రజని విద్యార్థులకు సూచన చేశారు. శాస్త్రీయతతో కూడుకున్న ఆలోచన విధానం విశ్లేషణాత్మక ఆలోచనతో రాజ్యాంగ స్ఫూర్తిని గ్రహించాలని జస్టిస్ కోరారు. రవీంద్ర భారతి ప్రధాన వేదికపై సెయింట్ ఆంథోనీస్ విద్యా సంస్థల రజతోత్సవ వేడుకలతో పాటు భారత రాజ్యాంగ అమృత్సవ సంబరం పిల్లల ఆట పాటల ఆనందోత్సాహాలు మధ్య జరిగాయి. సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ రజని రాజ్యాంగ ఆవిర్భావం విలువలు గురించి విశ్లేషణాత్మక ప్రసంగం చేశారు. రాజ్యాంగ రూపకల్పన కాన్స్టిట్యూషన్ అసెంబ్లీలో దేవుని నమ్మే సభ్యుడే అవతారిక నందు దేవునిపై ప్రమాణం అనే మాటను విభేదించటం మనది విశాల భావాలతో కూడిన రాజ్యాంగం అనేందుకు ఉదాహరణ అని వివరించారు. ఏ అంశం పై కూడా జనరలైజ్‌తో అభిప్రాయం వ్యక్తం చేయరాదని ఆమె కోరారు. రాజ్యాంగం అక్షరాలలో కాకుండా దాన్ని అర్థం చేసుకుని అమలు పరిచే ప్రజలు ప్రభుత్వాలపై ఆధారపడి ఉంటుందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిగా సమాజం భావి భారత పౌరులు కాబోయే నేటి బాలల గ్రహించాలని జస్టిస్ రజని కోరారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న సీఎస్‌బీ అకాడమీ డైరెక్టర్ ఎం. బాలలత మాట్లాడుతూ రాజ్యాంగం దినోత్సవం దేశానికి పండుగ.. విద్యార్థులకు రాజ్యాంగంలోని అంశాలతో పాటు ఆవిర్భావం గురించి కూడా తెలియాలన్నారు. విద్యార్థులు గైడ్స్‌పై కాకుండా పాఠ్య పుస్తకాలు చదవటం చేయాలని తెలిపారు. విద్యార్థులపై అధ్యాపకులు కేంద్రీకరిస్తే మంచి తరాన్ని సమాజానికి అందించవ చ్చునన్నారు. చదువు మాత్రమే తల రాతలు మారుస్తుందని సామాజిక మాధ్య మాల్లో వచ్చే చెత్తతో కాకుండా సానుకూల ఆలోచనలతో విద్యార్థులు అభివృద్ధి చెందాలని ఆమె తెలిపారు. పాతిక సంవత్సరాలు విద్యా సంస్థను నిర్వహించటం సులువు కాదని అందులో మారుమూల కొంపెల్లిలో తొలుత సెయింట్ ఆంథోని విద్య సంస్థను ఏర్పాటు చేయడం విశేషమని ఆమె అభినందించారు. అధ్యక్షత వహించి స్వాగతం పలికిన విద్యా సంస్థలు నిర్వాహకుడు సుందర్ మాట్లాడుతూ 2000 సంవత్సరంలో కొంపెల్లి లో ఆరంభమైన సెయింట్ ఆంథోని విద్యా సంస్థ జంట నగరాల్లో నాలుగు శాఖలుగా విస్తరించి పాతిక సంవత్సరాలలో ఎందరో డాక్టర్‌లు, ఇంజనీర్ లు విద్యావేత్తలు సమాజానికి అందించిందన్నారు. రాబోయే రోజుల్లో కొంపెల్లిలో ఐఎఎస్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వేదికపై గీతాంజలి ప్రతినిధి రాంబాబు మెట్రో టీవీఎండీ జయ ప్రసాద్ పాల్గొనగా సరిత నివేదిక సమర్పించారు.

రాజ్యాంగ హక్కులు ప్రతి సామాన్యునికి అందాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రతి ఒక్క సామాన్యునికి అందాలని క్రిస్టియన్ డెమొక్రటిక్ మూమెంట్ ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ పి.ఏ.మెల్కిసెదెక్ అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాజ్యాంగ దినోత్సవం క్రైస్తవ ఇతర అల్ప సంఖ్య వర్గాల హక్కులుపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి క్రిస్టియన్ డెమొక్రటిక్ మూమెంట్ ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ పి.ఏ.మెల్కిసెదెక్, ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ పర్యవేక్షకులు డా. ఎస్తర్ రాణి, సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్ మెంబర్ ఎండి. అబ్బాస్, సీపీఐ స్టేట్ కౌన్సిల్ మెంబర్ యేసు రత్నం, ఇంటర్నేషనల్ క్రిస్టియన్ లాయర్స్ అసోసియేషన్ అడ్వకేట్ మెంబర్ లీగల్ అడ్వైజర్ సోలోమన్ రాజు, రిటైర్డ్ ఐడీఏఎస్ బుద్ధిస్ట్ స్కాలర్ పీఎస్ఎన్ మూర్తి, రిటైర్డ్ ఏయూ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అన్వర్ ఖాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అల్ప సంఖ్యాక వర్గాలు లేదా మైనార్టీలను రెండు రకాలుగా సూచిస్తుందన్నారు. జాతీయ మైనార్టీల కమిషన్ చట్టం జైనులు బుద్ధులు సిక్కులను క్రైస్తవులు ముస్లింలను అల్ప సంఖ్యాక వర్గాలుగా గుర్తించిందన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అల్ప సంఖ్యాక వర్గాల అభివృద్ధి రక్షణకి కొన్ని ప్రత్యేకమైన హక్కులను రాయితీలను కల్పించిందన్నారు. ఇవి వారికి ఎంతవరకు చేరుతునాయనేది పెద్ద ప్రశ్నగా మారిందన్నారు. దళిత క్రైస్తవ బిల్లు ఇంతవరకు పార్లమెంటులో ఆమోదించలేదని మణిపూర్ వంటి రాష్ట్రాలలో క్రైస్తవులపై హింసకాండ దేశంలోని అనేక ప్రాంతాలలో ముస్లిం, సిక్కుల వంటి మైనార్టీలపై తరచుగా దాడులు జరుగుతున్నాయన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన న్యాయం స్వేచ్ఛ సమానత్వం గురించి క్రైస్తవులు, ఇతర మైనార్టీలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ డెమొక్రటిక్ మూమెంట్ వైస్ ప్రెసిడెంట్ క్రిస్టఫర్ సుధాకర్, కోఆర్డినేటర్ ఆల్బర్ట్ ఖురేషి, దివాకర్ ప్రకాష్, సిహెచ్ లారెన్స్ సికింద్రాబాద్ కన్వీనర్, ఎం.రత్నం జాయింట్ కన్వీనర్, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

- పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ



నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ, గురుకుల వసతి గృహాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని హాస్టల్స్, పాఠశాలలో భోజనలపై సమగ్ర దర్యాప్తు చేయాలని పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల నుండి యూనివర్సిటీల వరకు మెరుగైన సౌకర్యాలు, వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వాలు ప్రయివేట్, కార్పొరేట్ శక్తులకు అనుకూల విధానాలను అవలంబిస్తున్నాయని తెలిపారు. విద్యార్థులకు సరిపడా వసతులు, సౌకర్యలు కల్పించాలని లేని పక్షంలో పీడీఎస్‌యు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింహ రావు, భాస్కర్, నరేందర్, అనిల్, సహాయ కార్యదర్సులు పృథ్వి సాయి కుమార్, రాష్ట్ర కోశాధికారి సురేష్ రాష్ట్ర నాయకులు వెంకటేష్ మహేందర్, గణేష్, ఆశుర్, రాకేష్, కావ్య హరీష్, తదితరులు పాల్గొన్నారు.

యువత చెడు వ్యసనాలకు బానిస కావొద్దు..

- కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రి సైకియాట్రిస్ట్ డాక్టర్ నివేదిత



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

యువత చెడు వ్యసనాలు, చెడు అలవాట్లకు బానిస కావొద్దని కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రి సైకియాట్రిస్ట్ డాక్టర్ నివేదిత అన్నారు. మంగళవారం కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రిలో ఆమె మాట్లాడుతూ.. యువత గంజాయి, మత్తు పదార్థాలతో తమ జీవితాన్ని ఆగం చేసుకోవద్దని సూచించారు. యువత డ్రగ్స్ వాడకంతో ఎన్నో దుష్పరిణామాలు సంభవిస్తాయన్నారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకర ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. మంచి దారిలో నడిచి జీవితంలో విజయం సాధించాలన్నారు. డ్రగ్స్ వాడకంతో కుటుంబాలకే కాకుండా సమాజానికి తీవ్ర నష్టమని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారిని గమనిస్తుండాలని సూచించారు. డ్రగ్స్ వాడకంతో ఆరోగ్యపరంగా, ఆర్థిక, సామాజిక పరంగా ఎన్నో దుష్పరిణామాలు ఉం టాయన్నారు. డ్రగ్స్ వినియోగం, రవాణా గురించి తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 14416కు సమాచారం ఇవ్వాలని సూ చించారు. విద్యార్థులు పాజిటివ్ ఆలోచనలతో చదువుపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆసియా, డాక్టర్ ద్రీశ్య తదితరులు పాల్గొన్నారు.

బీఈడీ పూర్తి చేసిన నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలి



- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య

నవతెలంగాణ-ముషీరాబాద్

బీఈడీ పూర్తి చేసిన నిరుద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీఈడీ నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి మంగళవారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ నీలా వెంకటేష్ ఆధ్వర్యంలో నిరుద్యోగులు పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ సెకండరీ గ్రేడ్ టీచర్స్ (ఎస్జీటీ) ఉద్యోగాలు ఏ విధంగా భర్తీ చేస్తున్నారో, అదే విధంగా స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాలు కూడా కేవలం బీఈడీ నిరుద్యోగులతో 100 శాతం డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ చేయాలన్నారు. నిరుద్యోగ అభ్యర్థుల విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ కమిషనర్‌ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తాన్నారు. ప్రతి ఏటా 25 వేల మంది బీఈడీ విద్యార్థులు ఉత్తీర్ణ త్తైయ్యి, బయటకు వస్తున్నారని వీరికి ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం అవుతుందన్నారు. న్యాయం జరిగే వరకు, వారికి అండగా ఉంటూ పోరాడతామని వారు స్పష్టం చేశారు. ఈ ధర్నాలో నాయకులు సుధాకర్, నంద గోపాల్, ఉదయ్, శివమ్మ, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల సింహగర్జన సభ'

- మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా, రాష్ట్రంలోని లక్షలాది మంది మాలల డిమాండ్ల సాధన కోసం చలో హైదరాబాద్ పేరుతో డిసెంబర్ 1న సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో 'మాలల సింహగర్జన సభ'ను నిర్వహిస్తున్నామని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ జి.చెన్నయ్య తెలిపారు. మంగళవారం ట్యాంక్ బండ్ వద్ద గల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట సమితి ఆధ్వర్యంలో మాలల సింహగర్జన సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జి.చెన్నయ్య మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి, రిజర్వేషన్లను కాపాడుకోవడానికి దళితులంతా ఉద్యోగులు, విద్యార్థులు, యువజనులు, కార్మికులు, మహిళలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మొదలు పెట్టిన ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వెంటనే నిలుపుదల చేయాలని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి 2014 జూన్ మాసం నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం కల్పించిన సంక్షేమ పథకాల వారిగా లబ్ధి పొందిన ఎస్సీ కులాలపై శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని, రాష్ట్రంలో పెరిగిన ఎస్సీ జనాభా ప్రకారం ఎస్సీలకు 15 శాతం నుంచి 22 శాతానికి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. మాల, మాదిగ, ఉప కులాల జనాభాను లెక్కించి కులాల జనాభా లెక్కలను విడుదల చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం ప్రత్యేకంగా నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సమితి కో-చైర్మన్ మందా రంజిత్ కుమార్, అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చేపూరి రాజు, మాల మహానాడు నాయకులు చెరుకు రాంచందర్, డి.సురేష్, పవన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రెండు ఎస్టీపీలను సందర్శించిన ఈడీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎస్టీపీ ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న రెండు మురుగు నీటి శుద్ధి కేంద్రాల్ని జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ సందర్శించారు. 320 ఎంఎల్డీ సామర్థ్యంతో నాగోల్‌లో, 10 ఎంఎల్డీ సామర్థ్యంతో వెన్నెలగడ్డలో నిర్మిస్తున్న ఎస్టీపీలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఈడీ నిర్మాణ పనుల్ని పరిశీలించారు. ఎస్టీపీ ప్రాంగణంలో ఆహ్లాదకర వాతావరణం కోసం సుందరీకరణ పనులు చేపట్టాలని తెలిపారు. ముగింపు దశలో ఉన్న పనుల్ని వేగంగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్-1 సుదర్శన్, ఎస్టీపీ సీజీఎం పద్మజ, జీఎం వాస సత్యనారాయణ, అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

నోరులేని పిల్లలపై ఇన్ని ఘోరాలా? వామ్మో!

మనకు తెలిసింది మాత్రమే వాస్తవం కాదు. తెలియని వాస్తవాలు తెలుసుకునే ప్రయత్నం చేసే కొద్ది గుండె బేజారు అవుతుంది. పిల్లలపై వేధింపులు ఇంత ఘోరంగా జరుగుతున్నాయా అనిపిస్తుంది జాతీయ అంతర్జాతీయ సంస్థలు ఇచ్చిన లెక్కలు, చేసిన సర్వేలు చూస్తుంటే దాదాపు మొత్తం పిల్లల్లో సగం మంది శారీరక, మానసిక, లైంగిక వేధింపులకు గురవుతున్నారని తెలుస్తోంది. ఇంకా మనకు భవిష్యత్తు ఎక్కడిది? వేధింపులకు గురైన పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యాలు ఏం కావాలి? రోగ పీడితులైన పిల్లలతో ఉన్న సమాజం రోగగ్రస్తం కాదా..?





2007లో కేంద్ర ప్రభుత్వం, మహిళా శిశు సంక్షేమ శాఖ ఒక సర్వే నిర్వహించింది. 13 రాష్ట్రాల్లో 1,25,000 మంది పిల్లల్ని పరిశీలించి ఈ సర్వే చేస్తే, అందులో బయటపడ్డ విషయాలు వింటే మనకు నిద్ర పట్టదు. 53 శాతం మంది పిల్లలు వేధింపులకు గురవుతున్నారని ఆ సర్వే ప్రకారం తెలుస్తోంది. అందులో శారీరక వేధింపులకు నూటికి 66, లైంగిక వేధింపులకు 50, మానసిక వేధింపులకు మరో 50శాతం మంది పిల్లలు గురవుతున్నారు. మొత్తం మీద 53 శాతం మంది పిల్లలు వేధింపులకు గురవుతున్నారు. అందులో ఆడపిల్లలే కాక 20శాతం మగ పిల్లలు కూడా ఉన్నారు. ఈ సమాజానికి మాయరోగం పట్టినట్టుంది. అంతర్జాతీయ సంస్థలు కూడా ఇదే విషయాన్ని నొక్కి వక్కాణిస్తున్నాయి. యూనిసెఫ్ 2005-13 మధ్యకాలంలో నిర్వహించిన ఓ సర్వేలో భారతదేశంలోని ఆడపిల్లల్లో నూటికి నలభై రెండు మంది లైంగిక వేధింపులకు గురవుతున్నారు.

పిల్లల ముందు మాట్లాడం

మనం అనేక విషయాల గురించి పిల్లల ముందు మాట్లాడం. ఇంకా చెప్పాలంటే వాళ్ళని అజ్ఞానంలోనే ఉంచుతాం. స్త్రీ పురుష శరీర భాగాల గురించి, లైంగిక జీవితం గురించి ఏనాడు పిల్లల ముందు మాట్లాడం, చెప్పం. ఒకవేళ వాళ్లు ఏదన్నా తెలిసీ తెలియక ప్రశ్నలు అడిగినా 'నీకు తెలియదు నోరు మూసుకో, పెద్దవాళ్ళం మేము మాట్లాడుకుంటున్నాం నువ్వు బయటికి వెళ్ళు' అని కసురుకుంటాం. కానీ అది జీవితంలో ఒక భాగం అనే జ్ఞానం మనకు ఉండట్లేదు. మరి వాస్తవ విషయాలు వాళ్ళకి ఎట్లా అర్థం కావాలి. ఏనాడూ మనం తెలియచెప్పం. అర్థం చేయించే ప్రయత్నం చేయం. శాస్త్రీయంగా మనం ఆలోచించం. పిల్లలకి విషయాలు చెప్పం. ఇది కొన్ని రకాల గందరగోళాలకి దారితీస్తుంది. ఈ గందరగోళం పిల్లల్లో కూడా రకరకాల పైత్యాలకి దారితీస్తుంది.



గళం విప్పుదాం...

పిల్లలపై జరిగే దారుణాలకు రకరకాలు కారణాలు ఉంటున్నాయి. మొదలు లైంగిక వేధింపులు గురించే మాట్లాడదాం. అనేక విషయాలు కుటుంబ పరువు మర్యాదలకు, స్త్రీల లైంగికతకు లేదా శీలం పాతివ్రత్యాలకు ముడిపెట్టి చూడటం మన సమాజంలో బాగా పాతుకు పోయింది. ఇటువంటి కారణాల వల్ల ఎన్ని దారుణాలు జరిగినా తెలుసుకునే ప్రయత్నం చేయట్లేదు. ఒకవేళ తెలిసినా నోరు మూసుకుంటున్నాం. ఇంకా చెప్పాలంటే మూయిస్తున్నాం. గుట్టు బయట పడకూడదు అన్నట్టుగా వాస్తవాలను తొక్కిపెట్టే ప్రయత్నం చేస్తున్నాం. ఈ ధోరణి కూడా పిల్లల మీద సాగే లైంగిక వేధింపులకు ఒక కారణమే. వీటితోపాటు పిల్లల మీద సాగే వేధింపులు అత్యధిక భాగం బాగా తెలిసిన వాళ్ళు, ఇంకా చెప్పాలంటే కుటుంబ సభ్యులే కారణమని కూడా అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. ఉదాహరణ చెప్పాలంటే ఇటీవల ఓ సినిమా వచ్చింది. అదే లవ్ స్టోరీ. ఇందులో ప్రధాన పాత్రధారులు నాగచైతన్య, సాయి పల్లవి, డైరెక్టర్ శేఖర్ కమ్ముల. ఈ సినిమాలో సాయి పల్లవి చిన్నాన్న ఆ అమ్మాయి పట్ల వేధింపులకు కారకుడు అవుతాడు. కానీ ఎవరితోనూ చెప్పలేదు, ఎలా తప్పించుకొని పారిపోవాలని చూస్తుంది. కొండచిలువ అని పేరు పెడుతుంది. చూడని వాళ్ళు ఎవరైనా ఈ సినిమా చూడొచ్చు. ఏమైనా ధైర్యం చేసి పిల్లల మీద సాగే వేధింపుల అంశాన్ని తన కథనంలో చేర్చిన శేఖర్ కమ్ములకు మనమంతా ధైర్య ధన్యవాదాలు చెప్పాల్సిందే

భౌతిక, మానసికపరమైన వేధింపులు

'దండం దశ గుణం భవేత్' అనే శ్లోకాలు మన పంతుళ్లు బాగా ఉచ్చరిస్తారు. అంటే పిల్లలను కొట్టి తిట్టి దారిలోకి తెచ్చుకోవాలని. పిల్లలకు మనసు ఉండదా? వాళ్ళ ఆలోచనలకి మేధాశక్తికి ప్రాధాన్యం ఎందుకు ఇవ్వము. నిజం చెప్పాలంటే తర్వాత తరాల వాళ్లు మనకన్నా ఎక్కువే తెలుసుకుంటున్నారు. మనం కొట్టి తిట్టి దారిలోకి తెచ్చుకోవాలి అనుకుంటే మాత్రం వాళ్ళు వస్తారా? ఒకవేళ వచ్చినా తిరగబడటం తప్ప మరో పరిష్కారం ఏం ఉంటుంది. కొట్టిన వాళ్ళ పట్లనే కాదు సమాజం పట్ల కూడా వాళ్ళు ద్వేషాన్ని పెంచుకుంటారు. దెబ్బ తగిలితే ఒక రోజుకో, రెండు రోజులతో పోతుంది. కానీ దెబ్బల ప్రభావం మనసు మీద పడితే అది అంత తేలిగ్గా పోదు. అది వాళ్ళ జీవితాంతం వెన్నాడుతుంది. దెబ్బకు దెబ్బ తీయాలని ద్వేషపూరితమైన మనస్తత్వం కూడా పెరుగుతుంది. ఇది కూడా ఓ రకంగా పితృస్వామ్య భావజాలం నుంచే వచ్చిందనిపిస్తుంది. తండ్రి చెప్పినట్టు వినాలి, భర్త చెప్పినట్టు వినాలి లేదా పెద్దన్న చెప్పినట్టు అందరూ వినాలి.. ఇలా ఉంటుంది. అంటే ఆధిపత్యం. ఇంట్లో ఒకరే అధిపత్యం చలాయిస్తారు. మిగతా వాళ్ళంతా ఆదిపత్యానికి తలొగ్గి ఉండాలి. ఆధిపత్యం అంటేనే అప్రజాస్వామికమైనది. ఇతరుల ఆలోచనలకు, మాటలకు ఇష్టాయిష్టాలకు విలువ ఇవ్వనిది. కాబట్టి ఆధిపత్యం చెలాయించాలనుకున్నప్పుడు ఎదురు తిరిగిన వాళ్ళకి దొరికే సత్కారం ఏంటంటే అయితే తిట్లు లేకుంటే దెబ్బలు.

జీవితాంతం ఈ బాధ ఉంటుంది

పిల్లల మీద వేధింపుల ప్రభావం వారి జీవితకాలం ఉంటుంది. పిల్లలు మానసికంగా ఆరోగ్యంగా ఉంటేనే ఆ ప్రభావం మెదడు, నాడీ మండల మీద పనిచేస్తుంది. శారీరక ఆరోగ్యం మీద, మేధో శక్తి మీద ఆ ప్రభావం ఉంటుంది. అయితే నిరంతరం లైంగిక వేధింపులు కావచ్చు, శారీరక మానసిక వేధింపులు కావచ్చు వాటి ప్రభావం రకరకాలుగా ఉంటుంది. పిల్లల మానసిక స్థితి, వారి సామాజిక జీవితం, ఆరోగ్యం, శారీరక ఎదుగుదల, లైంగిక జీవితం వీటన్నిటి మీద వాటి ప్రభావం ఉంటుంది. ఈ వేధింపుల ప్రభావం పిల్లలతోపాటు పిల్లల తల్లిదండ్రులు, దగ్గర బంధువుల మీద కూడా ఉంటుందని ముంబైలోని భాటియా హాస్పిటల్ మానసిక వైద్యులు డాక్టర్ ఫోరం మెటాలియ బిజినెస్ స్టాండర్డ్ పత్రిక రిపోర్ట్‌లో చెప్పారు. పిల్లల మానసిక ఎదుగుదల భావోద్వేగాల మీద ఈ ప్రభావం దారుణంగా ఉంటుంది.



కాస్త సున్నితంగా ఆలోచిద్దాం

పిల్లల్లో డిప్రెషన్, ఆందోళన ఏదో తప్పు చేశామని భావన, నేనెందుకూ పనికిరాను అనే ఆలోచనలు, బిడియం వంటివి ఉంటాయి. వీటివల్ల పదిమందిలో కలవలేకపోతారు. అందుకే కాస్త సున్నితంగా ఆలోచిద్దాం. పెద్దవాళ్లకు ఉన్నట్లే పిల్లలకి హక్కులుంటాయి. ఇంకా చెప్పాలంటే పెద్దవాళ్లకన్నా ఎక్కువే ఉంటాయి, ఉండాలి. పిల్లలకు ఆదేశాలు ఇవ్వటం మానుకుని సంభాషించటం మొదలుపెడదాం. వాళ్ల ఇష్టాయిష్టాలు, కష్టం, సుఖం తెలుసుకుందాం. కనీస లైంగిక విజ్ఞానాన్ని అయినా మన పిల్లలకు ఇవ్వటం మొదలుపెడదాం.

- ఎస్.పుణ్యవతి,
ఐద్వా జాతీయ కోశాధికారి.

ప్రజా జీవితాన్ని మెరుగుపర్చడానికి మూడు వ్యవస్థలూ కలిసి పనిచేయాలి

(మొదటిపేజి తరువాయి)

రాష్ట్రపతి ప్రసంగించారు. దేశ వ్యవస్థాపక పత్రంలో ప్రతి పౌరుడి ప్రాథమిక విధులు స్పష్టంగా నిర్వచించబడిందని, ఇవి దేశ ఐక్యత, సమగ్రత, సామరస్యం, మహిళల గౌరవాన్ని రక్షించడానికి, ప్రోత్సహించడానికి ఉద్దేశించబడినవి అని తెలిపారు. కార్యనిర్వహక, చట్టసభ, న్యాయవ్యవస్థలతో పాటు ప్రజలంతా కూడా సక్రమంగా పాటించినప్పుడే రాజ్యాంగ ఆదర్శాలు బలవంతమవుతాయని అన్నారు. ప్రజల జీవితాన్ని మెరుగుపర్చడానికి కలిసిపనిచేయడం కార్యనిర్వహక, చట్టసభ, న్యాయవ్యవస్థల బాధ్యత అని రాష్ట్రపతి తెలిపారు. పార్లమెంట్ రూపొందించిన అనేక చట్టాల్లో ప్రజల ఆకాంక్షలు వ్యక్తమవుతున్నాయని, బలహీనవర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని చెప్పారు. న్యాయవ్యవస్థ మరింత ప్రభావంతంగా మార్చేందుకు సుప్రీంకోర్టు చేస్తున్న ప్రయత్నాలు సంతోషం కలిగిస్తున్నాయని అన్నారు.భారతదేశ రాజ్యాంగం సజీవమైన, ప్రగతిశీల పత్రమని, మారుతున్న కాల అవసరాలకు అనుగుణంగా నూతన ఆలోచనలను స్వీకరించే వ్యవస్థను రాజ్యాంగ నిర్మాతలు అందించారని చెప్పారు.

దేశ పరివర్తనకు దోహదం పడిన రాజ్యాంగం : సీజేఐ

స్వాతంత్ర్యం తరువాత శక్తివంతమైన ప్రజాస్వామ్య, భౌగోళిక రాజకీయ నాయకుడిగా భారత్ ఉద్భవించిందని, ఈ పరివర్తనకు దేశ రాజ్యాంగం సహాయపడిందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా తెలిపారు. దేశ విభజన, తీవ్రమైన నిరక్షరాస్యత, పేదరికం, ప్రజాస్వామ్యానికి పరీక్షలు వంటి పరిణామాలు తరువాత భారత్ స్వీయ-హామీ కలిగిన దేశంగా మారిందని, ఈ పరివర్తనకు రాజ్యాంగం దోహదపడిందని చెప్పారు. సుప్రీంకోర్టులో సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (ఎస్‌సీబీఏ) నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో సీజేఐ ఈ వ్యాఖ్యలు చేశారు. న్యాయవ్యవస్థలో కోర్టులకు రాజ్యాంగం విశిష్ట స్థానాన్ని కల్పించిందని చెప్పారు. సీజేఐగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి బార్ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తున్నానని అన్నారు. ఈ సమావేశంలో అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి, ఎస్‌సిబిఎ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ తదితరులు ప్రసంగించారు.

తొలిసారిగా జమ్మూకాశ్మీర్‌లో రాజ్యాంగం అమలు : ప్రధాని మోడీ

జమ్మూకాశ్మీర్‌లో తొలిసారిగా దేశ రాజ్యాంగాన్ని అమలు చేశామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించారు. సుప్రీంకోర్టులో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతూ మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. 'దేశంలో మనం ఎమర్జెన్సీని చూశాం. ప్రజాస్వామ్యం ముందు తలెత్తిన ఈ సవాలను మన రాజ్యాంగం ఎదుర్కొంది. ఇది రాజ్యాంగం యొక్క శక్తి. ఈ తరువాత ప్రస్తుతం జమ్మూకాశ్మీర్ ఈ రోజు జమ్మూకాశ్మీర్‌లో అంబేద్కర్ రాజ్యాంగం పూర్తిగా అమలువుతుంది. మొట్టమొదటిసారిగా అక్కడ(జమ్మూకాశ్మీర్)లో రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు' అని మోడీ చెప్పారు. 75వ రాజ్యాంగ దినోత్సవం యావత్ జాతికి గర్వకారణమని చెప్పారు. రాజ్యాంగం గౌరవం కాపాడ్డానికి ప్రయత్నిస్తున్నాని, దాన్ని ఎప్పుడూ అతిక్రమించలేదని మోడీ ఈ సందర్భంగా తెలిపారు. ఇదే కార్యక్రమంలో భారత న్యాయవ్యవస్థ వార్షిక నివేదిక 2023-24ను మోడీ విడుదల చేశారు.

కష్టజీవి కన్నెర్ర

(మొదటిపేజి తరువాయి)

చేశారు. అనేక చోట్ల విద్యార్థులు, యువకులు, మహిళలు, ఉపాధ్యాయులు, ఇతర నిపుణులు, సాంస్కృతిక, సాహిత్య రంగాలకు చెందిన సంఘాలు, బహుజన సంఘాలు కూడా తమ తమ డిమాండ్లతో కార్మిక, రైతు సంఘాల డిమాండ్లకు సంఘీభావంగా పాల్గొన్నాయి. కలెక్టర్ కార్యాలయాల ముందు జరిగిన ప్రదర్శనలలో, వేదికల వద్ద అనేక స్థానిక డిమాండ్లను కూడా లేవనెత్తారు.

రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలి

ప్రదర్శనలకు నాయకత్వం వహించిన నాయకులు.. కార్మికులు, రైతులు, ప్రజల ప్రయోజనాలు, జాతీయ ప్రయోజనాల కోసం జోక్యం చేసుకోవాలని కోరుతూ రాష్ట్రపతిని ఉద్దేశించిన వినతి పత్రాలను అధికారులకు సమర్పించారు. ఇందుకోసం కార్మిక సంఘాలు, ఎస్కేఎం త్వరలో సమావేశం కానున్నాయి. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధాన నమూనాలో మార్పుతో కూడిన తమ డిమాండ్ల సాధన కోసం ప్రచారాన్ని సమీక్షించడానికి, పోరాటాలను మరింత ఉధృతం చేయడానికి సిద్ధంకానున్నాయి.

వంద కోట్లు సరే.. రూ.12,400 కోట్ల మాటేమిటి?

(మొదటిపేజి తరువాయి)

మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. తమ పార్టీ పదే పదే వెంటబడటం, ప్రశ్నించటంతో గత్యంతరం లేక ఆయన ఈ విరాళాన్ని తిరస్కరిస్తున్నామంటూ ప్రకటించాల్సి వచ్చిందని అన్నారు. 'వంద కోట్ల విరాళాన్ని తిరస్కరించామంటున్నారు సరే, కానీ అదానీ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న రూ.12,400 కోట్ల ఒప్పందాల మాటేమిటి...?' అని సీఎంను సూటిగా ప్రశ్నించారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శాసనమండలిలో బీఆర్ఎస్ పక్షనేత సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాసయాదవ్, పొన్నాల లక్ష్మయ్య తదితరులతో కలిసి కేటీఆర్ మాట్లాడారు. అదానీ విరాళం తిరస్కరించటానికి సంబంధించి ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన సీఎం రేవంత్...తీవ్రమైన అసహనాన్ని ప్రదర్శించారని కేటీఆర్ ఈ సందర్భంగా విమర్శించారు. ఆయన తీవ్రమైన నిరాశ, నిస్పృహలో కూరుకుపోయారని ఎద్దేవా చేశారు. 'మీరు కోరుకున్న ముఖ్యమంత్రి పదవి లభించింది, కావాల్సినంత దోపిడీ జరుగుతోంది...అయినా ఇంకా ఎందుకు మమ్మల్ని అదేపనిగా తిడుతున్నారు...?' అంటూ రేవంత్‌ను ప్రశ్నించారు. గతంలో తమ ప్రభుత్వం అదానీకి ప్రాజెక్టులను అప్పజెప్పిందంటూ ముఖ్యమంత్రి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని జాతీయ రహదారులు, రక్షణ శాఖకు చెందిన ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఎలా అనుమతులనిస్తుందంటూ ప్రశ్నించారు. సీఎం చెప్పిన విద్యుత్ ప్రాజెక్టులను కూడా కేంద్రమే ఇచ్చిందని గుర్తు చేశారు. తాము అనుమతులు ఇవ్వని డ్రైపోర్టుకు అనుమతులు ఇచ్చినట్టు రేవంత్ చెప్పటం హాస్యాస్పదమని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో మైక్రోసాఫ్ట్ కంపెనీ నుంచి మొదటి దశలో రూ.15 వేల కోట్లు, రెండో దశలో రూ.16 వేల కోట్ల పెట్టుబడులను డేటా సెంటర్ ఏర్పాటు కోసం స్వీకరించామని వివరించారు. దాన్ని కూడా అదానీ డేటా సెంటర్ అని సీఎం చెప్పటం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇలా అవగాహనారాహిత్యంతో ఆయన మాట్లాడటం సిగ్గు చేటని దుయ్యబట్టారు. గతంలో తాను దావోస్‌లో అదానీని కలిసింది వాస్తవమేననీ, అయితే ఆ తర్వాత ఆయన కంపెనీల స్వభావం తెలిసి పెట్టుబడులను తిరస్కరించామని స్పష్టం చేశారు. ఆ రకంగా తాము అదానీకి 'రెడ్ సిగ్నల్' వేస్తే, రేవంత్ ఆయా కంపెనీలకు 'రెడ్ కార్పెట్' వేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అదానీ ఇచ్చిన విరాళాన్ని తిరస్కరిస్తున్నామంటూ చెబుతున్న సీఎం... ఆయన ఇచ్చిన చెక్కును 38 రోజులపాటు ఎందుకు క్యాష్ చేయలేదని ప్రశ్నించారు. అంటే ఆ డబ్బులు కాజేసేందుకు కుట్రలు పన్నారా? అని నిలదీశారు. అదానీతో రూ.12,440 కోట్ల ఒప్పందాలు చేసుకున్నామని చెబుతున్న ముఖ్యమంత్రి...పంప్డ్ స్టోరేజీ పాలసీలో భాగంగా సంబంధిత అగ్రిమెంట్లు చేసుకున్నామని చెబుతున్నారనీ, వాస్తవానికి అలాంటి విధానమేదీ తెలంగాణలో లేదని విమర్శించారు. ఇలాంటి అంశాల గురించి ప్రశ్నిస్తే... తనను సైకో అంటూ సీఎం తిడుతున్నారనీ, అలాంటప్పుడు ఆయన శాడిస్టా..? అని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి నిధులు తెచ్చేందుకే ఢిల్లీ వెళు తున్నానంటున్న రేవంత్, ఇప్పటికి 28 సార్లు అక్కడికి వెళ్లారని కేటీఆర్ గుర్తు చేశారు. ఇన్నిసార్లు వెళ్లిన సీఎం... కనీసం 28 పైసలైనా తేలేకపోయారని విమర్శించారు.

పేద పిల్లలను పొట్టనబెట్టుకుంటున్నారు...

ఆదిలాబాద్ జిల్లా వాంకిడి గ్రామానికి చెందిన విద్యార్థి శైలజ మరణం పట్ల కేటీఆర్ ఈ సందర్భంగా తీవ్ర సంతాపం ప్రకటించారు. ఆమె కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన తమ పార్టీ నేతలను అరెస్టు చేయటమేంటని ప్రశ్నించారు. ఇదేనా ప్రజాపాలన అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 48 మంది గురుకుల విద్యార్థులు చనిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రకంగా పేద పిల్లలను పొట్టనబెట్టుకుంటున్నారని వాపోయారు. ఇవన్నీ ప్రభుత్వ హత్యలేనని విమర్శించారు. ఇలాంటి ఘటనలపై ముఖ్యమంత్రి రేవంత్ ఇప్పటి వరకూ ఒక్కసారి కూడా సమీక్షించలేదని అన్నారు. కష్టాలొచ్చాయనే కారణంతో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవద్దని సూచించారు. వారికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ సమస్యలపై అసెంబ్లీలో పోరడతామని హామీనిచ్చారు.

ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్ల త్వరితగతిన పూర్తి చేయాలనీ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను, అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ నుంచి ఆదేశించారు. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్లతో మాట్లాడారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తదితరులు కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని అంశాల్లో తెలంగాణ నంబర్ వన్‌గా ఉందని తెలిపారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ధాన్యం కొనుగోళ్లు, చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నా యన్నారు. సన్న, దొడ్డు రకాలను వేర్వేరుగా సేకరించాలనీ, ధాన్యం విక్రయించిన రైతుకు చెల్లింపులు వెంటనే పూర్తి చేయాలని, సన్న రకాలకు బోనస్ ఇవ్వాలని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలనీ, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం ఆదేశించారు. ఉమ్మడి జిల్లాలకు కేటాయించిన ఇన్‌చార్జి మంత్రులు, ఇన్‌చార్జి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, ధాన్యం కొనుగోళ్ల తీరును పర్యవేక్షించాలని అన్నారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన నివేదికను ప్రతిరోజు సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా మిల్లులకు ధాన్యం కోసం లారీల ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. సన్నరకం పండించిన రైతులకు బోనస్‌గా రూ.500 ఇవ్వడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు.. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలనీ, గిట్టుబాటు ధర కంటే మార్కెట్ ధర తక్కువగా ఉన్న ప్రతి సందర్భంలో ఈ ప్రజా ప్రభుత్వం అన్ని పంటలను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసేలా భరోసా కల్పించాలని స్పష్టం



చేశారు. 'రాష్ట్రంలో 66 లక్షల ఎకరాల్లో ధాన్యం పండించారు. ఇంకా 20 లక్షల ఎకరాల్లో పంట కోయాల్సి ఉంది. సరిహద్దు జిల్లాల్లో నుంచి బోనస్ కోసం ధాన్యం రాష్ట్రంలోకి వస్తుంది. ఆ ధాన్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి' అని హెచ్చరించారు. ఈ నెల 30వ తేదీన మహబూబ్ నగర్‌లో రైతు పండగను జరుపబోతున్నాం. దానిని పురస్కరించుకొని 28, 29, 30 తేదీల్లో మహబూబ్ నగర్‌లో వ్యవసాయ అనుబంధ రంగాల ఎగ్జిబిషన్ ఏర్పాటు, వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు, యాంత్రీకరణ, ఆదర్శ రైతులతో రైతు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ నెల 30న జరిగే రైతు పండుగను కలెక్టర్లు అందరు సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. అక్రమాలకు పాల్పడే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రైతులకు అందిస్తున్న సౌకర్యాల గురించి ప్రజలకు చేరే విధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు.

మా బతుకుల్ని ఆగం చేయొద్దు

(మొదటిపేజి తరువాయి)

కుంటాల మండలం కల్లూరు మీదుగా నిర్మల్‌కు మళ్లింపు చేపట్టారు. కల్లూరు, కుంటాల, గొల్లమాడ మీదుగా సిర్గాపూర్ నుంచి నిర్మల్ వరకు వాహనాలను దారి మళ్లించి రాకపోకలు కొనసాగేలా చర్యలు తీసుకున్నారు. అయితే, భారీ వాహనాలు మాత్రం కల్లూరు నుంచి వానల్‌పాడ్ వరకు రోడ్డుకు ఒక వైపున నిలిచిపోయి ఉన్నాయి. ఆర్డీఓ రత్నకళ్యాణి ఆందోళనకారులను సమదాయించే ప్రయత్నం చేసినప్పటికీ వెనక్కి తగ్గలేదు. కలెక్టర్ వచ్చే వరకు, తమకు న్యాయం చేసే వరకు ఆందోళన కొనసాగిస్తామని తేల్చి చెప్పారు. ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ఆపే వరకు ఆందోళన కొనసాగుతుందన్నారు. దీంతో అక్కడి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

అదానీపై జేపీసీ విచారణ చేపట్టాలి

(మొదటిపేజి తరువాయి)

చేసింది. మంగళవారం హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌లో ఆ పార్టీల రాష్ట్ర కార్యదర్శివర్గాల సమావేశాన్ని నిర్వహించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతోపాటు ఉభయ పార్టీల రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. అనంతరం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏపీ పునర్విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్కిల్స్ విశ్వవిద్యాలయానికి అదానీ ఇచ్చిన రూ.వంద కోట్లను రాష్ట్ర ప్రభుత్వం స్వీకరించడం లేదంటూ ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదానీతో గత ప్రభుత్వం రూ.1,200 కోట్ల ఒప్పంద వివరాలను సమీక్షించాలని సూచించారు. రాష్ట్రంలో పేదల గుడిసెలకు పట్టాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం త్వరగా అమలు చేయాలని కోరారు. లగచర్లలో బాధితులపై నమోదు చేసిన కేసులను ఎత్తేయాలని డిమాండ్ చేశారు. హైడ్రా, మూసీ ప్రక్షాళనలో పేదలకు అన్యాయం జరగకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలపై చర్చించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, డిజి నరసింహారావు, జాన్ వెస్లీ, టి సాగర్, ఎండీ అబ్బాస్, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, తక్కెళ్లపల్లి శ్రీనివాస్‌రావు, ఎన్ బాలమల్లేష్, పశ్య పద్మ భాగం హేమంతరావు, కలవేన శంకర్, విఎస్ బోస్, ఈటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఒక్కరి కోసమే బడి

(మొదటిపేజి తరువాయి)

ప్రభుత్వం చెల్లిస్తోంది. ఏడాదికి ఆ మొత్తం రూ. 12.14 లక్షలు అవుతుంది. ఈ విద్యార్థినికి వంట వండేందుకు ప్రభుత్వం వంట మనిషికి నెలకు రూ. 3,000 చొప్పున 10 నెలలకు రూ.30వేలు చెల్లిస్తుంది. పారిశుద్ధ్య కార్మికురాలికి కూడా నెలకు రూ.3,000 చొప్పున 10 నెలలకు రూ.30 వేలు చెల్లిస్తున్నారు. ప్రభుత్వం స్కూల్ నిర్వహణ గ్రాంట్ కింద రూ.5,000, స్పోర్ట్స్ గ్రాంట్ కింద మరో రూ. 5,000 మంజూరవుతున్నాయి. ఇవన్నీ కలిపి ఈ ఒక్క విద్యార్థినిపై ప్రభుత్వం ఒక్క విద్యా సంవత్సరానికి సుమారు రూ.12.84 లక్షలు ఖర్చు చేస్తోంది.

ఆమె రాకపోతే అందరూ ఖాళీనే..!

ఆ విద్యార్థిని దాదాపు ప్రతిరోజూ స్కూల్‌కు వస్తుంది. కానీ అనివార్య పరిస్థితిల్లో ఆమె ఏ రోజైనా సెలవు తీసుకుంటే టీచర్ సహా మిగిలిన సిబ్బంది ఖాళీగా ఉండాల్సి వస్తుంది. వాస్తవానికి ఈ గ్రామంలో 20 మంది వరకూ విద్యార్థులు ఉండేవారు. అయితే ప్రభుత్వ పాఠశాలలో ఎల్‌కేజీ, యూకేజీ సౌకర్యం లేకపోవడంతో స్థానికంగా ఉన్న ప్రయివేటు పాఠశాలకు ఆ పిల్లలను పంపుతున్నారు. కొందరు గురుకుల పాఠశాలలకు వెళ్లిపోయారు. గతేడాది ఆరుగురు ఉంటే ఈ సంవత్సరం కీర్తన ఒక్కతే మిగిలింది. కాబట్టి పాఠశాలను ఎత్తివేద్దామని జిల్లా విద్యాశాఖ భావించినా ఆ విద్యార్థిని తండ్రితో పాటు గ్రామస్తులు ఒప్పుకోలేదు. తన కూతురిని ఇక్కడే చదివిస్తానని విద్యార్థిని తండ్రి తెలిపారు.

నయా సస్పెన్స్ థ్రిల్లర్


వేదిక

హీరోయిన్ వేదిక లీడ్ రోల్‌లో నటిస్తున్న సినిమా 'ఫియర్'. దత్తాత్రేయ మీడియా బ్యానర్ పై డా. వంకి పెంచలయ్య, ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. సుజాత రెడ్డి కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.
సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు డా.హరిత గోగినేని ఈ మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్‌లో కనిపించనున్నారు. ఈ సినిమా విడుదలకు ముందే పలు ప్రతిష్టాత్మక అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్స్‌లో 70కి పైగా అవార్డులను గెల్చుకుని, కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. మంగళవారం ఈ సినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు మేకర్స్.
డిసెంబర్ 14న ఈ చిత్రాన్ని గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంలో రిలీజ్ చేసిన ఈ చిత్ర టీజర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ఒక డిఫరెంట్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈ సినిమా ఉంటుందనే అంచనాలు ప్రేక్షకుల్లో ఏర్పడుతున్నాయి. దీంతోపాటు పలు అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్స్‌లో రికార్డ్ స్థాయిలో అవార్డులు గెల్చుకోవడం కూయా మూవీపై హైప్ క్రియేట్ చేస్తోంది అని చిత్ర బృందం తెలిపింది.
జెపి (జయప్రకాష్), పవిత్ర లోకేష్, అనీష్ కురువిల్ల, షాయాజీ షిండే, సత్య కృష్ణ, సాహితి దాసరి, షాని తదితరులు నటిస్తున్న ఈచిత్రానికి మ్యూజిక్ - అనూప్ రూబెన్స్, సినిమాటోగ్రఫీ - ఐ ఆండ్రూ, లిరిక్స్ - కృష్ణ కాంత్, కొరియోగ్రఫీ - విశాల్, రచన, ఎడిటింగ్, దర్శకత్వం - డా.హరిత గోగినేని.


నాలుగు భిన్న ప్రేమకథలు


విక్రమ్ రెడ్డి

హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూచౌదరి హీరో, హీరోయిన్లుగా విక్రమ్ రెడ్డి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'రోటి కపడా రొమాన్స్'.
బెక్కెం వేణుగోపాల్, సృజన్ కుమార్ బొజ్జం సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా దర్శకుడు విక్రమ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, 'ఇదొక యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్. కామెడీ, ఫ్రెండ్‌షిప్ నేపథ్యంలో సినిమా ఉంటుంది. ఈ సినిమాలో నాలుగు ప్రేమకథలు ఉంటాయి. నలుగురు అబ్బాయిల లైఫ్‌లోకి నలుగురు అమ్మాయిలు వచ్చిన తరువాత వాళ్ల జీవితం ఎలా మారిపోయింది?, లవ్ బ్రేకప్ తరువాత వాళ్ల రియలైజేషన్ ఏమిటి అనేది సినిమా. సినిమాలోని పతాక సన్నివేశాలు పదిహేను నిమిషాలు అందరి హృదయాలకు హత్తుకుంటాయి. అందరూ ఈ సినిమాకు కనెక్ట్ అవుతారు. దర్శకుడు రాజమౌళికి 'స్టూడెంట్ నెం.1' తొలి చిత్రమే. ఆ తరువాత ఆయన 'బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్' లాంటి అద్భుతాలు సృష్టించాడు. నాకు కూడా 'రోటి కపడా రొమాన్స్' తొలి చిత్రం. ఇది నాకు 'స్టూడెంట్ నెం.1' లాంటిదే. భవిష్యత్‌లో నేను కూడా 'ఆర్‌ఆర్‌ఆర్' లాంటి సినిమాలు తీస్తా. కానీ తొలి చిత్ర దర్శకుడిని నిలబడే ఛాన్స్ ఇవ్వండి. చిన్న సినిమాలకు స్పేస్ ఇవ్వండి. ఏ సినిమాలు లేక ఇప్పటికీ 'అమరన్' (తమిళం)సినిమానే ఇక్కడ ఆడుతుంది. మన సినిమాలను అక్కడ పట్టించుకోరు. ముందు మన సినిమాను బతికించుకోండి' అని అన్నారు.

నవచిత్రం

ఘనంగా అఖిల్ నిశ్చితార్థం


జైనబ్ రవ్జీ, అఖిల్

అక్కినేని నాగార్జున రెండో తనయుడు అఖిల్ త్వరలోనే ఓ ఇంటివాడు కాబోతున్నారు. జైనబ్ రవ్జీతో అఖిల్ నిశ్చితార్థం జరిగినట్టు సోషల్ మీడియా వేదికగా నాగార్జున తెలిపారు. 'జైనబ్‌తో మా తనయుడి నిశ్చితార్థం జరిగిందని తెలియజేస్తున్నందుకు ఆనందిస్తున్నాం. కోడలిగా జైనబ్‌ను మా కుటుంబంలోకి ఆహ్వానిస్తున్నాం. కాబోయే దంపతులకు మీ ఆశీస్సులు కావాలి' అని నాగార్జున పోస్ట్ పెట్టారు. అక్కినేని ఇంట ఇరు కుటుంబాలు, అతి కొద్ది మంది అతిథుల సమక్షంలో ఈ నిశ్చితార్థ వేడుక ఘనంగా జరిగిందని తెలిపారు. అయితే ఇంకా పెళ్లి తేదీని ఖరారు చేయలేదన్నారు.
ఢిల్లీకి చెందిన జైనబ్ థియేటర్ ఆర్టిస్ట్ మాత్రమే కాదు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ కూడా. రెండేళ్ళ క్రితం అఖిల్‌తో మొదలైన పరిచయం కాస్తా ప్రేమగా మారింది. ఇరు కుటుంబాల అంగీకారంతో త్వరలోనే ఒక్కటి కాబోతున్నారు. ఈ విషయాన్ని అఖిల్ సైతం సోషల్ మీడియా వేదికగా అభిమానులతో షేర్ చేసుకున్నారు. ఇదిలా ఉంటే, నాగార్జున పెద్ద కుమారుడు నాగచైతన్య, శోభిత వివాహం డిసెంబర్ 4వ తేదీన జరుగనుంది. ఇటువంటి తరుణంలోనే అక్కినేని ఇంట మరో శుభకార్యం జరగడంతో అక్కినేని అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తూ, సామాజిక మాధ్యమాల వేదికగా నాగచైతన్య, శోభిత, అఖిల్, జైనబ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. నాగచైతన్య నటించిన 'తండేల్' సినిమా ఫిబ్రవరి 7వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే గతేడాది 'ఏజెంట్' సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన అఖిల్ ప్రస్తుతం ఓ భారీ ప్రాజెక్ట్‌లో నటిస్తున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్‌ను త్వరలోనే మేకర్స్ అధికారికంగా ప్రకటించనున్నారు.

గీత రచయిత కులశేఖర్ ఇకలేరు


కులశేఖర్

ప్రముఖ సినీ గీత రచయిత కులశేఖర్ (53) ఇకలేరు. గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తుది శ్వాస విడిచారు.
జర్నలిస్ట్‌గా కెరీర్ ప్రారంభించిన ఆయన పాటల మీద ఉన్న మక్కువతో సినీ రంగ ప్రవేశం చేశారు. 'సిరివెన్నెల' సీతారామశాస్త్రి దగ్గర శిష్యరికం చేశారు. 'చిత్రం', 'జయం', 'ఔనన్న కాదన్నా', 'ఘర్షణ', 'వసంతం' వంటి తదితర చిత్రాలకు కులశేఖర్ రాసిన పాటలు విశేష శ్రోతకాదరణ పొందాయి. ముఖ్యంగా ఆయన రాసిన 'గాజువాక పిల్లా', 'రాను రాను అంటూనే చిన్నదో..', 'అందమైన మనసులో ఇంత అలజడి ఎందుకో' వంటి పాటలు సూపర్‌హిట్‌గా నిలిచాయి. చిరంజీవి 'మృగరాజు', ఎన్టీఆర్ 'సుబ్బు' చిత్రాలకు కూడా పాటలు రాశారు. ఆయన ఎక్కువగా తేజ, ఆర్పీ పట్నాయక్ కాంబోలో వచ్చిన సినిమాలతో మంచి ఆదరణ పొందారు. అలాగే దర్శకుడిగా మారి 'ప్రేమలేఖ రాశా' చిత్రాన్ని తెరకెక్కించారు. అతి తక్కువ సినిమాలతో గీత రచయితగా పరిశ్రమలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సొంతం చేసుకున్న కులశేఖర్ మృతిపట్ల పలువురు సంగీత దర్శకులు, గాయనీగాయకులు సోషల్ మీడియా వేదికగా సంతాపాన్ని వ్యక్తం చేశారు.

గద్దర్ నటించలేదు.. జీవించారు


వి.వి.లక్ష్మీనారాయణ, సత్యారెడ్డి

విశాఖ ఉక్కు తెలుగు వారి హక్కు నినాదంతో దర్శక, నిర్మాత, హీరో సత్యారెడ్డి నిర్మాణంలో గద్దర్ నటించిన ఆఖరి చిత్రం 'ఉక్కు సత్యాగ్రహం'.
ఈ సినిమాలో గద్దర్ మూడు పాటలు పాడారు. అలాగే రెండు పాటల్లో, కొన్ని సందేశాత్మక సీన్స్‌లో నటించారు. గోరేటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ కూడా ఈ సినిమాకి సాహిత్యం అందించారు.
సినిమా విడుదల సందర్భంగా దర్శకుడు సత్యారెడ్డి మాట్లాడుతూ, "విప్లవ కవి గద్దర్ నటించిన చివరి చిత్రమిది. తన పదవికి తృణప్రాయంగా రాజీనామా చేసిన లక్ష్మీ నారాయణతో పాటు ఎంతో మంది ఉద్యమకారులను దృష్టిలో ఉంచుకొని ఈ సినిమా కథానాయకుడి పాత్రను గద్దర్ తీర్చిదిద్దారు. ఈ సినిమా నిజ జీవితానికి దగ్గరగా ఉన్న ఉద్యమ చిత్రం' అని అన్నారు. 'ఈ చిత్రం ద్వారా విశాఖ స్టీల్ ప్లాంట్‌ని ఏ విధంగా ప్రైవేటీకరణ చేస్తున్నారు, అక్కడి ప్రజలు ఎలా అడ్డుకుంటున్నారు అనేది చూపించారు. కొన్ని సన్నివేశాలు చూశాను. చాలా ఇన్‌స్పైరింగ్‌గా ఉన్నాయి. గద్దర్ స్ఫూర్తిని ఈ సినిమాలో నింపడం విశేషం' అని మాజీ సీబీఐ డైరెక్టర్ వి.వి.లక్ష్మీ నారాయణ చెప్పారు.
గద్దర్ కూతురు వెన్నెల మాట్లాడుతూ, 'స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయకూడదు అనేది మా నాన్న (గద్దర్) ఉద్దేశ్యం. ఎవరైతే తమ రక్తం చిందించి స్టీల్ ప్లాంట్‌ని డెవలప్ చేశారో, వాళ్ళ కోసం ఈ సినిమా చేసారు. ఈ సినిమాలో ఆయన నటించినట్టు లేదు, జీవించినట్టు ఉంది. ఈ నెల 29న ఈ సినిమా విడుదల కానుంది' అని తెలిపారు.

అత్యధిక థియేటర్లలో రిలీజ్


లక్ష్మీరాయ్

లక్ష్మీ రాయ్ ప్రధాన పాత్రలో తమిళంలో విడుదలై, ఘన విజయాన్ని సాధించిన చిత్రం 'ఝూన్సీ ఐపీఎస్'. చిత్రం ఈనెల 29న తెలుగులో విడుదలకు సిద్ధమైంది.
ఈ చిత్రాన్ని ఆర్ కె ఫిలిమ్స్ పతాకం ద్వారా అత్యధిక థియేటర్లలో రిలీజ్‌కు ప్లాన్ చేశారు నిర్మాత ఆర్.కె. గౌడ్. తాజాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన నిర్మాత ఏ.ఎం.రత్నం మాట్లాడుతూ, 'సినిమాలు ఎందరికో స్ఫూర్తినిస్తాయి. నా 'కర్తవ్యం' మూవీ చూసి చాలామంది అమ్మాయిలు పోలీస్ డిపార్ట్‌మెంట్ లోకి వచ్చేందుకు ఆసక్తి చూపించారు. అలాగే 'భారతీయుడు' మూవీ చూసి కొందరు ఉద్యోగులు లంచాలు తీసుకోవద్దనే నిర్ణయానికి వచ్చారు. 'బాయ్స్' సినిమా చూసి ఇంట్లోంచి బయటకు వచ్చి సినిమాల కోసం ప్రయత్నించానని కేజీఎఫ్ హీరో యష్ నాతో చెప్పారు. అలా సినిమా మాధ్యమం ఎంతోమందికి స్ఫూర్తిని అందిస్తుంది. ఈ సినిమా ట్రైలర్ చూశాను చాలా బాగుంది. లక్ష్మీరాయ్ యాక్షన్ బాగా చేయగలదు. ఈ సినిమాతో రామకృష్ణ గౌడ్‌కి మంచి సక్సెస్ రావాలని కోరుకుంటున్నా' అని అన్నారు.
'లేడీ ఓరియెంటెడ్ మూవీస్ ఎన్నో ఘన విజయాలు సాధించాయి. అలాంటి ప్రయత్నమే మా సంస్థ ద్వారా ఈ సినిమాతో చేస్తున్నాం. ఈ సినిమా తర్వాత 'మహిళా కబడ్డీ జట్టు' అనే మూవీ చేస్తున్నాం. ఢీ విన్నర్ అక్సా ఖాన్ ఆ సినిమాలో నటిస్తారు. అత్యధిక థియేటర్లలో ఈ సినిమాని విడుదల చేస్తాం' అని నిర్మాత డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ చెప్పారు.

'తల్లి మనసు'కి వెండితెర రూపం..


రచిత మహాలక్ష్మి

రచిత మహాలక్ష్మి కమల్ కామరాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కిన చిత్రం 'తల్లి మనసు'. వి.శ్రీనివాస్ (సిప్పీ) దర్శకుడిగా పరిచయమవుతున్నారు.
ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై ప్రముఖ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ తొలిసారి నిర్మాతగా మారి, నిర్మించిన చిత్రమిది. ఇటీవల సెన్సార్ కార్యక్రమాలను ఈ సినిమా పూర్తి చేసుకుంది.
ఈ సందర్భంగా నిర్మాత ముత్యాల అనంత కిషోర్ మాట్లాడుతూ,'ఈ చిత్రాన్ని చూసిన సెన్సార్ సభ్యులు చాలా బావుందని, తల్లికి సంబంధించిన మంచి సబ్జెక్టుతో ఇటీవల కాలంలో ఇలాంటి చిత్రం రాలేదని ప్రశంసించడం ఆనందంగా ఉంది. అలాగే కొద్ది రోజుల క్రితం పోస్ట్ ప్రొడక్షన్ దశల్లో మా సినిమాను చూసిన కొందరు స్నేహితులు సైతం అభినందించారు. డిసెంబర్ చివరి వారంలో లేదా జనవరి మొదటి వారంలో అనుకూలమైన తేదీని చూసుకుని చిత్రాన్ని విడుదల చేస్తాం. నైజాంలో ఈ చిత్రాన్ని ఏషియన్ ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా రిలీజ్ చేస్తాం' అని చెప్పారు.
'తల్లి సబ్జెక్ట్‌తో ఓ మంచి చిత్రాన్ని ప్రేక్షకులకు అందించాలని మేము ఏదైతే ఆశించి, మా సొంత బ్యానర్‌లో ఈ చిత్రాన్ని తీశామో అది నెరవేరింది. ఇలాంటి మంచి సినిమాతో మా అబ్బాయి నిర్మాతగా చిత్ర పరిశ్రమలోకి ఎంటర్ కావడం సంతోషదాయకం' అని చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య అన్నారు. దర్శకుడు వి.శ్రీనివాస్ (సిప్పీ) మాట్లాడుతూ, 'ఈ సినిమాలో ఓ మధ్య తరగతి తల్లి ఎలాంటి సంఘర్షణలకు గురయ్యిందన్న అంశాన్ని ప్రేక్షకులకు హత్తుకునేలా వైవిధ్యంగా చెప్పాం. ఆద్యంతం పాత్రలు మాత్రమే కనిపించి, ప్రేక్షకుడు కథలో లీనమవుతాడు' అని తెలిపారు.

ఆటలు

వేదిక మారుతుందా?!

ఓటింగ్‌తో తేల్చాలనే ఆలోచన
29న ఐసీసీ కీలక సమావేశం



నవతెలంగాణ-దుబాయ్

ఐసీసీ 2025 చాంపియన్స్ ట్రోఫీ వేదికపై ఉత్కంఠ కొనసాగుతుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ పాకిస్థాన్‌లో ఆడబోమని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) తేల్చి చెప్పగా.. హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీ నిర్వహణకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఎంతమాత్రం సుముఖంగా లేదు. దీంతో ప్రతిష్టాత్మక ఈవెంట్ నిర్వహణ పట్టాలెక్కించేందుకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) సరికొత్త ఆలోచన చేసింది. ఈ నెల 29న ఐసీసీ బోర్డు సమావేశం జరుగనుంది. వర్చువల్‌గా జరుగనున్న ఈ సమావేశంలో చాంపియన్స్ ట్రోఫీ వేదికపై ఓ నిర్ణయం తీసుకోనున్నారు.

ఓటింగ్‌కు అవకాశం?

ఐసీసీ బోర్డులో 12 మంది శాశ్వత సభ్య దేశాలు, అసోసియేట్ సభ్య దేశాల ప్రతినిధులు ముగ్గురు, స్వతంత్ర డైరెక్టర్, ఐసీసీ చైర్మన్ సహా సీఈవో ఉంటారు. ఐసీసీ చైర్మన్ హోదాలో గ్రెగ్ బార్క్లే అధ్యక్షత వహించనున్న చివరి సమావేశం ఇదే కానుంది. డిసెంబర్ 1న బీసీసీఐ కార్యదర్శి జై షా ఐసీసీ నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. చాంపియన్స్ ట్రోఫీ విషయంలో బీసీసీఐ హైబ్రిడ్ మోడల్ కోరుతుంది. భారత మ్యాచులను తటస్థ వేదికపై నిర్వహించాలని కోరుతోంది. అందుకు పాకిస్థాన్ ససేమిరా అంటోంది. భారత్ కూడా పాక్‌లోనే ఆడాలని పట్టుబడుతోంది. చాంపియన్స్ ట్రోఫీ పూర్తిగా పాక్‌లో జరగాలా? హైబ్రిడ్ మోడల్‌లో జరగాలా? అనే అంశంపై ఐసీసీ సభ్య దేశాలను ఓటింగ్‌కు అడిగే అవకాశం ఉంది. ఓటింగ్‌లో మెజార్టీ ఆధారంగా చాంపియన్స్ ట్రోఫీ వేదిక మార్పుపై నిర్ణయం తీసుకోనుంది.



షెడ్యూల్ ఆలస్యం

చాంపియన్స్ ట్రోఫీలో ఎనిమిది జట్లు పోటీపడుతున్నాయి. 2025 ఫిబ్రవరి 19 నుంచి మార్చి వరకు ఈ టోర్నీ జరుగనుంది. కనీసం 100 రోజుల ముంగిట గ్లోబల్ టోర్నీ షెడ్యూల్ విడుదల చేయటం ఐసీసీకి సంప్రదాయంగా వస్తోంది. 2025 చాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ ఇంకా విడుదల కాలేదు. పాకిస్థాన్‌లోని లాహోర్, కరాచీ, రావల్పిండి వేదికగా మెగా టోర్నీ నిర్వహణకు ఓ వైపు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఏర్పాట్లు చేస్తోంది. ట్రోఫీ టూర్ సైతం ఇప్పటికే మొదలైంది. అయినా, వేదికపై సభ్య దేశాలకు ఎటువంటి స్పష్టత లేదు.

పాక్‌లో రాజకీయ అనిశ్చితి!

పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) చైర్మన్ మోషిన్ నక్వీ అక్కడి ప్రభుత్వంలోనూ కీలక సభ్యుడు. కేబినెట్‌లో ఇంటీరియర్ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి, క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ ఇమ్రాన్‌ఖాన్ సారథ్యంలోని పీటీఐ పార్టీ ఇస్లామాబాద్‌లో భారీ ఎత్తున రాజకీయ నిరసన ప్రదర్శనలు చేపడుతోంది. దీంతో మోషిన్ నక్వీ పరిస్థితులు చక్కదిద్దేందుకు గత రెండు రోజులుగా ఇస్లామాబాద్‌లోనే ఉంటున్నారు. పాక్‌లో ఆడేందుకు భారత్‌కు ఉన్న అభ్యంతరాలు లిఖితపూర్వకంగా అడిగిన పీసీబీ.. బీసీసీఐతో మాట్లాడేందుకు ఆసక్తి చూపించింది. కానీ భారత ప్రభుత్వం రోహిత్‌సేన పాక్‌లో అడుగుపెట్టేందుకు అనుమతి ఇవ్వలేదు. ఇదే విషయాన్ని ఐసీసీకి బీసీసీఐ తెలియజేసింది.
వేదిక అంశంపై ఓటింగ్ నిర్వహిస్తే.. ఇతర సభ్య దేశాలు భారత్‌కు అనుకూలంగా వ్యవహరించేందుకు బీసీసీఐ పావులు కదుపనుంది. జై షా తదుపరి చైర్మన్ కావటంతో సహజంగానే ఇతర దేశాల మద్దతు ఉండనుంది.

స్వదేశానికి గౌతం గంభీర్

రెండు రోజుల వార్మప్‌కు దూరం



పెర్త్ (ఆస్ట్రేలియా) : భారత జట్టు చీఫ్ కోచ్ గౌతం గంభీర్ మంగళవారం స్వదేశానికి బయల్దేరాడు. వ్యక్తిగత కారణాలతో గౌతం గంభీర్ పెర్త్ నుంచి నేరుగా న్యూఢిల్లీకి రానున్నాడు. దీంతో నవంబర్ 30 నుంచి కాన్‌బెర్రాలో ఆరంభం కానున్న రెండు రోజుల వార్మప్ మ్యాచ్‌కు గంభీర్ అందుబాటులో ఉండటం లేదు. రెండో టెస్టు మ్యాచ్ ఆరంభ సమయానికి గంభీర్ తిరిగి జట్టుతో చేరతాడని బోర్డు వర్గాల సమాచారం. రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ పెర్త్‌లో టీమ్ ఇండియాతో చేరగా.. ఆ వెంటనే గంభీర్ జట్టుకు దూరమయ్యాడు. భారత్, ఆస్ట్రేలియా రెండో టెస్టు ఆడిలైడ్ వేదికగా డిసెంబర్ 6 నుంచి ఆరంభం కానుంది. డే నైట్ పింక్ బాల్ టెస్టు కోసం భారత జట్టు రెండు రోజుల వార్మప్‌లో సాధన చేయనుంది. వార్మప్ మ్యాచ్ డే మ్యాచ్ అయినా.. గులాబీ బంతి వాడనున్నారు.
గంభీర్ గైర్హాజరీలో సహాయక కోచ్‌లు అభిషేక్, మోర్కెల్, రియాన్‌లు సంయుక్తంగా జట్టుకు ఇన్‌చార్జ్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఎడమ చేతి బొటన వేలు గాయంతో పెర్త్ టెస్టుకు శుభ్‌మన్ గిల్ దూరం అయ్యాడు. రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఇద్దరూ అందుబాటులోకి వస్తే ఆడిలైడ్ టెస్టులో మార్పులు అనివార్యం. దేవదత్ పడిక్కల్ బెంచ్‌కు పరిమితం కావటం ఖాయం. కానీ మరో స్థానం కోసం ఎవరిని పక్కనపెడతారో చూడాలి.



ఇటలీలో పోటెత్తిన మహిళలు

గళమెత్తిన నారీలోకం

మిలన్: ప్రపంచవ్యాప్తంగా నారీలోకం గళమెత్తింది. అంతర్జాతీయ మహిళా హింస నిర్మూలన దినం సందర్భంగా పురస్కరించుకుని ఆయా దేశాల్లో మహిళలు భారీగా ర్యాలీలు నిర్వహించారు. బ్యానర్లు, ప్లకార్డులు చేతబూని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పలు చోట్ల మహిళలు చేపట్టిన నిరసన ప్రదర్శనలను పోలీసులు అడ్డుకునే యత్నం చేశారు. అయినా తమ గళాన్ని నొక్కలేరంటూ భారీ సంఖ్యలో మహిళలు తరలివచ్చారు.


జర్మనీలో వినూత్న నిరసన


మెక్సికోలో అస్థిపంజరాల మాస్కులతో ర్యాలీ



బొలీవియా



ఫ్రాన్స్


జకార్తా

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

మహారాష్ట్రలో ఎన్నికల 'సిత్రాలు'

పోలైన, లెక్కించిన ఓట్ల మధ్య తేడాలు పారదర్శకత, కచ్చితత్వం అవసరమంటున్న విశ్లేషకులు

ముంబయి : మహారాష్ట్ర శాసనసభకు ఇటీవల జరిగిన ఎన్నికలకు సంబంధించి ఓ ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. దాదాపు అన్ని నియోజవర్గాల్లోనూ లెక్కించిన ఓట్లకు, పోలైన ఓట్లకు మధ్య తేడా కన్పించింది. ఎన్నికల కమిషన్ అందించిన సమాచారం ప్రకారం మహారాష్ట్ర ఎన్నికల్లో 66.05 శాతం ఓట్లు పోలయ్యాయి. అంటే ఈ లెక్కన 6,40,88,195 ఓట్లు పోలయ్యాయన్న మాట. వీటిలో పురుషులు వేసినవి 3,06,49,318 ఓట్లు కాగా మహిళల ఓట్లు 3,34,37,057, ఇతరుల ఓట్లు 1,820 ఉన్నాయి. అయితే రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోనూ కలిపి లెక్కించిన ఓట్లు 6.45,92,508. అంటే పోలైన ఓట్ల కంటే 5,04,313 ఓట్లను అదనంగా లెక్కిచారు. ఇదెలా సాధ్యం?

రాష్ట్రంలోని ఎనిమిది నియోజక వర్గాల్లో పోలైన ఓట్ల కంటే లెక్కించిన ఓట్లు తక్కువగా ఉన్నాయి. మిగిలిన 280 స్థానాల్లోనూ పోలైన ఓట్ల కంటే లెక్కించిన ఓట్లే అదనం. అష్టి స్థానంలో జరిగిన లెక్కింపులో భారీ వ్యత్యాసం కన్పించింది. అక్కడ పోలైన ఓట్ల కంటే లెక్కించిన ఓట్లు 4,538 ఎక్కువ వచ్చాయి. ఉస్మానాబాద్ స్థానంలో ఈ వ్యత్యాసం 4,155 ఓట్లు.



కారణాలు అనేకం

పోలైన ఓట్లకు, లెక్కించిన ఓట్లకు మధ్య తేడాలు ఎన్నికల పట్ల ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాలంటే ఎన్నికల కమిషన్ కచ్చితమైన సమాచారాన్ని పారదర్శకతతో అందించాల్సి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.

లోక్‌సభ ఎన్నికల సమయంలోనే...

మేలో జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలోనూ ఈ తేడాలు కన్పించాయి. పోలైన ఓట్లకు, ఫారం 17-సీలోని సమాచారానికి మధ్య వ్యత్యాసం ఉంది.

ఫారం 17-సీలో ప్రతి పోలింగ్ స్టేషన్‌లో పోలైన ఓట్ల సంఖ్యను నమోదు చేస్తారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తూ ప్రతి దశలోనూ ఓటింగ్ ముగిసిన 48 గంటల్లోగా పోలింగ్ కేంద్రాల వారీగా పడిన ఓట్ల వివరాలను విడుదల చేసేలా ఆదేశాలు ఇవ్వాలని అభ్యర్థించింది. ప్రాథమిక, తుది పోలింగ్ వివరాల మధ్య 5-6 శాతం వ్యత్యాసం కన్పిస్తోందని తెలిపింది.

అయితే ఏడీఆర్ అభ్యర్థనకు సుప్రీంకోర్టు అంగీకరించలేదు. అలా చేస్తే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతాయని చెప్పింది. మరోవైపు సమన్వయానికి సంబంధించి ఇబ్బందులు ఉంటాయని ఎన్నికల కమిషన్ వాదించింది. ఏదేమైనా ఈ వ్యవహారంలో సమాచారం దుర్వినియోగం అయ్యే అవకాశం ఉన్నదని, చట్టపరమైన ప్రాతిపదిక లేకుండా పోతోందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఫారం 17-సీలోని సమాచారాన్ని అభ్యర్థుల ఏజెంట్లకు మాత్రమే అందజేస్తాము తప్పించి ఆ వివరాలు ప్రజలకు బహిర్గతం చేయాల్సిన అవసరం లేదని ఎన్నికల కమిషన్ చెబుతోంది.

ఇవి ఉదాహరణలు మాత్రమే

షెడ్యూల్డ్ తెగలకు కేటాయించిన నవాపూర్ స్థానాన్నే ఉదాహరణగా తీసుకుంటే అక్కడ పోలైన ఓట్ల కంటే లెక్కించిన ఓట్లు అధికంగా ఉన్నాయి. ఆ నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 2,95,786. అక్కడ 81.15 శాతం అంటే 2,40,022 ఓట్లు పోలయ్యాయి. అయితే లెక్కించిన ఓట్లు మాత్రం 2,41,193. అంటే పోలైన ఓట్ల కంటే 1,171 అదనం. ఇక్కడ గెలుపొందిన అభ్యర్థి మెజారిటీ 1,122 ఓట్లు. మరో ఉదాహరణ చూద్దాం. మావల్ స్థానంలో పోలైన ఓట్ల కంటే తక్కువ లెక్కించారు. ఈ నియోజకవర్గంలో 2,80,319 ఓట్లు పోలయ్యాయి. అయితే 2,79,081 ఓట్లను మాత్రమే లెక్కించారు. అంటే పోలైన ఓట్ల కంటే 1.238 ఓట్లను తక్కువగా లెక్కించారన్న మాట.

పారదర్శకత, కచ్చితత్వం అవసరం

సమాచారంలో పారదర్శకత, ఎన్నికల ప్రక్రియలో కచ్చితత్వం ఉండాల్సిన అవసరాన్ని మహారాష్ట్ర ఫలితాల్లో బయటపడిన వ్యత్యాసాలు మరోసారి ముందుకు తెచ్చాయి. పోలైన ఓట్లకు, లెక్కించిన ఓట్లకు మధ్య వ్యత్యాసాలు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ముఖ్యంగా తీవ్ర పోటీ జరిగిన నియోజకవర్గాల్లో ఫలితాలు తారుమారు అయ్యే ప్రమాదం ఉంది. కొన్ని వందలు లేదా వెయ్యి ఓట్ల తేడా ఉంటే అది నిర్ణయాత్మకం అవుతుంది. ఈ వ్యత్యాసం అనేక నియోజకవర్గాల్లో కన్పిస్తుంటే ఫలితాల్లో కచ్చితత్వం ఉండేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది.

వికలాంగులను బీజేపీకి తాకట్టు పెట్టాలనే కుట్ర

- మందకృష్ణకు ఆర్థిక ప్రయోజనాలే ముఖ్యం
- ఆయన కిషన్‌రెడ్డి ఇంటి ముందు ధర్నా చేయాలి : వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వికలాంగులను మనువాద బీజేపీకి తాకట్టు పెట్టాలనే కుట్రను విరమించుకోవాలనీ, మంద కృష్ణ మాదిగకు ఆర్థిక ప్రయోజనాలు తప్పితే మరోకటి లేదని వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని వికలాంగుల రాష్ట్ర కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో 'వికలాంగుల అలయ్..బలయ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200లకు పైగా పాల్గొన్నాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ , ఆర్థిక ప్రయోజనం కోసం వికలాంగులే దొరికారా? అని ప్రశ్నించారు.వికలాంగ సోదరి రజినీకి సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఉద్యోగాన్ని కించపరచడమేంటని ప్రశ్నించారు. ప్రభుత్వానికి వికలాంగులను వ్యతిరేకం చేసి వారికి నష్టపరిచే చర్యలు చేపట్ట వద్దని హితవు పలికారు. వికలాంగుల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా..కిషన్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేయాలని సవాలు విసిరారు. మంద కృష్ణ బేషరతుగా వికలాంగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ సర్కారు గత పదేండ్లలో వికలాంగులకు ఎంత అన్యాయం చేసిందో మందకృష్ణకు కనిపించకపోవటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. నేషనల్ ట్రస్ట్‌కి చైర్మెన్‌ను ఎందుకు పెట్టలేదని ఆ ప్రభుత్వాన్ని ఏ నాడైనా ప్రశ్నించారా? అని నిలదీశారు. వికలాంగుల యాక్ట్‌కి కమిషనర్‌ను నియమించలేదనే విషయంపై ఉద్దేశ పూర్వకంగానే ఆయన మాట్లాడటం లేదని చెప్పారు. కేంద్ర సర్వీస్ ఉద్యోగాలకి వికలాంగులు పనికిరారని చట్టం చేసింది బీజేపీ కాదా? అని ప్రశ్నించారు. తొమ్మిది జాతీయ వికలాంగుల సంస్థలని నాలుగు సంస్థలుగా విలీనం చేస్తే వికలాంగులకు జరిగే నష్టంపై ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు. వికలాంగులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం పదేండ్ల కాలంలో అనేక నిర్ణయాలు తీసుకుందని వివరించారు. కార్యక్రమంలో ఎన్‌పీడీఓ రాష్ట్ర అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, ఎన్‌పీఆర్‌డీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె వెంకట్, ఎం అడివయ్య, స్పైనల్ కార్డు సంఘం అధ్యక్షులు షఫీ, టీవీహెచ్‌ఎస్ అధ్యక్షులు గుత్తికొండ కిరణ్, డీఎస్‌డీ అధ్యక్షులు ప్రసాద్, మహిళా సాధికారత సంస్థ రాజ్యలక్ష్మితో పాటు 200 సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

నియంతృత్వ ధోరణి వదిలేయ్ : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఇప్పటికైనా నియంతృత్వ ధోరణిని వదిలేసి ప్రజాస్వామ్యయుతంగా రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ పాలన సాగించాలని సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు(కేటీఆర్) హితవు పలికారు. లేకుంటే రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖను మంగళవారం రాశారు. ఓవైపు పౌరుల హక్కులను తొక్కేస్తూ రాజ్యాంగ వ్యతిరేక పాలన సాగించడం సరిగాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని రాజ్యాంగ విలువలను కాపాడుతామని చెబుతున్నారనీ, ఇక్కడేమో కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ ప్రమాణాలు, విలువలను ఉల్లంఘిస్తోందని విమర్శించారు.

బీజేపీతో రాజ్యాంగ మూల సూత్రాలకు పెను ప్రమాదం

- సంవిధాన్ దివాస్ సభలో మహేష్ కుమార్ గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాజ్యాంగం మూలసూత్రాలకు బీజేపీతో పెను ప్రమాదం ఉందని టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలో సమాన హక్కులు అత్యంత కీలకమైనవని తెలిపారు. వాటిని బీజేపీ తుంగలో తొక్కి సొంత విధానాలతో దేశాన్ని పాలించాలని చూస్తున్నదని విమర్శించారు. ఆ పార్టీ దేశంలో మత తత్వాన్ని రెచ్చగొట్టి ప్రయోజనాలను పొందాలనే ప్రయత్నం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామి అధ్యక్షతన సంవిధాన్ దివస్ సభ జరిగింది. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ రాజ్యాంగ విధానాలను అమలు కోసం పట్టుపడుతున్నారని చెప్పారు. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని ఆయన డిమాండ్ చేశారని గుర్తు చేశారు. బీజేపీ రాజ్యాంగ విధానాలకు విరుద్ధంగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నదని విమర్శించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, సమాన హక్కుల కల్పన, కులగణన లాంటి పనులు చేస్తూ రాజ్యాంగ ఫలాలను ప్రజలకు పంచుతామన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని బీజేపీ మార్చాలని ప్రయత్నాలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ప్రజాస్వామ్య విలువలను పూర్తిగా కాల రాసిందన్నారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ విధానాలకనుగుణంగా రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారని చెప్పారు. రాహుల్ గాంధీ అదరకుండా, బెదరకుండా రాజ్యాంగాన్ని కాపాడేందుకు ముందుకొచ్చారని తెలిపారు. దేశంలోనే మొదటి సారిగా తెలంగాణలోనే కులగణన చేస్తున్నామని వివరించారు. దేశంలో బీజేపీకి తిరోగమనం తప్పదని హెచ్చరించారు. దేశంలో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసే వరకు ఎన్‌ఎస్‌యూఐ కార్యకర్తలు పని చేయాలని సూచించారు. పాఠ్య పుస్తకాలలో ప్రియాంబుల్ ఉండేలా చూడాలని సీఎంని కోరారు.

ప్రియాంబుల్ 8వ తరగతి నుంచి విద్యార్థులకు రాజ్యాంగం తెలిసేలా పుస్తకాల్లో పొందుపరచాలని సూచించారు. ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామి మాట్లాడుతూ పార్టీకి చెందిన వారే తనపై కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నన్ను తొక్కాలని చూస్తే అంత పైకి ఎదుగుతానని చెప్పారు. పన్నేండ్లు కష్ట పడితే తాను అధ్యక్ష స్థాయికి వచ్చానన్నారు. తాను కూడా హైదరాబాద్‌లో పుట్టి, ఇక్కడే పెరిగాను ఇక్కడే చనిపోతానన్నారు. కేవలం దళితుడిని అని తనపై కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళు తుందన్నారు. సభలో ఎన్‌ఎస్‌యూఐ జాతీయ అధ్యక్షులు వరుణ్ చౌదరి, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ తదితరులు మాట్లాడారు.

గ్రేటర్‌కు మహర్దశ

- 2050 మాస్టర్‌విజన్‌తో అభివృద్ధి రూ.లక్ష కోట్లకుపైగా పనులకు శ్రీకారం సీఎం స్పెషల్ ఫోకస్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

గ్రేటర్ హైదరాబాద్ ఫ్యూచర్ హబ్‌గా అభివృద్ధి చెందుతుంది. ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి స్వయంగా గ్రేటర్ డెవలప్‌మెంట్ యాక్టివిటీపై 2020 మాస్టర్ విజన్‌తో ముందుకెళ్తున్నారు. ఈ ప్రాంతంలో కేవలం ఏడాదికాలంలోనే రూ.లక్ష కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం విశేషం. సిటీలో ట్రాఫిక్ రద్దీని తట్టుకునేలా ఎలివేటేడ్ కారిడార్లు, మెట్రో, రోడ్లు, రవాణా సదుపాయాల విస్తరణను ఎప్పటికప్పుడు చేపడుతున్నారు. 2050 మాస్టర్ ప్లాన్ ప్రకారం సికింద్రాబాద్ అల్వాల్ సమీపంలో రాజీవ్ రహదారిపై రూ.2,232 కోట్లతో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపడుతున్నారు. హైదరాబాద్ నాగ్‌పూర్ జాతీయ రహదారిపై రూ.1,580 కోట్లతో డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. మెహిదీపట్నం స్కై వాక్ నిర్మాణాలకు ప్రధాన అడ్డంకిగా ఉన్న రక్షణ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేసేందుకు ముఖ్యమంత్రి పలుమార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్రంతో సంప్రదింపులు జరిపారు. గడిచిన పదేండ్లలో పెండింగ్‌లో ఉన్న ఈ భూముల స్వాధీన ప్రక్రియను కొత్త ప్రభుత్వం అధికారం చేపట్టిన మూడు నెలల్లోనే సాధించగలిగింది. మరోవైపు హైదరాబాద్‌లోని చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. మురికి కూపంగా మారిన మూసీ నది పునరుజ్జీవంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌ను పునరుద్ధరించేలా ప్రతిపాదనలు తయారు చేశారు. మూసీనదిలోకి చేరుతున్న మురికి నీటిని శుద్ధి చేసేందుకు 39 ఎస్టీపీలను ఏర్పాటు చేస్తున్నారు. ఎల్లంపల్లి నుంచి మరో 20 టీఎంసీల గోదావరి నీళ్లను హైదరాబాద్‌లో తాగునీటికి, మూసీలో స్వచ్ఛమైన నీటి ప్రవాహానికి వీలుగా బహుళ ప్రయోజనాలుండే ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. దానిలో భాగంగా బాపూఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో గాంధీ ఐడియాలజీ సెంటర్ నెలకొల్పాలని నిర్ణయించారు. మీరాలం చెరువు సమీపంలో దాదాపు రూ. 360 కోట్ల అంచనా వ్యయంతో 4-లేన్ వంతెనను నిర్మిస్తున్నారు. ఎల్బీ నగర్ సమీపంలో బైరామాల్ గూడ ఫ్లయ్‌ఓవర్‌ను ప్రారంభించారు. ఆరాంఘర్ నుంచి జూ పార్క్ వరకు నిర్మాణం పూర్తిచేసుకున్న ఫ్లయ్ ఓవర్‌ను త్వరలోనే ప్రారంభించనున్నారు. రవాణా సేవలను విస్తరించేందుకు కొత్తగా ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేయటంతో పాటు, మహాలక్ష్మి ద్వారా సిటీ బస్సుల్లో దాదాపు 50 లక్షల మంది మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించారు. రూ. 24,237 కోట్లతో మెట్రో రైలు రెండవ దశ ప్రాజెక్టుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇప్పుడున్న 69 కిలోమీటర్లకు అదనంగా ఫేజ్-2లో పాతబస్తీ మీదుగా ఎయిర్ పోర్టు వరకు 76.4 కిలోమీటర్ల మెట్రో విస్తరణ చేపట్టేందుకు రూపకల్పన జరుగుతున్నది. నాగోల్ నుంచి శంషాబాద్, రాయదుర్గ్ నుంచి కోకాపేట్, ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణ గుట్ట, మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు, ఎల్బీ నగర్ నుంచి హయత్‌నగర్ వరకు రెండో దశలో మెట్రోరైల్‌ను విస్తరిస్తారు. అలాగే హైకోర్టు నూతన భవనానికి బుద్వేల్‌లో 100 ఎకరాల స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఉస్మానియా ఆస్పత్రి నూతన భవనాన్ని గోషా మహల్ సమీపంలో నిర్మించేందుకు స్థలాన్ని కేటాయించారు. హైదరాబాద్ సిటీ ఇన్నోవేషన్ అండ్ ట్రాన్స్‌ఫర్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (హెచ్‌సీఐటీఐ) ప్రాజెక్ట్‌లో భాగంగా జీహెచ్‌ఎంసీ పరిధిలో రహదారుల నిర్మాణానికి రూ.8,996 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేశారు. వాటిలో రూ.596.2 కోట్ల అంచనాలతో వరద నీటి కాలువల నిర్మాణం చేపట్టారు. కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ రద్దీని అధిగమించేలా రూ.826 కోట్ల అంచనాలతో ఆరు జంక్షన్లను అభివృద్ధి చేస్తున్నారు. వీటిలో జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు జంక్షన్, కేబీఆర్ ఎంట్రెన్స్ జంక్షన్, రోడ్ నెంబర్-45 జంక్షన్, ఫిలింనగర్, మహారాజా అగ్రసేన్, క్యాన్సర్ ఆస్పత్రి జంక్షన్లు ఈ ప్రాజెక్టులో ఉన్నాయి. మరోవైపు రూ.18 వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్ (ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం) నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని సంగారెడ్డి నుంచి ప్రారంభమై రంగారెడ్డి జిల్లా చేవెళ్ల, శంకర్‌పల్లి మీదుగా మహబూబ్‌నగర్ లోని ఆమన్‌గల్, కందుకూరు, ఇబ్రహీంపట్నం నుంచి నల్గొండ జిల్లా చౌటుప్పల్ వరకు దాదాపు 189 కిలోమీటర్లు ఈ రహదారి నిర్మిస్తున్నారు. వీటితోపాటే 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమైంది. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఫార్మా సిటీ, ఏఐ సిటీ, సాఫ్ట్‌వేర్, లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్ టెక్నాలజీ పరిశ్రమల పవర్ హబ్‌గా దీన్ని తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తున్నది.

ఫ్యూచర్ హబ్‌గా హైదరాబాద్



బెంగాల్‌లో అశ్లీలవీడియోల ముఠా అరెస్టు

- రాష్ట్ర సైబర్ ల్యాబ్ హెచ్చరికలతో వెయ్యికిపైగా వీడియోలు స్వాధీనం
- 13 రాష్ట్రాలకు కూడా హెచ్చరికలు జారీ చేశాం : సీఐడీ డీజీ శిఖా గోయల్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

సైబర్ ల్యాబ్ ద్వారా రాష్ట్రంలోనే గాక ఇతర రాష్ట్రాల్లో సైతం అసభ్య నీలి చిత్రాల గ్యాంగ్‌లను పట్టుకోవడంలో మంచి ఫలితాలను సాధిస్తున్నామని సీఐడీ డీజీ శిఖా గోయల్ మంగళవారం తెలిపారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడారు. సైబర్ ల్యాబ్‌లో ఏర్పాటు చేసిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మహిళలపైనా, బాలికలపైనా అసభ్యకర రీతిలో వేధింపులకు పాల్పడుతున్న వారినీ, నీలి చిత్రాల వీడియోలతో వ్యాపారాన్ని సాగిస్తున్న ముఠాలను పట్టుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలోని షీటీమ్స్ గస్తీలు నిర్వహిస్తూ ఇలాంటి ముఠాల భరతం పడుతున్నాయన్నారు. పశ్చిమబెంగాల్‌లోని మొగల్హాయ్‌లో సాగుతున్న అసభ్య నీలి చిత్రాల వీడియో మాఫియాకు సంబంధించిన ఆధారాలను సైబర్ ల్యాబ్ సేకరించిందన్నారు. వెంటనే బెంగాల్ పోలీసులను అప్రమత్తం చేశామని తెలిపారు. దీంతో ఆ రాష్ట్రానికి చెందిన స్పెషల్‌టీమ్ మొగల్హాయ్‌లో సాగుతున్న అసభ్య వీడియో మాఫియా సాగిస్తున్న రహస్య ప్రసారాలను గుట్టురట్టు చేసిందన్నారు. ఆ దాడుల్లో వెయ్యికిపైగా నీలిచిత్రాల వీడియోలను స్వాధీనం చేసుకున్నారనీ, 20కిపైగా ఎఫ్ఐఆర్‌లు దాఖలు చేశారని తెలిపారు. పశ్చిమబెంగాల్‌లో మాత్రమే కాకుండా మరో 13 రాష్ట్రాల్లో మహిళలను, బాలికలను లైగింక వేధింపులకు గురిచేస్తున్న వారి సమాచారాన్ని సైబర్ ల్యాబ్ ఇచ్చిందన్నారు. సైబర్ ల్యాబ్ ద్వారా రాష్ట్రంలోని అన్ని పోలీస్‌స్టేషన్లను సమన్వయపరుస్తూ మహిళల పట్ల అసభ్యకరంగా వ్యవహరిస్తున్న 300 మందిపైనా కేసులు నమోదు చేశామని తెలిపారు. ఇక ముందు కూడా సైబర్ ల్యాబ్ తన కృషిని కొనసాగిస్తుందని చెప్పారు.

మన రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శం

- 75వ రాజ్యాంగ దినోత్సవంలో అదనపు డీజీ మహేశ్‌భగత్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మనదేశ రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శప్రాయమైందని రాష్ట్ర శాంతిభద్రతల విభాగం అదనపు డీజీ మహేశ్ భగవత్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో జరిగిన 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ప్రత్యేక సభలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ నేతృత్వంలో నిర్వహించిన రాజ్యాంగం ద్వారా దేశంలో అన్ని వర్గాల ప్రజలు సమ న్యాయాన్ని పొందగలగుతున్నారని అన్నారు. అన్ని కులాలు, మతాలు, జాతుల వారు సమాన హక్కులను కూడా పొందుతున్నారని చెప్పారు. విభిన్న దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి పటిష్టమైన రాజ్యాంగాన్ని భారత నిపుణులు తయారు చేశారనీ, వారి కృషిని ముందుచూపును ప్రజలందరు కూడా గౌరవిస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పీఠికపై రాష్ట్ర పోలీసు ప్రొహిజన్, లాజిస్టిక్ ఐజీ రమేశ్ అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ అధికారులతో పాటు డీజీపీ కార్యాలయం అధికారులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయడమే బీజేపీ లక్ష్యం

- ఆప్ కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయడమే బీజేపీ లక్ష్యమని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆప్ 13వ వ్యవస్థాపక దినోత్సవం, 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్యాలయంలో రాజ్యాంగ హక్కులు-కాపాడుకోవాల్సిన బాధ్యత అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా 'రాజ్యాంగ విలువలను' కాపాడుతామని ఆ పార్టీ కార్యకర్తలతో సుధాకర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని నియంతృత్వ దేశంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మార్చాలనుకుంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య పరిరక్షణకై భవిష్యత్తులో ఆప్ పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ఈ సదస్సులో ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, నేతలు ఆఫస, జావీద్ షరీఫ్, ఠాకూర్ రాకేష్ సింగ్, విజయ్ కుమార్, శివాజీ, కొడంగల్ శ్రీనివాస్, ఎండి. అజీమ్, ఎం. వివేక్, ధర్మేందర్, తివారి తదితరులు పాల్గొన్నారు.

అదానీ లంచం కేసుపై అమెరికా చట్టం ఏం చెబుతోంది?

25 నవంబర్ 2024 ఒక పెద్ద భారతీయ వ్యాపార సమూహమైన అదానీ గ్రూప్‌నకు సంబంధించిన అదానీ గ్రీన్ ఎనర్జీ కంపెనీ ఎగ్జిక్యూటివ్‌లు బహుళ-బిలియన్ డాలర్ల మోసానికి పాల్పడటం అమెరికా చట్టాల ప్రకారం తీవ్రమైన నేరం. గౌతమ్ అదానీతో పాటు పలువురు, ఇతర నిందితులు అమెరికాలో 1977 నాటి ఫారిన్ కరప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్ (ఎఫ్‌సీపీఏ)లోని నిబంధనలను ఉల్లంఘించారని, భారత అధికారులకు 250 మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ లంచాలు అందించారని యునైటెడ్ స్టేట్స్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎస్ఈసీ) బుధవారం పేర్కొంది. అదనంగా, ముద్దాయిలు సెక్యూరిటీలు, వైర్ ఫ్రాడ్‌లలో కూడా పాలుపంచుకున్నారని, సోలార్ ఎనర్జీ సప్లై కాంట్రాక్ట్ లను సేకరించేందుకు తప్పుగా చూపించారని ఆరోపణలు ఉన్నాయి. ఇవి రాబోయే 20 సంవత్సరాలలో అదానీ గ్రీన్ ఎనర్జీకి 2 బిలియన్ డాలర్ల లాభాలను ఆర్జించే అవకాశం ఉంది. అమెరికా, ఇతర గ్లోబల్ ఇన్వెస్టర్ల నుండి పెట్టుబడులను సేకరించేందుకు అదానీ గ్రీన్ పైన పేర్కొన్న వాస్తవాలను అమెరికా సంస్థలకు వెల్లడించలేదనే ఆరోపణలను అదానీ గ్రూప్ తిరస్కరించినప్పటికీ ఈ విషయం ఇంకా పరిశీలనలో ఉంది.

నేరాన్ని రుజువు చేసే వరకు నిర్దోషిగా భావించడం పైన పేర్కొన్న ప్రతివాదులకు వర్తిస్తుంది. ఈ విషయాన్ని బాగా అర్థం చేసుకోవడానికి అనురాగ్ ఎం. కటార్కి (ఛాంబర్స్ ఆఫ్ ది అనురాగ్ కటార్కి), క్రతి సవితా గౌతమ్ (ఛాంబర్స్ ఆఫ్ అనురాగ్ కాటార్కిలో సీనియర్ అసోసియేట్)తో ద లీఫ్లెట్ మాట్లాడి, కేసుకు సంబంధించిన కొన్ని కీలక చట్టపరమైన అంశాలను చర్చించి చట్టాన్ని సులభతరం చేసింది. ప్రతివాదులు అభియోగాలు మోపబడిన ప్రతి నేరానికి గరిష్ట, కనిష్ట జరిమానా ఎంత? అనే ప్రశ్నకు సమాధానం ఇలా వుంది. ఎఫ్‌సీపీఏ ప్రకారం, ప్రతి లంచం కోసం కార్పొరేషన్‌లు లేదా ఇతర వ్యాపార సంస్థలకు అమెరికా 2 మిలియన్ల (సుమారు రూ.16.8 కోట్లు) జరిమానా విధించవచ్చు. వ్యక్తులు తక్కువ జరిమానాను పొందవచ్చు కానీ జైలు శిక్షకు గురయ్యే అవకాశం ఉంది. కంపెనీ డైరెక్టర్, అధికారి లేదా స్టాక్ హెూల్డర్ వంటి వ్యక్తి అటువంటి ఉల్లంఘనకు పాల్పడినందుకు జరిమానాలో గరిష్టంగా యూఎస్ 100,000 (సుమారు రూ.84 లక్షలు) జరిమానా, గరిష్టంగా ఐదు సంవత్సరాల జైలు శిక్ష ఉంటుంది. అటువంటి వ్యక్తులపై అకౌంటింగ్ నిబంధనల ప్రకారం కూడా చార్జి విధించొచ్చు. తద్వారా, ప్రతి ఉల్లంఘనకు, కార్పొరేషన్‌లు లేదా ఇతర వ్యాపార సంస్థలకు గరిష్టంగా 25 మిలియన్లు (సుమారు రూ.200 కోట్లు), 5 మిలియన్ల వరకు (సుమారు రూ.40 కోట్లు) జరిమానా విధించబడుతుంది. వ్యక్తుల కోసం అకౌంటింగ్ నిబంధనల ప్రకారం అటువంటి ప్రతి నేరానికి వ్యక్తులు గరిష్టంగా 20 సంవత్సరాల జైలు శిక్షకు లోబడి ఉంటారు. ప్రత్యామ్నాయ జరిమానాల చట్టం, 18 యూఎస్‌సీ కింద కోర్టు తన విచక్షణను వినియోగించుకోవచ్చు. 3571(డి) జరిమానా పెరుగుదల సాక్ష్యాధారాల ద్వారా నేరం నిరూపించబడినట్లయితే, నేరస్తుడు నేరాన్ని అంగీకరించినట్లయితే లేదా సహేతుకమైన సందేహం లేకుండా నేరాన్ని రుజువు చేసినట్లయితే, అపరాధి పొందాల్సిన మొత్తం కంటే రెట్టింపు జరిమానా విధించబడుతుంది.ప్రస్తుత దష్టాంతంలో, రాబోయే రెండు దశాబ్దాల్లో అదానీ గ్రీన్ 02 బిలియన్ల (సుమారు రూ.16,800 కోట్లు) లాభాలను ఆర్జించబోతున్నట్లు



పుకారు ఉంది. కాబట్టి, జరిమానాలు 04 బిలియన్ల (సుమారు రూ.33,600 కోట్లు) వరకు పెరగవచ్చు. సివిల్ ఇంజంక్టివ్ చర్యలో, భవిష్యత్తులో చట్టానికి లోబడేలా ప్రతివాదిని బలవంతం చేసే కోర్టు ఆర్డర్‌ను సెక్ (ఎస్ఈసీ) కోరుతుంది. అటువంటి ఉత్తర్వును ఉల్లంఘిస్తే సివిల్ లేదా క్రిమినల్ ధిక్కార చర్యలు తీసుకోవచ్చు. సెక్ తీసుకొచ్చిన సివిల్ ధిక్కార ఆంక్షలు శిక్షార్హమైన స్వభావంతో కాకుండా రెమిడియల్‌గా ఉంటాయి. రెండు ప్రయోజనాలలో ఒకదానిని అందిస్తాయి. నిషేధాన్ని ఉల్లంఘించిన ఫలితంగా నష్టపోయిన పార్టీకి పరిహారం చెల్లించడం లేదా నిషేధాజ్ఞల నిబంధనలను బలవంతంగా పాటించాల్సి ఉంటుంది.చట్టాన్ని ఉల్లంఘించడం వల్ల ప్రతివాది లాభపడిన పక్షంలో, అక్రమంగా సంపాదించిన లాభాలు, తీర్పునకు ముందు వడ్డీ యొక్క అసమాన ఉపశమనాన్ని సెక్ పొందవచ్చు. అమెరికా సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ చట్టం 1934సెక్షన్లు 21(డీ)(3), 32 (సీ) కింద పౌర నగదు జరిమానాలను కూడా పొందొచ్చు. ఎక్స్ఛేంజ్ చట్టంలోని సెక్షన్ 21(డీ)(5) ప్రకారం సహాయక ఉపశమనాన్ని కూడా కోరవచ్చు (ప్రతివాది నుంచి అకౌంటింగ్ వంటివి) సెక్ కోరవచ్చు. ఏదైనా ఫెడరల్ కోర్టు పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం సముచితమైన లేదా అవసరమైన ఏదైనా ఇతర సమానమైన ఉపశమనాన్ని మంజూరు చేయవచ్చు. ఉదాహరణకు మెరుగుపరచబడిన పరిష్కార చర్యలు లేదా స్వతంత్ర సమ్మతి కన్సల్టెంట్ లేదా మానిటర్ యొక్క నిలుపుదల వంటి చర్యలను తీసుకోవచ్చు. పైన వివరించిన క్రిమినల్, సివిల్ పెనాల్టీలతో పాటు ఎఫ్‌సీపీఏ డిబార్‌మెంట్, సస్పెన్షన్ వంటి ముఖ్యమైన అనుషంగిక పరిణామాలను ఎదుర్కోవచ్చు లేదా కొన్ని ఎగుమతి అధికారాల రద్దు చేయటం జరగొచ్చు. అత్యవసరమైన సందర్భంలో, కాంట్రాక్టు దేశం తాత్కాలిక అరెస్టును అభ్యర్థించవచ్చు. అదానీ గ్రీన్ రాబోయే రెండు దశాబ్దాల్లో యూఎస్ 2 బిలియన్లు (సుమారు రూ.16,800 కోట్లు) లాభాలను ఆర్జించబోతున్నట్లు పుకారు ఉంది. కాబట్టి, జరిమానాలు 4 బిలియన్ల (సుమారు రూ. 33,600 కోట్లు) వరకు పెరగవచ్చు.ఏది ఏమైనప్పటికీ, విషయం పురోగతిలో ఉన్నందున, నేరారోపణ సాక్ష్యం వెలుగులోకి వచ్చినట్లయితే, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఎస్ఈబీఐ) పెట్టుబడిదారులకు లేదా సెక్యూరిటీల మార్కెట్‌కు హాని కలిగించే విధంగా లావాదేవీ నిర్వహించబడుతుందని నమ్మడానికి కారణాలు ఉంటే, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చట్టం, 1992లోని సెక్షన్ 11-సీ కింద దర్యాప్తు ప్రారంభించవచ్చు. అంతేకాకుండా, మనీలాండరింగ్ నిరోధక చట్టం, 2002, అవినీతి నిరోధక చట్టం, 1988, పోటీ చట్టం, 2002 అనుబంధ నియమాలు, నిబంధనల ప్రకారం దర్యాప్తు, ఆరోపణలు, జరిమానాలు కూడా ఉండవచ్చు.

అభివృద్ధి చూసి ఓర్వలేక పోతున్నారు

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రాభివృద్ధిని చూసి మాజీ మంత్రి కేటీఆర్ ఓర్వలేకపోతున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి చెప్పారు. అందుకే కేటీఆర్, హరీశ్‌రావు ఇష్టమెచ్చినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ ఈ మూడు నగరాలు అభివృద్ధి చెందినంత మాత్రాన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చెందినట్టా? అని ప్రశ్నించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు 14 ఎమ్మెల్యేలకు గానూ 12 మందిని గెలిపించారనీ, తమ ప్రాంతపు బిడ్డను ముఖ్యమంత్రిని చేశారని తెలిపారు. అత్యంత వెనకబడిన ప్రాంతాలైన మక్తల్, గద్వాల్, నారాయణపేట, మెదక్‌లోని నారాయణఖేడ్‌ను అభివృద్ధి చేయకూడదా? అని ప్రశ్నించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించి ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే తప్పేంటని ప్రశ్నించారు. కొడంగల్ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సీఎం కొన్ని కంపెనీలు ఏర్పాటు చేసి ఆ ప్రాంతాన్ని ఇండస్ట్రియల్ ఏరియాగా అభివృద్ధి చేసి స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పిస్తామనడం తప్పేనా? అని నిలదీశారు. బుల్లెట్ ట్రైన్ లాగా దూసుకుపోతే, ఎక్కడో ఒక దగ్గర బొక్క బోర్లా పడ్తావని బీఆర్ఎస్ నేతలను హెచ్చరించారు.

27, 28 తేదీల్లో వికలాంగుల గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్

- డిసెంబర్ 3న రాష్ట్ర స్థాయి ఉత్సవాలు
- వికలాంగుల సాధికారితశాఖ సంచాలకురాలు శైలజ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 27, 28 తేదీల్లో వికలాంగుల గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్, డిసెంబర్ 3న రాష్ట్ర స్థాయి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు వికలాంగుల సాధికారతశాఖ సంచాలకురాలు బి.శైలజ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. క్రీడల్లో పాల్గొనే 900 మందితో కలుపుకుని మొత్తం 3,000 మంది హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీ బాలయోగి స్టేడియంలో జరిగే మీట్‌కు రానున్నారని తెలిపారు. ఈ మీట్‌ను రాష్ట్ర మంత్రి డి.సీతక్క ప్రారంభిస్తారని చెప్పారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించే రాష్ట్రస్థాయి ఉత్సవాల్లో 2,500 మంది పాల్గొంటారనీ, ఇతర రాష్ట్రాల రాష్ట్రస్థాయి ప్రజాప్రతినిధులు కూడా హాజరు కానున్నారని వెల్లడించారు.

16 జిల్లాల్లో 100 శాతం సర్వే పూర్తి

- 1,10,18,102 నివాసాల వివరాలు సేకరణ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే మంగళవారం నాటికి 93.5 శాతం పూర్తయిందని ప్రభుత్వం వెల్లడించింది. సర్వేలో గుర్తించిన 1,17,58,491 నివాసాలకు గాను ఇప్పటి వరకు 1,10,18,102 కుటుంబాల వివరాలు సేకరించినట్టు సర్కార్ పేర్కొంది. 33 జిల్లాలకు గాను 16 జిల్లాల్లో 100 శాతం సర్వే పూర్తి కాగా, 16 జిల్లాల్లో 99 శాతం సర్వే పూర్తయింది. జీహెచ్ఎంసీ పరిధిలో గుర్తించిన 25,05,517 నివాసాలకు గాను ఇప్పటి వరకు 19,62,950 కుటుంబాల వివరాలను మాత్రమే సేకరించారు. అలాగే సర్వే పూర్తైన జిల్లాల్లో డాటా నమోదు ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది.

రంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో డీసీఏ దాడులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో ఇద్దరు నకిలీలు నడిపిస్తున్న క్లినిక్‌లపై డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులు దాడులు నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిర్వహించిన ఈ దాడుల్లో అవసరమైన అర్హతలు లేకుండానే వారు రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లుగా చెప్పుకుంటూ మెడిసిన్ ప్రాక్టీస్ చేస్తున్నారన అధికారులు తెలిపారు. డ్రగ్ లైసెన్స్ లేకుండా మందులను అమ్మేందుకు వారు నిల్వ ఉంచారని చెప్పారు. సూర్యాపేట జిల్లా మనగాల మండలం, నెలమర్రి గ్రామానికి చెందిన మడోజు కనకాచారి నడిపిస్తున్న క్లినిక్ పై దాడి చేసి 24 రకాల ఔషధాలను, రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్, కవాడీపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ రవూఫ్ నుంచి 51 రకాల మందులను నిల్వ ఉన్నట్టు గుర్తించారు. వీటి విలువ రూ.54,880 ఉంటుందని అధికారులు చెప్పారు. వీరిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

మోగిన ఏపీ ఎన్నికల నగారా

- డిసెంబర్ 20న రాజ్యసభ ఉప ఎన్నిక
- రాష్ట్రంలో మూడు స్థానాలు ఖాళీ
- నాలుగు రాష్ట్రాల్లో ఆరు స్థానాలకు షెడ్యూల్
- మూడు స్థానాలు కూటమికే

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల నగారా మోగింది. మూడు రాజ్యసభ స్థానాలకు సంబంధించి ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదలైంది. వైసీపీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్.కృష్ణయ్య తమ రాజ్యసభ సభ్యత్వాలకు రాజీనామా చేయడంతో ఏర్పడిన ఖాళీలకు డిసెంబర్ 20న ఉప ఎన్నిక జరగనుంది. ఈ మేరకు మంగళవారం కేంద్ర ఎన్నికల సంఘం ఆంధ్రప్రదేశ్‌తో పాటు నాలుగు రాష్ట్రాల్లో రాజ్యసభ స్థానాల ఖాళీలను భర్తీ చేసేందుకు షెడ్యూల్ విడుదల చేసింది. ఏపీ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, హర్యానా రాష్ట్రాల్లో ఆరు రాజ్యసభ ఖాళీలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. .

రాజ్యసభ ఉప ఎన్నికలకు డిసెంబరు 3న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. నామినేషన్ల స్వీకరణకు తుది గడువు డిసెంబరు 10. డిసెంబరు 11న నామినేషన్ల పరిశీలన ,నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబరు 13 తుది గడువు అని షెడ్యూల్‌లో ఈసీ పేర్కొంది. డిసెంబరు 20వ తేదీన ఉప ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్ జరగనుండగా, అదే రోజున ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

మోపిదేవి వెంటరమణ పదవీ కాలం 2026 జూన్ 21 వరకు ఉంది. బీద మస్తాన్ రావు, ఆర్.కష్ణయ్యల పదవీ కాలం 2028 జూన్ 21 వరకు ఉంది. దాదాపు ఏడాదిన్నర పాటు పదవీకాలం ఉంటుండగానే వెంకటరమణ రాజీనామా చేశారు. దాదాపు మూడున్నరేండ్ల పాటు పదవీకాలం ఉంటుండగానే బీద మస్తాన్ రావు, ఆర్.కష్ణయ్య రాజీనామా చేశారు.

అదానీకి రేటింగ్ ఏజెన్సీల భారీ దెబ్బ

- ఆయా కంపెనీల పరపతికి కోత
- తాజాగా మూడీస్, ఫిచ్ నిర్ణయం
- ఇప్పటికే ఎస్అండ్‌డీ కోత
- స్టెబుల్ నుంచి నెగిటివ్ రేటింగ్
- కొత్త అప్పులు పుట్టడం కష్టమే
- షేర్లకు ప్రతికూలమే...!



న్యూఢిల్లీ : గౌతం అదానీకి గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీలు ఒకదాని వెనుక ఒక్కటి భారీ షాక్ ఇస్తున్నాయి. అదానీ లంచాలపై అమెరికన్ కోర్టులో అభియోగాలు నమోదు కావడం, భారత్‌లో తీవ్ర దుమారం రేగడంతో అంతర్జాతీయ రేటింగ్ సంస్థలు అదానీ గ్రూపు కంపెనీల నిర్వహణ, పనితీరు, ఆర్థిక అంశాలను సమీక్షిస్తున్నాయి. ఇప్పటికే ఎస్అండ్‌పి అదానీ కంపెనీల పరపతికి కోత పెట్టగా.. తాజాగా మంగళవారం మూడీస్, ఫిచ్ ఏజెన్సీలు ఇప్పట్లో అదానీ కోలుకోని నిర్ణయం తీసుకున్నాయి. అదానీ గ్రూపులోని ఏడు కంపెనీల పరపతికి అడ్డంగా కోత పెడుతూ మూడీస్ నిర్ణయం తీసుకుంది. ఇందులో అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ ఎనర్జీ, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ పోర్ట్స్, రెండు అదానీ ట్రాన్స్‌మిషన్ సంస్థలు, అదానీ ఎలక్ట్రిసిటీ కంపెనీలు ఉన్నాయి. వీటి రేటింగ్‌ను స్థిరత్వం (స్టేబుల్) నుంచి ప్రతికూల స్థాయి (నెగిటివ్)కు తగ్గించింది. అదానీ గ్రీన్ ఎనర్జీ రేటింగ్‌ను బిఎ1కు తగ్గించింది. అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ ఎలక్ట్రిసిటీ, అదానీ పోర్ట్స్‌ల రేటింగ్‌ను బిఎఎ3కి కోత పెట్టింది.

నాలుగు కంపెనీలకు ఫిచ్ పంచ్

అదానీ గ్రూపులోని నాలుగు కంపెనీల పరపతికి అమెరికన్ క్రెడిట్ రేటింగ్ కంపెనీ ఫిచ్ కోత పెట్టింది. స్థిరత్వం నుంచి నెగిటివ్ రేటింగ్‌ను ఇచ్చింది. మరో మూడు సంస్థల రేటింగ్‌ను సమీక్షించనుంది. అదానీ ఇంటర్నేషనల్ కంటెయినర్ టర్మినల్ ప్రయివేటు లిమిటెడ్ (ఎఐసిటిపిఎల్), అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ రిస్ట్రిక్టెడ్ గ్రూప్1, అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ రిస్ట్రిక్టెడ్ గ్రూప్2, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్‌లకు ఇప్పటి వరకు బిబిబి రేటింగ్ ఉండగా.. ప్రతికూల రేటింగ్‌ను ఇస్తున్నట్లు ఫిచ్ తెలిపింది. అదే విధంగా అదానీ పోర్ట్స్‌కు బిబిబి మైనస్ పరపతిని కేటాయించింది. ముంబయి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్‌కు బిబిప్లస్‌ని ఇచ్చింది.మూడీస్, ఫిచ్ కంటే ముందే ఎస్అండ్‌పి గ్లోబల్ రేటింగ్స్ కూడా నెగిటివ్ రేటింగ్‌ను ఇచ్చింది. అదానీ ఎలక్ట్రిసిటీ, అదానీ పోర్ట్స్‌కు మూడీస్ ప్రతికూల రేటింగ్‌ను కేటాయించింది. ఈ రెండు కంపెనీల రేటింగ్‌ను బిబిబి మైనస్‌కు తగ్గించినట్టు పేర్కొంది. అదానీ గ్రీన్ ఎనర్జీకి కూడా నెగిటివ్ రేటింగ్‌ను ఇచ్చింది. ఇంతక్రితం వీటికి బిబి ప్లస్ రేటింగ్ ఉంది. అదానీ గ్రూపు కంపెనీల డైరెక్టర్ల బోర్డుల్లో సీనియర్ మేనేజ్‌మెంట్ (సీఈఓలతో సహా)లో అదానీ కుటుంబ సభ్యులు ఉండటం వల్ల వారు వ్యాపార వ్యూహం, వృద్ధి ప్రణాళికలు, ఆర్థిక విధానాలు, రిపోర్టింగ్, నిర్వహణ అంశాలను గణనీయంగా ప్రభావితం చేయగలరని ఎస్అండ్‌పీ పేర్కొంది. వివిధ గ్రూప్ కంపెనీలు ట్రెజరీ, ఫైనాన్స్, టెక్నికల్ విభాగాలలో ఒకే రకమైన సమాచారాన్ని పంచుకోవడం ద్వారా సంస్థల నిర్వహణ, పాలనపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయని తెలిపింది.

నిధుల సమీకరణకు గడ్డు కాలమే..

ఒక సంస్థకు రేటింగ్ ఏజెన్సీలు ఇచ్చిన పరపతి ఆధారంగానే అంతర్జాతీయ, జాతీయ ఇన్వెస్టర్లు, పెట్టుబడి సంస్థలు నిధులను సమకూర్చుతాయి. గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీలు ఒకదాని వెనుక మరొక్కటి అదానీ గ్రూపు కంపెనీల పరపతికి కోత పెట్టడంతో ఇకపై వాటికి కొత్త నిధులు పుట్టడం గగనమే. ఇప్పటికే అదానీ గ్రూప్ కంపెనీల్లో కొత్తగా ఎటువంటి పెట్టుబడులూ పెట్టబోమని ఫ్రెంచ్ ఇంధన దిగ్గజం టోటల్ ఎనర్జీస్ ఈఎస్ఐ ప్రకటించింది. ఇదే తరహాలో మరిన్ని కంపెనీలు, పెట్టుబడి సంస్థలు నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. అదే జరిగితే అదానీ వ్యాపారాల విస్తరణలో స్తబ్దత చోటు చేసుకోనుంది.

అదానీ షేర్ల పతనం..

గ్లోబల్ ఏజెన్సీలు అదానీ కంపెనీల పరపతికి కోత పెట్టడంతో అదానీ సంస్థల షేర్లు మరింత పడిపోనున్నాయి. మూడీస్ దెబ్బకు మంగళవారం అదానీ గ్రూపులోని 10 లిస్టెడ్ కంపెనీల షేర్లు భారీ నష్టాలను చవి చూశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ షేర్లు 8 శాతం మేర పతనమయ్యాయి. అదానీ పోర్ట్స్ 4 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 4 శాతం, అదానీ విల్మర్ 3 శాతం, అంబూజా సిమెంట్ 2.75 శాతం, ఏసీసీ, ఎన్‌డీటీవీ షేర్లు ఒక్క శాతం పైగా నష్టపోయాయి. ఇంతక్రితం రెండు సెషన్లలో మాత్రం మహారాష్ట్ర ఎన్నికల్లో ఎన్‌డీఏ గెలుపొందడంతో అదానీ షేర్లకు మద్దతు లభించింది. మూడీస్, ఫిచ్, ఎస్అండ్‌పీ ఏజెన్సీల రేటింగ్ కోత వచ్చే మార్కెట్ సెషన్లలో అదానీ కంపెనీల షేర్లను తీవ్ర ఒత్తిడికి గురి చేసే అవకాశం ఉందని.. రిటైల్ ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

ఆర్ఆర్ఆర్ నిర్మాణంలో రాష్ట్రానికి పారిశ్రామిక ప్రగతి

- ఆర్ అండ్ బీ సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) నిర్మాణంతో రాష్ట్రం పారిశ్రామిక ప్రగతి సాధించబోతున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మానవతా దృక్పథంతో ప్రభుత్వం భూసేకరణ చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ప్రతిపక్షాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయాల కోసం రైతులను రెచ్చగొట్టడం తగదని చెప్పారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఓఆర్ఆర్‌ను నిర్మిస్తే బీఆర్ఎస్ అమ్ముకుని సొమ్ము చేసుకుందని ఆరోపించారు. లక్ష కోట్ల విలువైన ఓఆర్ఆర్‌ను కేవలం ఎన్నికల ఖర్చుల కోసం ఏడువేల కోట్లకు అమ్ముకుందని విమర్శించారు. రాజకీయాల్లో హుందాతనం అవసరమని సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో ఆయన జాతీయ రహదారుల పురోగతిపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారుల భూసేకరణపై ఎన్‌హెచ్ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు అడ్వాన్సులు ఇవ్వకుండా భూసేకరణ ఎలా చేస్తారని అధికారులను ప్రశ్నించారు. ఏండ్లు గడుస్తున్నా మన్నెగూడ రోడ్డు పనులు ఎందుకు ప్రారంభించడం లేదని అడిగారు. వచ్చేవారం మన్నెగూడ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ప్రజలు, రైతుల కోసం పని చేస్తున్నామనీ, కాంట్రాక్టు సంస్థల కోసం కాదని చెప్పారు. పనులు చేయని కాంట్రాక్టర్లకు నోటీసులు ఇవ్వాలని కోరారు. పనులు జరుగుతున్న రోడ్ల వద్దకు వచ్చి జరుగుతున్న పనుల తీరును పర్యవేక్షిస్తానన్నారు. కట్టే విరగదు, పాము చావదు అన్నట్టు వ్యవహరిస్తే ఇంకా పదేండ్లయిన ఒక్క రోడ్డు వేయలేమని స్పష్టం చేశారు. భూసేకరణకు డబ్బులు ఇవ్వాలనీ, కలెక్టర్లతో కలిసి వేగంగా భూసేకరణ చేపట్టాలని సూచించారు. పంటల సీజన్ మొదలైతే భూసేకరణ అసాధ్యమని చెప్పారు. ఖమ్మం జిల్లాలో 400 అర్బిట్రేషన్ కేసులు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయని ప్రశ్నించారు. అవార్డు ప్రకటించిన పనులు చేయకపోతే ఎలా? అని నిలదీశారు.

రుణ వెసులుబాటును పొడిగించండి

- కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు పవన్ కళ్యాణ్ వినతి
- ఉపరాష్ట్రపతి, ఆరుగురు కేంద్ర మంత్రులతో ఏపీ డిప్యూటీ సీఎం భేటీ



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రుణ వెసులుబాటును పొడిగించాలని ఏపీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోరారు. మంగళవారం ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, జలశక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్, పంచాయతీ రాజ్ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌లతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి చెందిన వివిధ అంశాలపై విజ్ఞప్తులు అందించారు. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత రహదారుల అభివృద్ధికి రుణంలో వెసులుబాటును కోరారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రోడ్ల ప్రాజెక్ట్ (ఏపీఆర్ఆర్‌పీ) కోసం ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ (ఏఐఐబి) నుంచి తీసుకొన్న రుణానికి సంబంధించి ప్రాజెక్టును 2026 డిసెంబర్ 31 వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఏపీ గ్రామీణ రహదారి ప్రాజెక్ట్‌లో మార్పుల కోసం విన్నవించారు. ప్రాజెక్టు పూర్తి చేసేందుకు 2024 డిసెంబర్ 31 వరకు ఇచ్చిన ప్రస్తుత గడువు సరిపోదని అన్నారు. రుణ ఒప్పందంలో పేర్కొన్న ప్రకారం రీయింబర్స్‌మెంట్ పద్ధతిలో కాకుండా ముందస్తు చెల్లింపు పద్ధతిలో కొనసాగించాలని కోరారు. ప్రస్తుతం ఉన్న 70 శాతం (ఏఐఐబీ) : 30 శాతం పన్నులు (ఏపీ ప్రభుత్వం) విధానం నుంచి 90 శాతం (ఎఐఐబి) :10 శాతం (ఏపీ ప్రభుత్వం)గా మార్పు చేయాలని కోరారు. 455 మిలియన్ యుఎస్ డాలర్ల (రూ. 3834.52 కోట్లు) బ్యాంక్ అంగీకారం మేరకు వాటాను కొనసాగిస్తూ నిధుల విడుదలను మార్పును పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

పిఠాపురంలో ఆర్ఓబి నిర్మించండి

పిఠాపురం మున్సిపాలిటీ పరిధిలో సామర్లకోట - ఉప్పాడ రోడ్డులో రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి) నిర్మాణం అవసరం ఉందని, దీన్ని సత్వరమే మంజూరు చేయాలని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ని పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి చేశారు. అదే విధంగా పిఠాపురంలోని శ్రీపాద వల్లభ స్వామి దేవాలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం నాలుగు ముఖ్యమైన రైళ్ళకు పిఠాపురం రైల్వే స్టేషన్‌లో హాల్ట్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నాందేడ్ - సంబల్పూర్ నాగావళి ఎక్స్ ప్రెస్, నాందేడ్ - విశాఖపట్నం సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్, విశాఖపట్నం- సాయి నగర్ షిర్డీ ఎక్స్ ప్రెస్, ఏపీ ఎక్స్ ప్రెస్ (విశాఖపట్నం - న్యూఢిల్లీ)కి పిఠాపురంలో హాల్ట్ అవసరమని తెలిపారు. లాతూరు నుంచి తిరుపతికి రైలు ఏర్పాటు చేయాలని కోరారు.

గ్రామీణ గృహాలకు సురక్షితమైన తాగునీటికి సహకరించండి

2019-2024 మధ్య జల జీవన్ మిషన్ (జెజెఎం) కింద అందించిన కనెక్షన్లలో కుళాయిల సామర్థ్యం, నీటి నాణ్యత అంశంలో ఇటీవల చేసిన సర్వేతో పలు సమస్యలను గుర్తించామని కేంద్ర మంత్రికి తెలిపారు. సర్వే ఫలితాల ప్రకారం 29.79 లక్షల కుటుంబాలకు ట్యాప్ కనెక్షన్లు అందలేదని, అలాగే 2.27 లక్షల పంపులు పని చేయడం లేదని తెలిపారు. మరో 0.24 లక్షల ట్యాపులు అవసరమైన స్థాయిలో నీటిని సరపరా చేయడం లేదని వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నీటి సరఫరా, తగినంత మేర సరఫరా (ప్రతి వ్యక్తికి రోజుకి 55 లీటర్లు), నాణ్యమైన నీటిని అందించాలన్న లక్ష్యాలను ఇంకా సాధించలేదని సర్వే ద్వారా తేలిందని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని గ్రామీణ గృహాలకు సురక్షిత తాగునీటిని సజావుగా అందించేందుకు అవసరమైన నిధులను సమకూర్చడంలో కేంద్రం సానుకూలంగా సహకరించాలని కోరారు.

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం కింద సీసీ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణం, అంగన్వాడీ, వ్యవసాయ ఉత్పత్తుల గిడ్డంగులు, మహిళా స్వయం సహాయక సంఘాల భవనాల నిర్మాణాలకు సంబంధించి అంచనా వ్యయం నిధులను పెంచాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను పవన్ కళ్యాణ్ కోరారు. వాటర్ షెడ్ పథకానికి రాష్ట్ర వాటా నిధులను తగ్గించి 90 : 10 దామాషా ప్రకారం నిధుల కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో 2,643 గ్రామాలకు అనుసంధాన రోడ్లు వేయాలని గుర్తిస్తే, దానిలో పీఎం గ్రామీణ సడక్ యోజన కింద 413 రోడ్ల నిర్మాణానికి మాత్రమే అనుమతి లభించిందని అన్నారు. 2,230 గ్రామాలకు ఇంకా అనుసంధాన రోడ్లు వేయాల్సి ఉందని అన్నారు. పర్యటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ శెకావత్‌ను టెంపుల్, ఎకో, అడ్వెంచర్, హెరిటేజ్ టూరిజం అభివృద్ధికి కేంద్ర సహకారాన్ని కోరారు.

సోలార్ టెండర్లపై సీఎంతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాం: పవన్ కళ్యాణ్

సౌర విద్యుత్ టెండర్ల అవినీతిపై సీఎంతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సమోసాలకే రూ.9 కోట్లు ఖర్చు పెట్టారంటే ఎంత బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారో అర్థమవుతోందన్నారు. భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఆర్‌జివి కోసం పోలీసులు గాలిస్తున్న విషయంపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ తన పని తాను చేస్తున్నానన్నారు. పోలీసులు పనివాళ్ల చేస్తున్నారని పేర్కొన్నారు. లా అండ్ ఆర్డర్ హోంమంత్రి చూస్తారని, తాను చెయ్యడం లేదని పవన్ కల్యాణ్ బదులిచ్చారు.



తెలంగాణ ప్రజలే డిసైడ్ చేశారు

- రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో కుల గణన మొదలు పెట్టామని కాంగ్రెస్ లోక్‌సభ పక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. కుల గణనలో అడిగే ప్రశ్నలు ఒక గదిలో కూర్చుకుని 15 మంది రూపొందించలేదని... తెలంగాణ ప్రజలే వాటిని డిజైన్ చేశారని చెప్పారు. ఇది అధికారులు రూపొందించిన ప్రక్రియ కాదని, ప్రజా ప్రక్రియ అని స్పష్టం చేశారు. భవిష్యత్‌లో కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా కుల గణన చేస్తామని మరోసారి పునరుద్ఘాటించారు. 'సంవిధాన్ రక్షన్ అభియాన్' లో భాగంగా రాహుల్ గాంధీ దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఐదు, ఆరు శాతం ఉన్న వారు దేశాన్ని కంట్రోల్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. కుల గణన ద్వారా అన్ని వర్గాలకు మేలు చేసే బాధ్యత కాంగ్రెస్ తీసుకుందన్నారు. ఈ విషయంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఏం చేసినా... కుల గణన ద్వారా రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని ఎత్తివేస్తామని తేల్చి చెప్పారు. కుల గణన అనేది తాను పార్లమెంట్‌లో రాజ్యాంగం పై చేసిన హామీ అని గుర్తు చేశారు. కులగణనను పాస్ చేసి చూపిస్తామని, తద్వారా అందరికీ సమాన హక్కు కోసం పోరాడుతున్నామన్నారు. కుల గణన ద్వారా ప్రజా సమాచారం తెలుస్తుందని, పాలసీలు నిర్ణయించబడతాయని వివరించారు.

ఈవీఎంలు ప్రజాస్వామ్యానికి ముప్పు

- ఈవీఎంలకు బదులుగా పేపర్ బ్యాలెట్ తేవాలన్న పిటిషన్ కొట్టివేత
- చంద్రబాబు, జన్మోహన్ రెడ్డి ఈవీఎం ట్యాంపరింగ్‌ను ప్రశ్నించారు
- కెఎ పాల్ వాదనలు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో నిర్వహించే ఎన్నికల్లో ఈవీఎంలకు బదులుగా పేపర్ బ్యాలెట్‌ను తిరిగి తీసుకురావాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ పాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఈ పిటిషన్‌ను మంగళవారం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పీబీ వరాలేలతో కూడిన ధర్మాసనం విచారించింది. చంద్రబాబు నాయుడు, వైఎస్ జగన్మోహన్ రెడ్డి వంటి నేతలు కూడా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఈవీఎం) ట్యాంపరింగ్‌ను ప్రశ్నించారని, ఈవీఎంలను ట్యాంపర్ చేయొచ్చని కెఎ పాల్ వాదించారు. బ్యాలెట్లను ఉపయోగించే అమెరికా వంటి దేశాల పద్ధతులను ఇండియాలోనూ అనుసరించాలని సూచించారు. ఈవీఎంలు ప్రజాస్వామ్యానికి ముప్పు కలిగిస్తాయని, ఎలన్ మస్క్ వంటి ప్రముఖులు కూడా ఈవీఎం ట్యాంపరింగ్‌పై ఆందోళన వ్యక్తం చేశారని తెలిపారు. చంద్రబాబు నాయుడు, జగన్మోహన్ రెడ్డి సహా పలు రాజకీయ పార్టీలు, నేతలు కూడా తన వైఖరికి మద్దతు ఇస్తున్నారని పేర్కొన్నారు. దీనికి స్పందించిన ధర్మాసనం "చంద్రబాబు నాయుడు, జగన్మోహన్ రెడ్డి ఓడిపోయినప్పుడు ఈవీఎంలు ట్యాంపర్ అయ్యాయని అంటారు. గెలిచినప్పుడు ఈవీఎంలు గురించి ఏమీ అనరు. దీన్ని మేము ఎలా చూస్తాము? ఈ పిటిషన్ కొట్టివేస్తున్నాం. ఇవన్నీ వాదించే ప్రదేశం ఇది కాదు" అని పేర్కొంది.

సెకి విద్యుత్ అదానీదే

- పిపిఎపై డిస్కామ్ అధికారుల సంతకాలు

అమరావతి : సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సెకి) రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలకు కట్టబెట్టనున్న విద్యుత్‌ను అదానీ కంపెనీనే అందించనుంది. దీంతో పాటు అజూర్ పవర్ కంపెనీ కూడా భాగస్వామ్యంగా ఉంది. వ్యవసాయ విద్యుత్ పేరుతో సెకితో 25ఏళ్ల పాటు ఏడు వేల మెగావాట్లను సెకి నుంచి తీసుకునేందుకు ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఒప్పందంలో అదానీకి సంబంధం లేదని ఇప్పటివరకు గత ప్రభుత్వ పెద్దలు బుకాయిస్తున్నారు. 2021 సెప్టెంబర్ 12 అదానీ మాజీముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రహస్యంగా తాడేపల్లిలో కలవడం, వ్యవసాయానికి కావాల్సిన ఏడు వేల మెగవాట్ల విద్యుత్ తాము అందిస్తామని 15వ తేదిన సెకి లేఖ రాయడం తెలిసిన విషయం తెలిసిందే. ఈ ప్రతిపాదనను గంటల్లోనే ఆగమేఘాల మీద ఆమోదించుకున్న అప్పటి ప్రభుత్వం డిసెంబర్ 1వ తేదీన విద్యుత్ కొనుగోలు ఒప్పందం (పిపిఎ) చేసుకుంది. 7వేల మెగావాట్లు (మెవా)కు సంబంధించిన ఈ ఒప్పందంలో సోలార్ పవర్ డెవలపర్(ఎస్‌పిడి)గా అదానీ గ్రీన్ ఎనర్జీ ఫోర్ లిమిటెడ్, అజూర్ పవర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (ఎపిఐపిఎల్) కంపెనీలే ఉన్నాయి. ఇందులో అదానీ గ్రీన్ నుంచి 4667 మెవా, అజూర్ నుంచి 2333 మెవా చొప్పున విద్యుత్ సరఫరా జరుగుతుందని ఉన్న ఒప్పందానికి రాష్ట్రప్రభుత్వం, డిస్కంలు ఆమోదం తెలిపాయి. సెకి-ఎస్‌పిడి-పిపిఎ ప్రకారం రెండు కంపెనీకు చెందిన విద్యుత్‌ను యూనిట్ ధర రూ.2.42లుగా, ట్రేడింగ్ మార్జిన్ 0.07పైసలు, మొత్తం కలిపి రూ.2.49లుగా పేర్కొన్నాయి. ఈ ఒప్పందంపై అప్పటి డిస్కంల సిఎండిలు, ఇంధన శాఖ డిప్యూటీ సెక్రటరీ సంతకాలు చేశారు. ఎపి సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎపిసిపిడిసిఎల్) సిఎండి జె పద్మజనార్ధన్ రెడ్డి, ఎపి తూర్పు ప్రాంత పంపిణీ సంస్థ (ఎపిఈపిడిసిఎల్) సిఎండి కె సంతోషరావు, ఎపి దక్షిణ ప్రాంత పంపిణీ సంస్థ (ఎపిఎస్‌పిడిసిఎల్) సిఎండి హరనాథరావు, ఇంధన శాఖ డిప్యూటీ సెక్రటరీ బివిఎపి కుమార్ రెడ్డి, సెకి జనరల్ మేనేజర్ అతుల్య కుమార్ నాయక్ సంతకాలు చేశారు.

ఒప్పందంపై సిఎంవో నుంచి తీవ్ర ఒత్తిడి

సెకి ఒప్పందంపై అప్పటి ముఖ్యమంత్రి కార్యాలయంలో ఉన్న ఇద్దరు ఉన్నతాధికారులు ఇతర శాఖల అధికారులపై తీవ్ర ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. వీరిలో ఒకరు పదవీ విరమణ పొందగా, మరొకరు స్వచ్ఛంద విరమణ తీసుకున్నారు. ఒక్క అధికారి ఐదేళ్లపాటు సిఎంవోలో ఉండి బాగా అవినీతికి పాల్పడినట్లు అప్పట్లోనే తీవ్ర విమర్శలు వచ్చాయి. మరో అధికారి రెండున్నరేళ్ల పాటు ఉండి ఇతర ఉన్నతాధికారులపై దురుసుగా ప్రవర్తించడమే కాక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్న వ్యక్తిని సిఎంతో చెప్పి బదిలీ చేయించారు.

సెకి ఒప్పందంపై విచారణ : ఎసిబికి చక్రవర్తి ఫిర్యాదు

సెకి - విద్యుత్ పంపిణీ సంస్థల మధ్య జరిగిన పిపిఎపై విచారణ జరిపించాలని సెంటర్ ఫర్ లిబర్టీ అధ్యక్షులు నల్లమోతు చక్రవర్తి ఎసిబికి ఫిర్యాదు చేశారు. ఎసిబి కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్ సుచరితను మంగళవారం కలిసి విచారణ చేయాలని కోరారు. ఈ ఒప్పందం కోసం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి గౌతమ్ అదానీ రూ.1750 కోట్లు లంచం ఇచ్చేందుకు ప్రయత్నించారని అమెరికాలో కేసు నమోదైందని తెలిపారు.